శ్రీ ముఖ సూక్తి

రావు సాహెబు

బచ్చు పాపయ్య శ్రేష్ఠి

IT is a pleasure to announce that this edition is printed and published by my friends the President and Trustees of the Bysani Madhava Chetty Charity Fund as a part of their noble work in connection with the propagation of our great Bhakti Cult.

For copies, application may be made to the Office of the above Charities, 143-145, Mint Street, Sowcarpet, Madras - 1.

తిరువాయిమొళి

సంపూర్ణానువాదము

PRINTED AT
SRI NILAYAM
22-A, NARASINGAPURAM STREET
MOUNT ROAD ✦ MADRAS
1951

5232
2-12-68

1st Edition 1948 — 1000 Copies
2nd Edition 1951 — 1000 Copies

శ్రీ

శ్రీ లక్ష్మీనారాయణాభ్యాం నమః.

ప్ర వే శ ము

ఆళ్వార్లు :

మానవునిమనస్సునుండి నిరంతర తైలధారవలె భగవదున్ముఖమై ప్రసరించు ప్రేమప్రవాహమే భక్తి. ఈ భక్తి సామ్రాజ్యమునకు బట్టాభిషేకముం జేసినమహాత్ములు 'ఆళ్వార్లు'. వీరు ద్వాదశసంఖ్యాకులు.

భూతం సరస్య మహదాహ్వయ భట్టనాథ
శ్రీ భక్తిసార కులశేఖర యోగివాహాన్
భక్తాంఘ్రిరేణు పరకాల యతీంద్రమిశ్రాన్
శ్రీమత్పరాంకుశమునిం ప్రణతోఽస్మి నిత్యమ్.

అనగా, పూదత్తాళ్వార్లు, పొయ్‌గైయాళ్వార్లు, పేయాళ్వార్లు, పెరియాళ్వార్లు, ఆండాళ్, తిరుమళిశైయాళ్వార్లు, కులశేఖరాళ్వార్లు, తిరుప్పాణియాళ్వార్లు, తొండరడిప్పొడియాళ్వార్లు, తిరుమంగైయాళ్వార్లు, మధురకవియాళ్వార్లు, నమ్మాళ్వార్లు - అని పండ్రెండుగురు.

వీరిజీవితములు భగవచ్ఛరణాగతిపూరితములు. భగవత్కైంకర్యమే వీరికి ప్రాణాధారము. వీరి చిత్తములు

సర్వదా యంబుజోదరదివ్యపాదారవిందచింతనామృతపాన విశేష మత్తములు. ద్రావిడదేశము భక్తికి జన్మస్థాన మనుప్రసిద్ధవిషయమున కాళ్వార్లే నిదర్శనము. వీరు రచించినగ్రంథములందు వేదవేదాంతవిజ్ఞాన మపారావార ముగా గన్పించుచున్నది. ఈయది భగవత్కటాక్షముచే మనస్సునం దావిర్భవించినజ్ఞాన మని చెప్పక తప్పదు.

శ్రీకృష్ణదేవరాయవిరచిత మగు నాముక్తమాల్యదా గ్రంథమునందు భట్టనాథనామాంకితు లగు పెరియాళ్వార్లకు సర్వేశ్వరుడు వటపత్రశాయిరూపమున బ్రత్యక్షమై పరతత్త్వ నిర్ణయ మొనరించు పండితసభకు జని వాగ్వాద మొనర్పు మని యాజ్ఞాపింపగా నందుకు బెరియాళ్వా ర్లొసంగిన ప్రత్యుత్తరముం జూడుడు!

గృహసమ్మార్జనమో జలాహరణమో
శృంగారపల్యంకికా
వహనంబో వనమాలికాకరణమో
వాల్లభ్యలభ్యధ్వజ
గ్రహణంబో వ్యజనాతపత్రధృతియో
ప్రాగ్దీపికారోపమో
నృహరీ! వాదము లేల లేరె? యితరుల్
లక్ష్మీలీలకుం బాత్రముల్.

విశేషించి శాస్త్రపరిశ్రమముచేయకపోయినను వీరికి బూర్వజన్మ వాసనాబలముచేతను, నఖండభగవదను గ్రహాముచేతను సంపూర్ణజ్ఞానము చేకూరియుండెను. ఆతితేజిసమహాపండితులు చేరినవిద్వత్సభయందు బాల్గొని విష్ణుపరత్త్వమును సిద్ధాంతపఱచిన యసామాన్యప్రజ్ఞ పెరియాళ్వార్లకా సమయమున గలుగుటయే యిందులకు నిదర్శనము.

ఆళ్వార్లమహత్త్వము పూర్వమునుండియే యాంధ్రదేశమున గొంతవఱకు బ్రచారమును బొందియున్నది. ఆముక్తమాల్యదయందు 'పెరియాళ్వార్, ఆండాళ్' చరిత్రములును వైజయంతీవిలాసమునందు తోండరడిప్పొడియాళ్వార్ల చరిత్రము సుప్రసిద్ధములే గదా!

చతుస్సహస్రిక:

ఆళ్వార్లు వ్రాసినదివ్యప్రబంధము లన్నియు ద్రావిడవేద మనబడును. ఇందు మొత్తము నాలుగువేలపాశురములు గలవు. పాశుర మనగా బద్యము. ఈచతుస్సహస్రిని ద్రావిడమున నాలాయిరప్రబంధ మందురు. వీని పాశుర సంఖ్యావివరణ మీక్రింద జేయబడుచున్నది.

ప్రథమసహస్రము

తిరుప్పల్లాండు	పెరియాళ్వార్లు	12
పెరియాళ్వార్ తిరుమొళి	,,	461
తిరుప్పావై	శ్రీ ఆండాళ్	30
నాయ్చ్చియార్ తిరుమొళ్ళి	,,	143
పెరుమాళ్ తిరుమొళ్ళి	కులశేఖరాళ్వార్లు	105
తిరుచ్చన్దవిరుత్తమ్	తిరుమళ్ళిశై యాళ్వార్లు	120
తిరుప్పళ్ళియెళుచ్చి	తొణ్డరడిప్పొడియాళ్వార్లు	10
తిరుమాలై	,,	45
అమలనాదిపిరాణ్	తిరుప్పాణియాళ్వార్లు	10
కణ్ణినుణ్ శిరుత్తాంబు	మధురకవియాళ్వార్లు	11
		947

ద్వితీయసహస్రము

పెరియ తిరుమొళ్ళి	తిరుమంగై యాళ్వార్లు	1084
తిరుక్కురున్దాణ్డకమ్	,,	20
తిరునెడున్దాణ్డకమ్	,,	30
		1134

తృతీయ సహస్రము

తిరువాయిమొళి	నమ్మాళ్వార్లు	1102

చతుర్థ సహస్రము

ముదల్ తిరువన్దాది	పొయ్గై యాళ్వార్లు	100
ఇరణ్డామ్ తిరువన్దాది	పూదత్తాళ్వార్లు	100
మూన్రామ్ తిరువన్దాది	పేయాళ్వార్లు	100
నాన్ముగన్ తిరువన్దాది	తిరుమళిశై యాళ్వార్లు	96
తిరువిరుత్తమ్	నమ్మాళ్వార్లు	100
తిరువాశిరియమ్	,,	7
పెరియతిరువన్దాది	,,	87
తిరువెళుకూట్రిరుక్కై	తిరుమంగై యాళ్వార్లు	1
శిరియతిరుమడల్	,,	77½
పెరియతిరుమడల్	,,	148½
		817

ఇట్లు ద్రావిడవేదము నాలుగు వేల పాశురములు.

న మ్మా ళ్వా ర్లు

పరమపావనచరిత్రు డగు నీమహామహుడు తామ్రపర్ణి నదీతీరమున దిరునగరి యనుగ్రామములో నుద్భ

వించెను. వీరి జననము కలియుగప్రారంభమున (అనగా 5047 సంవత్సరములనాడు) జరిగిన దని పెద్దలు నిర్ణయించియున్నారు. వీరు నాల్గవజాతివా రని ప్రతీతి. జన్మించిన పిమ్మట మలమూత్రవిసర్జనాదులు లేక యాహారముం గైకొనక ప్రాపంచికశిశులక్షణము లేవియు గనబడకపోవుటచేత దలిదండ్రు లచట నున్నయొక చింతమానితొఱ్ఱలో శిశువునుంచి వెళ్లిరట. అచ్చటనే నివాసముచేయుచు భగవచ్చిన్తనామృతమును గ్రోలుచు బిడ్డడు పెరుగుచుండెను.

అట్టితఱి మధురకవు లనుమహనీయులు బదరీ యాత్రచేయుచు దక్షిణదిక్కున మహత్తరమైన తేజంబొక్కటి గాంచి తిరునగరికిం జని యచ్చటి యాదినాథస్వామి యాలయమునందలి తింత్రిణీవృక్ష కోటర ముఖంబున నమ్మాళ్వారలం జూచెను. శ్రోత్రేంద్రియనయనేంద్రియములైనను గలవా? యని పరీక్షించుటకై యొకబండనెత్తి యాలయప్రాకారమునం గొట్టగా నాశబ్దమునకు నమ్మాళ్వార్లు గనులు తెరచి చూచిరట. వారు సర్వజ్ఞు లని మధురకవికి దనమనస్సు తెలిపినందున "ప్రకృతియందు జనించినజీవుడు దేనిని భుజించును, నెచట నుండును?" అని ప్రశ్నింపగా దానినే తిని యచటనే యుండు నని నమ్మాళ్వార్లుత్తర మొసంగిరి. ఆనాటినుండి మధురకవి నమ్మాళ్వార్లకు శిష్యుడై వారు నిరంతరము చేయుచుండిన భగవద్గు

ణానుభవజనితము లగు నానందవాక్యములను వ్రాసికొనుచుండిరి. వారివాక్సుధారసము నిరంతరమహానందసంపూరితమై పాశురరూపముగ బ్రవహించి నాలుగుగ్రంథములుగా బరిణమించినవి. అవియే తిరువిరుత్తము, తిరువాశిరియము, పెరియతిరువన్దాది, తిరువాయ్మొళ్ళి. ఈనమ్మాళ్వార్లకు శఠకోపులు, వకుళాభరణులు మొదలగు ననేక నామములు గలవు.

తి రు వా య్ మొ ళ్ళి

బమ్మెరపోతనామాత్యుని శ్రీమద్భాగవతమున గల భక్తిపారవశ్యఘట్టము లాంధ్రసారస్వతమున మఱెచ్చటను గన్పింపవు. కనుకనే, భాగవతము మోక్షగ్రంథ మని మోక్షార్థులు నిరంతరము దానిని జదువుచుందురు. అట్టి భాగవతమునగూడ కథాసందర్భమున వచ్చుఘట్టముల యందు భక్త్యుద్రేకము లగుస్తోత్రములు భగవత్ప్రేమపూరితము లగుదీనాలాపములు గలవుగాని గ్రంథమంతయు నాద్యంత మట్లుండదు.

తిరువాయ్మొళ్ళి యన్ననో ప్రథమపాశురము మొదలంత్యపాశురమువఱకు భక్తియే. భగవదున్ముఖ మగు ప్రేమప్రవాహమే. అపార మగుభగవద్గుణానుభవమే. భగవత్సాక్షాత్కారముకొఱకును, భగవత్సన్నిధానప్రాప్తి

కోఱకును నగు ప్రార్థనాపూర్వ దీనసంభాషణములే. నాయకునికోఱకు విలపించునాయికయవస్థలే. దూతికా సందేశములే. వేయేల, భగవద్విషయము తప్ప వేఱువిషయ మైనయక్షర మొక్కటిగూడ నీ గ్రంథమున లేదు. చేసిన వర్ణనమే మరల మరల జేసె ననియు, బలికినప్రార్థనలే మఱి మఱి పలికె ననియు విమర్శకులు కొందఱ నవచ్చును గాని మైమఱచి భగవద్గుణానుభవామృతపాన మొనరించు భక్తాగ్రేసరుని చిత్తమునుండి వెడలునఖండప్రేమప్రవాహ మును గావ్యనియమము లెట్లడ్డగింప గలవు. పునరుక్తి దోషము లెట్లు బాధింపగలవు. బాహ్యేంద్రియసంచార మును మాని తదేకధ్యానముతో భగవన్నామమును జపించుట పునరుక్తి యని యెవరేని మానుదురా?

తిరువాయ్మొళియందు మఱికొన్ని విశేషములు గలవు. ఆదినుండి యంత్యమువఱకు గలపాశురముల నన్నిటిని సంగీతజ్ఞులు రాగతాళములతో గీర్తనలుగా గాన ముచేయుదురు. ప్రాయశః గ్రంథకర్త యగునమ్మాళ్వార్లు రాగతాళములతో గానరూపముగ బలికినపలుకులే యీ గ్రంథముగా బరిణమించి యుండవోపు. గంటము చేతబట్టి దాళపత్రమున లిఖించినకవిత్వము గాదు. అనా హూయమానముగా బాశురరూపమై నమ్మాళ్వార్ల శ్రీముఖమునుండి వెడలినగానామృతమే యీ గ్రంథము.

ఆదికవి యగు వాల్మీకిచే రచింపబడిన శ్రీమద్రామా యణమును నిట్టిదియే. కుశలవులచే రాగతాళములతో సంపూర్ణముగా శ్రీరామాయణమును గానము చేయించె నుగదా వాల్మీకి.

సాధారణముగా నితరభాషాగ్రంథములయం దెచ టను గన్పింపనివిశేష మొక్కటి యిందు గలదు. అది "అందాది" అందురు. అనగా ప్రతిపద్యముయొక్క యంత్యపదము మఱుసటిపద్యముయొక్క యాదిపదముగా నుండుట. ఎక్కడిపాశుర మక్కడకు ద్రుంపబడక యొకటి కొకటి లంకెవేసికొని గొలుసువలె నఖండమై దీర్పబడుట నిరంతరతైలధారవంటిభక్తికి నిదర్శనము. ఈ విశేష మితరు లగునాళ్వారుల గ్రంథములలోగూడ గొన్నింటి యందు గలదు.

తి రు వా యి మొ ళి వ్యా ఖ్యా న ము లు

ఈ గ్రంథమునకు దమిళభాషయందు గలవ్యాఖ్యా నములలో ముఖ్యమైనవి యైదు

1 తిరుక్కురుకైప్పిరాన్ పిళ్లాన్ అనువారు వ్రాసిన 'ఆరాయిరప్పడి' అనగా 6000 గ్రంథము (గ్రంథ మనగా ముప్పదిరెండక్షరములు)

2 నంజియ్యర్ అనువారు వ్రాసిన 'ఒంబదినాయి రప్పడి' అనగా 9000 గ్రంథము

3 అళగియమణవాళజియ్యరు వ్రాసిన 'పన్నీరాయి రప్పడి' అనగా 12000 గ్రంథము

4 పెరియవాచ్చాంబిళ్లై అనువారు వ్రాసిన 'ఇరుపత్తు నాలాయిరప్పడి' అనగా 24000 గ్రంథము

5 నంబిళ్లగారియుపన్యాసమును విని వడక్కు-తిరువీథి పిళ్లైగారు వ్రాసినది 'ముప్పత్తారాయిరప్పడి' అనగా 36000 గ్రంథము. ఇదియే వ్యాఖ్యానము లన్నిటి యందును గొప్పది. దీనికి "ఈడు" అని ప్రసిద్ధ నామము. దీనినే భగవద్విషయ మందురు.

ఈ వ్యాఖ్యానములలో కొన్నింటికి కొందఱు గ్రంథ కర్తలు విశేషార్థసూచనాగ్రంథములను వ్రాసియున్నారు. 'ఈడు' వ్యాఖ్యానగ్రంథకర్త లగునంబిళ్లగారిని గుఱించియు వడక్కు-తిరువీథిపిళ్ళగారిని గురించియు జనసామాన్యము చెప్పుకొనుగాథ యొకటిగలదు.

పూర్వము 'ఒంబదినాయిరప్పడి' అనువ్యాఖ్యానమునకు గర్తలగు నంజియ్యగారు తనగ్రంథమును శుద్ధముగా వ్రాయగలవిలేఖరికై వెదకుచుండగా కావేరీదక్షిణతీరవాసి యగు నంబూరు వరదరాజు లనుసమర్థుడు దొరకెను. వారిని బిలిపించి వారు సామాన్యవైష్ణవు లగుటంజేసి యీయుత్తమగ్రంథము వ్రాయు నర్హత నొసంగుప్రపన్నానుష్ఠా

నాదులు గలిపి వారికి దనగ్రంథము నిచ్చి చక్కనియక్షరములతో వ్రాయు మని పంపిరి వారు కావేరిదాటిపోవుచుండ నదీప్రవాహము బలిష్ఠమై గ్రంథము కొట్టుకొని పోయెను. వారు మిక్కిలి చింతాక్రాంతులై గట్టుచేరి నంజియ్యరుగారియొద్ద గ్రంథ మాద్యంతము చక్కగా వినినవారగుటంజేసి తద్విషయములనెల్ల జక్కనిగ్రంథముగా వ్రాసి గురువునకు దెచ్చి యిచ్చిరి. నంజియ్యరుగారన్ననో యాగ్రంథమును జక్కగా బారజూచి తాను వ్రాసిన విషయములకంటె విశేషాంశము లనేకములం దుండుటం గని వ్యత్యాసమునకు గారణ మడిగిరి. వరదరాజులు జరిగినయుదంతము వాక్రుచ్చినతోడనే గురు వానందపరవశుడై ఆహా! నంబిళ్లా (నా కుమారా) యని యతనిం గౌగిలించెనట! తదాది వరదరాజులకు నంబిళ్ల యని ప్రసిద్ధనామ మేర్పడెను కాలక్రమమున భాగవతకోటికి దిరువాయ్మొళినిగూర్చి ప్రతిదినము వా రొనర్చు నుపన్యాసములను విని వడక్కుతిరువీథిపిళ్లగా రాయుపన్యాససారములను నొకగ్రంథముగా వ్రాసి గురు వగు నంబిళ్లగారికి జూపిరి. అయ్యదియే 'ఈడు ముప్పత్తారాయిరప్పడి.'

తిరువాయ్మొళి లో వర్ణింపబడిన దివ్యస్థలములు

దివ్యదేశము.	నామాంతరము.	తిరువాయ్మొళి. శ - ద
1 శ్రీరంగము	తిరువరంగము	7 - 2
2 తిరువేంగడము	తిరుమల	3 - 3
,,	,,	6 - 10

3	తిరుక్కురుగూరు	తిరునగరి	4 - 10
4	తిరుక్కురుంగుడి		5 - 5
5	వానమామలై	శిరీవరమంగై	5 - 7
6	కుంభఘోణము	తిరుక్కుడందై	5 - 8
7	తిరువల్లవాళ్		5 - 9
8	తిరువణ్వణ్డూర్		6 - 1
9	తిరువిణ్ణగర్		6 - 3
10	తిరుత్తులై విల్లి మంగలం	తొలై విల్లిమంగలం	6 - 5
11	తిరుక్కోళూర్		6 - 7
12	తెన్‌తిరుప్పేరై	తిరుప్పేరై	7 - 3
13	తిరువాఱన్విళై		7 - 10
14	తిరుక్కుళందై (తెన్ కుళన్దయి) పెరుంకుళమ్		8 - 2
15	తిరువణ్‌పరిశారం		8 - 3
16	తిరుచ్చెంగున్నూర్		8 - 4
17	తిరుక్కడిత్తానమ్		8 - 6
18	తిరుప్పులియూర్	కుట్టినాడు	8 - 9
19	తిరుప్పులింగుడి		9 - 2
20	వరగుణమంగై		9 - 2
21	శ్రీవైకుంఠము		9 - 2
22	తిరుక్కాళ్కరై		9 - 6
23	తిరుమూళిక్కళమ్		9 - 7
24	తిరునావాయ్		9 - 8

25	తిరుక్కణ్ణపురమ్	9 - 10
26	తిరుమోగూర్	10 - 1
27	తిరువనంతపురము	10 - 2
28	తిరువాట్టూర్	10 - 6
29	తిరుమాలిరుంజోలై	2 - 10
	,,	10 - 7
30	తిరుప్పేర్ నగర్ తెన్ తిరుప్పేర్	10 - 8

మనదేశమందలిముఖ్యసిద్ధాంతము లీక్రింద
సూక్ష్మముగా వివరింపబడుచున్నవి

వి వి ధ మ త ము లు

1. ప్రత్యక్షవాదము :

భూమి యుదకం బనలవాయు - వు లనునాల్గు
నొక్కటిగగూడ జైతన్య - మొందు బుట్టు ;
దానిసౌఖ్యానుభవమె స్వ - ర్గానుభవము
దాని దుఃఖంబె నరకమై - దనరుచుండు ;

* * *

భూతములు వీడ చైతన్య - మును నశించు
దానిపిమ్మట నొకటియు - గానబడదు

* * *

తెల్లముగ నిట్లు లోకాయ - తికుడు వక్కా-
నిదియ చార్వాకమతముగా - నెరుగవలయు

2. జైన సిద్ధాంతము :

కార్యకారణరూప మా - కతన జగతి
ననవలయు నిత్యమును నని - త్యం బటంచు

భిన్న మనియును మరియు న - భిన్న మనుచు
సత్య మనియును మరియు న - సత్య మనుచు

* * *

ఆత్మలెల్లను గర్మవ - శ్యంబు లగుట
ననుగుణంబు లౌ దేహంబు - లధివసించి
వానిపరిమితి దామును - బూనియుండు

* * *

అరయ సంసార మనున ద - నాది యగును
దనువు మలధారణాదివ్ర - తముల సలుప
నాత్మవిషయకజ్ఞానంబు - నంది బంధ
ముక్తుడై యూర్ధ్వగతి కేగ - మోక్ష మంద్రు

* * *

ఆర్హతుం డిట్లు వచియించె - నాదియందు
బిదప నిది జైనమత మను - పేరు గాంచె

3. బౌద్ధమతమున వైభాషికము :

జగతి పరమాణుసంఘాత - మగుచు వెలసి
గోచరం బగు ప్రత్యక్ష - గోచరముగ
నట్టిజగతికి సంబంధి - యైనజ్ఞాన
మదియు క్షణికంబె ; వేరు లే - దాత్మ యనగ ;
దీనియందున క్షణికబు - ద్ధిని వహింప
నదియె మోక్షంబు ; వేరైన - దేదియు లేదు

* * *

బౌద్ధమత మిట్లు చెప్పె వై - భాషికుండు

4. బౌద్ధమతము సౌత్రాంతికము :

అదియె సౌత్రాంతికునిమతం - బగునుగాని
యాత డనుమానసిద్ధ మా - ననియె జగతి
బౌద్ధమున ద్వితీయం బైన - పద్ధతి యిది

5. బౌద్ధమతము యోగాచారము :

ఈమతమున యోగాచార్యు - డిట్టు లనక
జ్ఞాత భ్రమ మగు ; జ్ఞేయంబు - సహిత మట్లె
జ్ఞాన మనునది యొక్కటే - సత్య మగును
అట్టిజ్ఞానము క్షణిక మా - నని యెఱుంగ
నదియె మోక్షంబు, వేరు లే - దని వచించె

* * *

బౌద్ధమున తృతీయం బగు - పద్ధతి యిది

6. బౌద్ధమతము మాధ్యమికము :

మాధ్యమికుని మతంబు ప్ర - మాణ మనగ
మరి ప్రమేయం బనంగ బ్ర - మాత యనగ
మూడు గల వనుటే భ్రమం - బుగ దలంచె ;
నన్నిటిని శూన్య మనుచు శూ - న్యంబుచేత
దెలిసికొనుటయె మోక్షంబు - కలిమి యనియె

7. నైయాయికము :

జగతి పరమాణుసంఘాత - మగుటవలన
నణువులే యుపాదానకా - రణము లనియు

మరియు ననుమానసిద్ధు డీ - శ్వరు డనియును
నాతడః నిమిత్తకారణం - బగు ననియును
నరయ సంసార మనున ద - నాది యనియు
నట్టియీశ్వరోపాసనం - బాచరించి
నరుడు సుఖదుఃఖముల రెంటి - నాశనంబు
జేయ నదియ మోక్షంబు నై - యాయికునకు

8. వైశేషికము :

చెప్పె నీరీతిగానె వై - శేషికుండు

9. పాశుపతము

తలప బరమాణువులె యుపా - దానకార
ణము లటంచు ; జగత్తు కా - గములందు
గలుగునీశ్వరుండె నిమిత్త - కారణం బ
టంచు మరియు సంసార మ - నాది యంచు,
నాగమోక్తము లగుకర్మ - లాచరించి
పశుపతికి దుల్యమైనరూ - పమును బొంద
బాశుపతమత మోక్ష మై - పరగుచుండు

10. సాంఖ్యము (సేశ్వరులు, నిరీశ్వరులు) :

ప్రకృతి స్వాతంత్ర్యము వహించి - పరిణమించి
కారణం బగుచుండు జ - గత్తు కనియు
ప్రకృతితోడ ననాదిసం - బంధ మాత్మ
కలరుచుండుట సంసార - మనియు, నట్టి

ప్రకృతిపురుషవివేకలా - భంబె మోక్ష
మనియు సాంఖ్యమతస్థుల - యభిమతంబు

11. యోగము :

ఇట్టులే యోగులును వచి - యించుచుంద్రు

12. 13. భాట్టప్రాభాకరములు :

నిత్యు లగుచు ననేకు లై - నిఖిలజగతి
వ్యాప్తి జెందుచు నాది లే - నట్టికర్మ
వలన సంసారమందు జీ - వులు వసింత్రు ;
తనరు జగతి ప్రవాహని - త్యంబు గాగ,
గర్మనుండి యపూర్వ మొ - కండు పుట్టి
మోక్ష మైనయాత్మప్రాప్తి - బొందజేయు ;
ఈశ్వరుం డనుపేర వే - రెవడు లేడు ;
పల్కి రిట్లు భాట్టుడును బ్రా - భాకరుడును ;

14 అద్వైతము (మాయావాదము) :

జ్ఞానమాత్రంబు నిర్విశే - షంబు బ్రహ్మ ;
మదియె జీవుండు ; వేరుజీ - వాత్మ లేదు ;
స్వగత మైన సజాతవి - జాత మైన
భేదములు లేక యయ్యది - వెలయు చుండు
స్వయముగా బ్రకాశం బగు - వస్తు వగుట ;

* * *

అద్వితీయ మేకంబు బ్ర - హ్మం బటంచు
బల్కు శ్రుతుల కీయర్థంబు - బాగు గాదె

* * *

బ్రహ్మ మిథ్యాది మాయచే - బట్టువడగ
జన్య మగుభ్రాంతి నంద్రు సం - సార మనుచు ;
నట్టిమాయ కవిద్య యం - చనియు పేరు ;
ద్వివిధముగ బ్రవర్తించు న - విద్యపేర్లు
చెలగు నాచ్ఛాదక మని వి - క్షేపక మని ;
యందు నాచ్ఛాదకంబు బ్ర - హ్మమును గప్పు
బిదప విక్షేపికావిద్య - వివిధరూప
నామముల దాల్చి యాడించు - నాటకంబు

* * *

'తత్త్వ మ' స్యాదు లైన శ్రు - త్యర్థములను
జెలగు జ్ఞానంబుచే భ్రాంతి - దొలగిపోవ
గలుగుటే మోక్ష మంద్రు శం - కరమతమున

15 అద్వైతము (భాస్కరీయము) :

భాస్కరుని దైనయద్వైత - పథమునందు
బ్రహ్మమును గప్పి యున్నయు - పాధి సత్య
మనియు ; దేహేంద్రియాదికం - బైనయీయు
పాధిసంగంబె సంసార - బాధ యనియు ;

* * *

మరియు వర్ణాశ్రమాచార - పరతతోడ
"తత్త్వమ"స్యాదు లైనశ్రు - త్యర్థపూర్వ
క మగునట్టియుపాసన - గలుగజేయు
జ్ఞానమున నయ్యుపాధినా - శనము బొందు
ననియు; నియ్యదియే మోక్ష - మని దలంత్రు

* * *

ఘటము నశియింప దద్ఘటా - కాశ మెల్ల
నామహాకాశమం దైక్య - మైనయట్లు
లిల నవిద్య యైనయుపాధి - దొలగి పోవ
బ్రహ్మ మైక్యంబునుం బొందు - బ్రహ్మమునసె;

* * *

శంకరునివలె నిర్గుణ - సత్య మనక
బ్రహ్మమును సగుణంబుగా - బల్కె నితడు

16. అద్వైతము (యాదవప్రకాశీయము):

యాదవప్రకాశునిమత - మందు బ్రహ్మ
సత్య మయ్యును జిదచిదీ - శ్వరము లగుచు
బరిణమించును మూడురూ - పముల బొంది;

* * *

వీనినిఁ బ్రహ్మమునకంటె - భిన్ను లనెడు
తలపు సంసార మనియు శ్రు - త్యర్థజనిత
మైనజ్ఞానంబుతో గర్మ - మాచరింప

భేదబుద్ధి నౌ నజ్ఞాన - విధి దొలంగు ;
నదియె మోక్షం బగు నటంచు - నతడు పల్కె.

* * *

కర్మమున వీడు ప్రతిబంధ - కంబులెల్ల
జ్ఞాన మగును బ్రహ్మప్రాప్తి - సాధనంబు

* * *

మరియు భాస్కరాచార్యబ్ర - హ్మంబువలెనె
యితనిబ్రహ్మంబు సగుణ మై - యెసగు చుండు

17. ఏకాయనము :

ద్వైతమత మైనమాధ్వమ - తంబునందు
లక్ష్మి లేకుండ నొక్కనా - రాయణుండె
ప్రాప్య మగు నని పండితు - ల్పల్కుచుంద్రు ;
బ్రహ్మ కతిపయశక్తి సం - పద్యుతుండు

* * *

అఖిలజగతికి గారణం - బతడె యనుచు
బల్కు వైదికసిద్ధాంత - పథముకంటె
భేద మిదియె యేకాయను - వాదమందు

ఇట్టి యీయన్యసిద్ధాంతము లంతర్భేదములతో గూడి పదునేడు. ఇందు లోకాయతుడు, ఆర్హతుడు, బౌద్ధుడు, నైయాయికుడు, పాశుపతుడు, సాంఖ్యుడు అను వారి సిద్ధాంతములు వేదబాహ్యములు.

భాట్ట, ప్రభాకర, శంకర, భాస్కర, యాదవ, ఏకాయనుల సిద్ధాంతములు వేదానుసారము లై నను వేదార్థమును వేఱువేఱు విధముల నవలంబించుచున్నవి.

త్రి మ త ము లు :

వైదికమతములందు ద్వైతాద్వైతవిశిష్టాద్వైతములు సుప్రసిద్ధములు. ఈ త్రిమతములకు వేదమే ప్రమాణము. వేదము ప్రమాణముగా గలమతములు మఱికొన్ని గలవు. అవి యంతగా ప్రాముఖ్యము పడయ లేదు. ఈమూడుమతముల సిద్ధాంతములను శంకర రామానుజ మధ్వాచార్యులు సృష్టించి రని పామరజనులయం దొక యభిప్రాయము గలదు; కాని యది పొరపాటు. అనాదిగా ఋషిప్రోక్తములై వచ్చు నుపదేశములను శంకర రామానుజ మధ్వాచార్యులు న్యాయశాస్త్రానుగుణము లగు వాదప్రతివాదములతో సిద్ధాంతము లొనర్చి లోకమున బ్రచారముచేసి స్మృతికారకులవలె జట్టములం దీర్చిరి. అంతేగాని యందు వీరి స్వకల్పితము లేవియు లేవు. ఈ యాచార్యవర్యులు ముప్పురును దక్షిణ హిందూస్థానమువారై యుండినందులకు మన మెంతయు గర్వింప దగియున్నది. శంకరాచార్యు లిప్పటికి రమారమి 1600 సంవత్సరములనాటివా రనియు, రామానుజులు 1200 సంవత్సరములనాటివా రనియు, మధ్వాచార్యులు 900 సంవత్సరములనాటివా రనియు జరిత్రకారులు వ్రాయుచున్నారు. ఇప్పటికి సుమా రయిదాఱువందల సంవత్సరములనాడు

సాయనభాస్కరనామాంతరము గల విద్యారణ్యులును, వేదాంతదేశికులును, అక్షోభ్యమునులును, సమకాలికులుగా జనించి అద్వైత విశిష్టాద్వైత ద్వైతమత గ్రంథము లనేకములు రచించి, ప్రచారముచేసి మహాసభలు జరిపి తమ తమ మతములకు దిగంతవిశ్రాంతకీర్తిని నెలకొల్పిరి. చతుర్వేదములకు సంపూర్ణమగు వ్యాఖ్యను వ్రాసినవిద్యారణ్యుని ప్రతిభావిశేషము నెవ్వరు వర్ణింప గలరు? వారి వ్యాఖ్యయే లేకుండినచో వేదచతుష్టయము పామరులకే గాక పండితులకుసహిత మగోచరమై యుండెడిది. అట్టి సరస్వతీస్వరూపముతో వాదముచేసి వారి యద్వైత సిద్ధాంతమును ఖండించినయక్షోభ్యముని యెంతసమర్థుడో చెప్పవలసినది లేదు. వీరిరువురి ప్రతికావాదములకు మధ్యస్థులై హెచ్చుదక్కువలు నిర్ధారణచేసిన మహాపండితులు వేదాంతదేశికులు. శపథముపూని యొక్కరాత్రి మహారసవంతము లగు వేయిశ్లోకములతో రామపాదుకలనుగూర్చి 'పాదుకాసహస్ర'మను గ్రంథము రచించిన మహామేధావి ఈయన. వీరి కవిత్వస్వారస్య మమోఘము. అక్షోభ్యవిద్యారణ్యులకు జరిగినవాదముపై వీరు చేసినతీర్మానము చూడుడు:

అసినా తత్త్వమసినా
పరజీవ ప్రభేదినా,
విద్యారణ్య మహారణ్య
మక్షోభ్యముని రచ్ఛినత్

చతుర్వేదములయం దొక్కొకటను ననేకాధ్యాయములు గలవు. ఆ యధ్యాయములన్నియు వివిధకర్మములనుగూర్చి వచించుచుండును. సాధారణముగా బ్రత్యధ్యాయముయొక్క కడపటి యాశ్వాసము బ్రహ్మవిషయకముగా నుండును. అట్టి కడపటి యాశ్వాసములు వేదభాగములకొనలుగా నుండుటచే వానిని 'వేదాంతము' లందురు. వానికే 'ఉపనిషత్తు' లని పేరు. ఈ విధముగా నేర్పఱచి చూచినచో ననేకోపనిషత్తు లేర్పడుచున్నవి. అష్టోత్తరశతము (అనగా నూటయెనిమిది) అను సంఖ్యయే కారణముచేతనో మన పెద్దలకాలమునుండి పవిత్రముగా భావింపబడుచున్నది. అందువలన ననేకోపనిషత్తులనుండి మనపూర్వికులు నూటయెనిమిదియుపనిషత్తుల నేర్పఱచి వానిని 'అష్టోత్తరశతోపనిషత్తు' లనిరి. ఈ యష్టోత్తరశతోపనిషత్తు లొక్కొక్కటి యొక్కొక్కవిధ మగుమార్గమును జపతపో విధానమును నిర్ణయించు చున్నవి. అవి యన్నియు సదుపదేశములేయైనను నం దనేకములు ప్రత్యేక ప్రత్యేక దేవతాద్యుపాసన లగుటంజేసి శ్రీశంకరాచార్యుల వారు వానిలో గేవలము పరబ్రహ్మవిషయకము లగు వానినిగా బదియుపనిషత్తులను స్వీకరించి తన యద్వైత సిద్ధాంతస్థాపనమునకు బ్రమాణములుగా నంగీకరించెను. ఆ పదియుపనిషత్తులనే శ్రీమద్రామానుజాచార్యులును

శ్రీమధ్వాచార్యులును ప్రమాణములుగా జేకొని తమ విశిష్టాద్వైత ద్వైతసిద్ధాంతములను స్థాపన మొనర్చిరి. త్రిమతాచార్య్యు లంగీకరించిన యీ పదియుపనిషత్తులు 'దశోపనిషత్తు' లనబడుచున్నవి. వైదికసిద్ధాంతములన్నిటికి నీ దశోపనిషత్తులే మూలము. వీనినుండి యత్యంత ముఖ్యములగువాక్యముల నేర్పఱచి వేదవ్యాసమహర్షి బ్రహ్మసూత్రములను రచియించెను. ఈ బ్రహ్మసూత్రములుగాని దశోపనిషత్తులుగాని మహాపండితులకే గోచరము లగుచుండుటచేత వేదవ్యాసు లీ కష్టము దొలగింప బ్రయత్నించి యుపనిషదర్థములను నింకను విశదీకరింపదలంచి మహాభారతమునందలి భగవద్గీతను వ్రాసిరి. ఈవిధముగా నేర్పడిన 'దశోపనిషత్తులు' 'బ్రహ్మసూత్రములు' 'భగవద్గీత' అను మూడుగ్రంథములు 'ప్రస్థానత్రయ' మని చెప్పబడుచున్నవి. త్రిమతాచార్య్యులును వారివారి సిద్ధాంతముల కనుగుణముగా బ్రస్థానత్రయమునకు వ్యాఖ్యానములు వ్రాసియున్నారు.

బ్రహ్మ మొక్కటియే సత్యము. జీవుడు, ప్రకృతి యనునవి లేవు. జగత్తంతయు మిథ్య. అజ్ఞానముచే నిట్లు కనబడుచున్నది. అజ్ఞానము దొలగినచో మనుష్యున కీజగత్తనెడిభ్రమదొలగిపోవును. అంతవఱకును ముక్తిగలుగదు. అజ్ఞానము (అనగా మాయ) దొలగిన వెంటనే బ్రహ్మమే

దా నని మనుష్యుడు తెలిసికొనుచున్నాడు. అదియేముక్తి. శరీరమునం దున్నను నజ్ఞాననివృత్తియైనయెడల వాఁ డిచ్చటనే మోక్షమును బొందినవాఁ డగును. దానినే 'జీవన్ముక్తి' యందురు. జీవన్ముక్తి బొందినవానికి శరీరమున్నను లేకున్నను నొక్కటియే. వాడు సర్వదా ఆనందముగా మాఱి వర్తించుచుండును. బ్రహ్మమునకు గల్యాణగుణములుగాని హేయగుణములుగాని లేవు; అది నిర్గుణము. కేవలచైతన్యమే బ్రహ్మము. తదితర మంతయు మిథ్య. త్రాడు చూచి సర్ప మని భ్రమించినట్లు బ్రహ్మమును జూచి జగత్తని యజ్ఞానముచే భ్రమించుచున్నాము. జ్ఞానబోధచేత నజ్ఞానము దొలగినవెంటనే సర్పభ్రాంతిపోయి సత్య మగుత్రా డెట్లు గనబడునో యట్లే జ్ఞానముచేత జగద్భ్రాంతి పోయి మనుష్యుడు తనబ్రహ్మత్వమును తెలిసికొనును. ఘటమునందును, ఘటము వెలుపలను నొక్కేయాకాశము వ్యాపించియున్నదిగదా. ఘటమున్నంతకాల మాఘటాకాశ ముండి ఘటవిచ్ఛేదనానంతర మంతయు నొక్కేయాకాశ మె ట్లగుచున్నదో యజ్ఞానావృత మైన బ్రహ్మ మజ్ఞాననివృత్త్యనంతరము బ్రహ్మముకంటె వేఱుగా గనిపించదు. ఈయది యద్వైతసిద్ధాంతము. ఇందు జ్ఞానమే మోక్షోపాయము. అది చేకూరినవెంటనే 'అహం బ్రహ్మాస్మి, తత్త్వమసి, సోఽహమ్' ఇత్యాది వాక్యములు వచించునట్లు

జీవుడు తనను దానే బ్రహ్మముగా దెలిసికొనుచున్నాడు. ఈశ్వరారాధన జపతపంబులు మొదలగునవి యజ్ఞాననివృత్తి కొఱకు జేయబడుకార్యములు అని వారి యభిప్రాయము. కేవల నిర్గుణబ్రహ్మమే వారికి గమ్యము. ఈ సిద్ధాంతము ప్రకారము జీవుడేగాక యీశ్వరుడుగూడ నజ్ఞానావృతమైన బ్రహ్మమే. గుణసమ్మేళన మంతయు నజ్ఞానమే గనుక సృష్ట్యాదిగుణముల నావహించిన యీశ్వరుడుగూడ నజ్ఞానియే. నిర్గుణ పరబ్రహ్మము క్షణికము గాక శూన్యము గాక నిత్యము సత్యమునై యున్నది. అద్వైత మతమున మోక్షప్రాప్తికి జ్ఞానమే సాధనము. మోక్షస్థానమనునది వేఱొకటి లేదు. అజ్ఞాననివృత్తియై గుణసంశ్లేషము లేక కేవలము జ్ఞానైకాకారము నొందుటయే మోక్షము. స్వప్నము లేని నిర్మలసుషుప్త్యవస్థ యెంతయానందదాయక మో మోక్షము నట్టిదియే యని యద్వైతసిద్ధాంతము.

మాధ్వసంప్రదాయస్థు లగు ద్వైతుల సిద్ధాంత మిందులకు విరుద్ధము. బ్రహ్మము జీవుడు ప్రత్యేకతత్త్వము లని వారి మతము. సర్వజగత్తునకు సృష్టి స్థితి లయ కారకు డగుపరబ్రహ్మ మెక్కడ! అజ్ఞానపూరిత సంసారాంధకార మున బడి దొర్లుచుండుజీవు డెక్కడ! ప్రారబ్ధమున దగులు కొని కర్మానుభవ మొనర్చుజీవునకు దన్నివృత్తికొఱకు నిరంతరానుష్ఠానవ్రతాద్యాచరణమే మోక్షోపాయము.

అట్టి నిష్ఠాజీవనముచే జీవునకు ప్రతిబంధకనివృత్తి యై నారాయణ పాదారవిందముల సన్నిధికిం జనునర్హత చేకూరును. అట్టి పరమస్థానమునందు అనగా భగవత్పాద సాన్నిధ్యమున జేరుజీవులు సదా శ్రీవైకుంఠనాథుని కటాక్షవీక్షణము లనుభవించుచు దదితర వస్తువైరాగ్య మవలంబించి సేవ లొనరించుచుండుటయే ద్వైతులపరమా వధి. మోక్షస్థానమునసహితము సర్వజీవులకు దమ స్వకీయా కారములే వర్తించు చుండు నని వారి సిద్ధాంతము.

ద్వైతాద్వైతమతసిద్ధాంతములయందు గలకొన్ని క్లిష్టపరిస్థితులకలయికం బొందక యారెంటికినిసవరణయనం దగిన సిద్ధాంతము విశిష్టాద్వైతము. జీవుడు, ప్రకృతి, బ్రహ్మము అనునవి మూడు తత్త్వములు. వీనినే 'చిద చిదీశ్వరులు' అందురు. అద్వైతమునంబోలె చిత్తు అచిత్తు మాయాకల్పితము లగుబ్రహ్మము గాదు. చిత్తు అచిత్తు ఈశ్వరుడు అను మూడు తత్త్వములును సత్యములే. జగత్తంతయు మిథ్య యనియు ఈశ్వరుడు మాయకు లోబడి, అసలే లేని జగత్తును నున్న దని భ్రమించు చున్నా డనియు వచించునద్వైత వాదమును విశిష్టాద్వైతు లంగీక రింపరు. జీవునకును బ్రహ్మమునకును గలయికయే లే దను ద్వైతవాదమునుగూడ వీరొప్పుకొనరు. పరమాత్మ (అనగా బ్రహ్మము) సర్వాంత ర్యామియనియు, ప్రకృతిజీవుల కిరు

పురకును బ్రహ్మము ఆత్మ యనియు, బ్రహ్మమునకు ప్రకృతియు జీవుఁడును శరీరములనియు వీరిసిద్ధాంతములు. అంతర్యామిత్వముచే బ్రహ్మముతో శరీరశరీరిసంబంధము లేని జగద్వస్తు వేదియు లేదు; ఉండజాలదు. బ్రహ్మమే సర్వమునకును ఆత్మ. బ్రహ్మము గుణములు లేనివాఁడు గాఁడు. అనంతకల్యాణగుణములకు నాకర మైనవాఁడు ; ఆనందమయుఁడు ; భక్తజనవత్సలుఁడు; పురుషాకారుఁడు. జీవునకును బ్రహ్మమునకును స్వరూపము నందు భేదము లేదు. కర్మ విచ్ఛేదనానంతరము మోక్షార్హుఁ డగుజీవుఁడు పరమపదమునం జేరి బ్రహ్మసామ్యమును బొంది యనంతకల్యాణగుణముల నధివసించి యానందమయుఁడగు బ్రహ్మముతో నవవిధసంబంధములను గలిగి యనుభవించుచున్నాఁడు. మోక్షమునందలి యానందము కల్యాణగుణోపేతుఁ డగుపరమాత్మయొక్క గుణానుభవమును ప్రత్యక్షముగా నొందుటయే. ఈయది శరీరత్యాగానంతరమేగాని తత్పూర్వము గలుగదు. పరబ్రహ్మానందమెక్కడ! సుషుప్త్యవస్థయెక్కడ! అట్టియానందమునకు వీరిమార్గముభక్తి. భక్తియొక్క కాష్ఠాదశయే ప్రపత్తి. (అనగా సంపూర్ణ శరణాగతి). అహంవృక్షమును వేళ్లతోఁ ఛేదించివైచి, సర్వమునకు బ్రహ్మమే స్వతంత్రుఁడు స్వామి యని శరణాగతి చేయుట ప్రపత్తి. బ్రహ్మము భోక్త, జీవప్రకృతులు భోగ్యవస్తువులు. జీవున కహంకారనిర్మూల

మైననేదప్ప బ్రహ్మమున కర్హంమగునిర్మలభోగ్యవస్తుత్వము చేకూరదు. కనుక శరణాగతి లేక మోక్షము నొందరు.

ఈ త్రిమతములును వేదముపై నాధారపడి యున్నవి. ప్రస్థానత్రయము వీరికి ప్రమాణ గ్రంథములు.

విశిష్టాద్వైతము

ద్వైతాద్వైతములయందు గలకొన్ని క్లిష్టపరిస్థితులను దొలగించి చిదచిదీశ్వరతత్త్వత్రయమును సిద్ధాంతీకరించుచు బ్రహ్మసూత్రోపనిషద్గీతాదులను విశదపఱచిన శ్రీమద్బోధాయనసూత్రానుగుణ మగు విశిష్టఅద్వైతము విశిష్టాద్వైతము. గ్రంథవిస్తరభీతిచే నీయది యిచ్చట సవిస్తరముగా విమర్శింపబడలేదు. పెరియాళ్వార్ తిరుమొళిని భట్టనాథశ్రీసూక్తి యనుపేర ననువదింపబడుట భగవత్సంకల్పముగా స్ఫురించుటవలన దదుపోద్ఘాతమున గొంతవఱకు విశిష్టాద్వైతసిద్ధాంతము విపులముగా లిఖింపబడుగాక !

ఆచార్య పరంపర

పదునాలుగేండ్లప్రాయముననే క్రీ॥ శ॥ 1907 సం॥ మే నెల 17 తేది నాకు వివాహమైనది. అప్పుడు నాసతీమణికి బదునొకండు సంవత్సరములు. వివాహకాలముననే

మా ఆచార్యవర్యు లగు శ్రీ లంకా కందాళ వేంకటా చార్యులవారు సతీసమేతముగా విచ్చేసియుండి మాకిరువు రకును సమాశ్రయణ మొనర్చి మంత్రగ్రహణభాగ్యము నొసంగిరి. నేటివఱకు మాకు గలయాధ్యాత్మికసర్వస్వము వారియనుగ్రహమే. వారికెల్లప్పుడు మాకృతజ్ఞతాపూర్వక నమస్కారములు.

దాదాపు 1933-34 సంవత్సరముల ప్రాంతమున ఉభయవేదాంతప్రాజ్ఞ లగు శ్రీమాన్ కోడూరు నరసింహా చార్యులవారు మాకు తిరుమంత్రార్థకాలక్షేపము ననుగ్ర హించిరి. వారి కటాక్షమున మన సిద్ధాంతమునందు గొంతవఱకు ప్రవేశము గలిగెను. విశిష్టాద్వైతమునందు వారు మాకు గలుగజేసిన యభిరుచికిని పునాదికిని వారి కెంతయు మేము గృతజ్ఞులము.

ఉపనిషద్విద్యాప్రారంభము శ్రీమాన్ ఉపన్యాస భూషణ విద్వాన్ కాండూరు రామానుజాచార్యులవారి సన్నిధిని జరిగెను. ఈశ కేనోపనిషత్తులు వారియొద్ద బఠించితిమి. పఠనతోడనే యాంధ్రపద్యానువాదముగూడ భగవంతుడు మమ్ములను గలముగా గొని జరిపించెను. ప్రతిగ్రంథానువాదమునకును భగవదనుగ్రహము మాయం దిట్లే ప్రసరించుచున్నది. అందువలననే భగవత్కటాక్షము

నిర్హేతుకమను సిద్ధాంతము మాయంతరంగముల నెలకొల్పబడెను.

పిమ్మట శ్రీన్యాయ వేదాంత విద్వాన్ అనందాంపిళ్ల గోవిందప్పయ్యంగార్లవారి కటాక్షమున కఠ ప్రశ్న ముండకోపనిషత్తులపఠనము లభ్యపడెను. ఏ యుపనిషత్తునం దే భాగమైనను వా రనర్గళప్రవాహముగా నుపన్యసింప గలరు. వీరి యఖండవేదాంతజ్ఞానమును జ్ఞాపకశక్తియు నద్వితీయములు. ప్రస్తుతము వీరు శ్రీరంగమున శ్రీరంగనారాయణ జియ్యరు పదవి నలంకరించుచున్నారు. వీరియందు మాకు గలకృతజ్ఞత నెట్లు చూప నగునో దెలియదు. నమస్కార మనిమాత్ర మిట విన్నవింపగలను.

మాండూక్య తైత్తిరీయ ఐతరేయ ఛాందోగ్యోపనిషత్తులు నరసాపురం శ్రీమాన్ న్యాయవేదాంతవిద్యావాచస్పతి తెలికచర్ల కందాడ రామానుజాచార్యులవారి దివ్యసన్నిధిని బఠించితిమి. తర్క-వేదాంత వ్యాకరణ మీమాంసాశాస్త్రములయందు వీరికి గల యఖండపాండిత్యము నే నెచ్చటను గని విని యెఱుంగను. బంగారమునకు బరిమళమువలె వీరి యద్వితీయపాండిత్యవిజ్ఞానమునకు సౌలభ్యము వన్నె దెచ్చుచున్నది. మందసాసంస్థానమున బాతికశతాబ్దమాసానపండితులుగా నుండి విరమించిన పిమ్మట మా కొఱకై వీరు పుత్రికాసహితులై చెన్నపురికి విచ్చేసి యుల్ల

జ్ఞులమై యంధకారమునం దుండిన మమ్ముల నాదరించి యుపనిషదర్థముల బోధించుటయే గాక భగవద్గుణానుభవము ననేకవిధముల గఱపి యనన్యసామాన్యమగు శ్రీభాష్యమును సహితము బోధ గావించిరి. ఇమ్మహామహుల కటాక్షానుగ్రహముల నేమని మేము గొనియాడగలము? చంద్రునకు నూలుపో గన్నచందము గా ప్రేమపూర్వక నమస్కారములతో మాకు గల కృతజ్ఞతను దెలుపుచున్నాడను.

మైసూరియందు మే మున్నకాలమున సాత్త్వాత్తు ఎంబార్ల వంశస్థు లగు మహావిద్వాంసులు బరోడా కళాశాలాపండితులు నగు శ్రీఎంబార్ కృష్ణమాచార్యులవారి సాన్నిధ్యము లభించెను- వారియొద్ద బృహదారణ్యకోపనిషత్తు గొంతభాగము పఠింపగలిగితిని. వారిని దలచినపుడెల్ల వారికిగల స్వతంత్రవేదాంతజ్ఞానప్రాశస్త్యము స్ఫురణకు రాకమానదు. అట్టివారికి నమస్కృతి యొనర్చుటగూడ నా భాగ్య మనియే తలంచెదను.

1944 సంవత్సరమున మైసూరినుండి చెన్నపురికి వచ్చిన పిమ్మట ప్రబంధపఠనసంకల్పము భగవంతు డను గ్రహించెను. శ్రీమాన్ పండిత చక్రవర్తి (తిరుమలనల్లాన్) శ్రీనివాసరంగాచార్యులవారి దర్శనము తటస్థించెను. వీరు నా కాబాల్యపరిచితు లగుటంజేసి యత్యంతాదరముతో దిరువాయ్మొళి కాలక్షేపానందము నా కొసంగి

నాకృతజ్ఞత కెంతయు బాత్రులైరి. వీరి యనుగ్రహమున 'తిరువాయ్‌మొళి' మహాప్రబంధము పఠింపగలిగితిని. ఈ శ్రీముఖసూక్తిగ్రంథమునకు వీరు నాకు గలుగ జేసిన ప్రబంధజ్ఞానమేకారణము. వీరియందు నాకు గల కృతజ్ఞతకు నా నమస్కారపూర్వక వందనములు. వీరు ప్రస్తుతము మద్రాసు సింగముసెట్టి యతీంద్రులుసెట్టి ధర్మస్థానమున గాలక్షేపస్వామిపదవి నలంకరించుచు జెన్నపురమునందలి యాంధ్రులకు సంస్కృత ద్రావిడ వేదాంతగ్రంథములం గూర్చి యుపన్యసించుచున్నారు.

విసువు విరామము లేక ముద్రణాపత్రములత్యంత ప్రీతితో దిద్ది గ్రంథముద్రణమున నాకెంతయు సహాయ మొనర్చిన శ్రీశతావధాని, విద్వాన్ పోతుకుచ్చి సుబ్రహ్మణ్యశాస్త్రులవారికి నా కృతజ్ఞతా వందనములు.

మదరాసు,
మార్చి, 1948

బ. పా.

సమర్పణము

జ్ఞానమనువెన్న పాత్రలో - గ్రాగబెట్టి
భక్తిచక్కెరపాగున - భద్రపరచి
మహితగుణుడగు శఠకోప - మౌని చేయు
మోక్షపుమిఠాయి తిరువాయి - మొళి యనంగ

* * *

అట్టి యుత్తమగ్రంథంబు - ననువదింప
బరమదయ యుంచి మాసతీ - పతులయందు
నన్ను గలముగా గొని యబ్జ - నాభు డిపుడు
వ్రాసె శ్రీముఖసూక్తి శు - భప్రదోక్తి

* * *

నిశ్చలం బగుమానస - నియతి లేక
భక్తియును లేక జ్ఞానసం - పదయు లేక
యుండుమమ్ముల నీరీతి - నుద్ధరించె
నీకటాక్షంబెగాదె ని - ర్హేతుకంబు

కృతజ్ఞత

గీత రచియించి నాకైత - కీర్తి నొసగి
ఈశ కేన కఠ ప్రశ్న - లెరుగ బల్కి
ముండకోపనిషత్తును - బూర్తిచేసి
యటులె మాండూక్య తైత్తిరీ - యైతరేయ
ముల ననువదించి ఛాందోగ్య - మును రచించి
యన్నిటికి గ్రంథకర్త నే - నైనయట్లు
పేరు నాకొసంగియును దృ - ప్తిని వహింప
కిపుడు శ్రీముఖసూక్తి వ్రా - యించికొంటి
విట్టి నీచిద్విలాసంబు - లెరుగదరమె
యెల్లయపు డిట్టిదయనె న - న్నేలుకొనుము

*   *   *

కలదుగా బృహదారణ్య - కం బొకండు
పరమసత్కీర్తి గన్న శ్రీ - భాష్య మొండు
ద్రావిడంబున మూడువే - దంబు లొండు
నెట్లు వ్రాయింతువో వీని - నింకమీద

శ్రీముఖసూక్తి

ప్రథమ శతకము

ప్రథమ దశకము

(పరత్వనిర్ణయము)

అతిశయంబుల కెల్ల న - త్యధిక మైన
యతిశయం బగునానంద - మశ్రమముగ
గల్గి భాసించునమ్మహా - ఘను డెవండొ

*　　　*　　　*

జ్ఞానశూన్యత, యన్యశే - షత్వ బుద్ధి,
దనకు దా నీశ్వరుడ నను - తలపు గనుట,
యిట్టియజ్ఞానముల నశి - యింపజేసి,
పొదుగు పట్టనిక్షీరంబు - భూమిమీద
గార్చుధేనువువలె గటా - క్షంబు పొంగ
భక్తిరూప మాజ్ఞానంబు - పరగునట్లు
కరుణ నామీద జల్లుర - క్షకు డెవండొ

*　　　*　　　*

భగవదనుభవానందసం - బంధమందు
భంగ మనియెడుమరణంబె - రుంగనట్టి
నిత్యసూరుల బాలించు - నేత యెవడొ

*　　　*　　　*

అట్టి పరమపూరుషుని స - ర్వార్తిహారము
లైన దేదీప్యమానపా - దారవింద
ములనె సర్వదా యాశ్రయం - బుగ దలంచి
సల్పుమీ జీవనము మాన - సంబ ! నీవు 1

మనసు నంతర్ముఖంబుగా - మరలజేసి
మలినము లగుకామాదుల - మాపుసేయు,
జెలగి వికసించి పైపైకి - మొలకలెత్తు
మానసికపుజ్ఞానంబుచే - గాన దగిన
ప్రత్యగాత్మకు సము డైన - వాడు కాడు

* * *

ఇంద్రియంబుల శక్తిచే - నెరుగదగిన
భౌతికపదార్థములవంటి - వాడు కాడు

* * *

అట్లు చిదచిద్విలక్షణుం - డగుటగాక
జ్ఞానమయమూర్తిగా బ్రకా - శంబు గాంచు

* * *

మరియు నిరతిశయానంద - మయు డతండు
జరుగుచున్నట్టి జరిగిన - జరుగనున్న
కాలములయం దతనికంటె - ఘనుడు లేడు
మరియు దొరకడు వాని స - మానుడేని

* * *

ఇవ్విధంబున నాత్మల - కెల్ల నాత్మ
పరమపూరుషుడే నాకు - ప్రాణ మెపుడు 2

ఒండు గలవా డటంచు వే - రొండు లేని
వా డటంచు దలంపంగ - వలనుపడదు
అది పరిచ్ఛిత్తి యల్పత్వ - మనెడు దోష
ముల నెరుంగని నిత్యవి - భూతి యగుట

* * *

అవనిక్రిందిపాతాళంబు - లాది గాగ
బరమపదమున కీవలి - వైపువరకు
జెలగు సర్వలోకములయ - చిత్పదార్థ
చిత్పదార్థాళి కెల్లను - శేషి యగుచు,
జగతి నింద్రియములకు గో - చరము లైన
వస్తువులప్రత్యణువునందు - వ్యాప్తి జెంది,
వానిసుఖదుఃఖములకు సం - బంధపడని
దేవు నానందమయు నద్వి - తీయు జేర
గల్గితిమి యిట్టి దాశ్చర్య - కరము గాదె 3

మనము వాడు వీడు - మధ్య నుండెడివాడు
నామె యీమె నడిమి - యామె యేమె
తమరు వారు వీరు - దాపున నున్నవా
రదియు నిదియు నడిమి - యదియు నెదియు

ఇచట నున్నయవియు - నివియు మధ్యవియును
నవియు మంచిచెడ్డ - లనెడియవియు
జరిగినవియు మరియు - జరగబోవునవియు
నన్ని యతడె యంత - రాత్మ యగుట 4

జగతి సాధారణంబుగా - జనులయందు
వారివారికి జ్ఞానాను - సారము లగు
మతములం, దమయిష్టదే - వతలె దమకు
ఫలము లొసగెడువా రంచు - దలచి, వారి
పాదముల జేరి చేతు రు - పాసనములు

* * *

ఐన నాయిష్టదైవంబు - లాశ్రయించు
నట్టిభక్తులకోర్కెల - ననుసరించి,
ఫలము వా రిచ్చుటకు సమ - ర్థు లగునట్లు
పరమపురుషుండు వారిలో - పల వసించి,
ఎవ్వ రెవ్వ రేవిధముగా - నెంచి పూజ
సేతురో ? వారికెల్ల వి - శిష్టరీతి
ఫలముల నొసంగు దానె యు - పాస్య మగుచు 5

లోకమున నిల్చుటయును గూ - ర్చుండుటయును
పండుకొనుటయు దిరుగుచు - నుండుటయును
వివిధరీతుల గలవు ప్ర - వృత్తివిధులు ;

నిల్వకుండుట కూర్చుండ - నేర కుంట
పండుకొనకుంట తిరుగక - యుండుట యన
వివిధములు గాగ జెలగు ని - వృత్తివిధులు ;
ఈ ప్రవృత్తినివృత్తుల - నెల్లయపుడు
దాల్చి చేతనాచేతన - తతి చరింప
గల్గుటయును నాస్వామిసం - కల్పముననె

*　　*　　*

ఇవ్విధమున నతనిచర్య - లిట్టి వనుచు
నెరిగి వచియింపగా రా ద - దెవ్వనికిని
అతడు లోకవిలక్షణం - బగుస్వభావ
యుతు డటం చని దెల్పు వే - దోక్తులెల్ల

*　　*　　*

లోకమందు బదార్థస్వ - రూపములును
జర్యలును వానిసంకల్ప - సంభవములె 6
అవని జల మగ్ని వాయువు - నాకసంబు
ననెడి యైదింట గల్గుప - దార్థసమితి
దానె యని చెప్పున ట్లుపా - దానకార
ణం బగుటెగాక ; మనశరీ - రంబునందు
నాత్మ స్వామిగా వ్యాపించు - నట్లు వస్తు
బృందమున నెల్లయెడల వ్యా - పించియుండు ;

*　　*　　*

ఇట్లు సర్వవస్త్వంతర్బ - హిః ప్రదేశ
మందు వ్యాపించి తేజోమ - యంబు లైన
వేదవాక్కుల జగతిని - వేద్యు డగుచు

* * *

ప్రళయమున ద్రింగి పిమ్మట - బ్రభవ మొసగి
స్థితిని గలిగించి జగతి ర - క్షించు నతడె 7
బ్రహ్మ మొద లగుసర్వదే - వతల కేని
స్థితి యెరుగరాని మూలప్ర - కృతికి ముఖ్య
కారణం బౌచు సృష్టించి - కడకు దాని
నేకకబళంబుగా భుజి - యింప గల్గు
ప్రళయకాలాంతకుం డాప - రాత్పరుండు

* * *

త్రిపురసంహార మొనరించి - త్రిభువనముల
హరణ మొనరించురుద్రాంత - రాత్మ యగుట,
దేవతలకెల్ల జ్ఞానసం - తృప్తి గలుగ
జేయువాడును జగతికి - సృష్టికర్త
యైన బ్రహ్మదేవున కంత - రాత్మ యగుట,
నాతడే బ్రహ్మ, రుద్రుండు - నాతడె యగు 8
ఉన్నవా డన్న-చో నాత - డున్నవాడె;
యీ ప్రకాశించుజగతియం - దెల్ల స్థూల
వస్తురూపంబు లతనిరూ - పములెగాన;

* * *

ఉండలే దన్నగాని వా - డున్నవాఁడె ;
జగతిదృష్టి కగమ్యగో - చరము లైన
వస్తువులయప్రకాశస్వ - భావరూప
ములును వానిసూక్ష్మాకార - ము లగుగాన

* * *

కనుకఁ నుండుట లే కుంట - గా వచింప
బడుట వానిగుణంబు లై - పరగుకతన
భావమును నభావంబు నా - బరగునట్లు
రెండువిధముల నతఁడు వ - ర్తించుచుండు

* * *

అన్నిటను గల్గు నాతని - వ్యాప్తి, యెందు
లేదు దాని కెన్నఁడును వి - చ్ఛేదనంబు 9
చలువ వెదజల్లి యీ ప్రపం - చంబుచుట్టు
వ్యాపకం బై నజలనిధి - యణువులందు
నన్నిటనుగూడ నాతండు - వ్యాప్తి నెందు

* * *

ఆకసముకంటె సర్వలో - కాళికంటె
నెంతయో పెద్ద యైనస - ర్వేశ్వరుండు
ఇట్టిపరమాణువుల జొచ్చి - టిరుకుగాదె
యనగ జెల్లదు ; వా డిట్టి - యణువునందె
యతివిశాల మహాబ్రహ్మాండ - మందువలెనె
పరగు మిక్కిలి సూక్ష్మరూ - పము ధరించి ;

అట్టులే భూమి యాకాశ - మాది యైన
భూతమండలిప్రత్యణు - వున నతండు
సూక్ష్మరూపంబు ధరియించి - చొచ్చియుండు

* * *

సూక్ష్మవస్తువులం దతి - సూక్ష్మము లగు
క్షుద్రకాయంబులందును - జొచ్చు నతడు

* * *

స్వయముగా బ్రకాశించెడు - సత్పదార్థ
ము లగుజీవులయందు లో - పల వసించి
తనయునికి వానికిం దెలి - యనివిధమున
వ్యాప్యములకును దెలియని - వ్యాప్తి చెందు

* * *

అట్లు తనశరీరంబు లో - నఖిలవస్తు
జీవసంతతి తనయందె - నేర్చుకొనును
బ్రళయకాలంబునం దాప - రాత్పరుండు;
ధృతము లగుప్రమాణముల సి - ద్ధించువాడు

ధరణి దానిస్వభావ మా - ధారకతయు
దహనుడును వానినై జంపు - దాహకతయు
జలము దానికి సాజ మా - చల్లదనము
వాయువును దానిగుణ మగు - బలము, నాక
సమును దానిస్వభావ మా - శబ్దగుణము

అన్నిటికిని నంతర్యామి - యగుచు, దానె
యన్ని యనదగు సర్వేశ్వ - రాంఘ్రియుగము
నకు సమర్పించు నా తిరు - నగరవాసు
డైన శఠకోపమౌని శ - బ్దార్థసంయు
తంబుగా రచించినసహ - స్రంబునందు
ప్రథమదశకంబు పూరుషా - ర్థప్రదంబు 11

ప్ర థ మ శ త క ము

ద్వి తీ య ద శ క ము

(ఉపదేశము)

భగవదితర మౌవిషయసం - బంధములను
వాసనలతోడ బూర్తిగా - వదలుకొనుడు

*   *   *

అట్లు ప్రతిబంధకవృత్తి - యైనపిదప
నాత్మలకునెల్ల నెవడు ని - యామకుండో
యీశరీరంబులకు నెవ్వ - డీశ్వరుండో
పరమపదమున కెవ్వండు - ప్రభువరుండో
యట్టి సర్వేశ్వరునివస్తు - వైనయాత్మ
నాతనికె సమర్పించుభా - గ్యంబు గనుడు 1

ఆత్మవాసం బొనర్చుకా - యంబులెల్ల
మెరుపుకంటెను మిగుల న - స్థిరము లగుట
వానియల్పత్వ మస్థిర - త్వము నొకింత
మనసునకు దెచ్చి యోజించు - కొనుడు మీరె 2

ఆత్మ దేహం బనెడిభ్రాంతి - యమరి యుంట
యీశ్వరుండను నే నని - యెడితలంపు
ఇట్టియపురుషార్థముల వ - హించుకతన
నే ననుస్వతంత్రబుద్ధి జ - నించుచుండు ;
మహిని సర్వంబు నీశ్వర - మయము గనుక
నాది యనుమమకారం బ - నర్థదంబు ;
ఈయనర్థంబులను రెంటి - నిపుడె మీరు
వేరుతోడనె పెకలించి - విడిచి వైచి
చెడిననావ తీరంబును - జేరినట్లె
స్వామియాశ్రయమును బొంద - బరుగు లిడుడు

* * *

అఖిలసంసారులకు నాత - డౌషధంబు
ఆత్మలకు వానివంటి శ్రే - యస్కరుండు
కలుగ డన్నచో నధికుండు - కలుగునొక్కొ 3

వానిరూపం బచేతన - వస్తువులను
జేతనపదార్థములను మిం - చినది సుమ్మి ;

బాహ్యసంబంధములనెల్ల - వదలిపెట్టి
యానమ స్తకల్యాణగు - ణాన్వితునకు
శరణ మొనరించి వానియా - శ్రయము గొనుడు 4

ప్రకృతిసంబంధములు మిమ్ము - బాసె నన్న
నాత్మసందర్శనము ప్రాప్త - మైనయట్లె
దానినే యంద్రు కైవల్య - ధామ మనుచు

* * *

అంతకంటెను శ్రేయస్క - రార్థలాభ
మంద దలచెదరేని మీ - రాత్మరూప
దర్శనము క్షుద్ర మగుట న - ద్దాని విడిచి
భగవదితరసంబంధము - ల్బారదోలి
స్వామినే గోరి వానియా - శ్రయము గొనుడు 5

ప్రేమరూపు డో గాన స - ర్వేశ్వరుండు
సంగ మనునది వాని వా - సస్థలంబు
గనుక సర్వభూతసముండు - గా జెలంగు

* * *

అతనితో నీవు సంగంబు - నభిలషించి
యాతడే సర్వ మనుజ్ఞాన - మభ్యసించి
సర్వవిధసేవ లతనికి - సలుపవలయు

* * *

(నిర్మలులు గాఁగ దనసీమ - నిలిచియున్న
నిత్యసూరులపై ప్రేమ - నిలుప నేల ?
జగతి మోహాంధులై వినా - శంబు నొందు
భూరియజూను లగువారి - బ్రోవ వలదె ?
యనుచు వైకుంఠు డమరుల - యందు రక్తి
మాని వాత్సల్యమును దాల్చు - మనుజులందు) 6

ఇందు నందును వైకుంఠ - మందుగూడ
జెలగునుభయవిభూతుల - చెలువ మెల్ల
నీశ్వరునివై భవంబుగా - నెరుగవలయు ;
ఈవిధంబుగ నిద్దాని - నెరిగి నీవు
దాన నొకభాగ మే నను - తలపు జెంది
పాత్రుడవు గమ్ము వానిసం - బంధమునకు

* * *

కడలిలోపల గలజీవ - గణములెల్ల
కడలిలోనవె సర్వసౌ - ఖ్యంబు లందు ;
కడలిసంబంధ మెరుగని - కట్టెపుల్ల
నైన నత్తరంగశ్రేణి - యవల ద్రోయు ;
అట్లె స్వస్వామిసంబంధ - మరయుదేని
వానివస్తువ వైముక్తి - వడయుగలవు 7

బాహ్యవిషయక మైనప్రా - వణ్య మొందు
మనము నంతర్ముఖంబుగా - మరలజేసి
పరమపురుషుని ధ్యానింప - బంచితేని,
అట్టియానంద మంతంత - యగుచు బొంగి
వాక్స్వరూపంబు దాల్చి వె - ల్వలికి వచ్చు;
పిదప భగవంతుచరణార - విందములకు
దాస్య మొనరింప గాయంబు - తత్తరించు

* * *

ఇట్లు చరియింపవలసిన - ట్లీశ్వరుండు
సృష్టిచేసిన వీని చ - రించువిధము
చక్కగా జూచి యితరప్ర - సక్తి మాని
స్వామియాశ్రయమున బ్రవే - శం బొనర్చు 8

హృదయ వాక్కాయముల మూటి - నీశ్వరునకు
నర్పణ మొనర్చ, దత్ప్రాప్తి - నడ్డగించు
సకలవిషయంబులును దామె - వికలము లగు

* * *

ఎల్లయజ్ఞానములకును - హేతు వైన
యాశరీరంబు విడిపోవు - చెప్పు డనుచు
గాచియుండువు పురుషసం - గంబుకొరకు
గాచి యువ్విళులూరెడు - కాంతవోలె 9

స్వయముగా దమంతట బ్రకా - శంబు గనుచు
గరము నానంద మనుజ్ఞాన - కాంతి గలిగి
గణుతి సేయంగ శక్యంబు - గానియట్టి
జీవకోటులన్నిటికిని - శేషి యగుచు
నాశరహితకల్యాణగు - ణముల కెల్ల
ఖని యనం దగునారాయ - ణుని సమస్త
సత్ఫలము లిచ్చుదృఢతర - సాధనంబు
లై నపాదారవిందంబు - లాశ్రయింపు 10

ఇల దటాకసమృద్ధ మై - చెలగుచుండు
తిరునగరి నున్న శఠకోప - పరమమౌని
స్వామికల్యాణగుణపరం - పరలగూర్చి
కరుణ బల్కినవేయిపా - శురములందు
దశక మొక్కటి యిది శుభా - ర్థప్రదంబు 11

ప్ర థ మ శ త క ము

తృ తీ య ద శ క ము

(భక్తి)

(రామరావణ ఘోరసం - గ్రామమందు
లక్ష్మణుం డిల మూర్ఛిల్ల - రావణుండు

ఎత్తికొనిపోయి చెరబెట్ట - నెంచి, దగ్గ
రించి హస్తంబులెల్ల జో - డించియెత్త
మంచుకొండయొ మేరువో - మంథరంబొ
యన నచంచలు డయ్యె రా - మానుజుండు ;
పరుగులిడివచ్చి దశరథు - పట్టికడకు
నాంజనేయుండు రావణు - నవలద్రోసి
యేకహస్తంబుతో బట్టి - యెత్తికొనియె ;
పుష్పమాలిక నెత్తెడు - పోల్కి దోప

* * *

శత్రుమిత్రులపట్ల న - సాధ్యసాధ్య
భావములపూన్కి స్వామిస్వ - భావముగద)

* * *

భక్తి పురుషున కుత్తమై - శ్వర్య మగుట
లేశ మైన నయ్యది దృఢ - పాశమువలె
బరమపురుషు బొందుట సుల - భం బొనర్చు ;
అతడు సులభుండు భక్తాళి - కగునుగాని
వానియాధారమును దలం - పకయె స్వప్ర
యత్న మొనరించువారి క - త్యంతదుర్ల
భుం డగుట గాక ; యుండు న - ద్భుతుడు నగుచు.

* * *

సర్వసౌరభములకు వా - సస్థల మగు

జలజమం దుద్భవించిన - సరసిజాక్షి
హృదయమును జూరకొనియెడు - నీశ్వరుండు

* * *

భక్తికంటెను వేరైన - పథములందు
బడయుటకు దుర్లభుండు-నా - స్వామి యెపుడు

* * *

అవనిధరమును మోసి క్షీ - రాబ్ధి చిలికి
సుధను బంచిన యాజగ - త్సూత్రధారి,
గవ్వము ధరించి యొక గోప - కాంత శ్రమము
పడి చిలుకువెన్న దొంగిలిం - పంగ, నురము
త్రాటితోడుత బంధించి - రోట గట్ట
బెంగపడినట్లుగా వెక్కి - వెక్కి యేడ్చె;
ఎట్టిసౌలభ్యమో దీని - నెరుగరాదు;
తత్పరత్వంబునకు నేని - దరిదలిర్ప
నోపు; సౌలభ్యమున కుండ - నోపునొక్కొ 1

పరమసౌలభ్య మతని స్వా - భావికంబు;
(సారథిత్వంబు వహియించు - సమయముననె
విశ్వరూపంబుగూడ జూ - పించినట్టి)
అతని జన్మములకు నద్దు - నాపు గలదె
యవి యసంఖ్యాకములు గాగ - నలరుకతన;

* * *

అతని కల్యాణగుణము ల - నంతములుగ
సర్వకాలంబులం బ్రకా - శంబు గాంచు

* * *

ఆది యనునది లేక యం - త్యంబు లేక
భాసురం బైన జ్ఞానరూ - పము వహించు ;
బరమపదము నొసంగు స - త్పురుషు డతడు
అట్టి శక్తి స్వభావాదు - లతనివెగద !
వాడు చల్లనికృప జూపి - భక్తజనుల
కతిసమీపంబునం దుండి - కాచుచుండు ;
ఇతరులకు దూరముగ నున్న - గతి దనర్చు 2

ఫలములెల్లను బరిపక్వ - పరచు ధర్మ
మార్గములలోన నతిశయ - మహితు లగుచు,
అద్భుతము లైన సృష్టి ల - యములు మరి య
వాంతరవినాశము లగు వ్యా - పారములును
నతివిధేయత దమయాజ్ఞ - ననుసరింప,
జతురు లైన బ్రహ్మాదిదే - వతలె గాక
సర్వచేతనాచేతన - సంతతియును
దనప్రకారంబు లగుటచే - దానె యనగ
నలరు నారాయణుని యనే - కావతార
గూఢచరితంబు లెరుగ శ - క్తుం డెవండు 3

బహుసహస్రము ల్నామరూ - పములు గల్గి
వర్తన మొనర్చువాడు నా - స్వామియొగద
స్వప్రయత్నంబుచే నెంత - జ్ఞానులైన
ఇట్టినైజంబువా డని - యెరుగ రాని
సర్వశక్తి సంయుతుడు నా - స్వామియొగద
శరణు చెందినవా డెంత - స్వల్పుడైన
దన స్వభావంబునెల్ల గ - న్గొనెడురీతి
జ్ఞాన మొసగెడువాడు నా - స్వామియొగద
అట్టి నాస్వామి కొక్కపే - రైనగాని
యాకృతియుగాని యుండలే - దని వచింత్రు
లేక యుండుట యెన్నడు లే - దటంద్రు
ఇట్లనాశ్రితు లాశ్రితు - లెల్లయపుడు
వాదము లొనర్చు చుందు ర - వారితముగ 4

వేదబాహ్యంబులైన ష - డ్విధమతముల
బాధలు శమింప, భక్తిప్ర - పత్తివిధుల
దెల్పుగీత వచించి బో - ధించువాడు
గణన కెక్క డౌకల్యాణ - గుణసమూహ
ముల బ్రకాశించునమ్మహా - పూరుషుండు
ప్రేమరూపంబు దాల్చి గా - న్పించువాడు
ఆమహాపూరుషునియం ద - నన్యభక్తి

నెరపి యడకువ వహియించి - పరపథముల
యెడల దృష్టు లన్కలుపుల - నెత్తివైచి
వానియెడల బ్రవృత్తితో - వానివిషయ
మైనజ్ఞానంబు బూని బా - హ్యంబు లైన
విషయముల సమూలంబుగా - విడువవలయు

దశదిశలనెల్ల వ్యాపించి - తనరునట్టి
ప్రాకృత పదార్థములకు వి - లక్షణంబు
గా జెలంగెడునాత్మ సా - క్షాత్కరింప
జేసికొన దగు, నిత్య మా - చింతనమున
జ్ఞానమున మననంబున - శ్రవణమునను

* * *

అంతమాత్రంబుచే నేమి - యైనయట్లు;
పరమపురుషుని తత్త్వ స్వ - భావరూప
దర్శనము దానిచే బొంద - దగునె నరుడు

* * *

కనుక చేతనులార! మీ - మనమునందు
హరిహరబ్రహ్మ లనెడుత్ర - యంబులోన
రక్షకుం డెవ్వడో మరి - భక్షకుం డె
వండో నాభి జనించిన - వా డెవండో
తగుప్రమాణంబు లున్న శా - స్త్రముల జదివి,

యెవనియెడ బరత్వము నిర్ణ - యింపబడెనో
చక్క నౌయోజనల విమ - ర్శన మొనర్చి,
మనసుకింపగువాని నొ - క్కనిని గూర్చి
శ్రవణ మనన తపంబు ల - చంచలముగ
జరిపి ధ్యానించి వానినే - శరణు చొరుడు 6

ఒక్కఁడే యాత్మ మూఁడుగా - నున్నదొక్కొ
అట్లు గాకుండ మూఁడుకా - యంబులందు
వేరువే రాత్మ లీరీతి - జేరిరొక్కొ ;
ఎరుగ శక్యంబు గానట్లు - మెరయుచున్న
యతులతేజోనిధి యనంగ - నఖిలలోక
రక్షకుం డై నయాదినా - రాయణుండు,
నిగమనాదంబు సర్వదా - నెరపుచున్న
వదనములు నాల్గు ధరియించు - వనజభవుడు,
లోకసంహార మొనరించు - రుద్రమూర్తి,
యన ప్రసిద్ధమై మూర్తిత్ర - యంబు చెలగు

* * *

వారివిషయంబు నిష్పక్ష - పాతబుద్ధి
బూని తర్కించుకొనుడా మీ - మానసమున

* * *

మూఁవురకును బరత్వంబు - పొసగ దనియు
నొక్కఁడే పరమాత్ముఁడై - యుండు ననియు

సర్వజన సుప్రసిద్ధ వి - షయము గాన
పురుషు లిర్వురం దీశ్వర - బుద్ధి మాని
పరమపురుషు నెరెంగి స - ద్భక్తి వాని
నాశ్రయింపుడు బ్రతికియు - న్నపుడె మీరు 7

పరమపురుషునం దనుమాన - పడుట యనెడు
కల్మషము మానసమునుండి - కడిగివైచి,
అనుదినంబును శ్రీమంతు - డైనస్వామి
పాదకమలంబులనె యాశ్ర - యం బొనర్ప,
దెరపి లేకుండ మనల బా - ధించుచున్న
క్రూరములును ననాదు లౌ ఘోరపాప
సంచయము పాసి తొలగు త - త్క్షణమె; పిదప
నేకొరంతయు మన కుండ - దెప్పుడేని

* * *

మరణకాలమునందు న - మ్రత వహించి
పరమపురుషుని మనమునం - భక్తి దలచి
ప్రాణముల వీడునెడల శ్రే - యస్కరంబు 8

కుక్షికుడివై పు త్రిపురాంత - కుని ధరించి
పొచ్చెమెందును లేనినం - పూర్ణవిధిని
జగములకు సృష్టి చక్కగా - సలిపినట్టి
నలువనేగాక, తజ్జగం - బులనుగూడ

నతివిశాలంబుగా నాభి - యందు నిలిపి ;

* * *

తనకడుపునందు బుట్టిన - తనయుసృష్టి
నైనలోకంబు లల్పంబు - లని తలపక,
భక్తులకు దర్శనానంద - పారవశ్య
మొసగి వారిని సంతృప్తి - నొందజేయ
నాత్మమాయచే స్వయముగా - నవతరించె ;
ఎంత చెప్పిన, గుణ్షి నం - తంత పెరుగు
నిట్టిగుణములు వర్ణింప - నెవరితరము ;

* * *

తలపదలపంగ వ్యామోహ - దాయకములు ౧
సంశయములు పొందనిమాన - సములు గల్గి
శుద్ధులగుచు బరిజ్ఞాన - సిద్ధులైన
దేవతానీకమునకును - దిగ్భ్రమంబు
గలుగ జేసెడునాశ్చర్య - కరవిచేష్టి
తములవా డవతారాద్భు - తములవాడు ;

* * *

అట్టియాశ్చర్యములు వాని - యందు జూడ
నాకసముకంటె గొప్పవి - యై చెలంగు

* * *

ఈప్రపంచంబు సర్వంబు - నేకపాద

మునసె గొల్చెదిఘనఘనా - ఘనసువర్ణ
కాంతియుతు మనోహరపాద - కమలములను
అన్యచింతల విడనాడి - యనవరతము
మరవక స్మరింతు మెత్తు న - మస్కరింతు
కరశిరంబులతో బట్టి - కౌగిలింతు ;
అమరులకు జీవితాశ్రయ - మగువిధమున
బాలసంద్రంబు మథియించు - పరమపురుషు
గూర్చి వనమయం బగుకురు - కూరునగర
వాసశతకోపరచితస - ద్వాక్యసేవ
మైనపద్యసహస్రంబు - నం దృతీయ
దశక మియ్యది ; దీని నా - దరముతోడ
బఠన మొనరించువార ల - ప్పరమపదము
చేరి యచ్చట గలనిత్య - సూరులవలె
జననమరణంబులను మాని - సంచరింత్రు 11

ప్రథమశతకము.
చతుర్థ దశకము

(సందేశము)

సదుపకార మొనర్ప నా - సక్తిగలిగి
యతిమనోహర పక్ష ద్వ - యంబుగల్గి

సత్వరంబేగ గల సార - సద్విజంబ!

* * *

పరమదయ బూని నీవు నీ - భర్త గలిసి
విరహిణినై కృశియించునా - విధము గాంచి
స్వార్థముగ దీని మీహృద - యమున దలచి
పాప మని నన్ను గనికరిం - పంగవలయు;

* * *

కఠినపక్షయుక్తుం డైన - గరుడు నెక్కి
వానినే ధ్వజముగ గల - స్వామికడకు
నార్త నై ననాదూతవై - యరుగవలయు;
నాపనుపుదాన వగుని న్న - నాదరించి
యతడు సుముఖుండు గాక నీ - యం దొకింత
ద్వేషమును బూని నిను జెర - బెట్టెనేని,
దాన నేచెడుంగును నీకు - దగులబోదు;

* * *

ఇల బరోపకారార్థమె - యేగువారి
కట్టికష్టంబులెల్ల శ్రే - యస్కరములు
పతులు పతులు నొక్కోవెల - జంటలార!
పుండరీకాక్షు డైననా - పురుషుకడకు
నాకు దూతలుగా నేగ - నాయవస్థ

లెరుగ బల్కినయెడల, మీ - కేమి భయము
పరమకరుణయె మీస్వభా - వంబు గాదె

* * *

అకట నాపాపబాహుళ్య - మాది లేని
దగుటవలన నాస్వామిపా - దారవింద
సన్నిధిని జేరి స్వయముగా - సంతసమున
నాంతరంగికసేవ చే - య్యంగనైతి ;
సాధనాంతరముల బూన - శక్తి లేక
శరణు చొచ్చిన నన్నునా - దరణసేసి
తొలగద్రోయుట న్యాయ్యమై - తోచెనొక్కొ 2

అతులితానందపరులైన - హంసలార
భాగ్యవశమున జేరి ద్వం - పతులు గాగ
గలసి విహరించునోమంద - గమనలార

* * *

(శాస్త్రవిహితమైనవివాహ - సత్ఫలమున
సరసదాంపత్యములు మీకు - సంభవించె ;
అట్లు గాకుండ నావివా - హంబు విధి న
తిక్రమించిన దాట నీ - తీరు గల్గె)
దీర్ఘయోజన లొనరించు - ధీయుతుండు
వామనస్వరూపము దాల్చు - బ్రహ్మచారి

భక్తుడై యుండుబలిచక్ర - వర్తియొద్ద
మూడుపాదంబులకు జాలు - భూమి గోరి
స్వర్గమర్త్యము ల్జేకొను - వంచకుండు
అట్టి పురుషునిజేరి యి - ట్లనుడు మీరు

* * *

"మతివిహీన నౌనాపాప - మతులితంబు
అనుభవముచేత నెన్నడు - నడి తొలంగ
దనుచు దుఃఖించి యొకకాంత - స్వాంతమందు
దిగ్భ్రమము జెంది నిను గోరి - తిరుగుచుండె
గనుక రక్షింపరమ్మ శ్రీ - ఘుం"బటంచు 3

నాస్వభావమృదుత్వగు - ణంబు లెరిగి
దయ యొకింతైన మనమున - దాల్పకుండ
నిట్లు విక్షిపింపరా దని - యెంచనట్టి,
యంతరుష్ణబహిశ్శీత - మైననీల
మేఘుముం బోలుస్వామి స - మీపమునకు
నేమివార్తలు పంపింతు - మీముఖమున
ఎరిగియుండియు గరుణ వ - హింప డాయె

* * *

"మంచి దైనట్టియాఘ్రాణ - మించుకైన
నామెదరి నిల్వ దింక మీ - యండనేని

నిలిచినను నిల్వ నగు"నని - పలికె మీరు
వాచికం బిడుసుకృతంబు - పడయరమ్మ

*   *   *

ఇంతమాత్రపువా ర్త మీ - రింద్రనీల
వర్ణశోభిత లగుక్రౌంచ - పక్షులార!
చెప్పెదరొ చెప్పరో నాకు - జెప్పరమ్మ 4

జలము పారెడువనపరి - సరములందు
నాలుబిడ్డలరక్ష కా - హారవస్తు
నిచయసంపాదన మొనర్చు - నీరుకోడి!

*   *   *

పరు లపేక్షింపకయె యాప్ర - పంచ మెల్ల
సప్తభువనము ల్కుక్షి ర - క్షణ మొనర్చి
పిదప సృష్టించి పాలనా - విధుల సలుపు
భారము వహించునట్టినా - స్వామి కిప్పు
డతనిసృష్టిలో నేకాంశ - మైననన్ను
బాపి ననువంక ని ల్లెడ - బాయ దగునె

*   *   *

(జగతి జనులకు జేయుర - క్షణకునేని
కాంత నై యున్న నే నర్హ - గాకపోతి)

*   *   *

జీవనిచయ స్వరూపంబు - స్థితి లయంబు

తన కధీనంబు లై యుండ - దా బ్రకారి
యగుచు వాని ప్రకారంబు - లుగ ధరించి
వానిలోపము ల్దనకు లో - పములు గాగ
జూచునారాయణుని నీవు - చూతువేని,
కంట నీరీతిగా నీరు - గార్చునాకు
నతనికడనుండి యొక్కవా - ర్తైన దెమ్ము 5
ప్రథితగాంభీర్యసౌందర్య - వంత మైన
తుమ్మెదా! నాదయాసము - ద్రు డగుస్వామి
గాంచినపు డిట్లు నామాట - గా వచింపు

* * *

కరుణ మాలినమీరు మీ - కాంతయెడల
గొంతదయ యుంచి ప్రాణంబు - లంతరింప
కున్న యప్పుడె, సుగుణసం - పన్ను డైన
గరుడు నాయమ్మవీథివై - పరుగునట్లు
నడుపవలయును దుద కొక్క - నాటనైన
(పచ్చి యొకకొంత మైన గ - న్పట్టునపుడె
చినుకుడు పడునేని కొమ్మకు - జిగురువెట్టు)

* * *

ఇంతకును నామెయందు ద - ప్పేమి గలదు 6
చెల్వములప్రో గొనర్చెడి - చిలుకపిల్ల
నిన్ను గాంచిన నామనో - నేత్రవిషయ

మైనసొబగెల్ల మనమునం - దావరించి
మెముకలం దాకి వానిని - హింసచేసె
నీవు నే బెంచుచిలుకవు - గావె చెప్పుమ

*   *   *

శల్యముల రంధ్ర మొనరించి - సరము గాగ
దారమున గ్రుచ్చె నన శీత - మారుతంబు
బాధ గలిగించు చున్నది - బహువిధముల

*   *   *

ఆదయారూపిణియగు లో - కైకమాత
తోడ విహరించుస్వామి నా - దోషములనె
తలపునం దుంచి దయమాలి - యలుక బూనె
గాని, దయ జూప బ్రతిబంధ - కంబు లైన
తప్పు లే నేమి చేసితో - తలపు మనుము. 7

నే ననుభవించుదుస్థితి - నిఖిలలోక
రక్షకుం డగుస్వామిన - మక్షమందు
విన్నప మొనర్పవై తివి - చిన్నిచిలుక
ఇంతవరకును దెచ్చితి - విట్లు చేసి

*   *   *

దీప్తిమంత మై వెల్గు నా - దేహకాంతి
శ్లాఘ్య మై యొప్పుసొగసని - చక్కదనము

క్రూరదురవస్థవలన బో - గొట్టుకొంటి

* * *

ఇంక నీనోట రుచి యైన - యెరల దెచ్చి
ప్రీతితో బెట్టువారల - వెదకికొనుము 8

ఊర కటు నిటు సనుశీత - మారుతంబ!
వెదకినను దుర్లభము లగు - విరులబోలు
నాత్మపుష్పంబులను దెచ్చి - యనుదినంబు
నిత్యపూజార్హము లగు పె - న్నిధులవంటి
స్వామి నారాయణునిపాద - సరసిజముల
కర్పణముచేయవలయు నీ - యవయవములు
ఇట్లొనర్చుభాగ్యంబు నా - కెట్లు గలుగు

* * *

కరము విశ్లేషబాధాగ్ర - గణ్య మైన
దుస్థితిని మున్గి యున్నయీ - యస్థిరంపు
దేహ మేమి యై పోవునో - దెలియరాదు

* * *

(వానివిశ్లేషమున గల్గు - బాధ గాక
వానిసంబంధముం గాంచి - బంధువులును
విడిచిపోయిరి, నా కింక - వెరవు గలదె
రెంటికిం జెడిపోయి నే - నొంటి నైతి) 9

భవ్య మగుమానసమ ! దేహ - బంధజనిత
జననమరణంబులకును మో - క్షంబునకును
వస్తు వగునాత్మమొదలు స - ర్వము వహించి
యంతు లేనిజలాబ్ధి శ - యాను డగుచు

* * *

శత్రుసంహారకం బైన - చక్రమును ధ
రించుస్వామిని నీవు ద - ర్శించినపుడు,

* * *

"అతనిపాదాబ్జయుగ్మంబు - నాశ్రయించి
సర్వకైంకర్యముల జేసి - జన్మ సార్థ
కంబు గావింప నాయాశ - యం" బటంచు
బల్కవలయును ; నే నెంత - పాపి నైన
స్వామితోడుత నన్ను సం - బంధపరచు
వరకు వానిసన్నిధి వీడ - వలదు నీవు

ఆది యంతము ల్లేనివా - డఖిలలోక
చేతనులకెల్ల స్వామిగా - సేవ్యు డగుచు
బరమసులభు డౌ శ్రీకృష్ణు - పాదపూజ
నముగ నర్పించుటకు దిరు - నగరియందు
వాసమొనరించునమ్మాళ్ - వారు మిగుల
భక్తితో యోజనల బూని - వ్రాసినట్టి
సుగుణసంప్రద మైనపా - శురసహస్ర

మందు నాల్గవదశక మి - య్యది చెలంగు

*　　*　　*

ఎవరు సద్భక్తి నిది పఠి - యింపగలరొ
వార లుత్తమమోక్షసం - పదను జెంది
శాశ్వతానందముం గని - సంతసింత్రు 11

ప్రథమశతకము
పంచమదశకము

(పశ్చాత్తాపము)

లోపములు లేక యీ సప్త - లోకములకు
బుట్టువు నొసంగి లీలావి - భూతి గాఁగ
ననుభవించు, వైకుంఠ - మందు నిత్య
సూరులకు స్వామి యౌ జగ - త్సూత్రధారి
పట్ల బాపి నోనే నిట్లు - పల్కఁ నగునె?

*　　*　　*

ధ్యానమున నాశరీరంబు - తరుగజేసి
వానిచౌర్యగుణంబెల్ల - బయలుపడఁగ
నంటి నవనీతచోరు డం - చనెడిమాట;
మరియు, మొల్లలయందంబు - మరుగుపరచు
నట్టి నప్పిన్నసతిమంద - హాసమునకు

దాసుడై, యదునాయక - త్వము వహించి
యౌవనోద్భవదుష్టమ - దాంధము లగు
సప్తవృషభంబులను బట్టి - సరభసముగ
నలుగ గొట్టినయట్టి నా - నాథు డంటి

*　　*　　*

చనవు లీరీతి వానిపై - సలుప దగునె 1
ధ్యానమున బారవశ్యంబు - దనువు జెంద
మనసు కరగి ద్రవంబుగా - మారిపోవ
వనజభవు డాది దేవత - లనకు డాది
ఋషివరు లనేకు లరుదెంచి - ప్రియముతోడ
జలములను బుష్పమాలల - జందనముల
బలుఫలంబుల నగరుధూ - పముల నొసగి
వినయసాష్టాంగవిధుల సే - వించునెడల

*　　*　　*

లయము జెందినయాపదా - ర్థముల కెల్ల
గారణం బౌచు నెట్టివి - కారములును
నీవు పొందక సృష్టించు - నేర్పరి వగు
నీమహత్త్వంబు మాయక - నిలుచుగాక!
అద్భుతములకు నాస్వామి - యాకరంబు 2

ఉన్నతము లగుజన్మంబు - లొంది సృష్టి
మొదలుగా గలవ్యాపార - ముల నెరుంగు

వార లగుదేవతల ఋషీ - శ్వరుల బెక్క-
మందిని సృజింపు మనుచు బ్ర - హ్మను సృజించి,
వాని కేలోపమును లేని - జ్ఞాన మొసగి,
జ్ఞానులకుగూడ దెలియంగ - రానివాడు

* * *

కువలయం బొక్క-పాదాన - గొలుచువాడు
ప్రాణిసంతతులకు దల్లి - వంటివాడు
చూడ, నాస్వామి యగుపురు - షోత్తముండె
పరమసౌశీల్య మగుస్వభా - వంబువాడు 3

బ్రహ్మరుద్రాదు లనగ నె - వ్వరును లేని
యాదికాలంబునం దొక్క- - డగుచు నిలిచి
తా నుపాదానమును నిమి - త్తమును నగుచు
నట్లె సహకారమును దానె - యగుచు, జగతి
సృష్టిసంకల్ప మెదలోన - జేసికొనెడి

* * *

సృష్టికర్త ప్రళయకర్త - స్థితికి గర్త
లనగ దనతోడ ముమ్మూర్తు - లను సృజించి
దేవతల ఋషీశ్వరులను - స్థావరముల
జంగమముల నితరవస్తు - సంతతులను
నన్నిటిని సృష్టిసేసి తా - నైనవాడు

* * *

పరమపదనాథు డాశ్చర్య - కరగుణుండు ;
నిత్యసూరుల బాలించు - నేత ; నాకు
స్వామి గావున నే వాని - స్వత్వ మగుదు ;
విధిగ నను బ్రోచు నాత డె - వ్విధిని నేని 4

ఆత్మగుణలక్షణోపేత - హరిణనేత్ర
శ్రీమహాలక్ష్మినిం గొని - హృదయకమల
మధ్యవర్తినిగ ధరించు - మాధవుడవు
విల్లు దగ వంక దీర్చెడు - విధము దోప
కుబ్జవక్రత సరి సేయు - కోవిదుడవు

* * *

ఇంద్రనీలమణిం బోలు - సాంద్రకాంతి
బరమపదమెల్ల బ్రభలతో - బర్వజేయు
శుద్ధసత్త్వాండ వగుమధు - సూదనుడవు

* * *

మధువు స్రవియించు, మోక్షసం - పద నొసంగు
నీపదాంభోరుహములస - న్నిధికి బరమ
పాపి నగునేను జేరెడు - భాగ్య మిమ్ము 5

అఘమహారోగి నైనాకు - నౌషధమవు
నిత్యసూరుల కానంద - నిధివి ; బ్రహ్మ
కీశునకు గారణమ వైన - కేశవుడవు

* * *

గుడిసెలందు వసించెదు - గొల్లజనుల
నాయకుండవు నాశ్చర్య - నవ్యచేష్టి
తములకర్తవు మరి రమా - ధవుడ వీవు;

* * *

నిబిడశాఖావృతంబులై - నిలిచియున్న
సాలవృక్షంబు లేడవ - లీల ద్రుంచి
చిరుతయాటల నాడిన - శ్రీధరుడవు

* * *

ఈస్వభావంబులం గల్గి - యిట్టినామ
ముల వహించెదు ప్రఖ్యాత - పూరుషుడవు
క్రుంగి పోయెదునను జూడ - గూడదొక్కొ 6

ఎట్టిజ్ఞానుల కేని గ్ర - హింపరాని
యతిశయుంబుల విలసిల్లు - నట్టివాడు;
సరసశృంగారశీతల - సౌరభముల
నించుతులసిమాలికల ధ - రించువాడు;

* * *

గోపగోపీజనంబుల - కోర్కెలూర
లీల లొనరించు శ్రీకృష్ణ - బాలకుండు
భక్తులకు గర్మసంభవ - పాపదేహ
బంధముల బాపి ప్రోచు శ్రీ - వల్లభుండు

* * *

ఆమహామహు బొందుట - కల్పబుద్ధి
నయ్యు సర్వదా చింతింతు - నాశపడుదు 7

సర్వకల్పనాచాతుర్య ! - సరసిజాక్ష !
సప్తలోకము ల్మ్రుందె భో - జన మొనర్చి
పిదప వానిని సృష్టికై - వెడల గ్రక్కి-
యల్పమానవజాతిదే - హంబు దాల్చి
గొల్లపల్లె మాయల జేయు - కొరకు జేరి
వంచకుడ వౌచు వెన్న భు - జించినావు

* * *

పృథ్వినిం గ్రక్కి సృష్టి గా - వించునపుడు
మ్రింగినది కొంత లోననే - మిగిలెనేని
దానిచే పాండురోగంబు - దగులునేమొ
యంచు మందుగా వెన్న భ - క్షించితౌర ! 8

జగములెల్లను గాచుర - క్షకునియెడల
బరమదుర్బుద్ధి కామరూ - పము ధరించి
వంచన మొనర్చి మడియింప - నెంచి వచ్చు
పూతన స్తనంబులకు బూత - పూసి యున్న
విషము నమృతంబునుం బోలె - బీల్చివైచి
చిటికెలో దాని మ్రందించు - శిశురూప
చారి కంసారి యద్భుతా - శ్చర్యకారి

పరమపదమందె నిత్యని - వాసులైన
యమరసంతతి కద్వితీ - యాధికారి

* * *

సిరులజవరాలిపతి, సర్వ - జీవకోటి
పోషణంబున దల్లిని - బోలుమూర్తి

* * *

తనకు దా స్వామి నాస్వామి - ధర్మకామి
దివ్యమంగళవిగ్రహ - దీప్తియుతుడు
వానితోడుత విశ్లేష - మేను బొంద
జాల, నయ్యది యాత్మనా - శంబు గాన 9

నన్ను బాధించుపాపపు - ణ్యంబు లనెడు
ద్వివిధకర్మము ల్నాకు ని - వృత్తి చేసి,
విషయసంగాదిదుర్జ్ఞాన - విధుల మాన్పి,
నామనస్సు నిరంతరా - నందధామ
మైనతనయందె లయమైన - యట్లొనర్చి,
నా కొసంగెడుతనమోక్ష - నగరమందు
పూర్వశృంగారముల జేయ - మొదలుపెట్టె

* * *

అట్టివా డెవ్వడో యని - యడుగ నేల?
సర్వపరిపూర్ణస్వప్రకా - శప్రభలకు
నాకరంబైనజ్ఞానరూ - పాన్వితుండు

* * *

సకలముఖముల వ్యాపించు - సత్పురుషుడు
స్థూలసూక్ష్మస్వరూపవ - స్తువు లనంగ
నలరు జీవనిర్జీవాంత - రాత్మ యతడు 10

ఓ మహాత్మ! మహైశ్వర్య - యుతగుణాఢ్య!
అద్భుతానంతచేష్టక - ల్యాణసుగుణ
యని నిరంతరమును నసం - ఖ్యాకము లగు
నామముల నుచ్చరించి యా - నంద మొంది,
చిత్తవిభ్రాంతు డై పురు - షోత్తముని య
నుగ్రహము బొందు భక్తజ - నాగ్రగణ్యు
డైన కురుకూరు శఠకోప - యతివరుండు

* * *

ద్రవిడగాయకసద్భక్త - తతికి సంత
సంబుగా బల్కె నీ సహ - స్రంబునందు
దశక మొం డిది; దీని శ్ర - ద్ధను బఠించు
జనులు దుఃఖంబులను దాటి - సంతసింత్రు 11

ప్రథమశతకము

షష్ఠదశకము

(ఆశ్రిత సులభత్వము)

పక్షపాతంబు లేక లో - పములు గనక
సకలప్రతిబంధకములను - సమయ జేయు
దేవు సామగానంబుచే - దృప్తిపరుప
గోరి పూజకు ద్రవ్యము - ల్గూర్చజాల
నట్టిచేతనులార ! మీా - రంబుజాక్షు
పూజనద్రవ్యములకు వా - పోవ నేల !

* * *

పాదసన్నిధి జలము న - ర్పణ మొనర్చి
దొరకుపుష్పంబు లర్పించి - ధూప మొసగి
యాచరింపుడు మీాయిష్ట - యజనవిధుల
బరమసౌలభ్య మతని స్వ - భావ మగుట
నంతకే సర్వసంతృప్తి - నతడు చెందు 1
అతిమనోహారపరిమళా - న్వితము లగుచు
జంద్రికా పద్మ మకరంద - సదృశ మైన
చలువ వెదజల్లు తులసిమా - లలు ధరించు
సిరులజవరాలిపతికి నే - జేయుసేవ
లేవి గల విందుగాని యిం - కెందుగాని

* * *

ఆది లేనివేదంబుల - కాది యగుచు
సర్వభాగంబులం బ్రకా - శంబు గాంచు
పరమపురుషున కే జేయ - వలయుసేవ
లేవి గల వింధుగాని యుం - కెందు గాని

* * *

ఈవిధం బగుతలపు వ - హింప కెపుడు
వాని కైంకర్య మొనరింప - వలచుచుంట
యెల్లకైంకర్యములు గాగ - నెంచవలయు 2

ఒకని విడిపించుటయును వే - రొకని జేర
బల్కుటయును లేనట్టి యీ - శ్వరునియొక్క
సన్నిధిని నామన ముపాయ - దెన్నటికిని

* * *

జిహ్వ వానినే స్మరణంబు - చేయు చుండు

* * *

కాయ మావేశమును బొంది - కదలుచుండు 3

నేను నే నని సర్వదా - నిత్యసూరు
లంద రనుభవించుటకుగా - ముందు పడెడు
సకల కల్యాణ సుగుణపుం - జంబువాడు ;
అమరవరులకు నిత్యమా - నాశ్రితనిధి ;
అఖిలలోకంబులకును ని - యామకుండు ;

* * *

అట్టివానితో నానంద - మనుభవించి
యాడుచుండె నావేశంబు - నందినట్లు
కాయ మియ్యది ; వానిసం - గంబె దీని
కనవరతమును నానంద - యాత్ర యయ్యె 4

యోగ్యతనుబట్టి కైంకర్య - మొప్పుకొనుట
యోగ్యతాహీనులను దూర - ముండు మనుట
యిట్టిభేదగుణంబు లే - నట్టివాడు

* * *

కొందర నుపేక్షచేయుట - కొందరయెడ
నాదరము చూపుటయును లే - నట్టివాడు

* * *

వచ్చువాడు ప్రయోజన - పరత వచ్చె
నో యట్టులుగా కనన్యప్ర - యోజనుడుగ
జేర జనియెనో యని విమ - ర్శించి తనవె
పరమ గమ్యంబుగా గోరి - యరుగుదెంచు
వాని కతుల మానామృతంబు - వంటివాడు 5

దేవతలకెల్ల సుధ తన్వి - దీర నిచ్చి
నిమిషనిమిషంబునకు వృద్ధి - నెరపుచున్న
కాంతి భాసించుచుండు చ - క్రంబు దాల్చి
మింటి కెగసెడునలలస - మ్మేళనంబు
నతివిశాలంబు నైనక్షీ - రాబ్ధియందు

బవ్వాళించినయూపరా - త్పరునికంటె
నమృత మెబ్బఁగి జూచిన - నధిక మగునె!

* * *

అట్టియమృతాధికుని మాని, - యమృతపాన
మభిలషించిన యింద్రాది - యమరవరుల
భాగ్యహీనత నే మని - పల్కవచ్చు 6

ఆసురం బగు ఘనతపం - బాచరించి
మూడులోకంబులం దన - కీడు లేని
భుజబలము గల్గి పదిశిరం - బులను గల్గి
జలధి త్రవ్వనిపరిధిగా - నిలిచియున్న
లంక పాలించురాక్షస - రాజు బట్టి
శిరములను ద్రుంచి భుజముల - జెండివైచి
లోకములభీతి బాపు శూ - రునిపదాంబు
జముల దల లుంచి మ్రొక్కి మీ - జననములకు
సార్థకత గొల్పుడీ! కాల - జలధి దాటి 7

భాగవతు లార! సంసార - బంధసంగ
ములను విడ్డిపించి పురుషో త్త - మునిపదాశ్ర
యం బొనర్పుడు! ఫలసిద్ధి - కడ్డపడెడు
సర్వపాపంబులను దానె - సమయజేసి
శాశ్వతానంద మైనమో - క్షం బొసంగు 8

అఖిలలోకంబులకు మాత - యభయదాత
యౌ దయాంభూత యైన మా - యమ్మప్రేమ
ధర్మములచేతనేని పొం - దంగ నగునె ?

* * *

అట్టి శ్రీదేవివాత్సల్య - మతిశయించి
పురుషకారం బొనర్పన - పూర్వరుషుంచు
భక్తులను గాచు పుణ్యపా - పములనుండి 9
శత్రువులనెల్ల ద్రుటిలోన - సంహరింప
శక్తిమంతమ్మౌ గరుడధ్వ - జము ధరించి
యతిమనోహరరూపదే - హంబు దాల్చి
పరమకరుణాస్వరూపిణీ - వల్లభుండు
క్రూరపాపంబులను దెగ - గోయుకొరకు
కాల మెంతయో వలయునే ! - క్షణము చాలు ! 10

మాధవునిగూర్చి శరణోప - మాని యిట్లు
స్వాభిమానంబు మరి యుపే - క్షయును లేని
యనఘుడం చాన తిచ్చు స - హస్రపాశు
రములలో నీపదింటి పా - రము ఘటించు
వారు జన్మరాహిత్యంబు - పడయగలరు 11

ప్రథమశతకము

సప్తమదశకము

(ధ్యానము)

జన్మసంబంధ మగు దుఃఖ - సమితి పోవ
జ్ఞానసహితంబుగా నుపా - సన మొనర్చి
ప్రకృతిసంబంధములనెల్ల - బాపివైచి
ధార్మికుడును సుదర్శన - ధారియు నగు
పరమపావను డౌ పరా - త్పరుని మాన
సమున ధ్యానింపుడీ! సర్వ - సమయములను 1

ఆశ్రితులయొక్క పంచేంద్రి - యములబట్టి
క్రూరకర్మంబులకు వృద్ధి - గూర్చు దుష్ట
మార్గముల బోవనీయక - మరలజేయు

* * *

అఖిలదుఃఖంబులకు వాడె - యౌషధంబు
శిష్టమార్గంబు జూపు ని - క్షేప మతడె!

* * *

ధరణి గల్గినసర్వచే - తనులకంటె
నతిశయానంద మాతని - యనుభవంబు

* * *

వర్ణనాతీతు డగు గోప - బాలు డతడు
సర్వదా నామనోవీథి - సంచరించు 2

భక్తవత్సలు డగుచు గో - పకులయందు
జననమై నవనీతంబు - సంగ్రహించి
గొల్లయిల్లాం డ్రొసగు శిశు - లెల్ల బడెడు
పరమసులభుండు నాశ్చర్య - కరగుణుండు ;

* * *

ఇంద్రనీలమణిం బోలు - సాంద్రకాంతి
యుతుడు నిర్దోషు డమృతతు - ల్యుం డతండు
అట్టివాని నిరంతర - మనుభవించి
ప్రాకృతం బగుజన్మసం - బంధమునను
బరగునజ్ఞానదోషముం - బాపుకొంటి 3
దోషములు సమూలంబుగా - దుడిచివేయు
నామనస్సున నిలుచునా - నందమయుని

* * *

జ్ఞానభక్త్యాదులను నా కొ - సంగువాని
నఖిలచిదచిద్విలక్షణం - బై ప్రకాశ
వంత మగుచు భాసించు రూ - పంబువాని
లోపములు లేని నిత్యసూ - రులను గూడి
యున్నరీతిగా నను గూడి - యున్నవాని
సర్వలోకేశ్వరుం డైన - సత్పురుషుని

* * *

ఏమిలోపంబు లున్నవం - చేను విడుతు 4

నాస్వరూపరూపాదు లా - నందమయము
లంట గనజేయుదీపంబు - వంటివాఁడు
ఎవడనో యైన నామాన - సేంద్రియమున
జేరి నాయాత్మవృద్ధి ర - చించుస్వామి

* * *

కపటనాటకముల గోప - కామినులకు
గానవచ్చియు క్షణములో - గానబడక
మాయ లొనరించుమాయల - మారె వేష
ధారి జగముల కుపకారి - దానవారి;
అట్టినాప్రాణనాథు బా - యంగ దరమె 5

భువనములయెడ నుపకార - బుద్ధి దాల్చి
పృథివి బ్రళయార్ణవమునుండి - వే రొనర్చి
వెలికి దీసినయమ్మహా - ప్రియతముండు

* * *

పరిమళంబుల వెదజల్లు - బక్వములగు
విరియుతులసీదళములచే - మెరయుచున్న
డంబు మీరినమణికిరీ - టంబువాఁడు
సాలవృక్షసప్తకము నా - శ్చర్యరీతి
క్షణములోపల బెకలించు - శక్తియుతుఁడు

* * *

అద్భుతం బగుదివ్యగు - ణానుభవము
నాకు రుచి చూపి నను శర - ణనగ జేసి
విడువ దలచిన, వాని నే - విడుతునొక్కొ 6

నే నపేక్షించి నాదుహృ - న్నిలయమందు
స్థిరముగా నుండు మనుచు బ్రా - ర్థింపలేదు

* * *

వాడె నామీదియాశతో - వచ్చి నాస్వ
తంత్ర మగు నెమ్మనము నెవ్వి - ధముననేని
వశము నొనరించుకొని, హేయ - వస్తు వైన
యీశరీరంబు విడిపింప - కీట వసించి
యాత్మ కధికారి యైనస - ర్వాత్మకుండు
వంచనను నన్ను విడ సమ్మ - తించునొక్కొ 7

సుదతి నప్పిన్న బాహుసం - పదను గాంచి
యామెసంశ్లేషసౌఖ్యంబు - ననుభవించి
పూర్వు లగునిత్యసూరుల - పురుషార్థ
ములకు గారణ మైనశ్రీ - భూధవుండు
నన్ను విడిపించినను, నామ - నస్సు నెట్టు
లతడు విడిపించు బరిశుద్ధ - మైన దగుట 8

నిత్యులకు గారణం బైన - నేత యగుచు
సర్వజగముల సృష్టించు - జాణ యగుచు

సురలకెల్లను సుధ పంచు - సులభు డగుచు
గోపకులమందు బుట్టు న - క్రూరవరదు
రసికజనశేఖరుని గుణా - ర్ణవము ననుభ
వించు నాయాత్మ వాని నె - వ్వేధిని బాయు 9

ధనము మొద లగుకాంక్షల - దాల్చి వచ్చి
కోర్కులం దీర్చుకొని పోవ - గోరువారి
బోవ నిచ్చుచు, దనయందె - పూర్ణకాంక్ష
గలుగువారలతో నుండు - గలసిమెలసి ;
భక్తజనులకు సులభుం డ - భక్తజనుల
కనవరతమును దుర్లభుం - డగుచు వెలయు

5292
21/2/68

* * *

అట్టి నాస్వామిసహజక - ల్యాణగుణవి
మర్శనంబును గానంబు - దర్శనంబు
పగళులును రాత్రులును నెడ - బాయ కుందు 10

మధువు నాస్వాదన మొనర్చు - మధుకరముల
గలిగి చెలు వొందుతులసిమా - లల శిరమున
దాల్చుసర్వేశ్వరునియందె - ధ్యాన ముంచి,
మహితగుణు డైన శఠకోప - మానివరుడు
వ్రాయువేయింట నివి పది - పాశురములు

* * *

వీని నెవడేని పఠియించు - నేని వాని
వ్యాధులెల్లను దునుకలై - పరుగులిడును

ప్రథమశతకము
అష్టమదశకము

(వాత్సల్యము)

తనకు గైంకర్య మొనరింప - దలచి యెపుడు
కాచుకొని యున్న గరుడుని - బ్రోచుకొరకు
వహానకృత్యంబు వానిచే - బడయు చుండు

* * *

బహుళవిశ్లేషబాధచే - భంగపాటు
పరుపరా దని తులసిని - మరచి పోవ
కెప్పుడును మాలగా దాల్చి - యొప్పుచుండు

* * *

ఆశ్రితుల కిట్లు సంశ్లేష - మనవరతము
గలుగ జేసి నాస్వామి ర - క్షణ మొనర్చు 1

క్రూరరాక్షసు డగు కేశి - గుఱ్ఱ మగుచు
బైకి రా వానివదనంబు - బట్టి చీల్చె
శిష్టులను బట్టి బాధించు - దుష్టజనుల
శిక్ష యొనరించుచో గన్ను - లెఱ్ఱబడెడి

యెంత యాగ్రహమో యప్పు - డెరుగరాదు

* * *

ఇట్లు వివిధావతారంబు - లెత్తి లోక
రక్షణము చేయు నా సర్వ - రక్షకుండు 2
పరమపదవాసు లైనస - ర్వజ్ఞులకును
ధరణి నున్నయల్పజ్ఞు లౌ - పురుషులకును
జ్ఞాన నేత్రాంబుజంబు నా - స్వామి యెపుడు

* * *

నిత్యసూరులు సేవించు - నిలయ మనగ
జాల నొప్పెడువేంకటా - చలమునందు
ప్రభువుగా నిల్చి చేయు భూ - పాలనంబు
నిఖిలజనులకు సంసేవ - నీయు డగుచు 3
తనను నమ్మినగోపబృం - దంబుమీద
విబుధపతి రాళ్ళవాన కు - ర్పించినపుడు
ఏడురాత్రంబు లేకకొండ - నెత్తిపట్టి
ఛత్రముగ జేసి వారిర - క్షణ మొనర్చె

* * *

ఆదయామయు సహజక - ల్యాణగుణము
లనవరతమును గొనియాడ - నభ్యసింతు 4
గోపికలు భద్రముగ దాచు - కొనెడువెన్న
హస్తముల బట్టి కలపుచు - నారగించు

ముద్దుబిడ్డడు నాజగ - న్మోహనుండు
ఖండితంబుగ నాలోన - గలసిపోయె 5

అట్లు నాలోన గలసి నా - యాత్మ దనకు
శేషముగ సమ్మతించుహృ - షీకనాథు
డేగదా నాడు లోకంబు - లెల్ల నొక్క
పాదమున గొల్చువామన - బ్రహ్మచారి 6

ప్రళయకాలాన లోకస - ప్తకము నొక్క
ముద్దగా మ్రింగులయమూ - ర్తి - మురహరుండు

* * *

వెలది నప్పిన్న దేవిని - బెండ్లియాడ
సప్తవృషభంబులను జంపు - సాహసుండు

* * *

ఇట్టివింతల నెన్నిటి - నేని చూచి
తనకు దాస్యం బొనర్ప బ్రా - ర్థన మొనర్చు
నన్ను బ్రేమించి నాప్రార్థ - నమును దీర్చి
పరమపదసుస్థిరప్రేమ - పాదుకొలిపె 7

తనకు నాయందు గలప్రేమ - మునకు ఫలము
గాగ భోగ్యంబు లగుతన - కార్యములను
నే ననుభవింప, గొల్లడై - దానె పుట్టె
మరి వరాహమత్స్యముల జ - న్మంబు లెత్తె 8

నను వశం బొనరింప మ - నమున నెంచి
యన్నియవతారముల మనో - హారము లైన
హస్తములయందు శంఖచ - క్రాదిదివ్య
సాధనంబుల ధరియించి - సంచరించె 9

సర్వమునకు నియంత నా - స్వామి భూమి
నెల్ల గొలిచినపాదంబు - లెసగువాడు

* * *

వాని కల్యాణగుణముల - వర్ణనంబు
నా కసాధ్యంబు గాదె; ర - త్నాకరంబు
బోలె బొంగెడుశ్రుతివాక్య - ములకె దగును 10

భోగ్యతాశీతలత్వము - లొప్పుచున్న
స్వామికల్యాణ సుగుణవి - షయము గాగ
భక్తజనుల కుజ్జీవన - ప్రాప్తికొరకు
తిరునగరిమాని శఠకోప - విరచిత మగు
పాశురసహస్రమం దిది - పదియొకండు 11

ప్రథమశతకము

నవమదశకము

(నాయందు జేరె)

చేతనాచేతనాత్మక - సిద్ధమైన
సర్వలోకంబులను లయ - సమయమందు
సంహరించుచు దనలోన - సంతరించి
మరి పునస్సృష్టి జేసి యే - మరక వాని
కాత్మగా దానె నిల్చి ర - క్షణ మొనర్చు
పరమకారణ భూతుడై - పరగువాడు

* * *

అమితసులభుండు నాకు భో - గ్య మగు వాడు
పరమరసికుండు నగు శ్రియః - పతి చెలంగు
నాకు రెండుపార్శ్వములందు - నన్ను వశ్యు
గా నొనర్చుటకొరకు స - త్కరుణ బూని 1
భక్తజనులకు దర్శన - ప్రాప్తి లాభ
మిచ్చుటకు నవతారంబు - లెత్తువాడు

* * *

ఆదికాలంబున న్వరా - హస్వరూప
మును ధరించుచు నబ్ధిలో - మునిగియున్న
లోకముల గాచుకొను సత్పు - రుషవరుండు

* * *

కువలయాపీడ మనుదంతి - కొమ్ము లూడ్క
చేతనే పట్టి తునకల - జేయువాడు

* * *

జగతిలో గీర్తి గన్న కే - శములవాడు

* * *

దేవతోత్తములకుగూడ - దెలియరాని
యద్భుతానంతదివ్యక - ల్యాణగుణుడు

* * *

అతివిశాలం బపారంబు - నైన క్షీర
నిధి దనకు బాన్పుగా శయ - నించువాడు
నట్టి శ్రీనాథు డండ నా - యంద యెపుడు 2

నిత్యములు నాశనంబు లే - నివియు నైన
సకలకల్యాణగుణముల - సత్ప్రకాశు
డగుచు, మరణంబు లేనిని - త్యాత్మలకును
గారణుం డౌచు, నీలమే - ఘములకాంతి
మెరయు దివ్యదేహచ్ఛాయ - నెరపువాడు

* * *

పుండరీకాక్షు డగుచు రా - పులుగు నెక్కి
ప్రీతి సంచార మొనరింప - వెడలువాడు
ఇందిరాసుందరికి హృద - యేశ్వరుండు

* * *

నన్ను వరియించి నిత్యాలం - దున్నప్రేమ
తోడ నను దనభోగ్యవ - స్తువు నొనర్చి
నాకు భోగ్యు డై యుండు న - నారతంబు 3

పట్టపుందేవి యైన శ్రీ - పంకజాక్షి
వసుమతీదేవియును నిళా - వనరుహాక్షి
హృదయనాయికలుగ నిల్చి - యెల్లయపుడు
సర్వమంగళముల వెద - జల్లుచుండ

* * *

మహి మొదలు గాగ నున్నస - మస్తలోక
వితతి లీలావిభూతి యై - వెలయు చుండ
సృష్టియును స్థితి సంహార - చేష్టితములు
కేవలము లీలలై తన - కీర్తి నిలుప
పాలసంద్రంబులో వట - పత్రతల్ప
శయనుడై యుండె నని సుర - ల్సంస్తుతింప
అట్టినాస్వామి యైన య - య్యాదుకులాధ
నాథు డద్భుతాశ్చర్యగు - ణాన్వితుండు
న ప్రవేశించె నామనో - నాథు డగుచు 4

రుద్రుతోగూడ బ్రహ్మ నిం - ద్రుని దదాది
సర్వజంతుజాలము నొక్క - సమయముననె
సృష్టిచేసి పాలించున - శ్వేశ్వరుండు

* * *

నమమునం జేర్చుకొనుచు స్త - న్యం బొసంగి
త్రాగు మని కోరుకొనెమప్పా - తన స్తనముల
పాలు త్రాగుటయే గాక - ప్రాణములను
బీల్చివేసినశ్రీసతి - ప్రేమ మూర్తి
హృదయవర్తియై యుండె నా - కెల్లయప్పుడు 5

అఖిలదేవాదిభూతకా - యంబులకును
వానియాత్మలకును నంత - రాత్మ యగుచు
నశ్లె యగ్నివాయువుల గా - యముగ గల్గి
భక్తజనసమీపస్థుడై - భక్తిచేత
దక్క నెట్టిజ్ఞానులకేని - దరియరాని
పూర్ణపరిశుద్ధుడై సదా - పొల్చువాడు

* * *

ఆశ్రితులు కానివారల - కధికసంశ
యాస్పదుండును విపరీత - మైనజ్ఞాన
మిచ్చువాడైన నాహృద - యేశ్వరుండు
అద్భుతాశ్చర్య సర్వక - ల్యాణగుణుడు

* * *

పులుగురాజునుబోలె నా - భుజము లెక్కి
యున్నవా డితరుల కట్టు - లుండునొక్క 6

రెండు భుజములయందు గి - రీటమందు
బాదపంకజములయందు - వక్షమందు

సరస సౌందర్య మాధుర్య - సౌరభముల
నించుతులసిమాలికల ధ - రించువాడు

* * *

నిరుపమానగుణాఢ్యుండు - నిమిషనిమిష
మధిక మగుప్రకాశంబుతో - నలరువాడు

* * *

ఎల్లయపుడు నాలో వసి - యించువాడు
సర్వలోకేశ్వరుండు నా - స్వామి యెపుడు
చేరి వాసం బొనర్చు నా - జిహ్వయందు 7

వేదవేదాంగము లగుస - ద్విద్యలెల్ల
నాల్క నుండి సృష్టించు జ్ఞా - నప్రదాత
యష్టవిద్యలప్రాణ ఘా - నర్థమునకు
దచ్ఛరీరంబు లైన శ - బ్దంబులకును
నఖిలభువనసృష్ట్యాదికా - ర్యంబులకును
గారణంబును నిర్వాహ - కర్త భర్త

* * *

పుష్పగుచ్ఛకాంతుల జతు - ర్భుజము లొప్ప
శత్రుసంహారకము లగు - శంఖచక్ర
ములు గరంబుల భూషణ - ములుగ వెలుగ
గలువకాంతినిబలె దేహ - కాంతి చెలగ

కమలపత్రాక్షు డగుచు నా - కన్నులకును
గట్టినట్లుగ సర్వదా - గానబడెడి 8

కమలనేత్రుండు కన్నుల - గానబడఁట
వేడ్క దీరంగ వాని సే - వించు చుంటి
నా నిరంతరదోషవి - నాశనంబు
గాంతు వానికటాక్షవీ - క్షణమువలన ;
ఈశరీరమం దుండుపం - చేంద్రియములు
వానివశ్యంబులై చేయు - వర్తనములు

* * *

పద్మమున బుట్టి జ్ఞానసం - పన్ను డైన
బ్రహ్మతోఁగూడ మూఁడవనే - త్రములవాని
నింద్రునిని భువనముల సృ - జించినట్టి
పరమ సాత్త్వికమూర్తి నా - పై ననుగ్ర
హించి నాముఖమందు వ - సించు చుండు ;
అతని సర్వేంద్రియములచే - ననుభవింతు 9

అంచితంబుగ నావద - నారవింద
వాసియై నన్ను బాలించు - స్వామిపాద
పంకజములకు శిరములు - వంచి మ్రొక్కి,
బ్రహ్మరుద్రాదిదేవతా - పతులు గొల్తు

* * *

అట్టిసర్వలోకేశ్వరుం - డైనవాడు
తులసిమాలల ధరియించు - తోయజాక్షు
డెపుడు నాశిరంబున వసి - యించు చుండు 10

ఈవిధి దనశిరమునం - దిడినపాద
పద్మములవాని, దేవదే - వస్వరూపు
విషయమై శఠకోపుండు - విన్నవించు
పాశురంబులం దీపది - పఠనచేయు
నట్టిభక్తశిరోభాగ - మందు స్వామి
పాదపంకజముల నిల్పు - బరమప్రీతి 11

ప్ర థ మ శ త క ము

ద శ మ ద శ క ము

(దర్శనానందము)

బలిని బంధింప మనసులో - పల దలంచి
సంగరోన్ముఖభాసురో - జ్జ్వలము లైన
శంఖచక్రాదిసాధన - సహితు డగుచు
లలితసంపూజ్యసౌందర్య - రాసు లనగ
వెలయు నిమ్నద లౌ పాదార - విందములను
అఖిలలోకంబులజనంబు - లాశ్రయింప

బరమసుకుమారి వామన - బ్రహ్మచారి
లోకముల గొల్వ బెరిగిన - రూపధారి
నీలమాణిక్యకాంతుల - డాలుతోడ
దర్శనానంద మొసగె నా - తనివి దీర 1

ధరణి మొద లగు పంచ భూ - తములయందు
వ్యాప్తి చెందినసర్వాంత రాత్మ - యతడు
భక్తితో నాశ్రయించిన - ప్రజలకెల్ల
నక్షిగోచరు డగుచు బ్ర - త్యక్ష మగును

* * *

ఈశ్వరుం డున్నవిషయంబు - నెరుగువారు
వాని స్మరియించినంతనే - వచ్చు గనుక
వేరువస్తువునెడల న - పేక్ష యేల 2

ప్రీతి నాకును నా తండ్రి - తాతలకును
స్వామివై, క్షీరవారాబ్ధి - పట్టి నురము
నందు ధరియించువై కుంఠు - నబ్జనేత్రు
మహితగుణు నాశ్రయింపుమా - మానసంబ
నీవు నాకు విధేయవై - నిలుతువేని ; 3

మంచిపని చేసితివి నీవు - మానసంబ !
దుర్ఘటం బేది నీవు నా - తోడ నుండ
నేకొరంతయు నా కుండ ; - దింకనైన

నెప్పుడేనియు శ్రీపతి - యెడలనాకు
మరపు గల్గిన నీవు నే - మరగరాదు 4

కార్యములు సఫలంబు లౌ - కాలమందు
మనప్రయత్నంబు లేక సం - ప్రాప్త మగుట
గన్నులారంగ జూచితి - గాదె మనసు

* * *

లోకములనెల్ల దిని గుజ్జు - రూప మంది
యూడుపాదంబులం గొల్చి - భువనకోటి
మరల గొని రక్షణ మొనర్చు - మహితగుణుని
గాంచితిమి గాదె కన్నుల - కఱవు దీర 5

నీవు నేనును నాదయా - నిధిని విడువ
కెప్పుడును ప్రేమతో నాశ్ర - యింతుమేని
భువనకోటినెల్లను దండ్రి - వోలె గాచి
తల్లివోలె బోషించు నా - ధన్యమూర్తి
సర్వలోకము ల్పాలించు - చక్రవర్తి
నీలమణికాంతి విలసిల్లు - నిర్మలుండు
నాశ్రితావనపరతంత్రు - డగుట, మనల
గష్టముల గల్గ నీయక - కాచుకొనును

* * *

నమ్ము మిది సత్యవచనంబు - నామనస్సు! 6

అన్ని విధముల దనస్వామి - యనుచు నిత్య
సూరిలోకంబు సర్వదా - స్తుతి యొనర్చు
నఖిలలోకేశ్వరుని బాపి - నైన నాకు
స్వామి యంటిని బ్రియ మైన - బంధు వంటి
శేషి యంటిని నీరీతి - జిత్తమందు
దలచుటేగాక బయటికిం - బలుకుచుంటి 7

ప్రీతి నారాయణునిపేరు - వినినయంత
కన్ను లానందబాష్పము - ల్గార్చుచుండు ;
నేను వెదకుచు జేరుదు - వానిదాపు ;

* * *

నన్ను దాసునిగా నమ్మి - నళిననేత్రు
డతులితం బగుప్రేమ నా - యందజేరి
రేయిబవళులు న న్నెడ - బాయ కుండు
నెంతప్రేమయొ యాశ్చర్య - మెరుగరాదు 8

తిరుకురుంగుడి వసియించు - దేవదేవు
నతులితైశ్వర్యసంపూర్ణు - నసమతేజు
మంచిబంగారువన్నెను - మించునట్టి
దివ్యసుందరవిగ్రహు - దీర్ఘపాదు
విడువ నెట్లోర్తు విడిచి యే - విధి భరింతు 9

జ్ఞాన మనియును మఱియు న - జ్ఞాన మనియు
రెండు లేనియచిత్తు నై - యుండ, నాకు
జ్ఞానము నొసంగి పుండరీ - కములబోలు
నేత్రములతోడ నాయందె - నిలిచిపోయి,
మరల నజ్ఞానదశ నన్ను - జొరనియట్లు
రక్షణ మొనర్చు నా నీల - రత్నమందు
మరప డెట్లు జనించు నా - మానసమున 10

రత్నదీప్తులతో శరీ - రంబు మెరయ
నిత్యసూరుల కెల్లను - నేత యగుచు
దనకు దానె యలంకార - మనగ జెల్లు
స్వామినింగూర్చి కరుకూరు - సన్మునీంద్రు
డైన నమ్మాళ్వారి స - హస్రసంఖ్య
పాశురంబులలోన నీ - పదిని భక్తి
బఠన మొనరించువారి కీ - పాశురములె
సర్వశుభముల సతతంబు - సంఘటించు 11

శ్రీముఖసూక్తి

ద్వితీయశతకము

ప్రథమదశకము

(విశ్లేషబాధ)

భంగనిశ్రేణు లొండొండ - పరుగులెత్తు
జలధితీరసంచారి వౌ - సారసంబ !

* * *

అనిమిషత్వంబు కన్నుల - కమరియున్న
నిత్యసూరుల కైనను - నిద్ర వచ్చు;
తనయదుఃఖంబుతో గ్రుంగు - తల్లి కైన
నిద్ర వచ్చిన రావచ్చు, - నీకు రా ద
దేల నీశరీరం బిట్లు - పాలిపోయె
అకట నీ కేల యీమనో - వ్యాధి గలిగె

* * *

నా మనమువోలె వైకుంఠ - నాయకుండు
లీల నీమనమును దొంగి - లించెనొక్కొ- 1
క్రూరగానం బొనర్చెదు - గోరువంక
వామనబ్రహ్మచారి ని - న్నేమి చేసె ?
కపట మొనరించి నీమన - స్సపహరించె
గావలయు ; లేని-చో నిద్ర - పోవకయె వి

చారపడ నేల వేకువ - జాముదరకు ;

*　　*　　*

శేషశాయిదాస్యంబునం - జిక్కుకొన్న
నావలెనె నీవు దచ్చర - ణముల నున్న
తులసి కాశింప నీస్థితి - గలిగెనో క్కొ 2
ఏమి పోగొట్టుకొంటివో - యింత పెద్ద
శబ్ద మొనరించి యార్చెదు - సాగరంబ
రేయిబవళు లొకింత ని - ద్రింప వైతి

*　　*　　*

లంక తుద ముట్ట గూల్చిన - రామభద్రు
పాదసన్నిధికై యాస - పడి లభింప
నేరమిం గుందుననుబోలె - నీవుగూడ
విరహమునకు బాల్పడితివో - వేచివేచి

*　　*　　*

శీఘ్రమున నీకభీష్టసం - సిద్ధి యగును
గాన దుఃఖంబు మాని సు - ఖంబు గనుము 3
చంద్రసూర్యులచే బ్రకా - శంబు గాంచు
రాత్రియును బవ ల్నిద్దుర - రాదె నీకు ?

*　　*　　*

ప్రబలచక్రంబు ధరియించు - స్వామిదర్శ
నం బభిలషించి జలధిలో - నగములందు

గగనమం దెల్ల వెదకియు - గానలేక
కాయ మున్నంతవర కెడ - బాయనట్టి
మన్మథార్తిని బొందితో - మారుతంబ 4
కల్పకల్పంబు నందును - గరగికరగి
జగముల న్నీట నింపెడు - జలధరంబ
స్వామిచేష్టితములకు లో - బడుచు వాని
బొందనేరక దుఃఖంబు - బొందితౌర
నాయవస్థయె నినుగూడ - నావరించె 5
ఆకసంబున జీకటు - లల్లలాడ
బాలచంద్రమ నీ విప్పు - డేల కాంతి
హీనతను బొంది క్షీణించి - యిట్టు లుంటి

* * *

చక్రివచనంబులను విని - సమ్మతించి
శేషశయనుం డబద్ధంబు - చెప్ప డనుచు
నెద దలంచి నావలె గృశి - యించితోకో-
మామనంబులు శ్రీపతి - స్వామి కిచ్చి
విరహవేదన దపియించు - వేళ, సంధ్య
కారమా నీవు మామీద - గ్రౌర్య మూని
యొకరిముఖ మొక్కరికి గాన - కుండ తెరగు
చేసితివి గాదె, యరులు హ - సించునట్లు ;

* * *

ఐన నే మాయె సుఖము నీ - వైన గనుము 7
కటికిచీకట్లు ప్రవహించు - కరణి నీల
కాంతిజలముల జనునుప్పా - గాల్వ నీవు
జ్ఞానశూన్యత రేయింబ - గళ్లు నిద్ర
మాని దుఃఖింతు వీరీతి - దేనికొరకు ?
చక్ర మై దొర్లుశకటరా - తుసుని దన్ని
గ్రామమెల్లను నిష్కంట - కము నొనర్చు
స్వామిసౌశీల్యమును మాన - సమున దలచి
విరహమును బొంది బాధల - బొరయుదొకొ 8
ఎడ తెగక మండుదీపమా - యెంతకాల
మనుభవించిన దీరని - దైన నీదు
ప్రాణమున కాశ ఘనియెడు - వ్యాధి గల్గె

* * *

లోకనాయకుసితపుండ - రీకనేత్ర
ముల జెలంగెడిసౌందర్య - మును దలంచి
లలితమాధుర్యబింబాధ - రము జపించి
యతులతులసీదళంబుల - కాసజెంది
భగ్నమానస నై యిట్లు - బాధపడెదొ 9
ఆరిపోవక మండెదు - వ్యాధి యనగ
నాశ సామ్మృదుప్రాణంబు - నందు దగిలి
కరగ దీసెడి, రేయింబ - గళ్లు నన్ను

మనము నీరూపమున జిక్కి - కొనుటవలన

* * *

గుఱ్ఱ మగు కేశిరాక్షసు - గూల్చినావు
మద్దిచెట్లయౌన్నత్యంబు - మాన్పినావు
కువలయం బొక్కపాదాన - గొల్చినావు
సర్వలోకంబులను సృష్టి - సలిపినావు
నిరతయావనసుందరా - నీరజాక్ష
ఓ శ్రియఃపతి నను వీడ - కుండుమయ్య 10

సర్వకారణు డైనయా - సరసిజాక్షు
నెం తనుభవించినను దృప్తి - నెరుగనట్టి
పరమభక్తుండు నమ్మాళ్వు - వారు వ్రాయు
పాశురసహస్రసంఖ్య నీ - పది పఠించు
భక్తజనములు విడువరు - పరమపదము 11

ద్వితీయ శతకము

ద్వితీయ దశకము

(సర్వేశ్వరతోపదేశము)

మోక్షమే గాక తదితర - పూరుషార్థ
ముల సమస్తం బొసంగుదే - వుం డతండు
బహుళకల్యాణసుగుణసం - పన్నుఁడుండు

* * *

అఖిలభువనంబులకును సం - హారకర్త
అట్టిస్వామిని శ్రీకృష్ణు - ననగవలయు
రక్షకుం డని; వేరొండు - రక్షకుండు
గలుగ డెందేని సర్వజ - గంబులందు 1

బ్రహ్మహత్య నొనర్చి క - పాలహస్తు
డైనరుద్రునికిం భిక్ష - నందియిచ్చి
వానిపాపంబు బాపి కా - పాడినట్టి
గోపకులసింహు డగుబాల - కుండె సప్త
లోకముల బాపములనుండి - ప్రోచువాడు

* * *

ఇంకొకని కట్టిసామర్థ్య - మెట్టు లుండు
శ్రీపతిగుణంబు లేను వ - ర్ణింపవలెనె 2
గోపతిని వాహనంబుగా - గొన్నరుద్రు
పంకజమునందు బుట్టిన - బ్రహ్మదేవు
అఖిలభువనైకమాత యా - యబ్ధిసుతను
హెచ్చుదగ్గులు గణియింప - కెల్లయపుడు
తనశరీరంబునం దుంచు - కొనెడివాడు

* * *

అమరులగు నిత్యసూరుల - కాశ్రయంబు;
లోకముల బాదముల గొల్చు - రూప మెత్తి
యూర్ధ్వలోకంబులను మించు - నున్నతుండు;

* * *

ఇట్టి శ్రీకృష్ణుకంటె ను - త్కృష్టు డెవడు
ఈతడే సర్వలోకాళి - కీశ్వరుండు 3

సురలు మొద లగుసర్వవ - స్తువుల గలుగ
జేయు మని నాభినిం బ్రహ్మ - సృష్టిచేయు
పరమపూరుషు డై ననా - స్వామి దప్ప
బూజ్యు డెవ్వఁడు నాచేతి - పుష్పమునకు 4

ఉచితకల్యాణగుణముల - నున్నతుండు,
అద్వితీయసంకల్పంబు - నధివసించి
యమరు లాది యాభూతజా - లముల సృష్టి
నాటకం బాడునతులితా - నందమూర్తి,
ఈశ్వరత్వంబు కమలప - త్రేక్షణముల
జగతికిం జూపుభూపాల - చక్రవర్తి,
పాపముల మాపుజ్యోతిస్స్వ - రూపవర్తి
వేదవేదాంతవాక్యసం - వేద్యదీప్తి
విమలసత్కీర్తి నాస్వామి - విష్ణుమూర్తి

* * *

అతనిసముడు లే డన్నచో - నధికు డున్నె 5

సకల చేతనాచేతన - సంతతులును
నిరుకు లేకుండ దనయందె - యిమిడియుండ
నతివిశాలంబు జ్ఞానమ - యంబు దివ్య
కాంతియుక్తంబు నగుమేను - గలిగినట్టి

నా శ్రియఃపతి క్షీరాబ్ధి - నడుమ మత్తి
యాకుపై శయనించిన - యాదిమూర్తి 6

అట్టి వటపత్రశాయి గ - ర్భాంతరాళ
మతివిశాల మై సప్తలో - కాళి నిలువ
దగుప్రదేశంబు గలది యై - దనరుచుండు;
వానిసంకల్ప మెవ్వని - కేని యెరుగ
దుర్లభంబును నాశ్చర్య - ధుర్యము నగు 7

ఎద దలంచినమాత్రాన - నెల్లజగతి
సృష్టి యొనరింప జాలు స - ర్వేశ్వరుండు
దక్క, భువనత్రయంబు ను - ద్ధరణచేసి
రక్షణ మొనర్చి కాపాడు - దక్షు డెవడు 8

తనస్వభావంబు రక్షక - త్వంబు గనుక
జగతి రక్షింప యాదవ - జన్మ మెత్తి
నట్టి శ్రీకృష్ణమూర్తియే - యఖిలదేవ
భూతజంగమస్థావర - జాతములకు
బ్రహ్మరుద్రేంద్రదేవతా - ప్రభృతులకును
లయము నొనరించి సృష్టించి - రక్ష నిచ్చి
పృథివి పాలించుచుండు స - ర్వేశ్వరుండు 9

"మహిమలను దాచి గన్పించు - మాన్యరూప
తలచినంతనె భువనకో - టులను మమ్ము

సృష్టి చేయుసమర్థత - జెలగుదేవ ! ”
యని స్తుతింతురు బ్రహ్మరు - ద్రాదిసురులు,
గరుడవాహనుపదపద్మ - కాంతి చూచి 10

భక్తితోడ ద్రివిక్రమ - పాదపూజ
గా రచించిన నమ్మాళ్వు - వారివేయి
పాశురముల నీపది శ్రద్ధ - బఠనచేయు
నరుల కెన్నడు దేవతాం - తరపరత్వ
బుద్ధి జనియింప నోపదు - భువనమందు 11

ద్వితీయ శతకము

తృతీయ దశకము

(భోగము)

నాశరీరమం దున్నమా - నసము ! నిత్య
సూరులకు స్వామి నామన - స్సుందరుండు
నైనమధుసూదనుం గూడి - యాడి మిగుల
ననుభవించితి మధురంబు - లన్ని యొక్క-
సారిగనె మధుశర్కరా - క్షీరములను
అమృతమును ఘృతమునుగూడ - నతనియందె ;
యొడలు తెలియనియానంద - మొప్పుచుండ

* * *

నీసహాయంబు గాడె యి - న్నిటి నొసంగె 1
నిన్ను మించెడివాడు లే - డన్నమాట
యిది సరియ గాని నీసముం - డేని గలడె!

* * *

మానుషాదిక వస్తు జ - న్మంబు లెత్తి
భక్తకోటికి దర్శన - ప్రాప్తి నొసగి
ప్రాణ మై చేసితివి జగ - ద్రక్షణంబు

* * *

తల్లివై నన్ను సృజియించి - తండ్రి వగుచు
సర్వవిధముల నను రక్ష - సలుపుచుంటి
మూఢునికి నాకు జ్ఞానంబు - మొలకలెత్త
జేసినాడ వాచార్యుండు - చేసినట్లు
నీ వొనర్చినయుపకార - నిచయములను
లెక్కిడగ నేర్తునే పుండ - రీకనేత్ర 2
పరు లెరుంగనిదివ్యరూ - పంబు దాల్చి
వామనుడ వౌచు బలిచక్ర - వర్తి జేరి
గురునివచనంబు లాతని - జారనిరీతి
నడిగి కొంటివి నేల మూ - డడుగు లీవు

* * *

నీమహత్త్వం బెరుంగని - నామనస్సు
నం ప్రవేశం బొనర్చి జ్ఞా - నం బొసంగి

నిన్ను స్మరియించుటే నాకు - నిత్యజీవ
నముగ జేసితిగాదె ప్రా - ణంబ వగుచు
సర్వలోకసంహార ! నా - స్వామి ! నీవు
నను గలసి యున్న సౌఖ్యంబు - ననుభవించి
బదులుగా నుపకారంబు - మది దలంచి
యాత్మ నర్పణం బొనరించి - తయ్య ; తొలుత
తెలిసికొంటిని నిశ్చయ - స్థితిని బిదప
సర్వవ స్త్వంతరాత్మ వౌ - స్వామి వగుట
నాత్మలకు నాత్మవును - శేషి - వగుదు వనుట

* * *

కనుక నీసొత్తు నీ కిచ్చి - తని వచింప
నే నెవండను నీసొత్తు - నీవ కొంటి 4

జ్ఞానమాత్రంబుచే నెట్టి - జ్ఞానులేని
యరయ జాలరు ; భక్తుల - కట్లుగాక
కొంగుబంగార మై నీవు - గూర్తుగాదె

* * *

రిత్తయమృతంబునకు గొండ - నెత్తి సురలు
జలధిమథనం బొనర్పగా - వలసె నాడు ;
అట్టిసుధకంటె వేయిరె - ట్లధిక మైన
సుధ యనగ నిన్ననుభవించు - సుఖము నాకు
జిక్కె నూరకయే స్వత - స్సిద్ధ మగుచు ;

* * *

ఓ వరాహస్వరూప ! నీ - వుద్ధరించ
నీపదంబుల సన్నిధి - నేను గంటి 5
ఆశ్రితులక్రూరపాపంబు - లడచి, వారి
మనము లుత్కృష్టపథముల - బనుచువాడు
వారి దుఃఖంబులెల్లను - బారదోలి
కష్టములు గల్గ నీయక - కాచువాడు
దానవాంతకుసుగుణంబు - లే నెఱింగి
యుంటి వానిపదాశ్రయం - బొంది యుంటి 6

లలిత మధుర విపంచికా - రవ సుధార
సంబు గోలికించుతంత్రుల - శ్రావ్యగాన
సంపద లొసంగు భోగ్యర - సంబువాడు

* * *

వివిధవిజ్ఞానసద్భక్తి - వితతి యనుభ
వంబుచే దరుగని మహి - మంబువాడు
పరమపావనమూర్తియై - చెరకురసము
కంటె నమృతంబుకంటె శ - ర్కరలకంటె
నధిక మైనమాధుర్యంబు - లలరువాడు
నీలమేఘంబులను మించు - డాలువాడు
వాని గూడక యొకక్షణం - బేని నిల్వ
నేర నాయండనే వాడు - నిలువవలయు 7
మరుగుస్థలములలోన నే - మరక దాగి,

గోపకాంత లుట్టులయందు - గూడబెట్టు
కొనెడు వెన్నను బాలను - గొని తినంగ
నేర్పుకాడైన నానవ - నీతచోరు
డాహవముఖంబునం బార్థు - కానతిచ్చు
విద్యయైన ప్రపత్తిని - స్వీకరింప
గడిదిసంసారదుఃఖంబు - కరగిపోయె ;
యమము మొదలుగా గల సాధ - నములవలన
వరతపోజ్ఞానసద్విధా - చరణవలన
బడయ దగినఫలం జెల్ల - స్వల్పకాల
మునసె స్వామియనుగ్రహ - మున లభించె 8

పరమభోగ్యుండు సర్వదే - వప్రభుండు
సకల కల్యాణ సుగుణ సా - క్షాత్కారుండు
అతిమనోహరతులసిమా - లాన్వితుండు
పరమపదవాపి యసమాన - పావనుండు
అఖిలమునకును నుత్కృష్టు - డైన కృష్ణు
పాదపద్మంబులకు సమీ - పమున జేరి
యచట గల్గు సుధా ప్రవా - హమున మునిగి
నా విదాహంబు పోవ బా - నం బొనర్చి
వాని కే దాస్య మొనరించు - వ్రతము బూని
భోగి నై యుంటి నానంద - సాగరమున 9

విషయ సుఖదుఃఖయోగంబు - విడిచిపెట్టి
జనన మరణ జరా రోగ - సమితి బాసి
రమ్యతేజోమయపుశరీ - రంబుతోడ,
శంఖ చక్ర గదా ఖడ్గ - సహితుఁడైన
యద్భుతాశ్చర్యచేష్టితా - నంతగుణుని
యుజ్జ్వలాంఘ్రిసరోరుహ - యుగముచెంత
నిత్యసూరులసన్నిధి - నిత్యదివ్య
దేహుసన్నిధి నివసించు - దిన మ దెపుడో 10

ధనతపఃపరివారదు - ర్దాంతబలస
మగ్రుఁడౌ పంక్తి కంఠుని - మ్రందజేసి
విశ్వరక్షణ చేయు స - ర్వేశ్వరునకు
తిరునగరిమాని వ్రాయుపా - శురసహస్ర
పంక్తియందలియీపది - పాశురముల
బఠన మొనరింప గలుగు స - ద్భక్త జనులు
నిత్యసూరుల జేరెదు - నేర్పు గాంత్రు 11

ద్వితీయశతకము

చతుర్థదశకము

(దూతికా సందేశము)

స్వామి ! యీసుందరాంగి నీ - సమ్ముఖమును
బాసి యుండుటచే మనో - భ్రమము చెంది
నాట్య మొనరించు నీసద్గు - ణముల దలచి
పాటలం బాడు నీస్తోత్ర - పాఠములుగ
బాష్పజలపూరితాక్షియై - పద్మనయను
డెచట నున్నవా డని యన్ని - యెడల వెదకు
నారసింహా ! యటంచు స - న్నగిలి పలుకు
నిట్టివిరహంబుచే గృశి - యింప దగునె 1

ఓ శ్రియఃపతి ! నిను బాసి - యుంటవలన
వనజనయనశరీరంబు - వాడిపోయె ;
మార్దవోపేత మీనాక్షి - మానసంబు
విరహవేదనతో గ్రుంగి - కరగ జొచ్చె ;
అతివదుఃఖోపశమనంబు - మది దలంచి
బాణవైరి ! నీదర్శన - భాగ్య మిమ్ము 2

ప్రాయ్యిప్రక్కన మైనంపు - బొమ్మవోలె
గానివో లక్కపిండంబు - కరణి నతివ
విరహవేదనవహ్నిలో - గరగు చుండ

మీరు దయ జూపి చేకొన్న - వారు గారు ;
లంక తుద ముట్ట గాల్చిన - రామచంద్ర !
యేయుపాయంబుచేత నిం - కీమె దక్కు 3

"లంక దహనం బొనర్చిన - రామచంద్ర !
గరుడవాహన మెక్కెడు - పరమపురుష !"
యనుచు స్మరియించు చుండు నీ - వనరుహాక్షి
యుల్లమున దుఃఖపడుచు ని - ట్టూర్పు విడుచు ;
బాష్పజలపూరితాక్షి యై - భక్తి నీకు
వందనములు సమర్పించు - గుందికుంది 4

రేయిబగలును నిన్ను స్మ - రించుకొనుచు
సుందరము లైన నేత్రము - ల్బిందుపూరి
తములుగా సంచరించెడు - తలిరుబోడి
కొక్కతులసీదళము నీది - చిక్కదాయె ;
ఇట్టితరి నీదయాగుణం - బెచటి కేగె 5

కాంతమనము నశించెడి - గరగి కరగి ;
"దయ దలిర్చెడుహృదయంబు - దాల్చువాడ !
అఖిలభక్తాళియెడల ద - యార్ద్రహృదయ !
ఆత్మనుద్ధరణ మొనర్చు - నమృతమయుడ !"
యనుచు విరహాబ్ధి మునుగునీ - యమ్మయెడల
గొంత యైనను దయ దాల్చి - కొనగరాదె 6

హృదయమందలిప్రాణంబు - లెండిపోయె;
"నామహోపకారకుడ! కృ - ష్ణా" యటంచు,
"అబ్ధిజలవటపత్రశ - యాన" యనుచు
గలవరించుచు నున్నయీ - కన్యతాప
మెరుగజాలక పోయితి - విన్నినాళ్లు 7

కంససంహార! యీశుద్ధ - కాంత నిన్ను
దూరుచున్నది, "గుణముల - సౌరు చూపి
వంచన నొనర్చి నీవు రా - బట్టికొంటి"
వనుచు; నంజలిచేసి క - న్నార నిన్ను
గాంచ జాలమి మిగుల దుః - ఖంబుతోడ
వేడినిట్టూర్పు లెప్పుడు - విడుచు చుండు

* * *

సర్వదా యిట్టిదుఃఖ మీ - సరసిజాక్షి
యనుభవింపగవలయునే - యాదిదేవ 8

చక్రధర! నీదుసంశ్లేష - సౌఖ్యమునకు
గోరి యువ్విళులూరునీ - కుందరదన
యితరవిషయంబు లెవ్వియు - మతి దలపక,
యనవరత ముదయాస్తమ - యములగూడ
గణనచేయక, నీపాద - కమలయుగము
నందు వసియించుతులసినే - చెందగోరి
యార్తి చెందెడి; నీతలం - పానతిమ్ము 9

చపలచిత్తురా లైన యీ - సరసిజాక్షి
నేత్రయుగ్మంబునుండి క - న్నీటిధార
కారగా జొచ్చె రేయింబ - గల్లుగూడ

* * *

లంక భస్మం బొనర్చు శ్రీ - రామ ! యిట్టి
కాంతనేత్రసౌందర్యంబు - గాచుకొనుము 10

అమలినము లగుసకలక - ల్యాణగుణము
లం బ్రకాశించువామన - బ్రహ్మచారి
మహిమ వర్ణింప శఠకోప - మౌని సర్వ
లక్షణంబులగూర్చి స్తో - త్రం బొనర్చు
గానపాశురములు వేయి - లోన నొక్క-
పదిగ రచియించు నీ పది - పాశురముల
బఠన మొనరింప, వామన - పాదతులసి
పొంది యుత్కృష్టపదవిని - జెందగలరు 11

ద్వితీయశతకము

పంచమదశకము

(దర్శనానందము)

సుందరాకారులగు నిత్యు - లందు జేయ
దగినప్రీతిని నాయందు - దాల్చి వచ్చి
నామనస్సున జేరు శ్రీ - నాథునందు
నతిమనోహరతులసిమా - ల్యాదిభూష
ణములు జందెంబు మణికిరీ - టము సుదర్శ
నంబు రత్నహారంబు శం - ఖంబు దివ్య
కాంతి దిక్కుల బర్వ బ్ర - కాశ మయ్యె

*　　　*　　　*

కమలపత్రంబులం బోలు - కనులతోడ
బుండరీకదళచ్ఛాయ - మోవితోడ
విమలసరసిజసదృశపా - దములతోడ
మెరుగుబంగారువన్నె నె - మ్మేనవెలయు
దివ్యమంగళవిగ్రహ - దీప్తి గంటి
శ్రీమహాలక్ష్మి వక్షంబు - చేరి యుండ
నలువ నాభికమలమందు - వెలయు చుండ
గడుపునం దొక్కప్రక్క రు - ద్రుడు వసింప
నిందరకు స్థానమైన ర - మేశ్వరుండు,

సకలకల్యాణగుణముల - స్వామి యగుచు
దివ్యమంగళవిగ్రహా - తేజు డగుచు
రమ్యపుంబుండరీకనే - త్రములు గల్గి
కమలదళముల బోలు హ - స్తములు గల్గి
నాదుహృత్థ్సలి వాసం బొ - నర్చె నేడు 2

జలజనయను డంభోజహ - స్తములవాడు
కమలముల మించుపాదయు - గంబువాడు
నెల్లలోకంబులను భరి - యించువాడు
వాని శేషంబు గాని డెం - దేని లేదు
అట్టిసర్వేశ్వరుండు నా - యందు జేరె 3

ప్రతినిమేషము దనస్వరూ - పంబు నాకు
నమృతమయ మగుపరమభో - గ్యంబు గాగ
సర్వవేళల గ్రొత్తలే - జవులు పుట్ట
ననుభవించెద దృప్తి య - న్నదియె లేక

* * *

సర్వభూతాత్మ, మరకత - పర్వతంబు,
అతిమనోహరసౌందర్య - మతిశయించు
పుష్పముల బోలునవయవం - బులను గల్గి
భోగ్యమై నన్ను సర్వదా - పొందుచుండు 4

సాటి లేనట్టిసొగసుల - మూట యగుచు
నీలమేఘముం బోలుమే - నిని ధరించి
పగడమును మించునధరబిం - బంబు గల్గి
సరసిజములేని దమతోడ - సమము గాని
కరయుగముతోడ బాదయు - గంబుతోడ
గన్నుగవతోడ నవరత్న - కాంతు లొలుకు
దివ్యభూషణవిలసిత - తేజు డగుచు
సర్వదా నాదుహృత్థ్సలి - సంచరించు 5

నామములు లెక్కపెట్ట న - నంతము లగు
నాభరణజాల మట్లె రూ - పాదు లట్లె

* * *

కనుల గనుచున్న వీనుల - వినుచు నున్న
జుంబనాదుల బచరించి - సొలయు చున్న
దర్శనంబున మరియు సం - స్పర్శనమున
జ్ఞానవిషయంబునందు వా - సనలయందు
క్షణక్షణము నూరుమధురంపు - జవులు గల్గ
జేయు శ్రీపతి నాపతి - చేరె నన్ను 6

తులసిమాల్యాన్వితుండు ను - జ్జ్వలకిరీట
ధారి శుభలక్షణయుతసౌం - దర్యమూర్తి,
క్షీరవారిధి శయనంబు - చేయుటయును,

వృషభముల నిఘ్నార్థము సంహా - రించుటయును
సాలవృక్షంబు లేడను - నేలపాలు
చేయుటయును న న్మెప్పింప - జేయుకొఱకె 7

పరమసౌలభ్య మతనిస్వ - భావ మగుట,
వర్ణనాతీత మైనసం - పదల గల్గి
యతిశయంబుల కెల్ల న - త్యధికు డైన
తులసీమాలలస్వామి, నా - దోషములను
గణన చేయక నాతోడ - గలసియుండె,
నెంతసౌలభ్యమో మీర - లెరుగ గలరె 8

వైష్ణవశ్రేష్ఠులార ! నా - స్వామి యగుచు
నాత్మ కాత్మ యశేషకల్ - క్యాణగుణుని
నీలమాణిక్యకాంతుల - నెరపువాని
సత్కథామృతపానంబు - సలుపరయ్య

* * *

సాటి లేనట్టి యమృతవ - ర్షప్రదాత,
మోక్షము నొసంగు దేవతా - మూర్తి, మిగుల
దుర్లభద్రవ్యనిధి యభ - క్తులకు జూడ,
విమలసరసిజపరిమళా - న్వితశరీరి
పురుషజనములయందును - బాలతులందు
వాని జోలెడువార లె - వ్వరును లేరు 9

తలప స్త్రీపున్నపుంసకే - తరుడతండు
సర్వవస్తువిలక్షణ - సద్యశుండు
బాహ్యపంచేంద్రియములకు - బట్టుపడడు
భక్తజనులకు సులభుం డ - భక్తదుర్ల
భుండు ; వివిధావతారస - త్పూరుషుండు 10

వర్ణనాతీతము లగు శ్రీ - పతిగుణముల
నొక్కటేనియు వర్ణింప - నుర్విజనుల
కలవి గానట్టికతనకా - ర్యంబు గనుక
నట్టికల్యాణగుణుగూర్చి - యతివరుండు
తిరునగరెమాని వ్రాయుపా - శురములందు
నీపదింటిని భక్తితో - నెవరు పఠన
చేయుదురొ వారు వైకుంఠు - సేవ గాంత్రు 11

ద్వితీయ శతకము

షష్ఠదశకము

(సంశ్లేషానందము)

పరమపదమున వసియించు - ప్రభువరేణ్య !
నీలమాణిక్యకాంతుల - నేలుఘనుడ !
వామనత్వంబు వహియించి - భక్తతతికి

నందమెల్లను జూపని - సుందరుండ!
నడచుకాలంబు సర్వంబు - నన్ను జేరి
విడనియమృతమయుండ వౌ - వేదవేద్య!
ఆశ్రితావనపరతంత్ర! యమరనాథ!
భక్తకోటుల పాపము - ల్బాపు దేవ!
దృఢముగా బట్టుకొంటి బ్రా - ర్థించుచుంటి
దేవ యంగీకరించియే - తీరవలయు 1

ఒక్కయూరైన విడిపోవ - కుండ జేర్చి
యఖిలజగముల నొకటిగా - నారగించు
లోకనాయకు డిపుడు నా - లోన జేరె

* * *

చేరి జ్యోతిస్స్వరూపుడై - చెలువ మెసగ
బ్రక్క నుండు శ్రీభూమినీ - ళాసతులను
మరచి యున్నవా డానంద - మగ్ను డగుచు 2

కమలనేత్రుండు నిత్యవ - ర్గముల ప్రభువు
నతులసౌరభతులసిమా - లాన్వితుండు
పసిడికొండను బోలునా - ప్రాణనాథు
డై నశ్రీనాథునిం జేరి - ధ్యానగాన
నాట్యము లొనర్చుశక్తి దా - నంతదానె

యిచ్చి పూజాదికములఁ జే - యించుకొనియె

* * *

వాని యౌదార్యగుణము నె - బ్బంగి మరతు   3
ఓ ధరానాథ! మరకతో - ర్వీధరంబ!
మధువునుం బరిమార్చిన - మానధనుఁడ!
యితరవిషయంబులను ద్యజి - యింప జేసి
నిన్నె వరియింప జేసిన - వన్నె కాఁడ!

* * *

జలనిధిం బోలునీగుణ - సంపదలను
స్తోత్రగానంబు లొనరించు - సుఖమువలన
మానసవ్యాధులెల్లను - మాసిపోయె;
ప్రబలసంసారదుఃఖసం - బంధములను
వదలుకొంటిని; మిగుల ని - ర్భయుఁడ నైతి;
ఇంక క్షణ మైన నిను వీడి - యెట్టు లుందు   4
క్షీరజలనిధిలో శేషు - సెజ్జపై ని
శయన మొనరించి, జగతి ర - క్షణ మొనర్ప
విధుల నాలోచనముచేయు - వేదవిదుఁడ!

* * *

నీపదాంబుజముల ధ్యాన - నిరతివలన
నన్ను బాధించుదుఃఖాగ్ని - నాశ మయ్యె
ఇంక నీపాదసేవ నే - నెట్లు విడుతు   5

నిన్ను సర్వదా ధ్యానించి, - నిన్ను దెలుపు
సత్కథామృతపానంబు - సలిపి, నృత్య
గానముల నాయనాదు లౌ - కర్మబంధ
ముల సమస్తంబు దొలగించు - బలము గంటి

* * *

పుణ్యజననాథు డైనహి - రణ్యకశిపు
జీల్చి సంహారించిననార - సింహమూర్తి!
నిన్ను సేవించుభాగ్యంబు - గన్నయట్టి
నా కసాధ్య మెయ్యది భువ - నత్రయమున 6

సప్తలోకము ల్పుట్టి భో - జన మొనర్చు
దేవదేవుండు నన్ను బ్రీ - తిని వరించి
నామనస్సున జేరి యా - నంద మొసగె
నన్ను విడి పోవ డింక నె - న్నటికి గాని

* * *

ముందువెన్కల నేడేడు - పుట్టువులను
జన్మ మెత్తిననా బంధు - జనులకెల్ల
క్రూరకర్మలవలన జే - కూరినట్టి
దుఃఖజాలంబు నీదయ - దొలగిపోయె
ఇంక నా కసాధ్యం బైన - దేది గలదు 7
లెక్క లేనిజన్మంబుల - బొక్కిపొక్కి
మనుజజన్మంబు గాంచి ని - ర్మలమనస్సు

నీకటాక్షంబుచే బొంది - నీపదాబ్జ
సమ్ముఖంబగు నానంద - సాగరమున
మునుగు చున్నాడ నావంటి - భోక్త గలడె

* * *

వివిధరాక్షససంతతి - నవిరళముగ
సంహరించుచు ధూళిధూ - సరిత మైన
పక్షిపతి నెక్కి నీపర - త్వంబుమహిమ
సర్వజగముల జాటించు - స్వామి! నీవు
నాహృదిని వీడబోకు మె - న్నటికి గాని 8

వేంకటాద్రిని వెలసిన - వేదవేద్య!
లంక భస్మం బొనర్చిన - రామచంద్ర!
శరము నొక్కటి సంధించి - సాలవృక్ష
సప్తకంబును భంజించు - సాహసాంక!
తులసీమాలావిభూషణా! - దురితదూర!
నాదుహృత్స్థలి నివసించు - నవ్యరూప!
నిత్యసూరుల బాలించు - నిర్వికల్ప!
న న్విడిచి పోవనేర్తువే - నళిననేత్ర! 9

జరుగ నున్నట్టి జరిగిన - జరుగుచున్న
కాలములయందు బ్రాణంబు - వోలె దల్లి
వోలె దండ్రియుబోలె న - బ్రోచు దేవ!

సకలదిశలను దివ్యతే - జంబుతోడ
సర్వభువనంబులం బొల్చు - సార్వభౌమ !
భోగ్యవస్తువుగా నేను - బొందియున్న
నిన్ను విడువంగ నేర్తునే - నిమిష మైన 10

పరమపురుషుని కల్యాణ - వైభవముల
ననుభవించుచు వానివ - ర్ణన మొనర్చు
వరమునీంద్రుడు నమ్మాళ్వు - వారు వ్రాయు
గ్రంథమం దీపదింటిని - గానయుక్త
ముగ భజించి పఠించెడు - పురుషులెల్ల
రాదినారాయణుని దయ - నంద గలరు 11

ద్వితీయ శతకము

సప్తదశకము

(కృతజ్ఞత - ద్వాదశనామసంకీర్తనము)

నిఖిలలోకాధినాథుని - నీలమణిని
మేఘములడాలు మరపించు - మేనివాని
నిత్యసూరుల బాలించు - నీరజాక్షు
దర్శనము చేయగల్గె నా - తనివి దీర

* * *

స్వామి సర్వేశ్వరునికటా - క్షమున నాకు
ముందువెన్కల నేడేడు - పూరుషాంత
రములు శ్రీపతిభక్తిభా - గ్యము పడసిరి

*　　　*　　　*

నాసబంధుల కిట్టియై - శ్వర్యలాభ
మునకు గారణ మాకేశ - వుని యనుగ్ర
హంబు గా కొక్కటేని య - న్యంబు గలదె 1

ఆదినారాయణాఖ్యుఁడై - యఖిలలోక
ములకు స్వామి యై శ్రుతిశీర్ష - ములకు మూల
వస్తు వై, యజ్ఞయాగాది - ప్రక్రియలకు
సాధనంబు స్వరూపంబు - సత్ఫలంబు
మాటికిని దానె మూల మై, - ముక్తనిత్య
జీవకోటికి దాపస - శ్రేష్ఠులకును
నాశ్రయం బగు పూరుషుం - డబ్ధిసుతకు
భర్త, భువనైకనాథుండె - స్వామి నాకు 2

నానిమిత్తంబు కృష్ణజ - న్మంబు నెత్తి
మాధవా యనునాకయ్యి - మరచిపోక
ఇంకమీఁదట దోషంబు - లెవ్వి నాకు
గలుగ కుండగ మదిని సం - కల్ప మంది,
తెలిసి తెలియక చేసిన - తులువతనము

పాపములు నన్ను జేరని - పగిది దాని
నాశరీరంబునం జేరు - నళిననేత్రు
డంబురుహకాంతి మెరయుదే - హంబువాడు,
పర్వతసమానవిగ్రహ - భాసురుండు,
బుద్ధిచేతను మరియు న - బుద్ధిచేత
గలుగుదోషంబు లెన్నడు - గననివాడు,
భోగ్యుడాయెను గలకండ - వోలె నాకు 3
అతిసమర్థుండు సర్వత్ర - వ్యాపకుండు
స్వామి గోవిందనాముగో - పాలకుండు
కుంభనృత్యం బొనర్చెడు - డింభకుండు

* * *

ప్రేమతో నిన్ని పేరుల - బిలుచునట్లు,
దనపరత్వసౌలభ్యసౌం - దర్యవిషయ
నృత్యగానాదు లొనరింప నేర్పె నన్ను
గ్లిష్టదశనుండి గాచి యం - గీకరించి
యేడుతరములనాబంధు - లెల్ల ముక్తి
బొందునట్టి స్వభావంబు - చెందజేసె 4
దివ్యకాంతికిరీటంబు - దేజరిల్ల
హస్తసౌందర్యమహిమ హ - స్తాబ్జు డగుచు
నక్షిదీప్తులచే నీర - జాక్షు డగుచు
నంఘ్రిమాధుర్యమున బంక - జాంఘ్రు డగుచు

అంబుదచ్ఛాయ గలభూధ - రంబు బోలు
రమ్యగాంభీర్యయుతశరీ - రంబుతోడ
పాంచజన్యంబు చంద్రుని - పగిది దోప
జక్ర మలచండభానుని - సాటి గాగ
జేరె విష్ణుమూర్తియె నా శ - రీరమందు
హృదయపీఠాసన మలంక - రించి యుండె 5

అట్టి మధుసూదనుడు దక్క - నన్య మైన
యాశ్రయం బొండు నాకది - యందు లేదు
ఆత డొక్కండె నాకు దో - డని దలంతు
ఆత డొక్కండె నాకు ది - క్కని దలంతు
ఇతరపురుషార్థములచేత - నేప్రయోజ
నంబు లేదని నానిశ్చ - యంబు చెలగు

* * *

జన్మజన్మంబునను దాను - జన్మ మెత్తి
హృదయపీఠంబున న్వసి - యించి యుండి
వానిస్తోత్రరూపంబు లౌ - పాశురముల
బావనములుగ నానోట - బల్కజేసి
పలుతెరంగుల నన్ను గా - పాడునట్టి
శ్రీసతీపతికృప యావ - రించి యుండ
బ్రాప్య డాతండె నా కని - పల్కనేల 6

విశ్వముల గప్పి కొలుచు త్రి - విక్రముండు
పుండరీకావయవముల - పోలుపు జూపి
వశ్యగా జేసికొనియె నా - వశమె యింక

* * *

అతిమనోహరమాధుర్య - మతిశయించు
రమ్యబింబాధరము దేనె - రంగు లీన
స్ఫటికధావళ్యమున దంత - పంక్తి మెరయ
సుందరాంగుండు నామది - చూరగొనియె

* * *

గానమున ధ్యానమున నమ - స్కారములను
యుగయుగంబున దనపాద - యుగమునందె
యమరజేసెను నా కాశ్ర - యం బొసంగి

* * *

నామనంబును బాలించు - నాధు డైన
యామహాదేవు సామర్థ్య - మే మనందు 7

అదితికశ్యపులకు గుజ్జ - వై జనించి
బలికి గర్వం బడంచిన - బ్రహ్మచారి!
మరకతంబులకాంతిని - మరుగుచేయ
జాలునెమ్మేను ధరియించు - సారసాక్ష!
పరమశివు నైన చిటికెలో - భంగపరచు
కమ్మవిలుకాని గారాబు - కన్నతండ్రి!

* * *

అనుచు గానప్రణామంబు - లాచరింప
దగినరీతిని మనము ను - ద్ధరణచేసి
నాకు సంసారదుఃఖబం - ధముల బాపు
వామనా ! నీకు నే నేమి - బదు లొనర్తు 8

నామనోహర ! శ్రీధరా ! - నళిననేత్ర !
యనుచు రేయింబవ ల్జపం - బాచరించి
నేత్రములనలుప్రక్కల - నీరు కార
వేడినిట్టూర్పు లెప్పుడు - విడుచుచుండు
నాకు సంసారదుఃఖబం - ధముల బాపి
సర్వసుఖముల నొసగి సా - క్షాత్క రించి
నాశరీరంబులో జేరి - నన్ను బ్రోచు
పరమపూరుష ! నీ కేమి - బదు లొనర్తు 9

మానసమ ! నీకు జ్ఞాన మే - మాత్ర మైన
నున్న చో హృషీకేశు మ - హోపకారు
రావణాంతకు క్షీరవా - రాశినిలయు
నిత్యసూరులు ధ్యానించు - నిర్వికారు
స్మరణచేయుచు వానియా - శ్రయము గనుము
దృఢముగా వానితత్త్వంబు - దెలిసికొనుము

* * *

తెలిసికొనె దేని నీభ్రమ - దేలిపోవు
వదలబోకు హృషీకేశు - పాదయుగము 10

పద్మనాభుండు సర్వసం - పత్కరుండు
ప్రేమపూరితు డైననా - ప్రియతముండు
నన్ను లోఁజేసికొని దాని - నాకు బరమ
భోగ్యమై యున్న శ్రీకల్ప - భూరుహుండు
అమృతతుల్య మహామాధుర్య - మలరువాడు
మేఘకాంతుల విలసిల్లు - మేనివాడు
వేంకటాద్రిని వసియించి - వెలయువాడు
పరమపద నిత్యసూరుల - పాలకుండు
అట్టి శ్రీసతీపతి స్వామి - యయ్యె నాకు 11

ఏకకారణ మై భూమి - నెల్ల నొక్క-
మారు మ్రింగుదామోదరు - మహిమ నెరుగ
జాలువా డెవ్వ డుండు నే - జగతినేని

* * *

యనుచు నెల్లప్పు డతని నే - యాశ్రయించి
వానికాయంబు లగు రుద్ర - వనజభవుల
తోడ నాకును బరమసం - తోష మొప్ప
దర్శనం బిచ్చునారమా - ధవునిమహిమ
పొగడ దర మానె యెంతటి - పురుషుకైన 12

పరమపదనాథుసుగుణసం - పద లెరింగి
స్త్రీలు బాలురు భక్తి జం - తించునట్లు

వరమునీంద్రుండు నమ్మాళ్వు - వారు వ్రాయు
ద్వాదశాఖ్యలస్తోత్రంబు - నాదరమున
బఠన మొనరింప శ్రీపతి - పాదపద్మ
సేవ చేసెడుభాగ్యంబు - చెందగలరు 13

ద్వి తీ య శ త క ము

అ ష్ట మ ద శ క ము

(సర్వేశ్వరుని మోక్షప్రదత్వము)

శ్రీమహాలక్ష్మి ప్రక్కన - జేరి యుండ
శేషశయనంబునందు సం - శ్లేషసుఖము
ననుభవించెడు నాదినా - రాయణుండు

* * *

బ్రహ్మదేవుని గని సృష్టిభార - మిచ్చి
రుద్రమూర్తిని గని లయ - ముద్ర నొసగి
రక్షణంబున కోరులు నే - ర్పరులు గామి
స్వయముగా నిర్వహించెడు - ప్రభువరుండు

* * *

సర్వవస్తుసజాతీయ - సంభవుండు

* * *

మృత్యుసంసారజలధిచే - మ్రింగబడెడు
క్షురసమూహంబుకెల్ల మో - క్షప్రదాత 1

సిరికిఁ జెప్పక చక్రంబు - చేత గొనక
గరుడు నెక్కక యరిమురి - బరుగులెత్తి
పుష్పజాతివికాసప్ర - పూరితంబు
నిర్మలసమృద్ధజలరాశి - నిర్మితంబు
నగుసరస్సున నాగేంద్రు - నార్తి దీర్ప
మకరి దండించు నాస్వామి - మాధవుండు,
సురభితులసీదళాన్విత - సుందరుండు
నన్ను బాయనియేకైక - నాయకుండు

* * *

అట్టి జగదేకసుందరు - నాశ్రయించి
వానిదయచేత సంసార - వార్ధి దాటి
జన్మముల బాసి మీరు మో - క్షమును గనుడు 2

తాను బుట్టినకమలంబు - తోన వేని
లోన వసియించి యీసర్వ - లోకములకు
సృష్టి నిర్వహించెడుసుర - జ్యేష్ఠునకును,
లోకసంహార మొనరించు - రుద్రునకును
నంతరాత్మ మై, వక్షస్థ - లాంతరమున
శ్రీమహాలక్ష్మి నివసించి - చెలువు గొలువ,

ఎవ్వ రేకాలమున జేయ - నెరుగనట్టి
తన యమానుషకార్యసం - ధానసముద
యంబు జగతికి సుప్రసి ద్ధంబు - గాదె 3

పంచతన్మాత్రలనుబట్టి - ప్రాకులాడు
నింద్రియంబుల పోకడ - లెల్ల నడచి
యంత మెరుగనియానంద - మనుభవింప
నద్వితీయ మహాపరమప - దాంతరమున
జేర గోరెడుచేతన - శ్రేష్ఠులార !

* * *

దుష్టరాక్షససంహారు - దురితదూరు
సుగుణచింతనానందంబు - జూరగొనుడు ;
ఆమహాభాగ్యభోగంబు - నందు స్వగత
భేదములు గల్గ వయ్యది - ప్రేమమయము 4

జన్మ సంసార దుఃఖ సం - సర్గమునకు
గారణుండును స్థితికర్త - మారకుండు
లోకములకెల్ల రక్షక - రూపవర్తి
బ్రహ్మరుద్రాద్యమరులకు - స్వామి, నాకు
బంధమోక్షం బొనర్చిన - పావనుండు
మత్స్య కూర్మ హయగ్రీవ - మానుషాది
జన్మముల నొంది భువనర - క్షణ మొనర్చు 5

పాండవులకును గౌరవ - ప్రభువునకును
జరుగుననిలోన నొకనాడు - సవ్యసాచి
పాశుపతము పునస్స్మృతి - బడయ దలచి
పుండరీకాక్షుపదపద్మ - పూజ సలిపి
నిద్రలో స్వప్నమున గాల - రుద్రుకడకు
బోయి యా పుష్పముల రుద్రు - మూర్ధమందు
గనుట కృష్ణపరత్వంబు - గాంచ గలిగె

* * *

కనుక శ్రీకృష్ణుమహిమ ని - క్కముగ దెలియ
వేరు సాక్ష్యంబు నెవ లేని - గోరనేల 6
పాలకడలి నతిప్రేమ - బండుకొనుట
వేంకటాచలమున నిల్చి - వేడ్క నుంట
చేరి శ్రీరంగమందు వ - సించుచుంట
కూర్మమై నెత్తిపై మోపి - కొని తిరుగుట
యండభిత్తిలో నడుగంటి - యడగి యున్న
వేళ నాదివరాహమై - వెలిపరచుట
ప్రళయ మొనరించి కాపాడి - బయట నిడుట
ప్రేమ నాలింగన మొనర్చి - ప్రీతి గనుట
యిన్ని వ్యామోహముల జూపి - యేలుకొనియె
దనకు ప్రేమంపుటర్ధాంగి - ధరణి గనుక
అతనిలీలల నెరుగంగ - నలవి యగునె 7

స్వామి శ్రీ కృష్ణు నెరుగంగ - శక్తు లెవరు
ఎరుగవలె నన్న దద్విధం - బెట్టు లగునో !
భోజనము చూడ బోయిన - భువనస ప్త
కంబు చాలదు తన కొక్క - కబళమునకు
వానివాసస్థలం బన్న - బరమపదము
వ్యా ప్తి గనుగొంటిమా సర్వ - వస్తునిత్య
బద్ధము క్తజీవులయందు - బర్వియుండు
నతని మహిమంబు నెరుగంగ - నగునె మనకు 8

పరమపురుషుండు సర్వత్ర - పరగు ననుచు
బలుకుప్రహ్లాదునెడల జే - రలుక పూని
యట్టు లగునేని యీ స్తంభ - మందు జూపు
మని హిరణ్యకశిపుడు ద - ట్టినక్షణంబె
సింహరూపంబు గొని వాని - జీల్చినట్టి
నారసింహుని మహిమ వి - చారణంబు
చేయవలెనొక్కొ లోకప్ర - సిద్ధముగద 9

స్వర్గనరకాదు లగుపురు - షార్థముల నొ
సంగువాడు, సమ స్తవ - స్త్వంగి యగుచు
నన్నిటికి దానె యాధార - మైనవాడు
సర్వజగతి కుపాదాన - సహ కరణ ని
మి త్తకారణంబులు గాగ - మెలగువాడు

సర్వవస్తువిలక్షణ - సత్తముండు
నీలమేఘంబు మించిన - డాలువాడు
వానిదర్శనభాగ్యాను - భవము గంటి 10
సుందరవిశాలచక్షురా - నందు డగుచు
వివిధవిగ్రహములయను - భవము లిచ్చు
దేవదేవుండు విలసిల్లు - తిరునగరి ని
వాస మొనరించు నమ్మాళ్వు - వారు వ్రాయు
పాశురసహస్రమం దొక్క - పది యనంగ
పల్కు నివ్వాని నెవ్వరు - పఠనచేతు
రట్టివారికి గల్గు మో - క్షానుభవము 11

ద్వితీయశతకము

నవమదశకము

(ప్యారతంత్రాభిలాష)

కరిపతిం దయ గాచిన - కమలనాభ!
నీపదముల నాశిరమున - మోపుదేని
పరమపదలాభ మైనను - వదలుకొందు
నీపదస్పర్శమే చాలు - నీరజాక్ష! 1
దివ్యనీలమణిం బోలు - దేహకాంతి
తోడ జెలు వొందు సుందరా! - తోయజాక్ష!
శీఘ్రముగ నీపదంబుల - జేర్చునట్టి

భక్తి గలిగింపు మిదియ నా - ప్రార్థనంబు
ఇంతకంటెను వేరు నే - నెదియు గోర 2

చక్రధరుడ వౌ నాప్రియ - సారసాక్ష!
పాపముల జేయ కుండ గా - పాడినావు
కృష్ణదేవుడ వగుచు వి - రించిప్రభృతి
దేవతలకష్టములనెల్ల - దీర్చినావు
అంత్యకాలంబునంగూడ నడ్డు లేక
నీ స్మరణ నాదు హృత్స్థలి - నిల్పుమయ్య 3

సర్వకాలము నీపదా - బ్జములసేవ
చేయునట్టు లొనర్చి నా - చిత్తమందు
వాస మొనరించి నీసొత్తు - చేసికొంటి;
ఇదియ నాస్వామి శ్రీకృష్ణ - నెల్లయప్పు
డుల్లమున నేను గోరుప్ర - యోజనంబు 4

ఈశరీరంబు విడిచి నే - నేగినంత,
మోక్షమం దైన స్వర్గభూ - ములను నైన
నరకమం దైన వేరుజ - న్మమున నైన,
పరమకారుణికస్వభా - వంబుతోడ
వివిధరూపంబులను భూమి - వెలయు చుండు
పరమపురుషుని మరవక - స్మరణచేయు
భాగ్యము నొసంగి నన్ను గా - పాడవలయు 5

చేతనాచేతనాత్మక - భూతములకు
సూర్యచంద్రాది దేవతా - స్తోమమునకు
సృష్టియు స్థితిలయములు - చేయుస్వామి
స్మరణమునకు సాధన మైన - మనముతోడ
బల్కుటకు సాధనం బగు - వాక్కుతోడ
నార్తితో సేవ చేయుదే - హంబుతోడ
నెప్పు డానందమున నాశ్ర - యించి నిన్ను
మరవ కుండెడుమార్గంబు - గరపుమయ్య 6

ఎంతకాలంబు నిన్ను నా - యెద దలంచి
కాంచు చున్నను సంతృప్తి - గలుగ దాయె;
కనుక నీదర్శనము సర్వ - కాలములను
గలుగజేయుచు నీపాద - కమలములకు
సేవ గావించునటులు న - న్నోర్చవలయు 7

ఉపనిషత్తులయం దుత్త - మోత్తములుగ
వర్ణన మొనర్పబడు నిత్య - వర్గమునకు
భోగ్యవస్తు వై చెలు వొందు - పురుషవర్య !
వేరువర మొక్కటియు నేను - గోర కుందు
నిర్మలం బగు నాహృది - నిత్యవాస
మును నొనర్చుచు నందు గా - పుర మొనర్పు 8

శర్కరం బోలుమధురంపు - స్వామి వగుచు
పరమపదవాసు లందరు - పాడుచుండ

నిత్యసూరుల బాలించు - నీరజాక్ష!
నే స్వతంత్రుడ వీనికి - నేను సొంత
దారుడ నటన్నబుద్ధి వి - నాశ మందె;
నేను బరతంత్రుడ నటంచు - నిఖిలవస్తు
జాలమున కొక్కడవె నీవు - స్వామి వనుచు
డెలిసికొన్నాడ నిక నాకు - దిరుగు లేదు 9

రామరూపంబునం బుట్టి - రాజ్య మేలి
కృష్ణజన్మంబునను భువి - గీర్తి బొంది
రక్షకత్వంబు చాటించు - రాజరాజ!
నాకు నీ విచ్చినట్టిప్ర - తిజ్ఞ - నంబుచేత
సిద్ధి చేకూరు నంచను - బుద్ధి వలదు;
దుఃఖసంసారబంధము - ద్రొలగ జేసి
వేరుచింతల నెల్లను - విడిచి నిత్య
సేవ నీ కొనరించెదు - చిత్త మిమ్ము 10

చక్రధరు డైన స్వామి యా - శ్రయము గొనిన
పరమమునియగు నమ్మాళు - వారు వ్రాయు
లక్షలం బోలుపాశుర - రాశియందు
నీపదింటిని బఠియించు - నెల్లజనులు
పొంద నేర్తురు సంసార - మోక్షపదవి 11

ద్వితీయశతకము

దశమదశకము

(తిరుమాలిరుంజోళాద్రి)

యౌవనము వృద్ధి చెందు వ - యస్సునందె
ముసలితన మంకురింపక - ముందె, భక్త
లార ! మాలిరుంజోళాద్రి - యాత్రచేసి,
యచట శృంగారవనమధ్య - మందు నిరుప
మానకాంతుల విలసిల్లు - మాధవునకు
నంజలి యొనర్చి పొందుడీ ! - యాశ్రయంబు 1

లేతజవరాండ్ర మిసిమిసి - పూతలకును
వారిశృంగారములకును - వలపుగొనక,
పాంచజన్యంబు ధరియించు - పద్మనాభు
నళగరీసుందరాంగుని - కధినివేశ
మైనమాలిరుంజోళాద్రి - నాశ్రయించి
పొందుడీ ! మీరు వేవేగ - మోక్షపదవి 2

ఓ మనస్సు ! నిస్సారంపు - గామములను
నన్నిటి సమూలముగ వీడి - యళగరాఖ్యు
వాస మై పుష్పవనముల - బరిమళంబు
గూర్చుమాలిరుంజోళాద్రి - గోరి యాశ్ర
యించుటయె మీకు గర్తవ్య - మెప్పుడేని 3

క్రూరకర్మబంధముల బో - గొట్టి జనుల
దరికి జేర్చుగోవర్ధనో - ద్ధారకుండు
దనమహిమ వెలువరించెడు - స్థాన మగుచు
మందమారుత సుమలతా - సుందరంబు
నూర్ధ్వగాంభీర్యదంబు శే - షోన్నతంబు
నైన మాలిరుంజోళంబు - నందు వెలసె ;
నచటి యళగరిసుందరు - నాశ్రయించి
భక్తజనులార ! కోర్కెల - ఫలము గనుడు 4

దోషభూయిష్ఠసంసార - దుఃఖములను
బలము గల మానసముచేత - దొలగ ద్రోసి,
ఆశ్రితావనపరతంత్రు - డైనచక్రి
వెలయుమాలిరుంజోళంబు - వెలిని జెలగు
పర్వతముపొంత కరుగుట - బాగు మీకు 5

చలముతో నుట్టిలో వెన్న - సంగ్రహించి
గొల్లజవరాండ్రు మిక్కిలి - కోపగింప
బరుగులిడి వచ్చుశ్రీకృష్ణ - బాలకుండు
అళగరీరూపమును బూని - యవతరించు
మాలిరుంజోళపర్వత - మార్గమందు,
తుచ్ఛవిషయంబులం దెట్టి - యిచ్ఛ గొనక
దృష్టి నిల్పుడు మీకు సి - ద్ధించు ముక్తి 6

భక్తజనులార! సంసార - పరత విడిచి,
పుడమి నండభిత్తిని బడి - పోవకుండ
నెత్తి కాపాడినట్టి స - ర్వేశ్వరునకు,
ఇందుమండలౌన్నత్యంబు - చెంది వెలయు
వాస మగు మాలిరుంజోళ - పర్వతమున
కరిగి యత్యాదరావాస - మచట జరుప
సర్వపురుషార్థములు మీకు - సఫలము లగు 7

బలము సంసారబంధనం - బంధములకు
బాడు చేయక, దివ్యగో - పాలకుండు
వాస మొనరించుగోపురా - వాస మైన
మాలిరుంజోళపర్వత - మహిమ నెరిగి,
యనుదినంబు ప్రదక్షిణం - బాచరింతు
రేని, యళగిరిమీకు మో - క్షేచ్ఛ నొసగు 8

క్రూరపాపభయంబుల - బారి బడక,
పూతనాంతకునునికిచే - బూజ్య మగుచు
గజకిశోరబృందంబుల - గ్రాలు చుండు
మాలిరుంజోళమునభక్తి - మనమునందు
జేర్చుకొని పురుషార్థంబు - చేకొనుండు! 9

ద్రవ్యసంపాదనమునకు - దారు లనుచు
ద్యూతచౌర్యంబులను నేర్చి - దూరువడక

వేదములకు మూలంబు శ్రీ - విష్ణుదేవు
డధివసించినపూజ్యాగ్ర - హం బనంగ
స్త్రీపురుషమయూరంబులు - చేరి తిరుగ
సుందరము లగుతరుల నా - నంద మొసగు
మాలిరుంజోళపర్వత - మార్గమునకు
బయలుదేరుడు మీభాగ్య - ఫలము పండ 10

అవని సంసారులకు నవ - యవము లిచ్చి
భక్తి వా రొనరించు సే - వలను బొంది
మోక్షసంపద వారిచే - బొందజేయ
జగతి సృష్టియొనర్చిన - సార్వభౌము
విషయముల దెల్పు శఠకోప - విరచిత మగు
గ్రంథమందలి పదిపాశు - రంబు లైన
వీనిని బఠించుపురుషు ల - వ్వానిపాద
పంకజములను జేరుసా - భాగ్యపరులు 11

శ్రీ ముఖ సూక్తి

తృతీయ శతకము

ప్రథమ దశకము

(దర్శనానందము)

దివ్యవదనంబునందలి - తేజ మలరి
నీకు మణికిరీటంబుగా - నిలిచెనొక్కొ
పాదసరసీరుహంబుల - ప్రభలు గూడి
పద్మపీఠంబుగా నీకు - బరగెనొక్కొ
మేనికాంతులయొక్క స - మ్మేళనంబు
ఆభరణములు గాగ శ్వే - తాంబరముగ
దేజరిల్లెనో యనగ సం - దేహ మాయె 1

అక్షులకు బాదములకు శ్రీ - హస్తములకు
బద్మ ముపమాన మని కవు - ల్పల్కు చుంద్రు ;
దివ్యవిగ్రహకాంతికి - దీటు గాగ
పుటము పెట్టినకనకంబు - బోల్చు చుంద్రు ;

* * *

అంబుజము లేడ ! నీయవ - యవము లేడ !
కనక మది యేడ ! నీమేని - కాంతు లేడ !

దలచినట్టులు చేయు స్తో - త్రములెగాని
దోషయుతములు సరియె ని - ర్దోషములకు 2

ఓ పరాత్పర భాసుర - రూప ! నీవు
నిరుపమానుండ వగుట, వ - ర్ణింపరాదు ;
కలుగజేసెదు జగతి సం - కల్పముననె ;
సేవ నొసగినాడవు నాకు - జిద్విలాస
మొప్ప, నీలీల నాబోంట్లు - చెప్ప గలరె 3

కంటి వీలోకముల నాభి - కమలమందు ;
పిన్న పెద్దలు నీదివ్య - విగ్రహమును
బెన్నిధిగ శుభంబుల విజృం - భించుదాని
బుష్పసుకుమారమును, మనం - బుల గ్రహింప
జాల కల్లాడు చుండెదు - సమయమందు,
వారిజ్ఞానంబు మతపరం - పరలవలన
శూన్యతను బొంద గన్నార - జూచె దేల

* * *

తులసితో నీవు సుఖముల - దూగుచున్న
బుడమి బామరజను లెట్లు - పోవవలయు 4

శ్రమము లేకయె దివ్యతే - జస్సువలన
మెరుపుకాంతుల విలసిల్లు - మేనుగలిగి
జ్ఞానమయరూపముం దాల్చు - స్వామి వగుచు

అవధి లేకుండ సర్వప - దార్థజాల
మందు సర్వభాగంబుల - వ్యాప్తి చెంది,
మూడుకాలంబులందును - భువనకోటి
పాలనము రక్షణము చేయు - ప్రభుడ వైన
నీగుణంబుల వర్ణింప - నేర్తునొక్కొ 5

వివిధలోకనివాసు లౌ - వేదవిదులు
నేర్చి యధ్యయనము చేయు - నిగమసమితి
నీయనంతగుణముల వ - ర్ణింప నెంచి
క్రమముగా నొనరించుయ - త్నములు గావె

*   *   *

అమృతబిందువులం జల్లు - నట్టితులసి
మాలచే గిరీటముకాంతి - లీల దనర
బంకజోద్భవ యైన - శ్రీ - పంకజాక్షి
వక్షము నలంకరించెదు - పరమపురుష!
నిన్ను నే నెట్లు స్తుతియింప - నేర్తునొక్కొ 6

యెందరో యింద్రు ని న్నుతి - యించువారు
జలధివలయితత్రిభువన - చక్రమెల్ల
సృష్టి యొనరింప నలువను - జేసినావు
జ్ఞానవృద్ధునిగా రుద్రు - సల్పినావు
సురల బీయూషమున బాగు - పరచినావు

*   *   *

అందరుం జేరి నీదు క - ల్యాణగుణస
మూహవర్ణన మొనరింప - బూనిరేని,
యొక్క భాగమేనియును బా - గుండునట్లు
పల్క గల్గుదురే యది - వారితరమె 7

బహుళజాజ్వల్యమాన మహా - ప్రభలతోడ
దివ్యతేజంబు వెలిగెడు - దేహ మొప్ప,
అంతకంటెను హెచ్చు లే - నట్టి దగుచు
నక్షయం బై నజ్ఞానంబు - నధివసించి,
సృష్టియెల్ల శరీర మై - చెలగు చుండ

* * *

ప్రణుతి కెక్కినపాలక - త్వము వహించి
జ్ఞానభూషణు డై యున్న - స్వామియొక్క
పాదకమలమహత్త్వంబు - పల్కబోవ,
బ్రహ్మదేవున కైన వి - భ్రమము గల్గు ;
ప్రజ్వలిత మగు సద్వస్తు - వర్ణనంబు
మాటలం బల్క బూనిన - మాసి పోదె 8

కడుపులో నున్న సప్తలో - కములయందు
శరణు సొచ్చు భక్తులకెల్ల జ్ఞాన మొసగి
మరపు లే కుండ సంకల్ప - మాత్రముననె
బొజ్జ గదలక వారిని - బ్రోచునట్టి

సర్వశక్తుడ వీవు శ్రీ - సార్వభౌమ !
అట్టివాడవు గజరాజు - నాదుకొనగ
నార్తనాదంబు వినినంత - నదరిపడుచు
గరుడుపై నెక్కి చేత జ - క్రము ధరించి
పరుగు లిడి వచ్చు టెలయా - స్వయముగా నె
మహితగుణ ! యిట్లు నీకీర్తి - మాయ కున్నె 9

భువి నభక్తుల కిట్లని - పోల్ప నలవి
గాని నాల్గువేదములవా - క్యముల కెల్ల
పారమార్థిక మగుభోగ్య - వస్తు వీవ
జగములను సృష్టి మొద లగు - సర్వవిధుల
బరపి పరిపాలన మొనర్చు - ప్రభుడ వీవ

* * *

స్వామి యని నిన్నెరింగి యా - చంద్రమౌళి
సన్నుతించు ట దేమి యా - శ్చర్య మింక 10

అద్భుతాశ్చర్యగుణుడు స - ర్వాంతరాత్మ
యనుచు శ్రుతివాక్యములు గొని - యాడుచుండు
స్వామినింగూర్చి నమ్మాళు - వారు వ్రాయు
పాశురములలో నీపది - పాశురముల
భక్తితో నేజనంబులు - పఠన సేతు
రట్టివారు సంసారంబు - నంట కుంద్రు 11

తృ తీ య శ త క ము

ద్వి తీ య ద శ క ము

(ఆతురత)

ఇల నదీవర్ష భూజల - ముల నొసంగి
ప్రజల కాహార మిచ్చి కా - పాడుదేవ !
సృష్టిచేయుచు నాకు నీ - విచ్చినట్టి
యీ శరీరంబుతోడనే - యెల్లయపుడు
పాపసంసారబంధన - కూప మందు
మునిగి తేలుచు నీదాస్య - ములను మరచి
దిరుగు చున్నాడ నీనాటి - వరకు నేను

* * *

అట్టిదోషంబులను బోవ - నడచి వైచి
విరహదుఃఖంబు స్వస్థత - పరచి నిన్ను
గానజేయుము కన్నుల - కరవు దీర

భూమి గొల్చినవామన ! - పుణ్యచరిత !
లెక్క లేనట్టిమాయల - జిక్కి చిక్కి
మానుషాదిరూపంబుల - బూను చుండు
నన్ను సంకెళ్ళవంటి బం - ధములు పట్టి
ఆది యంతము లేనట్టు - లాడజేసె ;

వాని మూలంబుతో గూడ - వదలివైచి
నీకు బదసేవ సేయంగ - నేర్పు మెపుడో 2

చంపుటకు సాధనము గాని - జాటికట్టి
గరము నిడి పదునెన్మిద - క్షౌహిణులను
సంహరింపంగ నేర్చిన - జాణ వీవు,
అఘటనఘటనశక్తుండ - వగుదు గాదె

* * *

ఈ శరీరసంబంధము - నేవిధమున
ద్రెంప గల్గుదువో దాని - దెల్పుమయ్య
నిన్ను బొందంగ నటుమీద - దెన్ను గలుగు 3

క్షయము వృద్ధియు నెరుగని - జ్ఞాన మంది
నిరుపమాన మహాతేజంబు - నిండియుండ
జగతి సర్వత్ర వ్యాపించు - స్వామివి గద
యితర విషయంబులం బ్రీతి - నిడుట మాని
నీపదాంభోరుహముల స - న్నిధికి జేర
సుఖము చెందెడుమార్గంబు - చూపుమయ్య 4

నాడు ప్రహ్లాదుమనము నా - నందపరుప
దర్శనం బిచ్చినట్లు నా - దైన్య మెడల
సేవ నొసగి నామనమును - గావ నైతి;
ఇట్లుపేక్షించుటే నైజ - మేని, నిన్ను

శ్యామసుందరరూప ! యె - చ్చటికి బోయి
దర్శనము చేయవచ్చునో - దాని జెపుమ ! 5

చేతు సత్కర్మముల నని - చెప్ప నైతి
నే నసత్కర్మముల జేయ - నేర ననియు
బల్కనైతిని ; జిరకాల - పాపజనిత
దుఃఖసంసారజలధిలో - ద్రోయబడితి ;
భువనకోటి ననంత మా - భూతకోటి
సృష్టి చేసినపూరుష - శ్రేష్ఠ ! నీదు
దివ్యపాదారవిందంబు - లవ్యయముగ
గాంచు నానంద మెప్పుడు - గలుగు నాకు 6

నిశ్చయజ్ఞానశూన్య మై - నిఖిలపాప
సంచయం బగుసంసార - జలధియందు
నిరుకుకొనిపోయి జన్మంబు - లెత్తుమనకు,
సర్వదేశకాలవ్యవ - స్థల జెలంగు
భూతముల యంతరాత్మ వై - పొందియుండు
శ్రీశుసందర్శనప్రాప్తి - యెట్లు గలుగు
మానసమ నీవు విరహంబు - మానుకొనుము 7

దుఃఖహేతువు లై యున్న - దోషములను
బాపుకొన కుంటి ; - శ్రీపాద - పద్మములను
నెడతెగనిభక్తితో నాశ్ర - యింప కుంటి ;

సకలకల్యాణశుభగుణ - సాగరుండ !
దివ్యపరిమళయుక్తజ్యో - తిస్స్వరూప !
పిలుచుచున్నాడ నిన్ను సే - వించుకొఱకు,
ఎచట నీదర్శన మనుగ్ర - హింతువోకో - 8
దోషఘోరాటవిని నిల్చి - త్రోవ దప్పి
చాలకాలంబుగా నందె - సంచరించి
విసివి వేసారి ని న్నిప్డు - పిలుచు చుంటి ;
ఆల రక్షించునట్టి గో - పాలకుడవు
బలియహంకృతి మాపిన - వామనుడవు
నిన్ను సేవింప నెటకు బో - నేర్తు నేను 9
స్వామి ! విశ్లేషదుఃఖం బ - సాధ్య మగుచు
మరణవేదనవలె నాకు - భరము గాగ,
గరుణతో దర్శన మొసంగి - గాచినావు
సర్వదుఃఖంబులును నాకు - సమసిపోయె 10
సర్వలోకేశ్వరుం డైన - స్వామిగూర్చి
వ్రాయ బూనిన నమ్మాళ్వ - వారి వేయి
పాశురంబుల నీపది - పాశురముల
భక్తితోడను శ్రద్ధతో - బఠనచేయు
మనుజునాత్మను గప్పెడు - ధ్వాంత మైన
కాయమును దొలగించి మో - క్షం బొసంగు 11

తృతీయ శతకము

తృతీయ దశకము

(వేంకటాద్రి - శ్రీనివాసమూర్తి)

కొండచరియలలోన న - ఖండరీతి
శబ్దములు మ్రోగు వేంకటా - చలమునందు
సుందరంబులప్రోగు తే - జోమయంబు
నైన దివ్యవిగ్రహకాంతి - యరుదు దోప,
తాతతాతలకును హేతు - భూతు డైన
శ్రీనివాసునిపదసేవ - చేయవలయు
సర్వదేశంబులను సర్వ - సమయములను 1

నిత్యసూరిబృందంబులు - నిత్యవిధిగ
బూజచేసి సమర్పించు - పుష్పసమితి
పరిమళించెడు వేంకట - పర్వతమున
గలియుగంబున భక్తర - క్షణ మొనర్ప
వాస మొనరించు నాశ్రీని - వాసమూర్తి,
తాతలకు దండ్రులకు దాత - తాతలకును
గారణం బౌచు జగముల - గన్న తండ్రి,
పరమప్రాప్యుండు మనపరం - పరలకెల్ల 2

అద్భుతాశ్చర్యగుణముల - నలరువాడు
సుందరముఖారవిందయు - శోధరుండు
పుండరీకాక్షు డై సదా - పొలుచువాడు
రాగపూరిత బింబాధ - రంబువాడు
నీలమాణిక్యకాంతుల - నేలువాడు
నగురమాపతి శ్రీవేంక - టాద్రియందు
సకలకల్యాణగుణసార - సాక్షు డగుచు
వెలసి యున్నాడు జగముల - వేల్పు గాగ 3

గుణవిహీనుండ నీర్ష్యాది - గుణయుతుండ
నైన నను బ్రేమతో గాంచి - యాదరించి
సంగయుక్తు డై చెలగెడు - సత్ప్రకాశు
డమరులకు స్వామి యగు టొక్క - యతిశయంబె 4

వేదవేద్యు డై భోగ్యు డై - వెలయువాని
బరమపావను శ్రీశైల - పతిని, భువన
కారణుం డని పల్కిన - ఘనత యగునె
సర్వలోకాశ్రయుం డన - సందియంబె 5

వేంకటాచలపతి యైన - విష్ణుదేవు
దాసుడనుగాని నేను స్వా - తంత్ర్యపరుడ
గా నటంచు వచించెడు - మానవులకు
జెలగుపాపంబులెల్లను - దొలగి చనును ;

గర్మబంధసంగంబులు - గలుగ కుండు ;
నిది యథార్థంబు గాన యి - క్లైద దలంచు
వారలకు స్వామికైంకర్య - ఫలము గల్గు 6

శ్లాఘ్య మగుపుష్పములతోడ - జలముతోడ
ధూపదీపజాలంబుల - తోడ వచ్చి
పూజచేసి నమస్కార - పూర్వకముగ
స్తోత్రము లొనర్చుకొను నిత్య - సూరు లెల్ల
రాశ్రయించెడు శ్రీవేంక - టాద్రి మనకు
బరమపురుషసమాన వహా - పదము నిడదె 7

స్వర్గపతి నాడు రాళ్లవ - ర్షంబు గురియ
గోపకులులకు గొండను - గొడుగు పట్టు
వాసుదేవుండు, బలి గెల్చు - వామనుండు
సర్వలోకేశ్వరుండు వా - సం బొనర్చు
వేంకటాద్రి నాశ్రయము గా - వింతురేని
సర్వపాపంబులును మీకు - సమసిపోవు 8

వ్యాధిబాధలు నశియించు - పగిది జేయు
వేంకటాచలవాసుని - వికసితాంబు
రుహములం బోలు పాదస - రోరుహముల
వాక్కునందును మనమున - వదలనట్టి
జనులకెల్ల జరామృత్యు - జననగతులు
గలుగనేరవు ; గలుగు మో - క్షం బొకండె 9

భక్తజనులార! మీదేహ - పాటవంబు
దరుగనప్పుడె, యాయుస్సు - గరగనపుడె,
శేషశాయినివాస - మై చెలగు చున్న
వేంకటాద్రిని సేవింప - వేగ మరిగి
యాత్రపదేశంబుననె చేయు - డాశ్రయంబు 10

పాదముల బెంచి భువియెల్ల - బావనముగ
గొలత వేసినబ్రాహ్మణు - కుజ్జవాని
విషయమై శఠకోపుండు - విస్తరించి
వ్రాయ బూనినపదినూర్ల - పాశురముల
భాగ మైనట్టియీపది - పాశురములు
పఠన మొనరించువారికి - బరమసౌఖ్య
లాభ మేర్పడు సర్వభా - రములు దొలగు 11

ద్వితీయ శతకము

చతుర్థ దశకము

(ఏమని పిలుతునో)

శ్రీరమాధవు స్మరణంబు - చేయునపుడు
ఎట్లు పిలువంగవలయునో - యెరుగ నైతి;
అద్వితీయ మహా నానంద - మని యటందు

భూమి యని యందు నిర్మలాం - బువు లటందు
నగ్ని యని యందు వాయు వం - చని వచింతు
లోకబాంధవు డందు చం - ద్రుం డటందు
నాకసం బందు దివి యందు - నన్ని యందు

*　　*　　*

అన్నిటికి నాతడే యంత - రాత్మ గాన
యన్నియును శరీరంబులే - యగు నతనికి;
గనుక నేనామ మైన నా - తనికి జెల్లు　　1

పర్వతం బందునో, లేక - పరమశైత్య
మగుస్వభావంబు గలమేఘ - మనగ దగునో,
మినుకు మిను కని నభమున - మెరయు చుక్క-
లందునో, జిహ్వ వెడలించు - నఖిలవిద్య
లనగ దగయెడినో, జ్ఞాన - మునకు గోశ
మైన పూజ్యప్రణవశబ్ద - మనగ దగునో;

*　　*　　*

అఖిలకల్యాణగుణముల - కాలవాల
మైన సౌలభ్యమూర్తి యు - ద్భాతు డెట్టి
పేరు వచియించినం గాని - ప్రీతుడె యగు;
అన్నిటికి నాతడే యంత - రాత్మ యగుట;　　2

మేలుమాణిక్యకాంతుల - బోలు దివ్య
విగ్రహుం డగునట్టి శ్రీ - విష్ణుదేవు,

నబ్జనేత్రుం డటండు బిం - బాధరుం డ
టండు స్వర్ణప్రకాశపా - దాబ్జు డందు
గాటుకం బోలు నీలమే - ఘములకాంతి
జెలగుదేహంబువా డని - చెప్ప నేర్తు
రక్తకిరణకిరీటంపు - బ్రభలవా డ
టండు శ్రీసతీమణిని వ - క్షంబునను ధ
రించువా డని యందు వే - యంచు లున్న
చక్ర మొకహస్తమున బాంచ - జన్య మొక్క-
హస్తమున బట్టునాకమ - లాక్షు డందు 3

అఖిలజగతికి నేసహా - యంబు లేని
ప్రళయమందు న న్గాచు నా - స్వామి యైన
యాశ్రితావనపరతంత్రు - నాదిదేవు
శ్రేష్ఠ మగుమణి యని యేల - చెప్పరాదు
మెరుగుబంగార మని యేల - మెచ్చరాదు
మంచిముత్యంబుగా నేల - యెంచరాదు
సాన పట్టినమేలు వ - జ్రం బటంచు
బల్కగా రాదె దివ్యదీ - పం బటంచు
దివ్యవిగ్రహు డంచు ను - తింపరాదె
యాదినారాయణుం డని - యాదికర్త
యైనయానందమూర్తి యం - చనగ రాదె
పరమపూరుషు డన్న చో - బాగు గాదె 4

అచ్యుతుం డన బరమశు - ద్ధాత్మ డనగ
భక్తదుఃఖార్తిహరణస్వ - భావ మైన
యఘౌషధం బన క్షీరాబ్ధి - నవతరించు
భోగ్య మగునమృతం బన - బుడమి మధుర
వస్తువుల నుత్తమం బైన - పటికబెల్ల
మనగ షడ్రసోపేతభో - జన మనంగ
దేనె యన నెయ్యి యన బక్వ - మైన మంచి
ఫల మనగ నిర్మలము లగు - పా లనంగ
నన్ని పేరులు స్వామికే - యగును గాదె 5

బ్రహ్మరుద్రాదులకును గా - రణము గాగ
బరగు నాస్వామి నేరీతి - బల్కరింతు!
క్షీర మన్న వేదంబుల - సార మన్న
సత్యసిద్ధాంతము నొసర్చు - శాస్త్ర మన్న
కర్ణవిభ్రమ మొనరించు - గాన మన్న
భక్తులకు బ్రియ మగుభోగ్య - వస్తు వన్న
బ్రకృతిబంధంబులం బాపు - ఫల మటన్న
బరమసౌలభ్యమూర్తి యై - పరగి పుడమి
బ్రేమరూపంబు బొందు శ్రీ - కృష్ణు డన్న
నాశ్రితులయందు వ్యామోహ - మతిశయింప
వారు కోరిన దిచ్చెడు - ప్రభు వటన్న
నన్ని పేరులు నాస్వామి - వగును గాదె 6

ఉజ్జ్వలం బగు రత్నవ - ర్ణోత్తముండు
నిత్యసూరుల బాలించు - నేత యనిన
నిత్యసూరుల కారాధ - నీయు డనిన
నిత్యసూరుల భోగ్యంపు - నిధి యటన్న
నిత్యసూరుల బాంధవ్య - నిలయు డనిన
క్షయ మెరుంగనియట్టి యై - శ్వర్య మనిన
శాశ్వతానందమయ మైన - స్వర్గ మనిన
సంశయము లేని మోక్షసం - స్థాన మనిన
నన్నియును వానికే చెల్లు - నని తలంతు 7

జగములకు రక్ష గూర్ప నా - సక్తు డగుచు
సృష్టి యొనరించి యట్లు సృ - ష్టింపబడిన
భువనములచేత స్తోత్రంబు - పొందువాడు
మధువులం జిమ్మునవపుష్ప - మాలికలను
దులసిదళగుచ్ఛముల హార - ములను గలిగి
పరిమళంబుల నెసగుభూ - పాలకుండు
అద్భుతాశ్చర్యగుణు డైన - యాదవుండు
రత్నకాంతులు గలశరీ - రంబువాడు
బ్రహ్మరుద్రుల కాత్మ యై - పరగువాడు 8

కృష్ణరూపు డై వెన్న దొం - గిలినవాడు
క్షీరవారాబ్ధి నమృతంబు - చిలుకువాడు

ఆశ్రయించిన విడిపింప - నట్టివాడు
నెడతెగని వైభవంబుల - నేలువాడు
నాదిశేషునిశయ్యపై - నమరువాడు
నఖిలజగముల సృష్టి - సంహారకర్త
పేరు లేరీతిగా బెట్టి - పిలువ నేర్తు 9

సకలచేతనాచేతన - జాతములకు
నంతరాత్మయై నెలకొని - సుంతయేని
వానివివిధవ్యవస్థలు - లేనివాడు
నింద్రియాగోచరుండు జ్ఞా - నేశ్వరుండు
ఈశరీరమందలియాత్మ - కెన్నటికిని
ప్రాకృతం బగుదురవస్థ - పట్టనేర
దని యెఱింగినచో వాని - నరయవచ్చు 10

తుమ్మెదలబార్లు తీరిన - తులసిమాల
లెల్లయప్పుడు ధరియించు - నిందిరేశు
విషయమై వ్రాయు శఠకోప - విరచిత మగు
మోక్షఫలద మా తిరువాయి - మొழி నిదాక్ష
భాగమై చెలగెడిపది - పద్యములను
బఠన మొనరింప మోక్షాను - భవము గాంచి
నిత్యసూరులతోఁగూడ - నిలువగలరు 11

తృ తీ య శ త క ము

పం చ మ ద శ క ము

(శ్రియఃపతి గుణానుభవము)

సుందరవిశాలనవపుష్ప - శోభితమగు
మడుగునం దున్న మొసలిచే - బడినయట్టి
మదకరిని గాచుమేఘున - మానవర్ణు
డైన శ్రీకృష్ణమూర్తిని - ధ్యానన్నత్య
గానములచేత స్మరియింప - లేనినరుని
జన్మమునకంటె వ్యర్థంపు - జన్మ మున్నె

*　　*　　*

కనుక భూమియందలిభక్త - జనములార!
స్వామి యైనశ్రీకృష్ణుని - స్మరణచేసి
ప్రాకృతం బగుసంగంబు - బాపుకొనుడు　　1

జలధివలయితధారుణీ - చక్రమందు
నరుల బాధించి భక్షించు - సురవిరోధు
లైనస్థూలకాయులనెల్ల - నడచివైచి
భక్తజనముల గాపాడు - పరమపురుషు
గాననృత్యంబులను సల్ప - లేనినరులు
గర్మసంసారజన్మము - ల్గాంచుచుంద్రు　　2

భార మించుక లేక గో - వర్ధనంబు
నేకహస్తంబుననె మోసి - యింద్రుగర్వ
మణచి గోపాలురం గాచు - నసురవైరి
స్మరణ మొక్కక్షణం బేని - మరపు లేక
చేసి పరవశత్వంబును - జెందనట్టి
వారు దుఃఖవారిధియందు - బడుట ధ్రువము 3

పరిమళంబుల గప్పు పు - ష్పముల గూర్చి
వేణి ధరియించునప్పిన్న - వెలదికొరకు
వృషభసప్తకమును బట్టి - విరిచివైచు
పరమపురుషుని శ్రీకృష్ణ - పారిజాత
మును సదా మనంబున గాన - మునను నృత్య
సేవచేతను స్మరణంబు - చేయనట్టి
జనులు సాత్త్వికపురుషుల - సంఘమందు
వ్యర్థజీవులుగా నిల్వ - వలసి యుంద్రు 4

సుజనకంటకు డైనకం - సుని వధింప
బరమపదముననుండి య - ప్రాకృతమును
దివ్యతేజోమయము నప - దృశము నైన
విగ్రహము బూని జన్మించు - వేదవేద్యు
శిష్టజనరక్షకుని దుష్ట - శిక్షకుం ద
లంచి నృత్యగానముల గా - వించి పరవ

శత్వమున నాడ జాలని - జనులు, శాస్త్ర
విమల జ్ఞానవంతుల సమీ - పించి నిలువ
నర్హు లగుదురె సత్పథం - బందగలరె 5

కర్మబంధంబు లేనాడు - గలుగనట్టి
యద్భుతావతారంబుల - నధివసించి,
యద్వితీయుండు నబ్ధిశ - యాను డగుచు,
జెరకురసము ఘనీభవిం - చినవిధమున
మంచికలకండయుంబోలె - మధువుపోలె
నమృతముంబోలె రుచుల నా - నంద మొసగు
నమరనాథు శ్రియఃపతి, - ననవరతము
ధ్యాన మొనరించి గాననృ - త్యములు సల్పు
వారు మానుషు లైన దే - వతలు నైన
బశువు లైనను బురుషార్థ - పరు లగుదురు 6

ధర్మహానికి వెరవని - ధార్తరాష్ట్రు
శతము నని ధర్మతనయపం - చకము గూల్ప
సారథిత్వం బొనర్చిన - సారసాక్షు,
నృత్యగానము ల్సేసి ధ్యా - నించి బాష్ప
పూరితానందముల జెందు - దారి గనక,
తిండిపోతు లై దుర్మాంస - ఖండములను
బోలునవయవములతోడ - బొల్చు జనులు
ధర వసించుట యేల భూ - భరము గాగ 7

జలము లూరెడుకొండల - చరియ లొప్ప
జెలగుసుందరపర్వత - శిఖరమందు
వెలసి యున్నట్టివేంకటా - చలనివాసు,
వేయినామంబులం బల్కి - వెఱ్ఱివార
లనగ బ్రాకృతజనపరి - హాసకరము
గాగ జిందులు ద్రొక్కుచు - గ్రామములను
బల్లెలందును వనముల - బట్టణముల
దిరిగినం గాక, వేరొండు - తీరు నిత్య
జీవులను దృప్తి చేసెదు - త్రోవ గలదె 8

పరమపురుషుని గుణపరం - పరల మాని
మనము కుదురుటకై యోగ - మార్గ మంది
యాత్మరూపంబు గోచర - మగు నటంచు
స్వస్వరూపానుసంధాన - సరణి జరుపు
భక్తిహీను లౌ కైవల్య - పరులు దప్ప
నితరజనములు శ్రద్ధ వ - హించి లేచి
నిత్యలీలావిభూతుల - నేత యైన
శ్రీపతిని గొల్చి పొందు డు - జ్జీవనంబు 9

పాపపుణ్యంబులకును ద - త్ఫలము లైన
స్వర్గనరకాదులకు బరి - పాలకుండు,
రత్నకాంతుల మెరసెడు - రత్నలోచ

నుండు పూర్ణవాత్సల్యగు - ణుండు దేవ
దేవు డైన శ్రియఃపతి - భావమందు
నన్యచింతలు లేనట్టు - లమరజేసి
యాత్మగాంభీర్య మనుమాట - నవల ద్రోసి
లజ్జ విడిపించి మన మల - రంగ జేసి
నృత్యగానాదులను మనో - నియతి బడసి
వానిపాదారవిందము - ల్పట్టుకొనుడు 10

ఆతడే యుపాయం బుపే - యం బటంచు
దృఢముగా నమ్ముకొని యున్న - ధీయుతులను
దిద్ది సుప్రసిద్ధ మగుకీ - ర్తిని వహించు
నిత్యసూరుల స్వామిని - నీరజాక్షు
గూర్చి శఠకోపమౌని వా - క్రుచ్చునట్టి
పాశురముల వేయింట నీ - పదిని బఠన
చేయువారలు పాపము - ల్బాయగలరు 11

తృతీయ శతకము

షష్ఠ దశకము

(అజ్ఞానుల కుపదేశము)

నిబిడ మైనట్టితేజంబు - నిండి సకల
శుభగుణంబుల జెన్నారు - సుందరుండు

నద్వితీయుండు బ్రహ్మరు - ద్రాదిదేవ
తలను దనశరీరంబుగా - గలుగువాఁడు
లోకములకును స్థావరా - నీకములకు
జంగమములకు నింద్రియ - జాలమునకు
భూతములకు నహంకార - జాతములకు
దా నుపాదానకారణం - బైనవాఁడు
దలఁపులెల్లను జ్ఞానమై - దనరుచుంట
నఖిలజగములకు నిమిత్త - మైనవాఁడు
సృష్టి నొనరించి దాని ర - క్షించి మరల
లయ మొనర్చువిచిత్ర లీ - లల జెలంగి
కమలనేత్రుండు సర్వదా - గ్రాలు చుండు 1

బ్రహ్మ మొదలైనసర్వదే - వతల సృష్టి
చేసి వారిదుఃఖంబులు - పాసి పోవు
పగిది బరిపాలన మొనర్చి - పాలకడలి
శయన మొనరించి పామర - జనము లెల్ల
రాశ్రయించుటకొఱకు రా - మావతార
మెత్తి లంకేశ్వరుని జావ - మొత్తినట్టి
యఖిలలోకేశ్వరునియాశ్ర - యంబు గనుఁడు 2

నిత్యసూరుల కానంద - నిలయు డగుచు
వారిస్తోత్రంబులం గొను - వరగుణుండు

దివ్యతేజుండగు గొల్లముఖ - ద్వితయుల గూడి
రసము లొలుకంగ నాడునా - ల్లభ్యపరుడు
రత్నకాంతుల జల్లువి - గ్రహముతుగ్రాహుడు
కుంభనృత్యంబు గావించు - డింభకుండు
ఆదిశేషునియొడలు శ - య్యగా నమర్చి
యోగనిద్రను వహియించు - భోగమూర్తి
యిన్నిగుణములు గలవాని - నెల్లయపుడు
మనమునం దుంచుకొనుడి యే - మరక మీరు 3

మనమునం దుంచుకొనుచున్న త - న్మహిమ మెల్ల
నట్టి పరమాద్భుతుం డైన - హరివిషయము
నన్నుబోటుల కగునె వ - ర్ణనసె మొనర్ప;
స్వర్గలోకాధిపతి యగు - వాసవుండును
అంతటిని సృష్టి యొనరించు - నబ్జభవుడు
జటను శిరమున ధరియించు - శంకరుండు
సర్వదా వానివిషయంబు - సంస్తుతించి
హరిపదాంబుజధ్యానంబు - ననవరతము
నల్పుకొని సృష్టిలయముల - జరుపు చుంద్రు 4

మేఘువర్ణ ప్రకాశ మహా - మేనితోడ
బుండరీకాక్షుడును స్తుల - భుండు నగుచు
నిత్యసూరులు దనచుట్టు - నిలిచియుండ

దమ్మొదల బోలు కేశవము - ల్లక్ష్మికొనగ
వజ్రకాంతి గిరీటంబు - ప్రజ్వరిల్ల
నామనోనాథు డైన శ్రీ - రామచంద్రు
డెత్తువివిధావతారంబు - లెన్నదరమె

* * *

మారుతంబు నభంబు భూ - మండలంబు
నగ్నియుం బూర్ణచంద్రుండు - నబ్జసఖుడు
జలనిధియు దేవతలు మరి - స్థావరములు
మనుజులును బశువులు జంగ - మములు నితర
వస్తుజాతంబు స్వామిరూ - పంబులె యగు 5

జననమరణాదు లనునవి - గనని వాడు
స్తంభమున జూపు మనినంత - సంభవించి
క్షణములో హిరణ్యాసురు - జంపి వాని
తనయు బ్రహ్లాదు తనపాద - తలమునందు
జేర్చుకొని ప్రోచు శ్రీనార - సింహమూర్తి

* * *

శబ్ద రస గంధ రూప సం - స్పర్శనంబు
లెల్ల దగువిధమున నిర్వ - హించువాడు
అట్టి శ్రీనాథు విడిచి నే - నన్యదైవ
చింతనం బెవ్విధంబున - జేయనేర్తు 6

రత్నకాంతుల జల్లు వి - గ్రహముతోడ
పరమపురుషుండు నాభోగ్య - వస్తు వగుచు
నాదు హృత్స్థలి వాసం బొ - నర్చు చుండు
కుంభనృత్యంబు చేయు వై - కుంఠ మందు
నిత్యసూరులభోక్త యై - నిలిచియుండు
ఋషివరుల కెల్ల దర్శన - దృష్టి నొసగు
పంచదారను గూడిన - ఫలమువోలె
జెలగుశ్రీనాథుపై మీరు - చిత్త ముంచి
యాశ్రయింపుడు దుఃఖంబు - లవలి కరుగు 7

బంధముల నిడుపుణ్యపా - పముల గూర్చి
కర్మముల నిర్వహించి త - త్కర్మములకు
దా నతీతుడై వశ్యుండు - గానివాడు
నిరవధిక మైనతేజంబు - నెరపువాడు
విశ్వమును మ్రింగి పుట్టించి - పెంచువాడు
ప్రాణముల బట్టి పీడించి - బయటి కీడ్చు
యమభటుల కెల్ల విష మైన - యట్టివాడు
ఆశ్రితులచేయి విడువని - యతులగుణుడు
రామచంద్రుండు దశరథ - రాజసుతుడు
ఆతనిం దప్ప నా కుపా - యంబు గాగ
నింక నొక్కరి దలప నే - నెన్నటికిని 8

విషమసమయబంధుండు శ్రీ - విష్ణుమూర్తి
తల్లిదండ్రుల కధికుడై - చెల్లువాడు
చేతనులనెల్ల దానె పో - షించువాడు
సందియంబులు లేనియా - నందమందు
నిలిచి యుండెడునిత్యసూ - రులకు నేత
బ్రహ్మరుద్రేంద్రు లనుమువ్వ - రకు నుపాస్యు
డైనశ్రీరాముడే పరుం - డనియు, నిచట
దర్శనం బిచ్చునర్చావ - తారు డపరు
డని మదిం దలపోయకు - డతడె యితడు ;
ఎట్లు దలచుచు ధ్యానింతు - మట్లె యతడు
దర్శనం బిచ్చి మనకు బ్ర - త్యక్ష మగును 9

నిత్యసూరుల నీలమా - ణిక్య మతడు
పడగ లెత్తిన శేషుని - పాన్పుమీద
బవ్వళించుచు సర్వదే - వతలమొరల
నాలకించుచు నుండు నా - రాయణుడుగ

* * *

బరమతేజోమయుం డైన - పురుషు డతడె
అబ్ధిజలనీలకాంతుల - నలరుకృష్ణ
దేవు డాతండె దిక్కుల - దిక్కు నతడె
ధార్తరాష్ట్రుల సంగ్రామ - ధరణి గూల్ప

సారథిత్వంబు వహియించి - సవ్యసాచి
కతుల మగునీతి బోధించు - ననఘు డతడె
అట్టి పరమపూరుషునిపా - దాబ్జయుగము
గన్నులారంగ నే నింక - గాంచు టెపుడొ 10

నిర్మలము లై నమనములె - నిలుచు గాని
ప్రాకృతపుగనుంగవకు గ - న్పట్ట డతడు
ధరణి బ్రజల రక్షింప సి - ద్ధముగ నుండు
నిత్యసూరివర్గమునకు - నియమనుండు
నట్టి సర్వేశ్వరునిగూర్చి - యతులభక్తి
దిరునగరిస్వామి వ్రాసిన - సరసకవిత
యందు బదిపద్యములగుని - య్యవి పఠించు
వారు చేరుదు రాతని - భక్తులందు. 11

తృతీయ శతకము

సప్తమదశకము

(భాగవతశేషత్వము)

వృద్ధి యగుచుండు తేజస్సు - వృద్ధమైన
మేనివానిని బద్మాక్షు - మిగుల గూర్చి
భోగ్యభూతుని, మనకుగా - బుడమియందు

క్షీరవారాబ్ధి వసియించు - శేషశాయి
ననుభవించెడిపరమభా - గ్యంబు గల్గు
పుణ్యు లెంతతక్కువజాతి - పురుషులైన
వారికంటెను బ్రాప్యులు - లేరు మనకు 1

భువనపాలకుడును సుల - భుడును జక్రి
యజుడు నద్వితీయుడు చతు - ర్భుజుడు శుద్ధ
నీలమాణిక్యకాంతుల - దాల్చువాడు
నగు శ్రియఃపతియెడల న - నన్యగతిక
లై నమస్కార మొనరించి - యాశ్రయించు
వైష్ణవోత్తము లుత్తమ - ప్రాప్యులగుట
జన్మ తరియింప దత్పదా - శ్రయము గనుడు 2

స్వామి, భూలోకమ్మున బుట్టి - వామనుండు
నఖిల మగుస్తోత్రముల కర్త - యైనవాడు
పరిమళం బగుతులసితో - మెరయువాడు
కంటి కింపగుశంఖ చ - క్రములతోడ
నెల్లవారికి దర్శనం - బిచ్చువాడు
నైన శ్రీసుందరీమనో - హరుని గొల్చు
పరమభక్తులభక్తులే - ప్రాప్యులనుచు
నెరిగి నిర్మలహృది నాశ్ర - యింపవలయు 3

కటిని బీతాంబరంబును - గంఠమందు
దివ్యకౌస్తుభమణియును - దేజరిల్ల
రత్నమణిహారభూషణ - రాజి మెరయ
హేమ సూత్రంబు నడుమున - కింపు గూర్ప
నేనియజ్ఞోపవీతంబు - మెరయు చుండ
కనుల మిరమిట్లు గొల్పెడు - కాంతు లీను
వరకిరీటప్రభలతోడ - వదన మొప్ప
భూషణంబు లనేకము - లొప్పుచుమూర్తి
తోడ దర్శనం బొసగెడు - తోయజాక్షు
దాసదాసానుదాస్యంబు - నాస జెంది
జన్మజన్మంబునందు నా - శ్రయము గనుడు 4

నిత్యసూరులప్రభు వైన - నీరజాక్షు
డయ్యు నింద్రాదిదేవత - లన్యకాంక్ష
తోడ నడిగినయమృతంబు - తుష్టి దీర
నిచ్చి వారిశ్రమము దీర్చు - నీశ్వరుని మ
హిమ మెరింగి సంప్రీతితో - నెరుగ జెప్పు
పరమభక్తులె యిహమందు - బరమునందు
మనకు స్వాములు ! వారిని - మరవరాదు 5

చేతనులరక్షకుడు లోక - సృష్టికర్త
యతుల సౌలభ్యమూర్తి చ - క్రాయుధుండు

జగతి కుపకార మొనరించు - స్వామి పరిమ
ళముల దులదూగుతులసిమా - లల ధరించు
వాడు దివ్యమాణిక్యప్ర - భాయుతుండు
శ్రీమహాలక్ష్మినాథుండు - వాఁడనుంచు
వాని నెల్లప్పుడును భోగ్య - వస్తు వనుచు
దలపునం దుంచి భోగించు - దైవపరుల
నాశ్రయించిన జన్మాదు - లంత మొందు 6

దాసులకు జన్మమరణము - ల్దప్పజేసి
పరమపద మిచ్చి తనస్వరూ - పము నొసంగి
నిలిపి శ్రీపదద్వంద్వస - న్నిధిని జేర్చు
పరమపురుషుని సుగుణస్వ - భావ మెల్ల
బ్రీతితో బల్కు- చుండెడు - విబుధవరుల
పాదముల నాశ్రయింప బా - పములు దొలగి
వానికై ంకర్య మొనరించు - భాగ్య మబ్బు 7

రక్షణకు దక్షు డై యున్న - ప్రభువు సర్వ
లోకముల సృష్టి యొనరించు - నేకమూర్తి
శ్రీమహాలక్ష్మి నేవేళ - హృదయపీఠి
దాల్చి భువనంబు లేలును - దారగుణుడు
జ్ఞానమాత్రంబుచేత శ - క్యుండు కాడు
అట్టి శ్రీపతి నెంతపా - పాత్ము డైన

స్తుతి యొనర్చిన యట్టిభ - క్తునికులంబు
నెల్ల బ్రాప్యంబుగా మన - మెంచవలయు 8

నాల్గుకులములలోన హీ - నకులు డైన
జ్ఞానహీను డౌచండాల - జాతుకంబె
నధము డైనను జక్రిని - నాశ్రయించె
నేని వాడును వానిదా - సానుదాసు
లెల్లరును బ్రాప్యు లని మది - నెంచవలయు 9

ప్రళయకాలంబులో నబ్ధి - బవ్వళించి
యుదరమున లోకములనెల్ల - నుంచుకొన్న
పరమపురుషుని కెవ్వరు - భక్తు లగుదు
రట్టిభక్తులదాసదా - సానుదాసు
లకును దాస్యం బొనర్ప వ - లయును మనము 10

పంచపాండవసోదర - పక్ష మూని
కౌరవులనెల్ల గూల్చిన - కమలనేత్రు
గూర్చి తిరుకూరుశఠకోప - కోవిదుండు
వరుస వ్రాసిన వేయిపా - శురములందు
పదియొకం డిది ; దీనిని - బఠనచేయు
వారు సంసారబంధము - ల్బాయగలరు 11

తృతీయశతకము

అష్టమ దశకము

(వీరసామ)

ఓ శ్రియఃపతి ! నామన - స్సుండగలదె !
నీకిరీటంబు, సకలలో - కైకసుంద
రంబుగా నున్ననీశ్రీప - దంబు నీధ్వ
జంబు మరియును నీవాహ - నంబు నైన
పక్షిరాజంబు మేఘుసం - పదల గెల్చు
మేనివర్ణంబు బ్రహ్మని - మిషుల మించు
నీమహత్త్వంబు దలపక - నిమిష మైన
నో శ్రియఃపతి ! నాజిహ్వ - యుండగలదె ! 1

నామనస్సును దనపట్ట - ణముగ జేసి
వాస మొనరించుదశరథు - పట్టి చేయు
ప్రబలరాక్షసు డైనరా - వణునివధను
బలిని బంధించి సురరాజ్య - పదవి దేవ
తల కొసంగువామనుని యౌదా - ర్యగుణము
స్మరణచేయక యొకనిమే - షంబునేని 2

జిహ్వ యెపుడు నీస్తోత్రంబె - చేయునట్లు
కృప దలిర్చినస్వామి శ్రీ - కృష్ణమూర్తి !

నిత్యసూరిప్రియుండ వౌ - నీరజాక్ష!
గోకులంబున నివసించు - గొల్లజనుల
పూరికొంపలలో దూరి - పొంచిపొంచి
యటకలం జేరి పాల్వెన్న - లారగించి
యంకురితమందహాసము - ఖారవింద
మొప్ప బరుగిడునయ్యాద - వోత్తముండు
ఎచట దాగెనో యనుచు నే - నెల్లయెడల
జూచి వెదకుచు చేతులు - సాచి చాచి 3

శేషశయ్యను శయనించు - చిద్విలాస
చేతులం బట్టి కౌగిట - జేర్చి నిన్ను
నొక్కక్షణ మైన నెడబాయ - కుండునట్లు
దగ్గరగ ముద్దులాడు ప్ర - త్యక్షసుఖము
ననుభవింపంగ గోరె నా - యక్షియుగము 4

పుడమి గొల్చినవామన - భూమిదేవ!
కన్ను లారంగ నిను జూచు - కాంక్షజేసి
చెవులు సర్వదా నీఖగ - శ్రేష్ఠపక్ష
శబ్దమో యని భ్రమియించి - సామవేద
గానముంగూడ బరికించి - కలగు చుండు
నెచటికేనియు నీవు పో - యెదవో యనుచు 5

నిర్మలం బగునీకీర్తి - నెరపుదివ్య
ఫలములో యన నీస్తోత్ర - పాఠములను

గానరాగంబు లనియెడి - తేనెయందు
కలపి భుజియింప గోర్కె నా - కర్ణములకు ;
సుందరం బగుచక్రంబు - నందియున్న
భోగ్యమూర్తివి, నిన్ను ని - ప్పుడమియందె
యనుభవింప నాప్రాణంబు - లాశపడెడి 6

ప్రాణమవు నాకు, నమృతంబు - వంటిభోగ్య
వస్తువవు, నీవు న న్నాశ - పరచుకొంటి
గరుడవాహనముం దాల్చి - తిరుగుచుంటి
వంచితసుదర్శనంబు ధ - రించియుంటి
ఎంత వేడిన, నాపాప - మేమొ గాని
సుందరాకార నిను నాకు - జూప కుంటి 7

శ్యామసుందర ! పద్మాక్ష ! - యద్వితీయ
మేఘకాంతుల విలసిల్లు - మేనివాడ !
ఎంత పిల్చిన రాక న - న్నింతదనుక
బ్రాణముల దీయుచుండెడు - భవ్యచరిత !
కాలములు మూటి నొకటిగ - నేలువాడ !
కాంచు టెప్పుడో నిన్ను నా - కన్నులార 8

చాలు నాకు మూడడుగుల - నేల యనుచు
బలిని వంచించి బంధించు - వామనుడవు
కంసునిం జంపి బాణుని - కండకావ

రంబు తొలగంగ భుజఖండ - నం బొనర్చు
గరుడవాహన ! నిన్ను నే - గాంచు టెపుడు 9

మద్దివృక్షముల్ రెండింటి - మధ్య జొచ్చి
వాని బడద్రోసినట్టినా - స్వామివి గద
అంబుజోదర ! నీదుపా - దారవింద
దర్శనము గోరి దుఃఖించి - దైన్య మంది
పిలుచున న్నెప్పు డిక నీవు - ప్రేమ గనెదొ 10

స్తుతికి బాత్ర మౌకల్యాణ - సుగుణమూర్తి
యైనస్వామికై శఠకోప - మౌని వ్రాసి
నట్టియీపదిపద్యంబు - లధికభక్తి
పఠనచేసిన గాంతురు - పరమపదము 11

తృతీయ శతకము

నవమ దశకము

(నాకవిత్వము వానికే)

విషయములు గొన్ని నే విన్న - వింతు నిపుడు
విసుగు జెందక నా మాట - వినుడు మీరు
సర్వవేళల నాకు ర - క్షకుడుగాగ

చెలగు శ్రీవేంకటాచల - శ్రీనివాసు
దప్ప నితరుల నావాక్సు -ధాకవిత్వ
ధార వచియింప జేతను - లార నేను 1

కొలకులను సమృద్ధిగ గల్గి - పొలము పాడి
పంట లక్షయం బై నసం - పదల నీను
తిరుకురంగుడి యగుదివ్య - దేశమందు
జగతి కుపకార మొనరింప - జలజనేత్రు
డుండ, దమయల్పసంపద - లుత్తమంబు
లని తలంచి యహంకార - మందు మునుగు
మనుజులంగూర్చి పల్కెడు - మాట లేల 2

మన మవిచ్ఛిన్న మోక్షంబు - ననుభవింప
దగునుపాయ మా శ్రీపరం - ధామము విడిచి
వేరొకనివిషయముగ గ - విత్వ మెన్న
డేని యొనరించిన స్వరూప - హాని గలుగు
గనుక నటు చేయకుడి మీరు - జ్ఞానులార 3

పండితోత్తములార! భూ - మండలమున
మానుషస్తోత్ర మెన్నడు - బూనవలదు
వా రొసంగెడిధనము శా - శ్వతము గాదు
దివ్యమణులకిరీటంబు - తేజ మొప్ప
నిత్యసూరుల బాలించు - నీరజాక్షు

సంస్తుతించినచో బున - ర్జన్మ లేని
పరమపదమందు దనస్వరూ - పమె యొసంగి
తనసమానునిగా జేసి - కొనును మిమ్ము 4

కవికులోత్తములార ! వి - కల్పబుద్ధి
మానుషస్తోత్ర మొనరించి - లేనియతిశ
యంబు లవ్వారి కారోప - ణం బొనర్ప
నది నిరర్థకం బగుకార్య - మగుట గాక
సత్యహానియు నందుచే - జాల గల్గు ;
కాన మీస్తోత్రమున కర్హు - డైనవాడు
మిమ్ము నెద్దియు గోరక - మీయభీష్ట
సిద్ధి నిడు స్వామి ; తత్కృతి - చేయుడయ్య 5

ఓ కవీశ్వరులార ! మీ - రూడిగంబు
సలిపి బ్రతుకుడు దేహక - ష్టంబువలన ;
ఈజగత్ప్రవాహంబునం - దెవడుగాని
బహుమతి నొసంగి మిము బ్రోచు - ప్రభువు లేడు
మీకవిత్వ మే దేవత - మీది దైన
సర్వజగముల కాత్మయా - స్వామిదె యగు 6

అర్థికోటుల విషయంబు - నందు వాని
దాతృతాగుణజలనిధి - దరి యెరుగదు ;
పేర్లు స్మరియింప బూనిన - వేనవేలు ;

అట్టి జగదుపకారకు - డట్లయుండ,
భూమి నప్రయోజకులపై - బుద్ధి నుంచి
గడ్డివలె నల్పు లగువారి - కడకు జనుచు
ధైర్యమున మేరు వనుచు నౌ - దార్యమందు
మేఘు మనుచును వారి సం - ప్రీతి బొగడు
బుద్ధి నా కెన్నడేనియు - బుట్ట గలదె 7

సుందరము లగుబాహువు - లొప్పు లీను
సరసిజానన నప్పిన్న - సరస జేరి
యామెసంశ్లేషసౌఖ్యంబు - ననుభవించు
నంబుజాక్షుని దివ్యపా - దారవింద
చింతనామృతపానంబు - జేసి చేసి
వాని శ్రీపాదసన్నిధి - బడయ గోరు
చిత్త మెయ్యది యితరుల - జేర గలదె 8

సకలకల్యాణగుణు డగు - సరసిజాక్షు
డిహాముననె పురుషార్థంబు - లెల్ల నిచ్చి
పరమపదసిద్ధి బొందింప - బ్రతిన చేసి
నాకవిత్వంబునకు దానె - యేకవిషయ
మగుచు నిల్వగ, నా కేల - యధమభూత
జాతములగూర్చి యెపుడేని - సం స్తుతింప 9

చిరతరంబుగ నజ్ఞాన - శేషు లగుచు
బాధపడి దుఃఖసంసార - బంధములను
వదల జాలక జన్మము - ల్పడయు చుండు
చేతనపరంపరల భువి - జూతుగాదె

* * *

కనుక సర్వజగత్కర్త - ననుభవించి
పాపసంసారబంధంబు - బాపుకొనుట
కాదయామయుపాదంబు - లాశ్రయించు
నా కవిత్వంబు పోవునే - నరులదెసకు 10

నిత్యసూరుల నేలు ని - ర్నిద్రభక్త
సులభు డతులితకీర్తిసం - శోభితుండు
పరమపదనాథు డాశ్రిత - వత్సలుండు
నగు రమాసుందరునివిష - యము సహస్ర
పద్యరచనం బొనర్చెడు - పండితుండు
జ్ఞానవైరాగ్యసంపదా - కర్షణుండు
పరమభక్తుండు నమ్మాళ్ళు - వారు వ్రాయు
గ్రంథమందలియీదశ - కంబు శ్రద్ధ
తోడ బఠియించువారి కే - డేడుభువన
ముల బునర్జన్మ సంప్రాప్తి - పొందువడదు 11

తృతీయ శతకము

దశమ దశకము

(సర్వేశ్వర విషయక కవిత్వ భాగ్యము)

ఎత్తి వివిధావతారంబు - లేకదీక్ష
నఖిలభక్తకోటులకు బ్ర - త్యక్ష మగుచు
చక్ర మొకకరంబున బాంచ - జన్య మొకట
శార్ఙ్గ కౌమోదకీ ఖడ్గ - సాధనముల
హస్తముల బూని గరుడవా - హనము నెక్కి
క్రూరరాక్షసదుష్టసం - హారు డైన
యబ్ధికన్యామనోహరు - నాదిదేవు
విషయమై గ్రంథరచన గా - వించు భాగ్య
వంతుడను నేను నాకు గొ - రంత గలదె 1

పార మెరుగనిక్షీరాబ్ధి - చేరి శేష
తల్పమున బుండరీకనే - త్రముల మూసి
యోగనిద్రను నటియించు - భోగమూర్తి,
నీలమణివోలె వెలుగుమే - నిని ధరించి
యాశ్రితావనపరతంత్రు - డగుచు గరుడ
వాహనం బెక్కి యసురుల - బట్టి చించు
పరమకల్యాణగుణమూర్తి - పాదపద్మ
గీతరచనాది నృత్య సం - కీర్తనముల
సలుపునా కెట్లు ప్రతిబంధ - ములు చెలంగు 2

బంధములు లేనిభోగాను - భవమువాడు,
లోకములకెల్ల మూలమై - బ్రోచువాడు
తేనెకంటెను గలకండ - తీపుకంటె
బండ్లకంటెను సుధకంటె - బాలకంటె
జెరకురసమునకంటెను - జెలువు మిగుల
డెంద మానంద మొనరించు - సుందరుండు
అమృతమయ మైనతులసిచే - నావృత మగు
రత్నకాంతికిరీట వి - రాజితుండు
అట్టి శ్రీపతిపదయుగం - బాశ్రయింతు ;
దుఃఖ మెట్లు నాచిత్తంబు - దూరగలదు 3

అమరసేనాధిపతితోడ - నగ్నితోడ
నష్టదిక్పాలకులతోడ - సాంబశివుడు
సాయమై యున్నబాణరా - క్షసు సహస్ర
బాహువుల ద్రుంచి శరణంబు - పడసి బ్రోచు
శత్రుసంహారకుం డైన - చక్రధరుని,
ఆశ్రితుల నెప్డు విడనాడ - నట్టివాని,
జేరియున్నన న్దుఃఖము - ల్చెందగలవె 4

పుత్రులం గోలుపోయిన - భూమిసురుని
యార్తి దీర్పగ నరుతోడ - నతనితోడ
రథము బరపించి స్వస్థాన - రంగ మైన

పరమపదమున కరెగి య - బ్బాలకులకు
మానవశరీరముల నిచ్చి - మగిడి దెచ్చు
చిద్విలాసుని శ్రీకృష్ణు - జేరియున్న
నాకు దుఃఖంబు లేరీతి - సోకగలవు ;

* * *

గొల్లపిల్లడై పిల్లన - గ్రోవి నూది
నెమలిపింఛంబు ధరియించి - నెమ్మొగమున
గాటుకం బెట్టి మునికోల - కరమునందు
బట్టి పశువులతో నేగు - పద్మనయను
మోహనాకారమును జూడ - మురియుచుండు
శ్రీసతీనిత్యసూరుల - చింత దీర్ప
వ్యాజముగ నిట్లొనర్చె గా - వలయునొక్క 5
నిండుతేజ స్సదేరీతి - నెలకొనంగ
ప్రాకృతము కాని దివ్య వి - గ్రహముతోడ
పాపభూయిష్ఠ మైన ప్ర - పంచమందు
మనుజుడై పుట్టి కనులార - జనులు గాంచు
పగిది నటియించుచు జగంబు - భ్రమము జెంద
సాధుజనరక్షయును దుష్ట - జనుల శిక్ష
సలిపి తనయీశ్వరత్వంబు - స్థాపనం బొ
నర్చు శ్రీకృష్ణమూర్తి గు - ణంబు లనుభ
వించు నే నెట్లు దుఃఖంబు - కాంచగలను 6

పుణ్యపాపంబులను హేతు - వులుగ గలుగు
స్వర్గనరకాది సుఖదుఃఖ - జాలములను
సకలచేతనాచేతన - సంతతులను
నిర్వహించుచు, జగతిని - సర్వసృష్టి
కల్పన మొనర్చి జనులు ది - గ్భ్రమను చెంద,
జూచి సంతోషపడు నిత్య - సూరిపతిని
బొంది యున్నన న్దుఃఖంబు - చెందగలదె 7

కల్మషము లేక పారంబు - గానబడక
యుండునానందమును జెంది - యుండువాడు
దివ్యవిగ్రహ భాసుర - దీప్తియుతుడు
నఖిలవస్తుసంచయమున - కంతరాత్మ
క్షీరవారాశిపుత్రీసం - శ్లేషసుఖము
ననుభవించెడి స్వామి, జ్ఞా - నాశ్రయుండు
తలచినంతనె జగముల - గలుగజేయు
సర్వశక్తుండు నద్భుతా - శ్చర్యగుణుడు
ఇట్టి శ్రీకృష్ణు నెపు డాశ్ర - యించు నాకు
దుఃఖ మేరీతి మనమున - దూరగలదు 8

క్రం దెరుంగని కేవలా - నందమయుడు
శత్రుదుస్సహు డైన తే - జస్స్వరూపి
తులసిమాలావిభూషణో - జ్జ్వలతనుండు

అద్భుతాశ్చర్యవిధుల న - నంతవిగ్ర
హముల ధరియించుభువనలీ - లాకరుండు
బ్రహ్మరుద్రాదిసర్వప్ర - పంచములను
బ్రళయమున గుక్షిలో భద్ర - పరచువాడు
నబ్జభవపతి లోకని - యామకుండు
నట్టి సర్వలోకేశ్వరు - నాశ్రయించు
నాకు దుఃఖంబు లేరీతి - సోకగలవు 9

అశ్రమంబుగ సర్వంబు - నాక్రమించి
చక్షురాదులు గనని సూక్ష్మస్వరూపి
నిరతిశయ మగుతేజంపు - నిధి, యనంత
రూపగుణచేష్టితములకు - బ్రాపు, వాని
రక్ష బొందిన నాకే కొ - రంత గలదు 10

కొరత లేనట్టికల్యాణ - గుణయుతు డగు
పరమపురుషునివిషయ మై - తిరునగరిని
వాస మొనరించునమ్మాళు - వారు వ్రాయు
నద్వితీయసద్గ్రంథశ - తాంశ మైన
యీపదింటిని శ్రద్ధ బ - ఠించువారు
మూడులోకంబులకును బ్ర - భుత్వపదవి
బొంది పరమపదంబును - బొందగలరు 11

శ్రీ ముఖ సూక్తి

చతుర్థ శతకము

ప్రథమ దశకము

(ఐహికైశ్వర్యముల - అల్పస్థిరత్వములు)

ధరణి నంతయు నొక్క - ఛ - త్రముగ నేలు
చక్రవర్తుల కైన నై - శ్వర్యలక్ష్మి
తొలగినప్పుడు పలుపాట్లు - గలుగు గాదె!
శత్రురాజులచే బరా - జయము పొంది
కేలు భిక్షాటన మొనర్ప - గాలిక్రింద
బడినకుక్కలు గరవక - పారునొక్కొ!
కుక్క కాటుకు చే నున్న - కుండ పెంకు
జారి తునకలై పోవు టై - శ్వర్య మగునె!

* * *

ఐహికైశ్వర్య మిటువంటి - దగుట మీరు
కాల మెంతయు వ్యర్థంబు - గాక యుండ
శ్రీధవునిపాదచింతన - చేయవలయు 1

కప్పములు మాకు జెల్లించి - కాచుకొనుడు
రాజ్యసంపద లంచు గ - ర్వమున బల్కు

చక్రవర్తుల కైనను - శత్రుబాధ
తప్పిపోవునె సమయంబు - తప్పినపుడు;
ప్రాణకాంతలు వైరుల - పాల బడఁగ
నెండమావులతో నిండి - యుండుకాన
లందు నీడల నిలువంగ - నలవి గాక
తిరుగు చుండుటగూడ న - బ్బురము గాదు;
అందుచే నైహికైశ్వర్య - మాసపడక
శ్రీధవునిపాదచింతనా - మృతము గొనుఁడు 2

అన్యరాజులు పాదంబు - లాశ్రయింప
వాద్యఘోషంబు దిక్కుల - బట్టనట్టు
వైభవంబుల జెలరారు - ప్రభువులెల్ల
ధూళిధూసరములరీతి - దూలిపోరె;
కనుక దులసీదళాన్వీత - కమలనాభు
పాదసన్నిధి శరణంబు - బడయరయ్య 3

భువిని బాలించి యుగయుగం - బునను రాజు
లెందరో మాసిపోవరే - యింతదనుక;
వారినెల్లను లెక్కింప - వశమె మనకు
సాగరంబున నిసుకల - సాటి గాఁగ;
వారిపురములు మరియును - వారివారి
పురములుంగూడ నెట్టులో - పోయెగాదె;

అట్టి యస్థిరైశ్వర్యంబు - లాశపడక
కువలయాపీడసంహార - కు డగుకృష్ణు
నంఘ్రియంభోజముల జేయు - డాశ్రయంబు 4

కలుకుజవరాండ్రప్రణయంపు - గలహములను
బూని సవరించి బతినూలి - పూలసెజ్జ
పైకి జేరిచి భోగించు - ప్రభువులెల్ల
రాజ్యహీనత జెంది శి - రంబునందు
వస్త్ర మిడుకొని యొంటరి - పాటు గదుర
వారియిండ్లకు జని భంగ - పాటు నొందె
ప్రణయకలహంబులో యని - భ్రమ వహింత్రు ;
అస్థిరైశ్వర్యములరీతి - యట్టి దగుట
వానిపై నాస విడిపించి - వారిజాక్షు
పదసరోరుహములచింత - బడయరయ్య 5

పుడమి సౌఖ్యంబులెల్ల బు - ద్బుదము లగుట
శాశ్వతము లని భ్రమియించె - జనదు వాని ;
వారిజాక్షునిపాదస - రోరుహముల
చింతచే శాశ్వతసుఖంబు - చెంద నగును 6

షడ్రసోపేత మైనభో - జన మొనర్చి
మరల బ్రియురాండ్ర చక్కెర - మాట దాట
జాల కింకొక్కమారు భో - జనము చేయు

ప్రభువులకు భాగ్యహీనత - పట్టినపుడు
అన్న మిడు మని వారిండ్ల - కరుగు చుంద్రు ;
ఇట్టి నశ్వరైశ్వర్యంబు - నెంతయేని
వలదు వలదని శ్రీకృష్ణు - వలనుఙ్గోనుడు . 7

వితరణాదిగుణంబులు - వెలయు గాక
పేరు ప్రఖ్యాతి జగతి శో - భిల్లుగాక
ఉర్విజనములు ప్రీతితో - నుంద్రు గాక
శేషశాయిని గానంబు - చేయనట్టి
పురుషుభాగ్యంబు నాశమే - పొందు చుండు ;
శాశ్వతైశ్వర్యముం గోరు - జనుల కెల్ల
పద్మనాభునిస్మరణమే - పట్టుకొమ్మ 8

సర్వభోగము ల్మాని భూ - జములు మాని
పైని మొలచెడువిధమున - మౌని యగుచు
నచలుడై గాఢ మగుతపం - బాచరింప
స్వర్గలోకవిశాలసం - పదలు గల్గు

* * *

అచటగూడ శ్రియఃపతి - యాశ్రయంబు
మరచిపోయినవారలు - మగిడి పుడమి
బుట్టి సంసారబంధంబు - పొందు చుంద్రు

* * *

కనుక స్వర్గంబు నస్థిరం - బని యెరింగి
గరుడవాహనుపదయుగ - స్మరణ చేసి
పొందవలయును శాశ్వత - మోక్షపదవి 9

మనము విషయంబులందుండి - మరల జేసి
జ్ఞానరూప మహా నాత్మ సం - గం బొనర్చి
తదనుభవమునె మోక్షప - దముగ నెంచు
కేవలులుగూడ, భక్తితో - క్షీరశయను
స్వప్రయోజన మగుభగ - వంతు శరణు
పొరకయుండిన వో వారు - క్షుద్రపూరు
షార్థభాజనులై బంధ - మందె యుంద్రు ;
ఇట్టివారును దుదకు స - ర్వేశ్వరునకు
బ్రణుతి చేయక దేహంబు - బాసిరేని
యట్టికైవల్యముంగూడ - నందబోరు
కనుక నశ్వర మహాకామ - కాంక్ష మాని
శ్రీధరునిపాదచింతన - చేసికొనుడు 10

శ్రీధరునిపాదచింతనా - మృతమె శాశ్వ
త మగుమోక్షం బొసంగు సా - ధనము గాగ
బల్కు కురుకూరు నమ్మాళ్లు - వారు మాని
వ్రాసి యుంచినయీపది - పాశురముల
భక్తి వహియించి శ్రద్ధతో - బఠనచేయు
వారు తప్పక కాంతురు - పరమపదము 11

చతుర్థశతకము

ద్వితీయదశకము

(నాయికావస్థ - తులసీవాంఛ)

ఎంతపాపిష్ఠినో నేను! - ఈ యవస్థ
పట్టె నాలతాంగికి జిన్న - ప్రాయమందె;
జగములను ద్రింగి యవి జీర్ణ - మగుటకొరకు
మఱ్ఱియాకుపై నిటునటు - మసలు చున్న
స్వామి సర్వేశ్వరుని పాద - పద్మయుగము
నందు మెరసెడుతులసికై - యాస చెంది
బాధపడుచున్న దీబాధ - బాపు టెట్లు 1

ఉన్నదో లేదో యన జాలు - సన్ననడుము
లల్లలాడెడుగోపల - తాంగి కూట
మందు జేతికి జే యిచ్చి - యాటలాడు
బాలకుం డగుశ్రీకృష్ణు - పరమపురుషు
పాదములపై సమర్పింప - బడిన తులసి
మాటయే తప్ప, వేరొండు - మాట లేదు;
భాగ్యహీనను నే నెంత - పాపినొక్కొ 2

పాపి నౌ నా కుమారిక, - పరమపూజ్య
ఛాందసము లగు శ్రీసూక్త - సరసిజాక్షు

సూక్తముల సర్వదా పఠిం - చుచును, బ్రహ్మ
రుద్రు లాదియౌ దేవతా - లోకములకు
స్తుతికి దగినట్టి భవదీయ - సుందరాంఘ్రు
లందు మెరసెడుతులసీద - ళంబె గోరు 3
దోషరహితము లీనిగుణ - భూషణములు ;
వానిలో నొక్క - టొక్కటి - వర్ణనంబు
చేయుచో నదె యుత్తమ - చిహ్న మనుచు
మోహపడి దానిలోననె - మునిగి యుంద్రు;
అట్టిభక్తులు కొల్చు నీ - యంఘ్రియుగము
నందు జెల్వొందు తులసినే - డెందమందు
దలచి యాసించు నా పుత్రి - దానవారి 4
బాహు సౌందర్యమున నిన్ను - భంగపరచి
పెరగుణంబుల నినుబోలె - మెరయు చుండు
పొలతి నప్పిన్న దేవిని - బొందుకొరకు
సప్తవృషభంబు లొకనాడె - చంపినట్టి
నీ పదాంభోరుహంబుల - నిలుచుతులసి
కాశపడి నాకుమారిక - యార్తి చెందె 5
ధరణికాంతను వరహావ - తార మెత్తి
పోయి పాతాళముననుండి - మోసి తెచ్చు
నీ పదాబ్జంబులందున్న - నిర్మలంపుగు
తులసి కాసించి యీబాల - దుఃఖపడియె 6

బాల యియ్యది, సుందర - వదనలార!
శ్రీ మహాలక్ష్మి కాస్థాన - సీమ యైన
యతివిశాలవక్షంబుతో - నతిశయించు
పరమపురుషుని శ్రీపాద - పద్మసన్ని
ధిని జెలంగెడితులసినే - గొనుటకొరకు
సర్వదా దుఃఖపడెడి నీ - సన్నుతాంగి 7

ప్రాణవల్లభకై తాను - లంక గాల్చి
రావణుని జంపి జగతికి - రక్ష నిడిన
దాశరథిపాదతులసికై - యాశపడెడి
తలిరుబోడి నేరీతి నో - దార్పనేర్తు 8

పిల్లలను మీరు సతులార! - పెంచలేదె!
అందుకొనరానిఫలమున - కాశపడెడి
యిట్టి చపలంపుబాల యెం - దేని గలదె!
తోయజాక్షునిపదముల - తులసి యనుచు
చక్రధరుపాణి గలసుద - ర్శన మటంచు
సరసిజోద్భవపతిపాంచ - జన్య మనుచు
రేయివగ లొక్క - గతి కల్వ - రించు చుండు 9

మానినీమణులార! యీ - మార్దవస్వ
భావ యగు తెల్వి మాలిన - వనిత నెట్లు
దిద్దుకొననేర్తునో నాకు - దెలియదాయె;

దిశల గాంతులతో నింపు - దివ్యభూష
ణంబు లొప్పెడువక్షస్థ - లంబువాని
పరమపురుషుని శ్రీకృష్ణు - బద్మనయను
పాదతులసీదళంబుల - పంక్తి దెచ్చి
తనయురోజస్థలంబున - స్వర్ణభూష
ణముల మధ్య ధరించు నం - దంబె కోరు 10

వాడజేసెడు విరహంపు - బాధలెల్ల
దీర్ప నేర్చినశ్రీకృష్ణు - దివ్యచరిత
మును రచించెడు శఠకోప - మునివరేణ్యు
పాశురము లగు నీపది - పద్యములను
బఠన మొనరింప నమరసం - బంధ మబ్బు 11

చతుర్థశతకము

తృతీయదశకము

(సంశ్లేషానుభవము)

రమణి నప్పిన్నబింబాధ - రంబు కొరకు
వృషభపంక్తుల గూల్చుశ్రీ - విష్ణుమూర్తి
లంక నేలినరావణ - రాక్షసేంద్రు
భండనంబున జంపు కో - దండపాణి

భీకరకఠోరకువలయా - పీడనంబు
దంతముల బట్టి విరుచును - దండబలుడు
నాశ్రియఃపతి రమ్యగు - నాకరుండు

*　　　*　　　*

పుష్పధూపనైవేద్యాది - పూజనముల
నెన్న డర్పించి యెరుగని - నన్ను దనకు
భోగ్యవస్తువుగా మార్చి - పోం దొనర్చు 1

అఖిలభువనైకభర్త సం - హారకర్త
యద్వితీయవిగ్రహమూర్తి - యైనస్వామి
నా మనస్సును గొనియె జం - దనము గాగ
తాన పలికించునా వాక్సు - ధారసంబు
రమ్యకమనీయపీతాంబ - రంబు గాగ
వ్రాయుపద్యము ల్పుష్పహా - రంబు గాగ
నా నమస్కార మాభర - ణములు గాగ
ఇంతకంటె నే వలచిన - దేమి కలదు 2

సృష్టి కేకకారణ మాట - నేకమూర్తి
ఆదిమూలప్రకృతి యొండ - హంబు రెండు
తనశరీరంబు లగుటచే - త ద్విమూర్తి
గుణములకు మూటి కాత్మ య - గుట త్రిమూర్తి
యింద్రియాద్యాత్మ యగుట న - నేకమూర్తి

పంచభూతములందు వ్యా - పన మొనర్చి
చంద్రసూర్యుల కిల ప్రకా - శం బొసంగి
అఖిలవస్తువులకు నంత - రాత్మ యగుచు
క్షీరవారిధిలో నాది - శేషుమీద
లక్ష్మి వక్షస్థలంబున - రాజిలంగ
బ్రాభవం బొప్పుచుండు నా - రాయణుండు
నామనోవాక్ఛరీరము - ల్నవ్యభోగ్య
వస్తువుల జేసి భోగింప - వలయు గాక 3

చంపగా నెంచి తనవిష - స్తనము నోట
నునుచుకపటాత్మ యైనపూ - తన నడంచి
నట్టి శ్రీకృష్ణ రూప! దే - వాదిదేవ!
వామనా! భక్తజనకోటి - పారిజాత!
పుష్పమాల సమర్పించి - పూజ చేయు
భాగ్యమును నేను బూర్వంబు - పడయ నైతి
నైన నే మాయె నదె లోప - మనకయుండ
నేడు నా మైదుప్రాణము - ల్నిన్ను జేరి
యుచితం బగుమాలిక - య య్యె గాదె. 4

కృష్ణరూపంబుతో జన్మ - మెత్తువాడు
సదుపకారంబు ప్రజలకు - సలుపువాడు
సైంధవవధార్థ మపుడె యు - స్తమయ మైన

భంగి బరపెడిచక్రంబు - పట్టువాఁడు
నా శ్రియఃపతి నా స్వామి - నా మనోహ
రుండు నాయాత్మ గొనియె బూం - దండ గాఁగ
నామనఃప్రీతి దనభూష - ణములు గాఁగ
బట్టుపీతాంబరము గాఁగ - బ్రబల మైన
కీర్తి గాఁగను మూర్చి - యంగీకరించె 5

శత్రునిర్భేదకం బగు - చక్ర మొక్క
హస్తమున బట్టి పాంచజ - న్యంబు మఱొక
కరమునం గొని భువనభ - ీషణ మొనర్చి
వెడల గ్రక్కడునారాయ - ణుడవు నీవు
ఆర్తనాదంబు నిండ నో - రార నిన్ను
బిలిచినప్పుడు రా వైతి - ప్రీతి బూని
ఏన నే మూయె నిపుడు పా - దారవింద
యుగమ్ము శిరమునం బూని ధ - న్యుండ నైతి 6

గల్లుగ ల్లను శ్రీపాద - కమలములను
బాడువుగా జేసి బలిమదం - బడచు దేవ!
భూషణరవంబునం బొల్చు - పుష్పపాద
యుగము గాంచినయప్పటి - యుర్విజనుల
బంధములు వాపిపుచ్చిన - పద్మనాభ!
పుష్పజలధూపదీపాది - పూజనముల

చేత ని న్నుపాసింపని - చెనటి నయ్యు;
దివ్యమంగళవిగ్రహా - దీప్తితోడ
నన్ను బొందితి వతులితా - నంద మొప్ప 7

సర్వలోకాంతరాత్మ వై - సంచరించు
స్వప్రకాశస్వరూప ! శ్రీ - సార్వభౌమ !
నాదుప్రాణంబు నీయధీ - నంబు ; నీదు
ప్రాణమును నాయధీన మీ - పగిది వర్ణ
నం బొనర్పంగ నా కశ - క్యంబు ; దేవ ! 8

నీగుణంబుల జెప్ప నే - నేర్తునొక్కొ
పార మెరుగని నీకీర్తి - వార్ధి మమ్ము
బోంట్లు దాటంగ గలరె సం - పూజ్యచరిత !
నిత్యసూరులు స్తుతియింప - నేర్చినట్లు
నేనుగూడ నుతింప య - త్నించు చుంటి
ఆశ యనియెడుభ్రమమీద - నధివసించి ;
క్రం దెరుంగనియట్టియా - నందమూర్తి !
దివ్యమంగళరూప ! జ్యో - తిస్స్వరూప ! 9

సర్వలోకముల్ నుతియింప - జాలకుంట
నేను స్తుతియింప లే కుంట - నిశ్చయంబు ;
పూర్తి నీకీర్తి సర్వజ్ఞ - మూర్తి వైన
నీవుగూడను స్తుతియింప - నేర్తువొక్కొ ?

శర్కరా క్షీర మధు సుధా - సారమేని
భోగ్యతాగుణంబున నిన్ను - బోలగలదె ?
నిరతిశయ మైనయానంద - నిధివి గాన
నాకు దోచినరీతి వ - ర్ణనము చేయు
యత్న మొనరించుచుంటి నా - యాత్మకొరకు 10

పరమపురుషు డౌ శ్రీకృష్ణు - పాదనిరతి
దప్ప వేరొం డుపాయంబు - తలపలేక
మానిసత్తము డైన న - మ్మాళువారు
వ్రాయు నీదశకము భక్తి - బఠనసేయ
నుభయలోకంబులను గాంతు - రుత్తమగతి 11

చతుర్థశతకము

చతుర్థదశకము

(పునరన్యాపదేశము)

చెలువలార ! యీకన్నియ - చిన్నె లేమొ !
ధరణి బలుమారు గరమున - దాకి తాకి
వామనుడు గొల్చు భువి యంచు - బలుకుచుండు ;
ఆకసమునకు నమస్కార - మాచరించి
పరమపురుషునినిత్యుని - వాస మైన
పరమపద మంచు జేయి యా - వంక జాచు ;

బాష్పపూరితనేత్రాబ్జ - వదన యగుచు
నబ్ధిజలనీలసుందరా! - యనుచు బిలుచు;
ఈవిధమున బాలిక భ్రమి - యించునట్లు
చేయు శ్రీమనోహరు నేమి - చేతునొక్కొ- 1

వార్ధి గనెనేని గంకణ - ధ్వనులు చెలఁగ
గరములను మోడ్చి యిడు నమ - స్కారములను
నా శ్రియఃపతి కిది శయ - నం బటంచు

* * *

రవిని గాంచిన సూర్యనా - రాయణు డను

* * *

పలువిధంబుల మనకు స - ద్బంధు వనుచు
శ్రీమనోనాథువిషయమై - చింత జెంది
ఖిన్నమానస యగుచు దుః - ఖించు చుండు

* * *

సుందరామలవదనార - విందయగుచు
నిట్టిచేష్టల బ్రచరించు - నీమృగాక్షి
దిద్దుకొను టెట్టులో నాకు - దెలియ దాయె 2

అందరకు వేడి యగునుజ్జ్వ - లాగ్ని బట్టి
తనకు దానిచే బాధ సుం - తయును లేక
యచ్యుతుం డని కౌగిట - నదిమిపట్టు

* * *

విసరు చుండెడుచలిగాలి - డెసకు బోయి
కలడు గోవిందు డం దని - కౌగిలించు

* * *

తులసివాసనతో నిండి - తోయజాక్షి
కాయము చెలంగు బరిమళ - కరము గాగ

* * *

తనకరాగ్రము గంకణ - ధ్వనుల నీన
క్రేగనుంగవ మృగముల - గేలి సలుప
నిన్నిచిన్నెలు పచరించు - నీలతాంగి
పనుల వివరించి చెప్ప నె - వ్వరికి దరము 3

పూర్ణచంద్రునిదెస జూచి - పొలతి పిలుచు
రత్నకాంతుల జెలగు శ్రీ - రాజ ! యనుచు ;
బర్వతంబెట్టయెదుట గ - న్పట్టినంత
మాధవుని ప్రేమమున కుప - మాన మనుచు
బిగ్గరగ రమ్ము ర మ్మని - పిలుచు చుండు ;
కరము వర్షించు చున్న మే - ఘమును జూచి
జగతి కెంతటియుపకారి - స్వామి యనుచు
నృత్యగానంబుచేత దా - నిని వరించు

* * *

ఇట్టిభ్రమలను గొల్పి యీ - యింతి నెపుడు
కష్టపెట్టుచు నున్నాడు - కమలధవుడు 4

ఆవుదూడను గౌగిటి - యందు జేర్చి
బలిసె నియ్యది శ్రీకృష్ణు - పాలనమున
ననుచు వచియించు నీనాతి - యప్పుడపుడు ;
సర్పమును గన్నచో నిది - స్వామి శయ్య
యనుచు వెనువెంట బరుగిడు - నతిముదమున ;
కుసుమకోమలగాత్రి యా - కుందరదన
చిత్త మీరీతి భ్రమియింప - జేసి నన్ను
గంప మోదించు గృష్ణు ద - లంప దేమొ 5

కుంభమును శిరంబున నుంచు - కొని యెవండు
నృత్య మొనరించినను వాడె - కృష్ణు డనుచు
బరుగులిడి పోయి యాతని - ప్రక్క జేరు ;
వేణునాదంబు నెటగాని - వినినయెడల
కృష్ణుడే వచ్చె నిట కంచు - గేక లిడును ;
వెన్నగాని గొల్ల లెవ రైన - వెడలిరేని
యట్టివెన్నయె శ్రీకృష్ణు - డారగించె
నని వచించుచు నానంద - మున మునుంగు ;
పిల్ల కీరీతి శ్రీకృష్ణు - పిచ్చి పట్టె
ఏమి చేయంగవలయునో - యెరుగ నైతి 6

పిచ్చియందును, గృష్ణుడే - పృథివినెల్ల
సృష్టిచేసె నటం చని - చెప్పు చుండు ;

భస్మ మెవ్వండు గాని యూ - ర్ధ్వంబు గాగ
బెట్టుకొనినచో వాడు శ్రీ - విష్ణుభక్తు
డనుచు బూర్ణనమస్కార - మాచరించు ;
దులసిమాలిక జూచిన - వలపు చెంది
కృష్ణు డిచ్చిన దంచు శం - కించు చుండు ;
అంతియే గాక సర్వదా - యతనినామ
ముచ్చరించుచు వగచుచు - నూరకుండు 7

శ్రీల వెలగురాజులను వీ - క్షించెనేని
వారు శ్రీపతియంశంబువార లనును ;
సుందరము లగువస్తువు - లూనుచునెడల
భూమి గొలిచినవామన - మూర్తి యనును ;
గుడి యెచట గన్న శ్రీకృష్ణు - కోవెల యను ;
సర్వవేళలయందును - జలజనయను
స్మరణమే గాని వేరొండు - మాట లేదు 8

పూజ్యు లగువారి బురుషోత్త - మునిగ దలచు ;
కారుమొగిళుల నెపుడేని - గాంచినపుడు
నీలమేఘవర్ణపుకాంతి - నీరజాక్షు
డనియు ; నాలమందల జూచి - నపుడు వాని
వెన్క శ్రీకృష్ణమూర్తియే - వెంబడించు
ననియు ; బల్కెడురీతి మో - హంబు గూర్చి 9

పాలతి శ్రీకృష్ణమూర్తి నె - ప్పుడును దలచి
మోహపరవశ యై నాల్గు - మూలలందు
వెదకు ; దూరమం దున్నట్టు - లెద దలంచి
నిక్కి చూచును; చెమ్మట - నీరు కార్చు ;
వర్షముం బోలు కన్నీటి - వరదతోడ
వేడినిట్టూర్పు లెప్పుడు - విడుచుచుండు ;
పసిడివన్నెలనెమ్మేను - వాడజేయు ;
స్వామి ! శ్రీకృష్ణ ! ర మ్మని - పలవరించు ;
మన్మథార్తిని గ్రుంగునీ - మగువయెడల
పాపి నానే నొనర్చెడు - పనియు గలదె 10

సర్వదోషహరుం డైన - సరసిజాక్షు
గూర్చి పరమభక్తిని గురు - కూరునగర
వాసు డైనట్టి నమ్మాళ్వు - వారు వ్రాయు
పాశురసహస్రమందు నీ - పది పఠించు
వారు కర్మరాహిత్యంబు - వడసి, నిత్య
సూరు లుండెడిపదవిని - జేరగలరు 11

చ తు ర్థ శ త క ము

ప ం చ మ ద శ క ము

(ధన్యవాదము)

పరమపదమందు దనపరి - పాలనమున
నిత్యసూరులు పొందెడు - నిరుపమాన
మైనయానంద మితరలో - కాళి గూర్ప
స ప్తభువనపాలనమును - సలుపువాడు ;
అక్షరోదారసకలక - ల్యాణగుణుడు ;
ఈడు లేనిక్షమాగుణం - బెసగువాడు ;
క్రూర రాక్షససంహార - కోవిదుండు ;
నామనోహరు డట్టియా - నందమయుని
సంతతప్రీతి మంగళా - శాసనముల
జేయుచును శబ్దమాలికా - శ్రేణి నర్ప
ణం బొనర్పంగ దగినభా - గ్యంబు గదుర
నేకొరంతయు గలదె నా - కెన్నటికిని 1.

కమలదళమందు నివసించు - కలువకంటి
నెపుడు వక్షంబునను ధరి - యించువాడు ;
పుండరీకాక్షు డై నిత్య - పురుషవర్గ
శోభితుం డగు శ్రీమన - స్సుందరుండు ;

అట్టి సర్వేశ్వరునివిష - యంబు లైన
శబ్దమాలికలం గూర్చి - సతత మతని
పాదపద్మంబులకు సమ - ర్పణ మొనర్చు
భాగ్య మిది గల్గ నాకు లో - పంబు గలదె 2

అవధి లేనట్టియానంద - మనుభవించు
నఖిలకల్యాణగుణసమూ - హములస్వామి
విషయకం బగు స్తోత్రక - విత్వపుష్ప
మాలికల వానిపాదప - ద్మముల కొసగు
నిరతిశయభాగ్యవార్ధి ము - నింగియున్న
నాకు గొరతలు గలుగు న - నంగ దగునె 3

ఆశ్రితులదుఃఖములనెల్ల - నడచినైచు
చక్రధరు బక్షివాహను - సచ్చరిత్రు
స్తవ మొనర్చుచు గానవా - క్ఛబ్ద సరళి
ననుభవించెడుభాగ్యర - త్నాకరమున
దేలు చున్నాడ నామన - స్తృప్తి దీర!
స్వామి నాయాత్మ నానంద - సాగరమున
దేలజేసిన దెట్టులో - దెలియకుంటి 4

మనమునకు దృష్టి యగునట్లు - మంచిమంచి
మార్గములయందు బుద్ధిని - మనుచువాడు
నిత్యసూరుల బాలించు - నిరతిశయుడు

జ్ఞాన కర్మ ప్రపత్తి యో - గములనెల్ల
నరున కుపదేశ మొనరించు - నవ్యగుణుడు
వాని స్తోత్రగానాదిశ - బ్దముల గూర్చి
ప్రతినిమేషంబు సంతోష - పడుదు గాదె 5

కాటుకలు తీర్చిన ట్లుండు - కనులమీద
సురభికర్పూరచంద్రిక - సొబగు గూర్చ,
నిత్యసూరుల యానంద - నిలయు డైన
స్వామినింగూర్చి రంజిత - శబ్దపుష్ప
గుచ్ఛములతోడ మాలిక - గూర్చునట్టి
భాగ్యవంతున కిల దుర్ల - భంబు గలదె 6

అధికు డతడు సముండును లే - నట్టివాడు
అఖిలలోకంబులకు స్వామి - యైనవాడు
పర్వతంబును జిరువ్రేల - బట్టి యెత్తి
నిర్జరేంద్రునివర్షంబు - నిలుపువాడు
నైన శ్రీపతికొరకు శ - బ్దాళి గూర్చి
కవిత వచియించుభాగ్యంబు - గలిగె గాదె
యే కొరంతయు నా కుండు - నెట్టు లింక 7

అవని ననమానహీనుల - మైనమనకు,
బరమపదమున కెల్లను - ప్రభ్వి యైన
పంకజాసన యగు లోక - పావనికిని,

సర్వదా దర్శనముచేయు - సత్పురుషులు
శుద్ధజీవులు నగునిత్య - సూరులకును,
చేతనాచేతనముల సం - ఘాతమునకు,
ఆత్మ యై సర్వ మై యున్న - యఖిలభువన
చక్రవర్తి యౌస్వామివి - షయకశబ్ద
మాలికల జేసి యర్పింప - జాలు నాకు
బరమపదమున నెన యగు - వారు గలరె 8

స్వర్గమందును స్వర్గంబు - పైని నున్న
భువనములయందు భువియందు - భువికి గ్రింది
స్థానములయందు నష్టపా - ర్శ్వములయందు
నన్నిటను వ్యాపన మొనర్చి - యలరువాడు
పాంచజన్యంబు గరమున - బట్టువాడు
కుంభనృత్యం బొనర్చెడు - కోవిదుండు
పరమపదనిత్యవాసుల - స్వామి, యతని
స్తోత్రరూపకవిత్వంబు - దొర్లి వచ్చు
నన్ను బ్రతిఘటించెడివా ర - నంగ గలరె 9

తిని బయలిడి కోలిచి విడ - దీసి పవ్వ
ళించి రావణాసైన్యంబు - ద్రుంచి వేడ్క-
బట్టముం గట్టికొనినయా - భరణరాజి
తోడ సీతామహాదేవి - తో సుఖించు

భువనలీలామనోహరు - పుణ్యచరిత
మిపుడు పద్యరూపంబుగా - నెల్లజనుల
కలవి యగునట్లు వ్రాయుపు - ణ్యంబు గలిగ
భక్తజనులెల్ల నానంద - పరవశులుగ 10

ఎల్లయప్పుడు వర్షస - మృద్ధి గలిగి
చలువ వెదజల్లువేంకటా - చలమునందు
వెలయుశ్రీనాథువిషయమై - ప్రేమమయము
గాగ గురుకూరుశఠకోప - కవిమునీంద్రు
గ్రంథమందలి యీ దశ - కంబు నెవరు
భక్తి బఠియింత్రు వారల - పాపపుంజ
భంజనము చేసి బ్రోచు శ్రీ - పంకజాక్షి 11

చ తు ర్థ శ త క ము

ష ష్ఠ ద శ క ము

(చికిత్స)

సఖియలార ! యీ వ్యాధిని - జక్కబరుప
గలుగువైద్యు నెచ్చటి కేగి - గాంచగలము
ఈ లతాంగికి గలవ్యాధి - యిట్టి దనుచు
బలువిచారణ లొనరించి - దెలిసికొంటి

* * *

భారతరణంబునం బంచ - పాండవులకు
వలయుసాధనోపాయము - ల్పదిలపరచి
దానె నరునకు సూతకృ - త్యంబు సలిపి
జయము గొల్పినశ్రీకృష్ణ - సార్వభౌము
మీదిమోహంబువలన భ్ర - మించి మూర్ఛ
జెందెనే గాని యిది వ్యాధి - చేష్ట గాదు 1

సుందరీమణులార ! యీ - కుందరదన
వ్యాధి యెట్టిదో యని మీకు - భ్రాంతి వలదు
ఇది రమానాథుచే వచ్చి - నదియె గాని
క్షుద్రదేవత లొనరించు - పోరుగు గాదు
ఎవరివచనంబులను మీరు - చెవుల నిడక
పరమపురుషునిమీదనే - భార ముంచి
యతని శంఖచక్రాదిది - వ్యాయుధముల
నామముల నుచ్చరింపుడీ - నాతి వినగ ;
సత్వరమ లేచి కూర్చుండు - సన్ను తాంగి 2

చెలువలార ! నా వాక్యంబు - చేసి గనుడు
ఈకొరవదానిమాటల - కెంతమాత్ర
మియ్యకొని మద్యమాంసంబు - లెల్ల దెచ్చి
వైష్ణవగృహంబునం బెట్ట - వలదు వలదు

* * *

సుదతి వినునట్లు శ్రీమన - స్సుందరాంగు
స్మరణ మొనరింతురేని యీ - సన్నుతాంగి
కదియ దివ్యౌషధముగ నీ - వ్యాధి దొలగు 3

ఎవతెయో యొకకొరవది - యుచ్చరించు
మాటలను నమ్మి యీ వ్యాధి - మంత్ర మనుచు
నలుపు నెరుపును గలియున - న్నములఁ దెచ్చి
క్షుద్రదేవతలను మన - స్సున దలంచి
పూజ లొనరింప నేమి ప్ర - యోజనంబు

* * *

సప్తలోకంబులను మ్రింగి - సంతరించి
మరల సృష్టించి రక్షించు - పరమపురుషు
స్తుతి యొనర్చిన లేచు నీ - సుదతి యిపుడె 4

ఈయమను మరల జీవింప - జేయుకొరకు
దయ్యముల బాపుమంత్రముల్ - దలప దగదు
కలువలం బోలుకన్నుల - కాంతితోడ
వనితబింబాధరముగూడ - వాడిపోయె
కువలయాపీడనాంతకు - గోపబాలు
కృష్ణపరమాత్మునామసం - కీర్తనంబు
బరపి శ్రీవైష్ణవోత్తమ - పాదధూళి
దెచ్చి యుంచిన నీ వ్యాధి - తీరిపోవు 5

ఒకక్షణంబేని మీ రూర - కుండ కిట్లు
దయ్యముల బాపుమంత్రముల్ - దలచు చుండ
నీమెవ్యాధికి మరియింత - వృద్ధియె యగు
గనుక నవియెల్ల విడిపించి - కమలనేత్రు
భక్తు లగువైష్ణవుల పాద - పద్మధూళి
దెచ్చి యిడరమ్మ ! నాతికి - దెలివి వచ్చు ;
అంతకంటెను వేరు లే - దౌషధంబు
గాడిదముఖంబు గాంచిన - గలదె ఫలము
శ్రీమనోహరుచింతనా - మృతవిశేష
భాగ్య లగువారి నాశ్రయిం - పంగవలయు 6

దేవవనితల బోలునీ - తీగబోడి
వ్యాధి కిది దుర్లభౌషధం - బని తలంచి
కడునిషిద్ధంబులైన నే - కలను మద్య
ములను గొని వచ్చి క్షుద్రవి - ద్యల నొనర్చి
చిందులం ద్రొక్కి నృత్యంబు - చేసి భుజము
లదర దాళంబులను వేయు - నమ్మలార !

* * *

ధాన్య మెండలో నుంచగా - దాని దినెడు
గాడిదముఖంబు గాంచిన - గలదె ఫలము ;
శ్రీమనోహరుచింతనా - మృతవిశేష
భాగ్య లగువారి నాశ్రయిం - పంగవలయు 7

వేదవిదులదరిం జేరి - విశ్వరూపు
పరమపదనాథుశ్రీపాద - పద్మయుగము
నాశ్రయింపక, యితరదే - వాశ్రయం బొ
నరిచి, నీచవిధానము - ల్నెరపి, మద్య
మాంసముల వాడి, దయ్యాపు - మంత్రముల ను
పాసనము చేయు టది మీాకు - భవ్య మగునె 8

పంచముడు తప్పెటలు గొట్టి - పాట పాడ
దేవతాంతరములను స్తు - తించి, వారి
కర్హములు గానిస్తోత్రవా - క్యములనెల్ల
బల్కి, యీ రీతినిం జేయ - బాడి గాదు

* * *

అఖిలదుఃఖరోగార్తుల - కౌషధంబు
జన్మరాహిత్య మొసరించు - సత్ఫలంబు
నైన శ్రీకృష్ణపదయుగం - బాశ్రయించి
మన స్వరూపానురూప మా - పని గనుండు 9

దేవతాంతరములను స్తు - తించి యిష్ట
సిద్ధికొరకు నృత్యము చేయు - చెలువలార!
అల్ల శ్రీకృష్ణునేగాని - యన్యదేవ
తాశ్రయము చేయ దీసార - సాక్షి యెపుడు

* * *

వేదవేద్యు డై ద్వారక - విడిసియున్న
పరమపురుషుండు శ్రీకృష్ణ - పారిజాత
మతని శరణంబు చొరుడు మీ - కభయ మగును 10

రత్నకాంతుల వెదజల్లు - రమ్యరూపు
భక్తజనలోకకల్పకా - పారసుగుణు
ద్వారకానాథు శ్రీకృష్ణు - పాదయుగము
నాశ్రయించిన శఠకోప - యతివరుండు
వ్రాయు చున్నట్టి పదినూర్ల - పాశురముల
భాగ మైనయీదశకంబు - భక్తి నెవరు
గాన మొనరింత్రు, వారు దుః - ఖముల గనరు 11

చ తు ర్థ శ త క ము

స ప్త మ ద శ క ము

(మూర్ఛావస్థానంతరము)

పుడమి నొకమారె భ్రమించిన - పురుషవర్య !
జ్ఞానమయరూప ! ఆశ్రిత - కామ్యదాత !
యనుచు సర్వదా నేను జిం - తన మొనర్చి
కేలుదోయి జోడించి ప్రమొ - క్కనను గాని,
దివ్యసుందరవిగ్రహ - దీప్తి నాకు

గనుల గాన్పింప వై తివి - కమలనాభ !
నన్ను నీ యొద్దకుం బిల్వ - నంపవైతి
ఎంతపాపిష్ఠి వాఁడవో - యెఱుగ, దేవ 1

అనుభవించియు నంతంబు - నరయకున్న
నిరుపమానందము నొసంగు - పరమపురుష !
ధరణి గొల్చినదేవ ! యు - దారచరిత !
యనుచు రేయింబవళ్లు ని - న్నరచి యరచి
చాలు చాలాయె నెంతవం - చకుఁడ వొక్క
డిక్కు దోఁపంగ రానియీ - దీనుకంటి
కగపడఁగరాదె యొకసారి - యార్తి దీర 2

నాశ మందనిదోషవా - రాశి యందు
మునిగి యున్నాఁడ నెంతపా - పుడనొ నేను ;
భూమి గొల్చినవామన - స్వామి ! కమల
నాభ ! యని వేడుకొనిన వి - నంగబోవు,
అరచి యరచి కన్నీళులు - వరద లాయె
పాపి నై నను గావచ్చు - బద్మనాభ !
వచ్చి నను బాపి యని యైన - బల్కరాదె 3

నిత్యసూరుల కై నను - నీవిలాస
దర్శనము దుర్లభం బని - తలచు చుందు ;
పద్మనేత్రయుగంబుతో - బసిడివేచి

కాంతితోడను నాకును - గానరామి
సిగ్గు లేకుండ బలుమారు - చెప్ప నేల
క్షుద్రుడను నేను ని న్నెట్లు - చూడ నేర్తు 4

శత్రుసంహార మొనరింప - జక్ర మొక్క-
హస్తమున ధరియించెదు - నబ్జనేత్ర!
క్షీరసాగరమథనంబు - చేసినట్టి
నీ భుజంబుల దర్శింప - నెమ్మనమున
నాశపడి దుఃఖమున దిశ - లరయు చుంటి
నేదిశను నీవు వత్తువో - యిట కటంచు 5

ప్రతిదినంబును నాశరీ - రంబునందు
నాత్మయందు నింద్రియముల - యందు నొక్క-
క్షణము విడువక యీ వస్తు - జాలమందు
గాపురం బున్ననిను జక్క - గా నెరింగి,
ప్రాకృతుడ నగునాకంట - బడవటంచు
దెలియకయె యాశపడితి నీ - తీరు గాగ 6

పరిమళము లై నతులసియా - భరణములను
మాలికలు గాగ ధరియించు - మాన్యచరిత!
నేను నిను మనంబున జూచి - నీవు నాకు
బరమప్రాప్యుండ వనుచు బ్రా - పకుడ వనుచు
దెలిసికొని స్వస్థచిత్తత - దేలుచుంటి;

బూర్ణ మగుజ్ఞానమే నీకు - మూర్తి యనుచు
నెమ్మనంబున నిన్నె నే - నిల్పుకొంటి

* * *

జన్మదుఃఖంబు లొసగుసం - సారజలధి
బంధములనెల్ల నీరీతి - బాపుకొంటి 7

తులసిమాలల ధరియించు - తోయజాక్ష!
నిన్ను బ్రత్యక్షముగ జూచి - సన్నుతించి
చేతినిండుగ బుష్పము - ల్చేర్చి తెచ్చి
నీపదద్వయి నర్పించి - నిరుపమాన
పరవశత్వంబునను నాడి - పాడగలుగు
భాగ్య మొసగుమ యీ భక్త - వర్గమునకు 8

భిక్ష మొసగి యెరుంగ నే - పేదలకును
దాహ మొసగి యెరుంగ బ్ర - దాహులకును
ఇంద్రియంబుల నెపుడు జ - యించి యెరుగ
శాస్త్రపద్ధతిచేత బు - ష్పముల బూని
నిన్ను స్తుతియించి యర్చించు - నే ర్పెరుంగ
చక్రధర! నేను నీదుద - ర్శనము గోరి
పాపి నయ్యును బేరాస - బలువిధముల
వెదకు చున్నాడ నీదివ్య - విగ్రహమును 9

అతిశయించినజ్ఞానంబు - నధివసించి
వేదవేద్యుడై యీశుడై - వెలయువాని
జ్ఞాననేత్రంబుతో నేను - గాంచి యనుభ
వించి యాశ దీరగ గాగి - లించినాడ!
స్వామి యని పిల్చి ప్రణమిల్లి - బాష్పజలము
కారునట్టుగ నాల్గుప్ర - క్కలను జూచి
భ్రమము చెందెద నత్యంత - పాపి నగుట
ఇంతకును జూడ నైతి నా - యెట్ట యెదుట 10

ప్రీతితో బుండరీకాక్షు - విషయమునను
నతులభక్తుండు శఠకోప - యతివరుండు
వ్రాయు వేయిపాశురముల - గ్రంథమందు
దశక మియ్యది యొకటి శ్ర - ద్ధను బఠించు
పురుషులకు గల్గు ధ్రువముగా - బరమపదము 11

చతుర్థశతకము

అష్టమదశకము

(నిరాశ)

వృషభవాహనుడును బ్రహ్మ - శ్రీరమణియు
బంచుకొని కాపురం బుండు - వరపవిత్ర
మైనమేనిని ధరియించు - నట్టివాడు

అసురులను గుంపుగుంపుగా - మసిమొనర్చు
తలపుతో నాయుధము పట్టు - ధర్మమూర్తి ;
పరమపురుషుండు నసమాన - బలుడు శ్రీమ
నోహరుం డాదరింపని - దేహకాంతి
యున్న లే కున్న నేమి ప్ర - యోజనంబు 1

శ్లాఘ్యసౌందర్యమునకు ము - ద్రగ వెలంగు
పుష్పవాసిని యెపుడు గా - పురము చేయు
వక్షముం గల్గునాశ్రిత - పక్షపాతి ;
సుందరము లగుభుజముల - సొంపువాడు
యుద్ధమున కెల్లయపుడు స - న్నద్ధ మైన
చక్రము ధరించునట్టిహ - స్తంబువాడు
నన్ను గైంకర్యమునకు జే - కొన్నవాడు
అద్భుతాశ్చర్యసుగుణగ - ణాన్వితుండు
శ్రీమనోహరు డత డవే - క్షింపనట్టి
నామన స్సుండి యుపయోగ - మేమి గలదు 2

ప్రేమమయయశోదాదేవి - వేష మూని
చంప నేతెంచుపూతన - చనుల బీల్చి
సంహరించినయమ్మహా - జ్ఞానమయుడు ,
ఆదిశేషునిపాన్పుపై - నలరువాడు
పర్వతాకారబాహుబలం - పదలవాడు

పురుషవర్యుండవు నాశ్చర్య - భూతుడవు నగు
శ్రీమహాదేవిపతి యవే - క్షింపకున్న
స్త్రీత్వ మియ్యది నే నేమి - చేయుకొరకు 3

వృషభముల సంహరించి న - ప్పిన్న గూడి
వనమునను జీర్ణ వస్త్రంబు - లను ధరించి
గోవులం దోలుకొని చేత - గోల బూని
గంటలును మొలత్రాడును - గట్టుకొనుచు
నాల గాచిన శ్రీకృష్ణు - డాశపడని
దేహకాంతులు నా కింక - దేనికొరకు 4

మెరుగునెమ్మేను భాసింప - జెర వసించు
భూమిసుతకయి, రావణు - పురము నెల్ల
జీల్చి చెండాడినట్టిమా - శ్రీధరుండు
మధువు ప్రసరించుపువ్వుల - మాలయందు
దులసితోడ గిరీటంబు - చెలగువాడు
జలధివలయితధారుణీ - చక్రమందు
నఖిలభూతంబులకును ద - యామయుండు

* * *

అట్టివానికి గానినా - యాత్మ బుద్ధి
యుండి యొక్కటె మరియు లే - కుండి యొకటె 5

బుద్ధియం దసమానుండు - భూమిలోని
చేతనుల కెల్ల దెలిసెడు - రీతి గాగ:
గర్మయోగంబు జ్ఞానయో - గంబు మొదలు
సర్వయోగంబులను సవి - స్తరము చేసి
నట్టియాచార్యవరుడు జ్ఞా - నాధికుండు
పొట్టి మై పుట్టి ముల్లోక - ములను గొల్చి
బలిని వంచించి కొన్నయు - పాయపరుడు
స్వామి, వానికి గానితే - జన్ము గలిగి
యేప్రయోజనం బగు నాకు - నింకమీద 6

కనుల మిరుమిట్లు గొలిపెడు - కాంతి గల్గి
పురుషసింహస్వరూపంబు - పొంది క్రూరు
డగు హిరణ్యాసురునిపీచ - మడచినట్టి
శంఖచక్రహస్తుం డైన - సరసిజాక్షు
డనుభవింపనిగాజుల - యంద మేల 7

శత్రుబలములు దమ కున్న - శక్తి నెరుగ
లేక కన్నులు గానని - రీతి నెదుర,
బరభయంకర మైనశౌ - ర్యంబు పొంచ
జన్యమున గూర్చి ధైర్యనా - శన మొనర్చి
ద్రుంచి భూభారమును దొల - గించువాడు,
బ్రహ్మరుద్రేంద్రులకు స్తుతిం - పంగరాని

లోకమజ్ఞేయ మగు స్వస్వ - రూపవర్తి,
యఖిలజనములకును నంత - రాత్మ యనగ
గీర్తి గలవాడు దా నపే - క్షింపనట్టి
దేల యియ్యది నామొల - నూలు నాకు 8

అతిమృదుత్వగుణంబునం - దతుల యగుచు
సుందరం బగుమొలనూలు - సొబగు నింప
గృష్ణపౌత్రునితోడ సు - ఖించునతివ
యగునుషాకన్య తండ్రి బా - ణాసురునకు
బాహుభంగంబు గావించి - భక్తు జేయు
శేషశాయి నాస్వామి యా - సింపకున్న
నీశరీరంబుతో బని - యేమి గలదు 9

కొండలం బోలునసురుల - గుంపు గూల్చి
గర్భమున రుద్రు దాల్చుర - క్షకుడు ప్రేమ
నాదరింపని దైనయీ - యాత్మ యేల 10

సప్తలోకంబులకును ర - క్షణ మొనర్చు
గోపికాజనవల్లభు - గూర్చి పరమ
భక్తి బొంగెడు నమ్మాళ్వు - వారు వ్రాయు
పాశురసహస్రమందు నీ - పది నెవండు
పఠన మొనరించు నవ్వాడు - పాపపుంజ
ములను విడుచును గడియించు - మోక్షపదవి 11

చ తు ర్థ శ త క ము

న వ మ ద శ క ము

(భగవద్విముఖసహవాసాసహ్యత)

ఆపదలు సంభవించుచోఁ - నాప్తజనులు
వగచు చుందురు ; శత్రువు - లపరిహసింత్రు ;
ఇట్టి మితిలేనిదుఃఖము - లుబ్బెయుండు
దుష్టసంసారబంధంబు - దొలఁగఁజేసి
పరమపదనాథ ! నీపాద - పద్మసన్ని
ధానమునకు జేర్పుము నన్ను - దయ వహించి 1

ఓ యనంతశయాన ! యీ - యుర్వియందు
మరణ మైనను నైశ్వర్య - హరణ మైన,
బంధుజనములు వచ్చి పై - పైని బడుచు
వగచి యార్చెదు దుఃఖస్వ - భావసరణి
గనుఁగొనఁగ జాల కున్నాఁడ - గాన నన్ను
దుఃఖవారిధియందుండి - తొలఁగఁద్రోసి
నీ పదద్వయిసన్నిధి - నిలుపుకొనుము 2

భార్యనుం బుత్రుల నసర్వ - బాంధవులను
సంపదను నాభిజాత్యము - న్స్వనిలయమును
విడిచి ప్రాణంబు లెచటికో - వెడలుగాదె

యిట్టిదుఃఖము ల్గాంచి స - హింపజాల ;
ఓ శ్రియఃపతి ! నాకు జే - యూత నిచ్చి
నీ పదాంబుజకైంకర్య - నిరతు జేసి
స్వీకరింపుము నన్ను నీ - సేవకొరకు 3

కోరకుండనె రావచ్చు - గోరి వచ్చు
నెంతగొప్పధనం బైన - నేమి సుఖము
ఉంచుటందును మరి దాని - బంచుటందు
గలుగు చుండును సర్వదుః - ఖంబు లవని ;
ఇది యెరింగియు నజ్ఞాన - మినుమడింప
దానినే గోరు చుందురు - ధరణి జనులు ;
వలదు నా కిది ; నీపాద - పద్మయుగము
దరికి నను జేర్పగ దగు ను - దారచరిత 4

నీకడుపునందు జనియించు - నిఖిలలోక
జంగమంబులు ప్రాణులు - స్థావరములు
జననమరణరోగాద్యవ - స్థలను గలిగి
బాధలం బడి పిమ్మట - బరమునందు
నరకకూపంబులం జేరి - నవయుచుంద్రు

* * *

కన్ను లారంగ నే నెట్లు - గాంతు దీని
శ్యామసుందర ! నీపాద - సరసిజముల
సేవకై నన్ను మరవక - స్వీకరింపు 5

ధనికునిం జేసి వాని న - ధైర్యపరచి
భ్రమము గలిగించి యెట్లో లో - బరచుకొనుచు
సంహరింతురు ద్రవ్యంబు - సంగ్రహింత్రు ;
ధర్మ మైనయుపాయంబు - దారి గనరు ;
ఇట్టి లోకస్వభావంబు - నెట్లొ గాంతు
దులసిమాలలప్రియుడ వౌ - తోయజాక్ష !
ధ్యాన మొనరింపజేసి న - న్ధ్యు జేసి
నీ పదంబులకడ జేర్చి - నిలుపుకొనుము 6

ఓ శ్రియఃపతి ! జగముల - కాశ్రయంబ
వీవె గావున, నను జన్మ - మృత్యుభయము
చేరకుండగ నీయొద్ద - జేర్చుకొనుము
సర్వనిర్వాహకుండ వౌ - స్వామివిగద 7

బ్రహ్మరుద్రాదిదేవతా - వాస మగుచు
నీ మహాసృష్టియందలి - నిలయ మగుచు
గోటవలె నున్నబ్రహ్మాండ - కూపమందు
నిలువజాల నిందుండి న - న్వలికి దీసి
యప్రమేయతేజోమయం - బైనపరమ
పదమునందు నీశ్రీపాద - పద్మసన్ని
ధానమున జేర్చుకొనుమయ్య - దయ దలంచి 8

ఇష్ట ముండినయెడల ని - శ్చింతముగ
బాదసన్నిధి జేర్తువు - భద్ర మొప్ప ;
ఇష్టపడ కుంటివేని దే - వేంద్రు నైన
జేరనీయక ద్రోతువు - సిలుగులందు ;
ఇట్టి నీస్వభావంబు నే - నెరుగనిదియె
దుష్టసంసారతాపంబు - దొలగద్రోయ
బాదకమలంబు నాతల - మీద నునిచి
దివ్యమంగళవిగ్రహ - దీప్తి చూపి
దర్శన మొసంగితివి నన్ను - ధన్యు జేయ 9

కంకణంబులధ్వని గల్లు - గల్లు మనగ
జెలగుశ్రీదేవితోగూడ - జేరి యున్న
నిన్ను దర్శించి స్పృశియించి - సన్నుతించి
విని యనేకవిధంబుల - ననుభవించి
ప్రాకృతసుఖంబులందు నై - వల్యమందు
దుచ్ఛభావంబు గొని వాని - ద్రోసివైచి
నీపదంబులసన్నిధి - నిలిచినాడ 10

పరమపురుషుని శ్రీపాద - పద్మసన్ని
ధానమును జేరుకొరకు బ్రా - ర్థన మొనర్చు
పరమముని వైనవమ్మాళు - వారు వ్రాయు
పాశురంబు లిప్పది వీని - బఠనచేసి
మీరుగూడ దత్సన్నిధి - జేరుకొనుడు 11

చతుర్థశతకము

దశమదశకము

(పరత్వోపదేశము — తిరునగరి)

బ్రహ్మరుద్రాదిసకలదే - వతలు లోక
ములును బ్రాణులుం బుట్టక - పూర్వమందు
సృష్టిసంకల్పముం బూని, - చేతనముల
తోడ, బ్రకృతిని దనకు సం - తుష్టి గాగ
నఖిలమును సృష్టిచేయునా - రాయణుండు ;
రత్నసంపద మెరయుప - ర్వతము లనగ
సౌధముల నిండి, కనువారు - సంభ్రమింప
గ్రాలుక్షేత్రంబు శ్రీకురు - కాపురంబు
నందు వాసం బొనర్చుస - ర్వాంతరాత్మ
గలుగ నన్యదేవతల వై - పులకు దృష్టి
పరపి వారల నాశ్రయిం - పంగ నేల 1

వెదకి మీరు నమస్కార - విధు లొనర్చు
దేవతలకును మీకును - స్థితి నొసంగి
రక్ష గూర్చెడునాదినా - రాయణుండు

*   *   *

అంత మెరుగనిసకలక - ల్యాణగుణుడు
ఖిలము జెందనిశుద్ధస - త్త్వ క్రియుతుడు
నీ జగత్కర్త యైనస - ర్వేశ్వరుండు

* * *

సుందరవికాసనసౌధసం - శోభితముగ
జెలగుతిరునగరమున వి - చ్చేసియుండ
నందె వసియించుచేతను - లార ! మీరు
సత్కృతు లొనర్చి స్తోత్రంబు - సలుపరయ్య 2

లోకముల సృష్టి యొనరించి - లోకపాల
కలను బుట్టించి ప్రళయంబు - గూర్చి మరల
సృష్టి యొనరించి కొలిచి త - త్క్షోభ దీర్చు
నట్టిదేవుండె యాదినా - రాయణు డని
యెరిగి వానియం దేలొకో - శరణు గనరు

* * *

సర్వదేవతలును నమ - స్కారములను
జేయు కురుకూరుదేవతా - శ్రేష్ఠుజేరి
దాస్య మొనరింపనట్టి స్వ - తంత్రదేవు
డెవడు గల డింక దెలుపుడీ - యెరిగియున్న 3

పరు డనుచు మీర లెల్లరు - భ్రమత జెందు
రుద్రునకు బ్రహ్మకును నీశ్వ - రుం డతండు

* * *

పరమశివు డొక్కపరి బ్రహ్మ - శిరము ద్రుంప
నతని యరచేతి కయ్యది - యతుకుకొనిన,
దాని వదలించుకొనుట కా - తండు సర్వ
భువనములు చుట్టి పురుషోత్త - ముని వరింప
బరమపురుషుండు వదలించి - పంపెగాదె

* * *

దీనిచే నైన నిజమును - దెలియరొక్కొ 4
లింగపూజావిధులను వ - ర్ణించు శాస్త్ర
ముత్తమోత్తమ మని నమ్మి - యున్న మీకు
మరియు జైనులకును బౌద్ధ - మతజనులకు
నఖిలజగముల కెవ డంత - రాత్మ యగునొ
యతడు కురుకూరునగరంబు - నధివసించి
చెలగు చున్నాడు వాని బూ - జింపరయ్య 5
ఇతరదేవులయందు మీ - కీశ్వరత్వ
బుద్ధి జనియింప జేసె న - ప్పురుషవరుడు ;
ఎందు కీమాయ పన్నెనో - యెరుగవలదె ;
సర్వజనులును దన్నె పూ - జన మొనర్ప
నందరును మోక్షమును బొంది - యవనిలోన
నెవ్వరును నుండ కిది నశి - యించు ననుచు
మాయ గల్పించె నీరీతి - మాధవుండు

* * *

కనుక కురుకూరినారాయ - ణునకె శరణ
మనుచు వానినె నిత్యాశ్ర - యంబు గొనుడు 6
ముం దనేకజన్మంబుల - బూజసేసి
యితరదేవుల శక్తి మీ - రెరుగలేదె ;
వారిపూజల మీకు సం - సారమె యగు ;
గనుక వారును మీరును - గలసివచ్చి
యర్చన మొనర్పు డాదినా - రాయణునకు 7
సాంబశివుని మార్కండేయు - డాశ్రయింప
నతడు వచియించె గాదె నా - రాయణుండె
పరమపురుషుం డటంచు న - ప్పరమమునికి ;
బిదప శ్రీనాథు నతడు సం - ప్రీతి గొల్చి
యిష్టకామార్థసిద్ధి ని - జేచ్ఛ గొనియె

* * *

కనుక గురుకూరినగరంబు - ననె వసించు
పరమపురుషునిపాదము - ల్పట్టుకొనుడు 8
శబ్దమాత్రసారంబు లౌ - షణ్మతముల
ననుసరించుకుదృష్టు లౌ - నవనిజనుల
కలవి గాని శ్రియఃపతి - యమరియున్న
తిరునగరి స్తోత్రమే మీకు - బరమహితము 9
సర్వచేతనాచేతన - సంఘములకు
నఖిలదేవాదులకు నంత - రాత్మ యగుచు

దివ్యమంగళవిగ్రహా - దీప్తి గలిగి
వెలయుచున్నాడు కలుముల - వెలదిభర్త
తిరునగరియందు వానినే - శరణుచొరుడు 10

చక్రధరువిషయంబుగా - సర్వజనుల
కెరుక యగునట్లు శఠకోప - పరమమునివ
రుండు వచియించు దీని నె - వండు భక్తి
బఠన మొనరించు వానిదే - పరమపదము 11

శ్రీముఖసూక్తి

పంచమశతకము

ప్రథమదశకము

(సంశ్లేషము)

హస్తమున శ్రీసుదర్శనం - బమరి యున్న
మెరుపునీలమణిం బోలు - మేనివాఁడ!
యనుచు వాక్కున వచియించి - తంతెగాని
మనము బాహ్యార్థములయందె - మగ్న మయ్యె

* * *

శుద్ధమానసయోగుల - నుద్ధరించు
రీతి నన్నింతకే స్వీక - రించినావు;
నీవె దయ చూప దలచిన - నిలుపగలరె
బ్రహ్మరుద్రాదులేని ప్ర - పంచమందు

* * *

నాకు జిక్కితి విక నెట్లు - నన్ను విడిచి
పోవ గల్గుదువో చూతు - బుణ్యచరిత 1
మద్దివృక్షంబు లేడింటి - మధ్య కరిగి
వాని బడద్రోయు నీలంపు - మేనివాఁడ!
సుధను మధువును బోలిన - సుందరాంగ!
యనుచు గపటంబుగా బల్కి - మనమునందు
భావశూన్యత నొందిన - పాపి నైతి;

అంతమాత్రంబునకె తాను - సాంతనిత్య
వైభవముతోడ లీలాప్ర - పంచవైభ
వంబుతోఁగూడ జనుదెంచి - వచ్చి నాదు
హృదయమధ్యంబున వ్వసి - యింప జొచ్చె 2
క్షీరసాగరశయన ! నా - చేతమందు
విషయచింతన మొనరించి - వెలికి నిన్ను
బేర బేరను వర్ణించి - పిలిచినంత
నీ స్తుతిని ముఖస్తుతిగ నీ - వెంచుకొనక
నిర్మలం బగు మానస - నియతి నొసగి
వచ్చి నను బ్రోచితివి గాదె - వనజనాభ !
ఏమి గోరంగవలయు నే - నింకమీఁద 3
నిన్ను విడిపించి యెయ్యది - నెమ్మనమున
స్వీకరింతు నటంచు నే - జెప్పుచుంటి ;
గాని కృత్రిమం బైననా - మానసంబు
విషయలాభంబు లేమిచే - వెడలుబాష్ప
జలము నిలుపంగలే దాయె - చలము బూని

* * *

నాయవిద్యాదిదోషము - ల్బాయజేసి
చేకొనుము నన్ను నీపాద - సేవకొరకు 4
నిత్యసూరులు భోగించు - నిధివి నీవు
నీలమాణిక్యమును బోలు - డాలు గలిగి

చెలగు శ్రీకృష్ణ నిను జెంది - చెంద నైతి ;
హేయ మైనశరీరంబు - నిచ్చి నన్ను
బాయ రానిదుఃఖంబుల - పాలు సేసి
రక్త మాంసంబులెల్ల జ - ర్మమున గప్పి
త్రెంప శక్యంబు గానట్టి - దృఢతరంపు
బాపపుంజబంధంబుల - బడగ వైచి
కూల్చు చున్నావు సంసార - కూపమందు 5

కనులు గనరాక నాచుట్టు - గ్రమ్మి యున్న
పుణ్యపాపంబు లనుకర్మ - పుంజములకు
బుట్టినిల్లు సంసార మీ - పుడమియందు

* * *

అట్టిసంసారమున కాశ్ర - యము శరీర
మది తరించెను నీసుంద - రాంగకముల
దర్శనంబున నీపద - స్పర్శనమున
ధర్మమార్గానువర్తి సు - దర్శనమున
మహితగుణవర్ణనాదివి - మర్శనమున 6

స్వామి యీశుండు శ్రీపతి - చక్రధరుడు
నాత డెక్కడ నే నెక్క - డనగ నేల ;
ఎంతపాపాత్ములకునేని - యీశ్వరుండు
ఫలము తలపెట్టినంత-స - త్ఫలమె గలుగు ;

కరివరద యంచు బిగ్గర - కంఠ మెత్తి
యరచి కేలుదోయిని మోడ్చి - శరణు వేడ,
నిటకు జనుదెంచి ప్రేమ న - న్నేలుకొనియె 7

పరమపదవాసు లగు నిత్య - పురుషులకును
భక్తిపూరితు లైన శ్రీ - వైష్ణవులకు
నిష్టదైవ మై యుండు స - ర్వేశ్వరుండు
ఆశ్రయం బగు సర్వలో - కాధికారి
యమరి యున్నాడు నాహృద - యాంతరమున

* * *

ఆతడే యగు నింక నా - కఖిలభోగ్య
వస్తుసముదాయమును బంధు - వర్గములును 8

నావ జలమధ్యమున మున్గి - పోవునపుడు
దిక్కుకై చుట్టుప్రక్కలు - దేరిచూచు
దీను లగునావికులబోలి - నేను బెంగ
పడుచు సంసారవారిధి - గడవజేయు
సాయమునకు నిరీక్షించు - సమయమందు,
సర్వదివ్యాయుధములతో - సత్ప్రకాశ
మాన మగుమేఘకాంతి నె - మ్మనితోడ
వచ్చి నాహృదయమున ని - వాస ముండె 9

మత్స్యరూపంబు దాల్చి సో - మకు వధించి
కూర్మమై మంధరము మోసి - ఘోణిరూప

ధారి యై కోమ్మునం బట్టి - ధరణి నెత్తి
పురుషసింహు డై ప్రహ్లాదు - బ్రోచి పుచ్చి,
వామనబ్రహ్మచారి యై - బలిని గట్టి
కలియుగంబున గాబోవు - కల్కిమూర్తి
నన్ను దాసుని జేసికో - మ్మన్నయంత
వచ్చి నాదుహృత్పద్మ జేరి - పరమభోగ్య
వస్తువుగ నన్ను దనకు లో - బరచు కొనియె 10

జలదకాంతుల మెరసెడు - సరసిజాక్షు
విషయమై దిరుకూరి స - ద్విబుధువలన
విరచితం బగు పాశురవి - వితతియందు
దశక మొక్కటి యిది; దీని - దగినభక్తి
బఠన మొనరించు వారలు - పడయగలరు
పరమ పురుషుని శ్రీపాద - పద్మములను 11

పంచమశతకము

ద్వితీయదశకము

(మంగళాశాసనము)

సాంద్రసాగరగాంభీర్య - సత్స్వభావు
డైన నారాయణుని దాసు - లవనియందు

బూర్ణసంచార మొనరించి - పుష్కల మగు
భ క్తి నిండారగా నను - ర క్తి మీఱ
నృత్య మొనరించు చుండుట - నేను గంటి
* * *
చేతనుల క్రూరపాపము - ల్శిథిల మాయె
బాధ పెట్టెడునరకంబు - పారిపోయె
యముడు చేసెడుపనులు లో - కమున లేమి
గలియుగంబు నశించుట - గనుడు మీరు
వృద్ధి రభివృద్ధి రస్తు స - మృద్ధి రస్తు 1
మధుకరీమయతులసిదా - మావిభూష
ణుండు నారాయణుండు స - న్నుతగుణుండు
వాని ప్రియభ క్తజను లీప్ర - పంచమందు
సమ్మదాంబుధిలో దేలి - సరసనిత్య
గానన్నృత్యానురాగకై ం - కర్యవిధుల
నాచరించుచు వ్యాపించి - రవనినెల్ల
* * *
ఆశ్రయించినవాడు ప్ర - త్యక్ష మాయె
జూచినారము గనులార - జూచినాము
కన్నులకు బ్రియ మగునట్లు - గాంచినాము
* * *
భాగవతులార ! రండు ! మీ - పంట పండె
సలుప గల మింక మంగళా - శాసనంబు 2

కామములగూర్చి పెంచెడి - కలియుగంబు
దొలగి కృతయుగ మీనాడె - గలుగునట్లు
పరమపదవాసు లగు నిత్య - పురుషులెల్ల
వరుస భూలోకమును జేర - వచ్చునట్లు
పరమపురుషునిసుగుణాను - భవమువలన
నతులితముగ బ్రహ్మానంద - మావహించి
పొంగి ప్రవహించి జగతి ను - ప్పొంగునట్లు
లోడలు డెలియనిసంతోష - ముప్పతిల్ల
బద్మనయనుగుణంబుల - బాడి పాడి
తిరుగుచున్నారు వైష్ణవ - ద్రేశ మెల్ల 3

దుర్మతముల మూలములతో - ద్రుంచివైచి
క్షీరసాగరశయనుని - సేవ చేయ
సర్వదిక్కుల వ్యాపించి - సంచరించి
పండకొనుచు గూర్చుండుచు - బరుగు లిడుచు
నృత్యగానంబు లొనరించి - నిత్యర క్తి
దిరుగు చున్నారు వైష్ణవ - ద్రేశమెల్ల 4

శ్రీధవునిభక్తవరులు దు - శ్చేష్టితముల
నోర్వ జాలరు; తిరుగుచు - నున్నవారు
లోకమంతట; రక్కసి - మూకలకును
నసురసంఘమునకును బ్రా - ణాంతకములు

చేయ నున్నారు గలిని న - శింపజేసి ;
కన్నులారంగ నే నిది - గాంచి గాంచి
నిజము వచియించు చున్నాడ ; - నీచభావ
ములను విడనాడి సద్భావ - ములను గొనుడు
చపలమతులార ! దుష్టసం - సారులార ! 5

ప్రాణములన్ను హరించెడి - పాపములను
వ్యాధులను ద్వేషబుద్ధుల - నాకలియును
స్వామిసంబంధినృత్యగా - నామృతముల
లోకమున దుద ముట్టించి - రూపు మాప
బరమపురుషునిభక్తులు - ప్రభవ మంది
సంచరించుచు నున్నారు - సర్వదిశల ;
చపలసంసారులార ! మీ - స్వాంతములను
జక్కగా నిల్పి వారియా - శ్రయము గొనుడు 6

దేవతాంతరపూజల - దేరి మీరు
వారి నెంతేని సేవింప - ఫలము నిచ్చు
టీశ్వరుడెగాని వారిచే - నేమి గలదు ;
అంద రతనిశరీరంబు - లగుటవలన
నెవ్వ రిచ్చిన నాతడే - యీయవలయు
స్వయముగా నీయ వారికి - శక్తి లేదు ;
సాక్షి మనకు మార్కండేయ - సంయమి యగు

కనుక వేరుదేవతలయం - దున బరత్వ
బుద్ధి విడనాడి పరతత్త్వ - ముగను జెలగు
వాడు నారాయణుం డను - జాడ గనుడు

* * *

సర్వదేవతలందు శ్రీ - స్వామి యంత
రాత్మగా నున్నవిషయంబు - నరసి పూజ
లెల్ల నారాయణుని జేరు - టెరిగి నిత్య
కర్మముల నాచరింపుడు - జ్ఞాను లగుచు 7
భిన్నభిన్నము లగుకోర్కు - లున్నయట్టి
జనులు వేర్వేరు దేవతా - జపములందు
సక్తి వహియించి తమయభీ - ష్టముల దీర్చు
కొనుటకై దేవతల సృష్టి - గూర్చె నతడు;
కాన శ్రీవత్సభిన్నప్ర - కాశుడైన
బరమపురుషుని భక్తితో - బాడి యాడి
చెలగు శ్రీవైష్ణవులచెంత - జేరి మీరు
వృద్ధి నొందుడు మీకు స - మృద్ధి గలుగు 8
పురుషసూక్తాదులం జెప్పి - పుష్పధూప
దీపనైవేద్యకైంకర్య - రూపసేవ
లాచరించెడు వైష్ణవు - లవనియందు
బెక్కు రున్నారు; వారల - దిక్కు కరిగి
యాశ్రయింపుడు మీరు మో - క్షార్థు లగుచు 9

బ్రహ్మరుద్రేంద్రులకు గల్గు - భాగ్యమెల్ల
గలిగె నారాయణుని కటా - క్షంబువలన;
చపలమతులై నబద్ధసం - సారులార!
నీరుగూడను నెట్లె శ్రీ - నారసింహు
పాదముల నాశ్రయింపుడు - పరమభక్తి;
గలియుగం బిది నశియించు - గడియలోన 10

భక్తజనుల రక్షణపరా - త్పరత జెలగు
దివ్యతేజోమయాకార - దీప్తిమూర్తి
పరమపదచక్రవర్తి యనా - పద్మనాభు
విషయమై ప్రాయుశఠకోప - విబుధుగ్రంథ
భాగమైనయీదశకంబు - పఠనచేయు
వారితరదేవతలభక్తి - వదలిపెట్టి
పడయ నేర్తురు శ్రీపతి - పాదములను 11

పంచమశతకము

తృతీయదశకము

("మడలూర్కై" ప్రయత్నము)

మలినముం గానితేజస్సు - చెలగువాడు
నీలమాణిక్యనగమును - బోలువాడు

పవడకాంతులయధరబిం - బంబువాడు
ప్రకటసౌశీల్యసుప్రభా - వంబువాడు
కమలపత్త్రాక్షుడును జగ - త్కారణుండు
నామనోనాథు డతని గా - నంగ లేక
మతివిహీన నై యెన్నాళ్ళు - బ్రతికియుందు

* * *

ఊరివారెల్ల నిందింప - నున్న నేమి
నామనోహరు గోల్పోయి - నామనంబు
తొట్రుపడు చుండ నిందలు - దోపగలవె 1

దివ్యమంగళ విగ్రహ - దీప్తి జూపి
పరమసౌశీల్య మగుస్వభా - వంబు జూపి
పుండరీకాక్షు డిటు నన్ను - మోసపుచ్చె ;
ఒడ లెరుంగనివ్యామోహ - మొంద జేసి
యంబుజాక్షుండు మానభం - గం బొనర్చె ;
బూర్వసౌందర్యమును గోలు - పోయి నేను
వాడె ; బింబాధరంబు వి - వర్ణ మాయె
కలువకన్నులసొబ గెల్ల - దొలగి చనియె

* * *

ఇంత యైనంత నూరివా - రెల్ల నింద
సేతు రందువు చేసిన - జేయు నిమ్ము 2

పూతనను జంపి శకటరూ - పుని వధించి
నట్టికృష్ణుండె నామాన - మపహరించె ;
ఎంత చేసిన వాని గా - కింక నొక్క
మాట వచియింప జాల నీ - మాట లేల ;
పలుకు రపవాదములు పల్క - బల్కనిమ్ము
అంతమాత్రంబుచే నేమి - యగును జెలియ 3

మేఘగాంభీర్యముం గల - మేనితోడ
జెలగు శ్రీకృష్ణు నదయుగా - బలుకరాదు ;
ఇతరు లొనరించునిందను - నెరువుచేసి
మాతృవచనంబు లనియెడి - మడక గట్టి
ఆశ యనుధాన్యమును బీజ - మనగ జల్లి
మొలక లెత్తెడుమన మను - పొలములోన
సంచితం బగుప్రేమ పం - డించినాడు 4

అతడు దనకార్యమునె చూచు - నట్టివాడు
పరుల దుఃఖంబు నాతడు - సరకుగొనడు
లోకముల గొల్చువవిశ్వ - రూపుమహిమ
నెరుగ శక్యంబు గాకుండు - నెవ్వారికేని ;
ఐన నామానసము వాని - యందె దగిలి
యున్న దది మాన్పగలదె నా - కన్నతల్లి 5

నిత్యసూరులకెల్ల బె - న్నిధి యతండు
ద్వారకాపట్టణమునకు - ప్రభువు నీల

మణులకాంతి ప్రకాశించు - మహితగుణుడు
నట్టి శ్రీకృష్ణువలకు మ - త్స్యంబ నైతి;
నింక నాయూశ పెట్టుకో - నేల మీరు
తల్లిమాటలు లోకనిం - దలును గలిపి
యేమి చేయంగ నగును న - న్నింకమీద 6

నామనస్సును గొనిపోయి - నన్ను మోస -
పుచ్చి క్షీరాబ్ధిలో జేరి - లచ్చితోడ
సరసముల నాడు చుండు నా - చక్రధరుని
నన్ను నిందించుసతులెల్ల - గన్నులార
గాంచు చుండగ నేను భో - గించు టెపుడొ 7

నింద లోనరించునాతల్లి - నిలిచి చూచి
సిగ్గుపడునట్లు నాస్వామి - జేరి మరల
శకటరాక్షససంహార! - సారసాక్ష!
పూతనాంతక! యని పల్కి - పొందు టెపుడొ 8

మనము నపహరించి - మానభంగము చేసి
పరమపదమునందు - బవ్వళించు
స్వామిలోకనింద - పడునట్లుగా "మడల్"
చేసి సంచరింతు - సిగ్గు విడిచి 9

అణగి యుంచిన నే మగు - నవని సతులు
పల్క రానట్టి నిందల - బలువు రెరుగ

జెప్పి దేశము భ్రమియింప - జేయునట్టు
లరచి "మరలూర్క" యనుకార్య - మాచరించి,
హస్తమున జక్రముం బట్టు - నతనిపాద
ములఁ జెలంగెడి స్వచ్ఛ మా - తులసిదళము
పుష్పసహితంబుగాఁ గొని - పోయి శీర్ష
మున ధరించి సంచారంబు - పోవవలయు 10

సర్వలోకనాథు - సంగతి యూ శర
క్షోపమాని పద్దె - కూర్పునందు
నీపదింటి బఠన - మెవ డొనర్చునో వాడు
పడయు నిందె పరమ - పదసుఖంబు 11

పంచమశతకము

చతుర్థదశకము

(మనోవ్యథ)

ఊరు మణఁగిపోయె - నుర్వి గాఢాంధకా
రంబు గాఁగ మారె - రాత్రి పెరిగ;
పాపి నైననాదు - ప్రాణంబు రక్షింప
రాదు స్వామి, నాకు - రక్ష గలదె 1

అవని యనుచు సంద్ర - మనుచు నాకస మంచు
తెలియ కుండ బెరిగె - దిట్ట మైన
యంధకార మిప్పు - డైన శ్రీకృష్ణుండు
రాడ యింక నాకు - రక్ష యెవడు 2

మనము స్వాధీనపడ కుండ - జెనకు చుండె
రాముడును రాకపోయె నా - రక్షకొరకు
రాత్రి యుగము గాగ బెరింగె - ప్రాణహరణ
మైన జేయంగ నే నుపా - యం బెరుంగ 3

అబల లగువీర లెల్లరు - ననుభవించు
వ్యధను నే గాంచి సహియింప - నని యెరింగి
కంజదళమిత్రు డుదయంబు - గాక నిలిచె

* * *

భూమి గొల్చినవామన - భూసురుండు
నబ్జదళనేత్రు డైనబిం - బాధరుండు
మేఘకాంతుల నాస్వామి - మిక్కుటమగు
నావ్యధను గాంచి రాడొకో - నన్ను బ్రోవ 4

నామనోవ్యధ నెవరు గా - నంగ నైరి
బంధుజనములు నిద్దుర - పాల బడిరి
నామనస్సుందరుండు గ - న్పట్ట డాయె
మరణముం జెందుమార్గంబు - నరయనేని

యేమి చేయంగ నేర్తు నే - నింకమీఁద ;
నామమాత్రావశిష్ట నై - భూమి విడిచి
పోవు చున్నాను ; గలరొకో - ప్రోచువారు 5

ఆశ యనువ్యాధి యొకప్రక్క - నధిక మాయె
రాత్రి యొకప్రక్క నను బట్టి - రాచుక తినె
ఆసుదర్శనధారి నా - యందు గరుణ
పూని రా కున్న నెవ్వరు - ప్రోచువారు 6

యుగమువలె నున్నయీరాత్రి - యొక్కప్రక్క
జినుకు లింకొక్కప్రక్కను - జీకటియును
బాధపెట్టుచో నెవరు గా - పాడువారు ;
శంఖచక్రధరుం డైన - స్వామి నాదు
కనుల కగపడ డాయె నా - కష్టములకు
దిక్కు గా నేరకుండి రే - దేవతలును 7

అమరులార ! యీనడిరేయి - సమయమందు
నిప్పువలె జల్లగాలి న - న్గప్పి వేచె
నిట్టివేళను రాడు స - ర్వేశ్వరుండు
రక్షణ మొనర్ప, వేరుమా - ర్గంబు గలదె 8

చినుకు లివి నిప్పు లగుచు భ - క్షించె నన్ను
జీకటులు మూగి కనులకు - జేటు దెచ్చె
సూర్యబింబోదయం బగు - చొప్పు లేదు

కమలనేత్రుండను దయ దాల్చి - గాన రాడు
ఇంతదుఃఖంబునందు నా - కెవరు దిక్కు 9

కమలనేత్రునిగూర్చి నే - గలవరించి
వర్ష పాతంబునం దిట్లు - బాధపడగ
నతడు రా డనియో వచ్చు - ననియొగూడ
దెల్పకయె జనులెల్ల ని - ద్రింత్రు గాదె
యేమి యాశ్చర్యమో యిది - యెరుగ నైతి 10

ఈజగంబు రక్షింపగా - నెద దలంచి
యోగనిద్రను క్షీరాబ్ధి - నున్నవాని
గూర్చి వివిధరీతుల శత - కోపమాని
వ్రాసి యుంచినయీపది - పద్యములను
బఠన మొనరించు చుండెడు - భక్తవరులు
పరమపదమును దప్పక - పడయగలరు 11

పంచమశతకము

పంచమ దశకము

(తిరుక్కురుంగుడి)

అరిభయంకర పాంచజ - న్యంబుతోడ
కరివిమోచనకరణ చ - క్రంబుతోడ

గమలకాంతుల జల్లు నే - త్రములతోడ
ముద్దు లొలికెడు చిగురాకు - మోవితోడ
దిరుకురుంగుడినిం జేరి - మెరయు చున్న
యాదినారాయణుని సుంద - రాంగకముల
గన్నులకు బండు వగునట్లు - గాంచు చుందు

* * *

బంధుజనులార ! యేల కో - పంబు మీకు 1

ఆగ్రహింపక నామనం - బందు జెలగు
భక్తితో మీరు గనుగొండు - పద్మనయను
తిరుకురుంగుడిలో నున్న - దివ్యతేజు
గనినయంత దతుక్కుండల - కాంతియందు
వక్షమున బ్రకాశించు శ్రీ - వత్సమందు
విభ్రమము గూర్చుయజ్ఞోప - వీతమందు
పుష్పసంపద గలచతు - ర్భుజములందు
మనసు నాయది సర్వదా - మగ్న మాయె
ఎచటి కేగిన నా కదే - యెదుట నిలిచె 2

పరమహితులార మీరు నా - ఫక్కి గాంచి
భ్రమపడె నటంచు నెమ్మది - బాసె ననుచు
నింద చేసెదరమ్మ యే - మందు మిమ్ము

* * *

తిరుకురుంగుడినంబి యూ - దివ్యపురుషు
గాంచినది మొద లగనులను - గట్టినట్టు
లగపడుచు నుండు వానిపం - చాయుధములు
వాని నేకీతిగా మర - వంగ నగును 3

కనులనీ రెప్పుడును నాకు - గారు ననుచు
గోపగింతురు నిందింత్రు - కుమతి యంద్రు
తిరుకురుంగుడినంబిదే - దీప్యమాన
మైనయాభరణములు బీ - తాంబరములు
గానబడు చుండు నాకు బ్ర - క్కనని యెపుడు
వాని ననుభవించెడుభాగ్య - పదవి యెపుడు
కలుగునో నా కటంచని - దలచు చుందు 4

ఈమె సర్వేశ్వరుని ప్రక్క - కే మనంబు
త్రిప్పి దుఃఖించు నంచు నిం - దింత్రు నన్ను

* * *

తిరుకురుంగుడినంబి సుం - దరముఖంబు
గన్నులు విశాలభ్రూలత - లగ్రిమ్ముకొనుచు
ననవరతము నాయాత్మలో - నమరియుండె
భాగ్యహీన నై యనుభవిం - పంగ నైతి 5

సిగ్గు విడిపించి నంబిపై - జిత్త ముంచి
యీమె మనకులమున కెల్ల - నె గ్గొనర్చె

ననుచు మాతల్లి నంబిపై - పరుగనీయ
కడ్డపడి నిల్చినను నిల్వ - నగును గాక ;

* * *

అతనిదర్శన మైనది - యూపి నాకు
నతనివదనారవిందనే - త్రాధరములు
నాదు హృత్స్థలి జేరె నా - నందమొప్ప 6

"స్వప్రయత్నంబు మాని యీ - శ్వరునియందె
సర్వభారంబు నిడి వాని - సత్కటాక్ష
మును నిరీక్షించు మనుజుల - మున జనించి
యీమె సర్వేశ్వరుని బొంద - నెంచి స్వప్ర
యత్న మొనరించెడి స్వరూప - హాని గదుర"

* * *

అనుచు మనమున నెంచి మా - యమ్మ నంబి
కడ్డపడి నిల్చినను నిల్వ - నగును గాని
అందములమూట యగుచు నా - డెందమందు
శంఖచక్రగదాదిదివ్య - సాధనముల
తోడ నివసించు నవ్వాని - ద్రోయగలదె 7

శిరము హస్తద్వయంబున - జేర్చికొనుచు
వగచు చుండును గాదె యీ - వనిత యంద్రు
తిరుకురుంగుడినంబిని - దేరిచూచి

నంత నాతనిదివ్యనే - త్రాబ్జములును
పిడికిటం బట్టదగనౌనె - న్నడుము నిడుద
లైన కేశంబులును నాల్గు - హస్తములును
జెలువు మీరంగ నాయుందు - నిలుచు చుండు ;
పాపి నని యెంచ డాయె నా - స్వామి నన్ను 8

ఎవనికంటికి గనిపింప - కెల్లయప్పు
డంతిపుర్తమున వసియించు - నతివ యిప్పుడు
సిగ్గు విడిపించి వీథిలో - జేరె ననుచు
గోపగింతురు మీరు నా - పాప మేమొ.

*   *   *

శర్కరాక్షీరమధువుల - సాటి గాగ
భోగ్యవస్తువుగా మారి - పోయి నాదు
నస్ఫునను నిల్చె నతులితా - నంద మొప్ప
మణికిరీటంబుతోడ భూ - షణవికాస
మైననీలప్రభల వెల్గు - మేనితోడ
దిరుకురుంగుడిశ్రీదివ్య - పురుషవరుడు 9

నంబిపై నాస గలది యీ - నాతి యనుచు
నింటిలోపల నన్ను మూ - యించినంత
నెంతమాత్రంబు నా కేకో - రంత లేదు

*   *   *

నిత్యసూరులు గుంపులై - నిల్చి పొగడ

నతిమనోహరకాంతుల - నలరుచుండు
నేనితో స్వామి నాకు దో - గానబడడె

* * *

భక్తిపాసగనివిప్రాత్కగ - న్పట్టు బెట్టు 10
తిరుకురుంగుడినంబిపై - బరవశత్వ
మంది యుత్కృష్టవిధిని న - మ్మాళ్వారు
వ్రాసి యుంచినయీపది - పాశురముల
భక్తితో నెట్టిజనములు - పఠనచేతు
రట్టివారికి సర్వేశ్వ - రానుభవము 11

పంచమశతకము

షష్ఠదశకము

(సర్వేశ్వరావేశము)

చెలువలార! నే నేమని - చెప్పవలయు
జలధివలయితసర్వభూ - చక్రసృష్టి
సలిపినది తానె యని యొప్పు - పలుకుచుండు;
నఖిలమున కంతరాత్మ నై - నట్టివాడ
రక్షకుండును మరి దాని - భక్షకుండు
ధరణిని గొల్చువాడు ను - ద్ధారకుండు

నన్నియును దానె యని యీమె - యనుట జూడ
పరమపురుషు డావేశ మై - పట్టనోపు 1

ఉపనిషత్తుల గాపురం - బున్నవాడు
వేదవేదాంగవేద్యుండు - వేదవిదుడు
పరమవిద్యలకెల్ల ని - ర్వాహకుండు
గ్రంథకర్తయు ఫలము ఫ - లప్రదాత
సర్వమును దానె యని పల్కె - సన్నుతాంగి
విషయమై చేయవలసిన - వెరవు గలదె
పుండరీకాక్షు డే పట్టి - యుండబోలు 2

అక్షిగోచరం బగుభూమి - యాకసంబు
ప్రజ్వలించెడుదావాగ్ని - వాయువులును
జలధియును దాని యని పల్కె - జలజనయన
నబ్జనేత్రుండు చేరె యి - ట్లనియె నొక్కొ
కానిచో నిట్టిమాటలు - గలుగగలవె 3

చేయబడు చున్న జేసిన - జేయబోవు
కర్మజాలంబులకు దానె - కర్త యనును
గర్మఫలభోక్త దా నను; - గర్మములును
కర్మగుల ప్రేరకుండును - గారణమును
నన్నియును దానె యనెడు నీ - యబ్జగంధి

* * *

ఎఱ్ఱదామరసొబగుల - నేలునేత్ర
ముల జెలంగెడిస్వామి యీ - ముద్దుగుమ్మ
యందు జేరి పల్కించినా - డంచు దోచె 4

అడ్డు లేకుండ నుండునా - యాజ్ఞ వలన
నవని రక్షింపబడు చున్న - దని వచించు
ననుచరుల బ్రోవ గోవర్ధ - నాచలమును
వేడుకకుబోలె బైకెత్తి - నాఁడ నను
అసురసంఘంబు నే జంపి - తనుచు బల్కు
యుక్తులం జూపి భారత - యుద్ధమందు
బాండవులనెల్ల నేన గా - పాడి తనను
దలచినంతనె క్షీరాబ్ధి - జలికి తనను
ఆశ్రితావనపరతంత్రు - డైనస్వామి
వచ్చి యీవిధంబున దానె - పల్కెనేమొ
లౌకికావస్థలో నున్న - రమణులార!
లక్ష్మివంటి నాబిడ్డవ - ర్తనములెల్ల
జెప్ప దర మానె సిగ్గుల - చేటు గాక 5

పలువితము లగుచెట్ల గో - వర్ధనమును
జేత ధరియించినా నని - చెప్పుచుండు;
సప్తవృషభంబులం బట్టి - చంపి తనను
దూడలెల్లను మేపిన - వాడ నను

గోసమూహంబులకు రక్ష - గూర్చి తనను
యాదవప్రధానుండ నే - నని వచించు ;
నిత్యసూరులనాథుండె - నిశ్చయముగ
వచ్చి యీధరణిని భూని - పల్కబోలు.

* * *

ఎట్లు వర్ణింపగలదాన - నివ్విధంబు 6

లోకరీతిని బంధువు - ల్నాకు లేరు
శాస్త్రమునుబట్టి బంధువు - ల్సర్వజనులు ;
బంధుజనులెల్ల నే జేయు - బంధుజనుల
వేరుయోజనతో నన్ను - గోరువారి
కెల్లయప్పుడు సంసార - మే గలుగును ;
అన్యచింతలు లేక న - న్నాశ్రయించు
వారి కత్యంతముగ నేను - బాంధవుండ
ననుచు వచియించునీకన్య - యందు బరమ
పురుషుడే చేరి పల్కింప - బోలునమ్మ ;
వేరువిధ మైన నెట్టు లీ - తీరు గల్గు 7

బ్రహ్మరుద్రేంద్రులాది-దే - వతలు నేన
దక్షుడను నేనె మనువు లం - దరును నేన
యనుచు జాటించు నాపిల్ల - నాదిపురుషు
డై ననారాయణుం డంత - రాత్మయందు

జేరి పల్కింప కున్న నీ - తీరు గలదె
చెప్పు మని వేడ నే నేమి - చెప్పగలను 8

కలుగ దెట్టిపాపం బైన - గాని నాకు
బాప మన వేరు లేదు నా - కోపమె సుమి;
భక్తజనములపాపంబు - బాపుచుందు
మరి యభక్తులపాపంబు - పెరుగనిత్తు;
రావణుని జంపు దశరథ - రాజసుతుడ
నేనె యని పల్కు నీ వెట్టి - నీరజాక్షి;
గరుడవాహనుడై వచ్చి - కంఠ మెత్తి
పల్కెనే గాని నాపాప - పల్కు గాదు;
చెప్పు మనిన వో నే నేమి - చెప్పగలను 9

నరకమునకును స్వర్గంబు - నకును మోక్ష
మునకు జ్ఞానస్వరూపజీ - వునకు బ్రకృతి
మూలరూపంబునకు నేనె - మూల మనెడి
పిల్లమాటలు మన కెట్లు - చెల్లు నొక్కొ
చిత్రకాంతులనేనితో - జెలగు చున్న
లోకసుందరమూర్తిచే - సోకు దగిలి
పల్కె నీరీతి వని దలం - పంగవలయు 10

శ్రీనిలాభూమి సతులతో - జేరి యున్న
పరమపురుషుని విషయప్ర - వృత్తితోడ

బలుకుశఠకోపుడు రచించు - పాశురముల
లోన నీపది పఠించు - మానవులకు
వైష్ణవారాధనాసక్తి - పరగు చుండు ;
గరము సత్కీర్తితో వారు - మెరయ గలరు 11

పంచమశతకము

సప్తమదశకము

(వానమామల శేషశాయికి ప్రపత్తి)

శ్రీపతీ ! వానమామల - శేషశయన !
కర్మయోగంబు నెరుగ నే - జ్ఞాన మెరుగ ;
నిన్ను క్షణ మైన నెడబాయ - నేర్పు లేమి
గరము నీపదద్వయభక్తి - గలిగి యుందు ;
అట్టిభక్తిస్వరూపం బ - టంచు దలతు
గాని సాధనం బని యెన్న - డేని దలప ;
భక్తసంరక్షణార్థ మై - పరమపదము
వీడి వానమామల జేరి - వెలయుచున్న
నీకు రక్ష్యవర్గంబున - నే నొకండ
నగుట నన్యునిగా దల్ప - నగునె నన్ను 1

పరమపదమందు నే నొక్క - బంటు గాను ;
నైహికం బగుసంసార - మందు బడిన

వాడ, నీదర్శనమునకై - పడగరాని
పాటుపడి మనశ్శాంతిని - బడయనైతి;
లంక గాల్చిన దశరథ - రాజతనయ!
చంద్రమండలావృత మైన - సాంద్రరత్న
మహిమ బొల్చెడి వానమా - మలనివాస!
శంఖచక్రగదాయుధా! - శరణు శరణు!
దిక్కు లేక యున్నవాని - దీను నెడల
కృప యొనర్పుము, నీకు స - త్కీర్తి గలుగు 2

గరుడవాహన! నీవు చ - క్రాయుధుడవు
పరమపదమును బాలించు - ప్రభువరుడవు
నాకు స్వామివి శేషువ - ర్ణాన్వితుడవు
సత్యదారస్వభావుండ - వగుటవలన
బరమహార్థ్యంబునం బడి - ప్రాకులాడు
నన్ను వస్తువు జేసి జ్ఞా - నం బొసంగి
దాసునిగ జేసికొంటివి - దయ దలంచి

* * *

ప్రాప్యము నెరింగి మరియు ప్రా - పకము నెరిగి
యమలినము లగువేదంబు - లభ్యసింతు;
పరమవైష్ణవు లై నస - ద్బ్రాహ్మణులకు
దర్శనం బిచ్చుచిమమీద - ధరణి వాన
మామలనివాస మొనరించు - స్వామి వగుచు

నను గృతార్థునిగా జేసి - నావు నీవు ;
ఎట్టి ప్రత్యుపకారంబు - నే నొనర్తు 3

సాయుధులు గాగ వచ్చిన - శాత్రవు లగు
ధార్తరాష్ట్రులనెల్ల యు - ద్ధంబునందు
పాండవులపక్ష మూని యు - పాయములను
బరపి సంహార మొనరించు - స్వామివి గద

*   *   *

జ్ఞాను లగువైష్ణవాగ్రణు - లక్కలసి మెలసి
ప్రేమతో నొప్ప దగువాన - మామలందు
వెలయునిను బొంద నా కేమి - వెరవు గలదు 4

పరుల బుద్ధులు భ్రమియింప - బౌద్ధజైన
మతము లవ్వారిమనముల - కతుకునట్లు
వారిలో నొక్కరుగ జేరి - భంగపరచి,
నీకు శరణాగతి నొనర్చు - నియమపరుల
కలవి యగునట్లు వానమా - మల జెలంగు
లోకసుందర ! నాకు స్వ - రూపహాని
గలుగదే నేను ఫల మొందు - ఫలయు ననిన 5

ఘోణి వై పంటపడతియా - క్రోశ మడచి,
నిరతిశయభోగ్యములకెల్ల - నిలయ మైన
వానమామలలో జేరి - భక్తజనుల

కొంగుబంగార మై యున్న - కూర్మిరేడ!
నిత్యసూరులగోష్ఠిలో - నేనుగూడ
నొక్కదాసునిగా జేరి - యుండునట్లు
దయ దలంచినదేవకీ - తనయ! నాకు
దర్శనం బియ్యరాదె నా - తనివి దీర 6

సర్వచేతనులకు బంధు - జనుడ వగుచు,
నిత్యసూరులకెల్ల బె - న్నిధి వటంచు
వారు సర్వదా నిను స్తోత్ర - పఠన చేయ,
జగములకు దల్లియును దండ్రి - వగుచు వాని
సృష్టియగునట్లొనర్చి ర - క్షించి మ్రింగు
సర్వశక్తుండ వయ్యు వై - ష్ణవజనం బ
నన్యచింతతో సేవించు - నట్లు, వాన
మామలం జేరి వెలసిన - స్వామి! న న్ను
పేక్షచేయక కొనుము సం - ప్రీతి బూని 7

ఇల నభక్తజనంబుల - కెల్ల దుర్ల
భుండ వై వానమామల - నుండుదేవ!
నీకు బ్రతికూలు రగువారు - నిన్ను గనక
పాపసంసారబద్ధకూ - పంబు గాంతు
రింద్రియంబులమాయల్లో - నిరుకుకొనుచు ;
నన్నుగూడ నీసంసార - నరకమందు

ద్రోయ నెంచితి వనుభీతి - దోచుచుండె ;
నాకు గలదోషముల నాశ - నం బొనర్ప
వేల ? యొకరాక్షసుని జంపి - వేసినట్లు 8

బకుని బట్టి వధించిన - ప్రభువరేణ్య !
మద్దిచెట్టులరూపంబు - మాపుదేవ !
వృషభసప్తకమును సంహ - రించుస్వామి !
నీలమాణిక్యకాంతుల - నేలునాథ !
నిర్మలము లగుమనముల - నీరజాక్షు
సర్వదా చింతన మొనర్చి - సాంగవేద
ములను బఠియించు శ్రీవైష్ణ - వులు చెలంగు
వానమామలలోన ని - వాస మందు
పరమపూరుష ! నను వృద్ధి - పరపుమయ్య 9

నిరతిశయభోగవంత మై - నిలిచియున్న
వానమామలలోన ని - వాస మందు
దైవనాయక ! వేరుసా - ధనము గనని
పాపి నగునాకు నీపాద - పద్మములనె
సాధనంబుల జేసితి - సమ్మతించి ;
నాకు బ్రత్యుపకారం బొ - నర్చ నేర్చు
లేనివిషయంబు నీవ యె - రింగినదియ ;
ఆత్మ నర్పింత మన్నచో - నదియు నీది
యగుట నది యిచ్చుటకుగూడ - దగను గాదె 10

పుష్పవనములతో నిండు - పురమునందు
వెలసి యన్నట్టిశఠకోప - విదుడు వ్రాయు
దశక మియ్యది యెవరు శ్ర - ద్ధను బఠింతు
రట్టివారిని నిత్యసూ - ర్యగ్రవరులు
మెచ్చు చుందురు మరియు బ్రే - మించుచుంద్రు 11

పంచమశతకము

అష్టమదశకము

(తిరుక్కుడందపురం)

వెగటు వేయనియమృతంబు - విధము గాగ
భోగ్యభూతుండ వై యున్న - పుష్పగాత్ర!
ప్రేమరూపంబు గల నాశ - రీర మిపుడు
కరగి నీర మై ప్రవహించు - కరణి జేయు
సర్వలోకైకనాథ! స - స్యములనిలయ
మైన తిరుకుడంద పురంబు - నందు వెలసి
సేవ గూర్చితి వీవు నా - చిత్త మలర 1

అంచితంబుగ నన్ను బా - లించు దేవ!
స్వామి వై యెప్పుడును నావి - షయమునందు
శుద్ధ మగుస్వభావంబుతో - జూతు గాదె

యెట్టియవతారములనేని - స్వేచ్ఛతోడ
బొంది తత్కార్యసిద్ధిని - జెందుభూప!
కాంతివంత మౌ వృషభంబు - కరణి సర్వ
సంపదల గల్గి చెలు వొందు - సన్నుతాంగ!
జలసమృద్ధంబు సద్భాగ్య - సంవృతంబు
నైన తిరుకుడందపురంబు - నందు శయన
మంది నిద్రను నటియించు - నట్టి స్వామి!
మాట లాడిన నీ కేమి - లోటు గలుగు 2

మాటలను మాని యీరీతి - మౌన మూని
నీవు శయనింప నే నెట్లు - నిలువ నేర్తు
నేమి చేయుదు రక్షకు - లెవరు నాకు;
ఏమి చేయుచు నున్నాడ - వీవు దేవ!
నిన్ను దప్ప నే నెవ్వరి - నెన్నఁ డేని
యేపనికిఁ గాని యాచించి - యెరుగనయ్య

* * *

తిరుకుడందను వసియించు - దేవదేవ!
దాసు నుజ్జీవన మొనర్చు - ధన్యదిన మ
దెప్పుడో, దానివరకు నే - నీవిధమున
నీపదారవిందంబుల - నిత్యభజన
చేయు చుండునట్లుగ గటా - క్షించుమయ్య 3

ఎంతజ్ఞానంబు గలవారి - కేని యవధి
యూహ సేయంగ దగనిని - జోన్నతగుణ
సముదయంబుల వర్ధిల్లు - సారసాక్ష!
నాశనము లేనిసుగుణగ - ణములవాడ!
జగములెల్లను నీకు శే - షములు గాగ
నద్వితీయప్రభుడ వైన - యాదిదేవ!
సర్వలోకైకనాథ! ని - న్నతతనిరతి
సంస్మరించి భోగించు వై - ష్ణవులు గాపు
రం బొనర్చుకుడిందపు - రంబునందు
శయన మొనరించి సేవ నొ - సంగు స్వామి!

*　　　*　　　*

నిన్ను సేవింప నత్యాశ - నెమ్మనమున
బాధ చేయుటచే, నీవు - పరమపదము
నిర్గమించి యీదెస కేగు - మార్గ మైన
యాకసమునకు నమస్కా - రమాచరింతు 4

తిరుకుడందను శయనించు - దేవదేవ!
నీపదద్వయియందె నా - నెమ్మనంబు
ప్రేమతో నిల్పుకొని విల - పించు చుంటి
బిగ్గరగ గాన మొనరించి - పిల్చుచుంటి
ప్రియుడ వని యెరింగి నమస్క - రించు చుంటి

బంధనావృతపాపకూ - పమున జిక్కి
దిక్కు దెలియక నల్దెస - ల్నిక్కి చూచి
నిన్ను గానమి దల వంచి - నిలిచి యుంటి

* * *

వనసమృద్ధంబు సస్యసం - పత్ప్రదంబు
నగుచు జెలగుకుడందశ - యానమూర్తి !
సుందరాకార ! పరమనీ - చుండ నైన
నన్ను శ్రీపాదముల జేర్చు - తె న్నొకండు
ఊహచేయుము ! నా శ్రీమ - నోహరాంగ ! 5

నిత్యసూరులు నీ చుట్టు - నిలిచి కొలువ
దిరుకుడందపురంబునం - బరగుస్వామి !
బద్ధసంసారు లై యున్న - ప్రజలకోఱె
గాక, నీకు శేషంబును - గా నెఱింగి
నీపదారవిందంబుల - దాపు గనుక
ఘోరనరకంబువంటి సం - సారమందు
నింద్రియంబులవలలోన - నిరుకుకొనుచు
నెంతకాలంబు నే నింక - నిట వసింతు ?

* * *

శీఘ్రముననె నా పాపము - ల్చెదరగొట్టి
శ్రీ పదంబులకడ నన్ను - జేర్చుకొనుము 6

పురుషసత్తమ ! స్వర్ణభా - సురశరీర !
పుండరీకాక్ష ! శ్రీసతీ - మోహనాంగ !
శ్యామసుందర ! శ్రీముఖ - చంచరీక !
పాపి నగునాకు గైంకర్య - పరత నొసగి
సేవ లంగీకరించిన - చిద్విలాస !
తిరుకుడందను శయనించు - పరమపురుష !

*　　　*　　　*

ఇంకమీఁదట నొకక్షణం - బేని నిన్ను
బాసి యుండఁగ జాల నీ - పదములకడ
జేర్చుకొనుమయ్య నను గటా - క్షింపుమయ్య 7
తిరుకుడందను శయనించు - పరమపురుష !
యాశ్రితవిరోధినిర్మూల - నార్థ మీవు
సర్వతోముఖ మగుసుద - ర్శనము హస్త
మందు సర్వదా ధరియించు - చుందుగాదె
నిన్ను దప్ప వేరొక్కరి - నెన్నఁడేని
యాశ్రయించి యెఱుంగని - యట్టి నన్ను
గాచినను గావ కున్నను - గడకు నీకు
జిత్త మెటుఁ వచ్చునో యట్లు - చేసికొనుము

*　　　*　　　*

ఇంద్రియంబులు శిథిలమై - యీ శరీర
మవనిపాత మందెడుసమ - యమునఁగూడ

నిర్మలాంతఃకరణుడ నై - నీపదద్వ
యంబుమాత్రము ధ్యానించు - న ట్లొనర్పు 8

జగతి సంసారముననె యా - స క్తి బూను
నాకు నై రాగ్యపథము గా - నంగ జేసి
నీకు దాసు నొనర్చిన - నిర్మలాత్మ!
రత్న రాసులకాంతులు - రాజిలంగ
దిరుకుడందను జేరి ని - ద్రించు నీదు
సుందరాకార మొకసారి - చూచున ట్ల
నుగ్రహము చేయరాదె మ - నోహరాంగ! 9

ప్రాకృతము గానిదివ్యవి - గ్రహముతోడ
నెదుట గన్పట్టి దర్శనం - బిమ్ముట మాని
మనములోనన యాశ్చర్య - మగ్న జేసి
దర్శనానంద మొసగి, సం - తాపమెల్ల
దొలగ రక్షించితివి గాని - పలు కొకండు
పలుకకయె గుడందపురాన - వెలసియున్న
యిందిరానాథ! ని న్నాశ్ర - యించిగూడ
నామనోరథసిద్ధి గా - నంగ నైతి;
దాసునెడ నిట్టివిధము యు - క్తంబె నీకు 10

పూతనాంతకు డగుకృష్ణు - పుణ్యపాద
ముల నుపాయంబుగా నమ్మ - ముక్తపురుషు

దైనశఠకోపమౌని ద్రా - యంగబూను
పాశురసహస్రమం దిది - పదియొకండు ;
భక్తి నెవ్వరు దీనిని - బఠనచేయ
గల్గుదురో వారు పరమభా - గవతపురుష
భోగ్యభూతులై యుందురు - పుడమియందు 11

పంచమశతకము

నవమదశకము

(తిరువల్లవాళ్)

హరిణనేత్రలార ! - యతిపాపి నగునన్ను
బాధపెట్టె వల్ల - వాళిగాలి,
పరమపురుషవిరహ - బాధాగ్ని తత్పప్ప
పరిమళానిలమున - బ్రజ్వరిలుట ;
వల్లవాళి కరిగి - వారిజాక్షునిపాద
సేవ చేయు టెపుడో - చెప్పరమ్మ 1

నకియలార ! దుఃఖ - శమనం బొనర్పక
పయనకర్జ మడ్డు - పరుప దగునె
యచటి కేగి వాని - యడుగుల బడియున్న
పొన్న జాజి మల్లి - పొగడపూల

రజము దెచ్చి నాశి - రంబున జల్లుడీ
బాధ తొలగు వాని - పరిమళమున 2

తురుముకొని యున్న పుష్పము - ల్పరిమళించు
కొప్పులం జెలు వొందెడు - కొమ్మలార!
అల్ల తిరువల్లవాళియ - ధ్యయననినద
మచటిహోమధూమంబు న - న్ననవరతము
విరహవేదనలో ద్రోసి - వేచగాన
ద్వరితముగ బోయి తత్పాద - పంకజముల
దర్శనము చేసికొనుటకై - తరలిరండు 3

పడతులార! కొబ్బరిచెట్లు - పనసచెట్లు
నరటిచెట్లును బోకలు - నంద మొప్ప
నీడ లొసగెడుచల్లని - మేడ లున్న
వల్లవాళి నెప్పుడు శేషు - పాన్పుమీద
బండుకొని యుండునా ప్రాణ - వల్లభునకు
నర్పణం బాయెగాదె నా - యాత్మ మును పె;
యింక మీ రెంత చెప్పిన - నేమి ఫలము
పనికిమాలిన వ్యర్థసం - భాషణముల 4

చెలువలార! శ్రీవైష్ణవు - ల్చేయు చుండు
భగవదారాధనముల సం - బంధ మైన
హోమధూమంబుచే నిండి - యున్న యట్టి

వల్లవాళిలో శయనించు - పంకజాక్షు
నంచితాకార మచట ద - ర్శించు టెపుడొ 5

అతులబింబాధరాంగన - లార! మధుక
రములఝుంకారగానంబు - రమణ నూర్చ
దక్షిణపుగంధవహుఁడు సం - తసము గొలుప
జెలువు మీరంగ దట్టంపు - జెట్లతోడ
జెలగు తిరువల్లవాళిలో - జేరి పొట్టి
బ్రహ్మచారివేషంబునం - బరగువాని
పాదపద్మసన్నిధియందు - బరమపాపి
నైన నే నెవ్విధిని నాశ్ర - యం బొనర్తు 6

స్నేహముద్ర వహించిన - చెలియలార!
జలధివంటి విశాలకా - సారమందు
సరసిజము లెట్టిగల్వలు - పెరిగి యున్న
యట్లు, సుందరనేత్రము - ఖారవింద
బృంద మగువల్లవాళిని - శ్రీమనోహ
రాంగుశ్రీపాదములను ద - ర్శన మొనర్చి
యాశ్రయించుభాగ్యంబు నా - కబ్బు టెపుడొ 7

చెరకుతోటలతోడను - జెన్నధాన్య
సస్యములతోడ నఖిలభూ - జములతోడ
జెలగు తిరువల్లవాళి వేం - చేసి యున్న

శ్రీసతీచిత్తచోరుని - సేవ చేసి
ప్రతిదినంబును వావియా - శ్రేయము బొంది
కాల మెప్పుడు గడపంగ - గలనొ నేను 8

మధువు మిక్కుటముగ ద్రాగి - మధుకరములు
చేయు ఝుంకారగానంబు - చెలువు గూర్చు
వనములకు బుట్టినిల్లగు - వల్లవాళి
యందు శయనించి యున్నదే - వాదిదేవు
పాదముల నాశ్రయించెడి - భాగ్య మెపుడొ 9

నిత్యసూరులు ప్రక్కన - నిలిచి కొలువ
భూసురశ్రేష్ఠబృందంబు - మ్రొక్క లిడగ
వైష్ణవాగ్రేసరులు స్తోత్ర - పఠన చేయ
నల్లతిరువల్లవాళిశ - యాను డైన
రమ్యగుణభాసమాను నా - రాయణాఖ్య
లెల్ల నేనాడు నే జపి - యింపగలనొ 10

శ్రీధవునిపాదచింతనా - మృతము దక్క
వేరుపాయంబు దలపని - వేదవిదుడు
మాన్యచరితుండు నైనన - మ్మాళ్వారు
వ్రాయుతిరువాయిమొళి వేయి - పాశురముల
యందు దశక మొక్కటి యిది - యతులభక్తి
జదువువారు కృతార్థులై - సంతసింత్రు 11

పంచమశతకము

దశమ దశకము

(భగవద్గుణానుభవము)

సజ్జనులరక్ష దుర్మార్గ - జనులశిక్ష
చేసి భువనపాలనమును - జేయుకొరకు
దివ్యమంగళవిగ్రహు - తేజ మొప్ప,
బుణ్యపాపకర్మంబుల - బొందు గనక
యాత్మమాయచే నవతార - మందు విధము

* * *

శకటవధ చేసి పూతన - స్సంహరించి
నందునకు యశోదకును నా - నంద మొప్ప
ముద్దుబిడ్డ వై పీయూష - ములను మ్రింగి
క్రీడలకు ప్రోడ వై పెరి - గినవిధంబు ;
గౌరవులతోడి ఘోరసం - గ్రామమందు
బహువిధోపాయములచేత - బాండవులకు
జయము గల్పించి పార్థర - క్షణ మొనర్చి
వాని మిషచేసి గీతల - బల్కువిధము ;
శ్రీసతిని వక్షమందు ధ - రించి నిత్య
జీవులకు భోగ్యుడవుగ వ - సించువిధము ;
దలప దలప నా హృదయంబు - దల్లడిల్లె

బరమతేజస్స్వరూప ! నీ - పజ్జ జేరె
భోగ్యవస్తువుగా నిన్ను బొందు - టెపుడొ 1

నాడు నప్పిన్నకొఱకెద్దు - లేడు చంపి
కేశివధ చేసి గోపికా - క్రీడ సల్పి
యాచరించినవివిధబా - ల్యంపుజేష్టి
తముల దలపంగ హృదయంబు - దల్లడిల్లె
నట్టి నిను బొందునానంద - మందు టెపుడొ 2

పిన్ననాటనె పూతన - పీచ మడచి
వెన్న దొంగిలించితి వని - వెలదులెల్ల
దల్లికడ కేగి మొఱపెట్ట, - దాగికొనుచు
భయముపడినట్లు నటియించు - పరమపురుష !
నీయసామాన్యలీలల - నేను గాంచి
వగచు చుంటిని నీపొందు - వడయుకొఱకు 3

త్రిపురములలో వసించుభూ - దేవులెల్ల
వేదకర్మప్రవర్తనా - విధు లొనర్చి
సజ్జనుల కపకారము - ల్సలుపు చుండ,
వేదరతులను శిక్షింప - రాదు గనుక
బుద్ధరూపంబు గొని వారి - బుద్ధి మార్చి
వైదికశ్రద్ధ పోగొట్టి - వారినెల్ల
వేదబాహ్యుల జేసి చం - పితివి గాదె ;

లోకసంహారకుం డైన - రుద్రునకును
నంతరాత్మ వై రక్షించు - నట్టిదేవ!
నిన్ను బొంద నాహృదయంబు - నీరుగాదె 4

మాసమాసంబు వర్షంబు - కాసపడుచు
నమరనాథుని బూజించు - యాదవులను
బలుల నింద్రున కేల, గో - వర్ధనమున
కిం డనుచు బల్కి యచట దా - నుండి వాని
నెల్ల భక్షించుటం గాంచి - యింద్రు డాగ్ర
హంబు బూని శిలావర్ష - మాస్థలమున
బతన మగున ట్లొనర్ప, గో - వర్ధనమును
గేల బై కెత్తి గొల్లల - నాలగుంపు
తోడ శైలముక్రింద గా - పాడినట్టి
దివ్యచేష్టితములు నామ - దిని దలంప
నామనంబు గరంగెడు - నళిననాభ! 5

నీవు కూర్చుండువిధమును - నిలుచువిధము
పండుకొనెడువిధంబు ద - ల్పంగరాదు
అవి యనేకప్రకారంబు - లగుచు సతత
మద్భుతాశ్చర్యకరము లై - యలరు చుంట;
మానుషాగోచరములు నీ - మహిమ లగుట
నెట్లు ధ్యానింపవలయునో - యెరుగ నైతి;
నాకు దెలుపుము ధ్యానం బొ - నర్చువిధము 6

ఆశ్రితులకు బ్రత్యక్షమ - వగుటజేసి
సుందరాకారుడ వటంచు - జూచు చంద్రు
మరి యనాశ్రితులకు నీవు - మరుగుపడుట
కటికిచీకటి గా తోచి - గానబడవు ;
కపటము వహించి నీవు నా - కంటబడక
హృదయమున జేరి బాధింతు - వెల్లయపుడు
నీలరత్నంపుగాంతుల - నేలుస్వామి !
ప్రీతి మీరంగ నాకు గ - న్పింపవయ్య 7

అంద మగుమేనితోడ క్షీ - రాబ్ధియందు
శయన మొనరించు టెంతయూ - శ్చర్యచేష్ట ;
నాభియందు జనించిన - నలువపేరు
పెట్టి జగముల సృష్టింతు - ప్రేమభంగి ;
పరమపురుష నీయిట్టివ్యా - పారములను
గాంచి గాంచి నామనమెల్ల - గరగుచుండు 8

మూడుపాదంబులకు నేల - మొట్టమొదట
బలిని యాచించి దానంబు - పట్టి పిదప
సకలజగములు నీపాద - సరసిజముల
రెంటికే చాల వని చూపు - రీతి గాంచి
కరగె నామనఃకమలంబు - గమలనాభ !
యిట్టి నిను బొందుభాగ్యం బ - దెన్నడొక్కొ 9

క్షీరవారాబ్ధి గొంటతో - జిలికి చిలికి
సుధ వెలికిదీయ నసురులు - చూచి దాని
యందు భాగంబు గోర న - య్యసురవరుల
మోసగించుటకై నాడు - మోహినీస్వ
రూప మెత్తిన యోజగ - ద్రూపధారి!
యిట్టియద్భుతపుంజిన్నె - లెద దలంప
మనసు గరగెడి నీపొందు - ననుభవింప 10

శేషశాయి యా శ్రీపతి - శ్రీపదములె
వానిపొం దొనగూర్చును - పాయములుగ
మనమునను నమ్మి యున్న న - మ్మాళ్వారి
గ్రంథమందలి యీ దశ - కంబు నభ్య
సించువారు శ్రీవైకుంఠ - సిద్ధి గూర్చు
నపరిమిత మగునానంద - మనుభవింత్రు 11

శ్రీముఖసూక్తి

షష్ఠశతకము

ప్రథమదశకము

(తిరువణ్వండూరు)

అనుదినంబును సుందర - మైనలవణ
వారిధిని మేయుసారస - పక్షులార !

*　　*　　*

ఎఱ్ఱధాన్యంబు చేలయం - దెల్లయెడల
మెరయు తిరువణ్ణువండూరు - పురనివాసి
యగు సుదర్శనధారి బిం - బాధరుండు
సర్వలోకేశ్వరుండు నా - స్వామి ; యతని
కడకు జనుదెంచి పల్కుఁడీ - కరుణ గలుగు
నట్లు పాపిష్ఠి నైన నా - యార్తినెల్ల　　1

శ్యామవర్ణంబునం బొల్చు - ప్రేమహృదయ !
నాతినిం గూడి మేసెదు - నారపక్షి !
వణ్ణువండూరు సని వేద - పఠననాద
మందు మగ్నుడై యానంద - మనుభవించు
భువనభర్తపాదములకు - మ్రొక్కి మీరు
నాదుస్థితి సంస్మరింప నా - నర్పరమ్మ　　2

గుంపుగుంపులుగా జేరి - సొంపు గుల్క
వాయుసంచార మొనరించు - పక్షులార !
వణ్ణువణ్డూరిలో నీల - వర్ణు జూచి
నమ్రము లై మ్రొక్కి నావచ - నములు గాగ
విశద మొనరింపవలయు నా - విషయమెల్ల 3

సతులతో గూడి సంశ్లేష - సౌఖ్య మెల్ల
యప్పుడుం బొంది జీవించు - హంసలార !
వేదఘోషలనడుమ నా - విషయమెల్ల
మరచి తిరువణ్ణువణ్డూరు - పురమునందు
మగ్న లై సుఖయించున - మ్మాధవునకు
దనదెసం గలప్రేమచే - దన్వి యొకతె
కరగి కృశియించు చుంట సం - గ్రహము గాగ
జెవిని బడునట్లు మీరలు - చెప్పరమ్మ 4

ప్రణయకలహంబులకు శాంతి - వచనసరణి
నాడి సతులను బ్రతిమాలు - హంసలార !
వణ్ణువణ్డూరిలోని దే - వళమునందు
దులసిమాలను ధరియించు - తోయజాక్షు
కడ కరిగి వాడు నాయందు - గరుణ బూను
నట్లొనర్పుడు తగుమాట - లాడి వేడి 5

పొన్నలం దున్నకోకిల - పులుగులార!
బురదనేలల మత్స్యము - లొప్పరలు చుండు
వణ్ణువణ్ణూరనిత్య ని - వాసు డైన
పరమపురుషునితో, నేను - బడునవస్థ
లెల్ల వచియించి బదులు వా - డిచ్చుమాట
దెచ్చి వేగిరంబుగ నాకు - దెల్పరమ్మ 6

పరిమళము లగు పుష్పసం - పదలచేత
నతిశయించువణ్వాండూరు - నందు వెలసి
బింబమును బోలు నధరంబు - పెం పొనర్ప
హస్తమందు సుదర్శనం - బలరు చుండ
బుండరీకనేత్రంబులు - పొలుపు మీర
జిగురుటాకులపాదముల్ - చెలువుగొలుప
నామనోనాథుడున్న చి - హ్నములు గాంచి
వానితోడ నామాటను - బలుకవలయు 7

సుందరం బగు నాముద్దు - శుకమ! నీవు
భోగ్యమౌ వణ్ణువణ్ణూరు - పురము జేరి
నాల్గుభుజములనీలవ - ర్ణంబువాని
మణికిరీటంబు ధరియించు - మానధనుని
బుండరీకాక్షు డైనట్టి - పురుషుజేని
దర్శన మొనర్చి నాదుఃఖ - దశను దెల్పు 8

పుష్పసంచార మొనరించు - పులుగులార!
అల్ల తిరువణ్ణువణ్డూరి - యందు జేరి
వాస మొనరించు శ్రీకృష్ణ - వంచకునకు
నెల్లలోకంబు లేలు స - ర్వేశ్వరునకు
నాదుదండప్రణామంబు - లాదరమున
జలిపి వచియింపరే నా వి - షయములెల్ల 9

కుసుమగంధపుదుమ్మెద - గుంపులార!
మిమ్ము వేడిన మిగుల శీ - ఘ్రమ్ము గాఁగ
సిద్ధి యగు నని మీతోడ - జెప్పుచుంటి;
మీర లదిగో శంపానదీ - తీరమందు
బరగు తిరువణ్ణువణ్డూరు - పురములోని
బలపరాక్రమసంపన్ను - పజ్జ జేరి
బాధతో నున్నయీనాయ - వస్థ దెల్పి
రక్ష్యకోటిలో జేర్ప గో - రంగవలయు 10

బలిని బంధింప వామన - బాలు డైన
సర్వభువనైకపతి నివా - సముగ నున్న
వణ్ణువణ్డూరిగూర్చి స - ద్భక్తి బూని
వరమునీంద్రుండు నమ్మాళ్వు - వారు వ్రాయు
దశక మియ్యది; దీని శ్ర - ద్ధను వహించి
చదువువారలు జగతి వై - ష్ణవులకెల్ల
మిగుల నానందముం గూర్చి - మించు చుంద్రు 11

షష్ఠశతకము

ద్వితీయదశకము

(ప్రణయకోపము)

నీమనఃప్రేమ నెవరిపై - నిల్పియుంటి
వట్టిమెరుగుబోడులు చూచు - నట్లు, బంతి
లాగికొంటివి ; తరుణీల - లామ లిపుడు
కోపగింతురు నను నీవు - గూడి తంచు ;
వారి నెడబాసి నీ వుండ - వలసి వచ్చు
నీ పరాభవమును జూచి - నిల్వజాల

* * *

ఏక పత్నీవ్రతుండ నం - చెన్ని యెన్నొ
శపథము లొనర్చి యీరీతి - జపల మూను
వంచకుండ వటంచిది - వర కెరుంగ ;
జాలు నికమీద నీతోడ - సరసమేల
బంతి నా కిచ్చి పొమ్ము నీ - యింతి కడకు 1

అంకురితమందహాస బిం - బాధరంబు
పద్మనేత్రద్వయంబు గ - న్పట్టినంత
భాగ్యహీన నా నాయెడ - ల్భగ్గు మనియె,
నాతపస్సుఫలంబు నా - నాశనంబె

యైనయట్లులు దోచె నా - మానసమున ;
నెమిలిఫించంబులం బోలు - నీలవేణు
లున్న యువతులే నీదయ - గన్నవారు ;
వార లుండెడునెడకు గో - వర్గములను
దరిమి వారలచెవి సోక - మురళిగాన
మును ఘటింపుము వారిచెం - తనె చరించి 2

సకలకల్యాణగుణపూర్ణ ! - సాగరమును
జిలుక గల్గుమహాబలు - జేరుభాగ్య
మున్నయువతులకడ కేగ - బొమ్మ నీవు
కపట మెరుగనియావెఱ్ఱి - కామినులకు
జెప్పునదియెల్ల నమ్మింప - జేయ వచ్చు
ఇచట నీమాట నమ్మువా - రెవరు లేరు
పగడముం బోలునధరబిం - బంబు నేత్ర
సరసిజంబులు పూర్వంపు - జాడ దప్పె 3

సప్తలోకము లప్పట్టి భో - జన మొనర్చి
వటదళం బొందు శయనించు - పడక గాగ
సల్పుకొన గలయద్భుతా - శ్చర్యశక్తు
జూచి సర్వజ్ఞు లగు నిత్య - సూరులేని
దిక్కు దోప కూరకయె ను - తించు చుంద్రు ;
కన్య నై యున్ననా కెరు - గంగ దరమె

అతివిశాలంబు లైన నే - త్రాంబుజముల
చెలువునకు లొంగి వారి క్రీ - డల జరించి
యాలమందలతోడ న - య్యబ్జముఖుల
యోరచూపులకై కాచి - యుండువాడ!
కపటవచనంబు లిట బలు - కంగ దగునె 4

సత్యవంతుండ ననుచు న - సత్యవచన
రచన మొనరించి బాధింప - రాకు నన్ను
బుడమియందును బైనున్న - భువనమునను
బట్టబయలు నీ కపటప్ర - వర్తనములు;
దాని కల్ల నీచక్రాయు - ధంబె సాక్షి

* * *

వినుము నే నొక్క వచనంబు - విన్నవింతు-
డేనెలం బోలుమాటల - తీపు నెరపి
నీదయ గడించుకొని యున్న - నీరజాక్షు
లెల్లరును గనునట్లు నీ - కల్లప్రేమ
నాచిలుకలందు జూపుయ - త్నంబు దగదు 5

మందహాసాదు లొనరించి - మమ్ము మోహ
పెట్టి మాబొమ్మ దీసుకె - వెళ్ళు టేల
అందువలన బ్రయోజనం - బనున దున్నె
నీయుదంత మాద్యంతంబు - నే నెరుగనె;

యిట్టి పరిహాసములనెల్ల - బట్టమహిషు
లై ననీజవరాండ్రతో - నాడుకొనుము
తగునె నీబోంట్లు మాగుంపు - దరికి జేర
సకలకల్యాణగుణరూప ! - చనుము చనుము 6

యుక్తమే నాకరంబున - నున్న చిత్ర
పటము గైకొన గడుగొప్ప - వాడ వయ్యు
నిట్టికార్యంబు లొనరించు - టెట్టినీతి ;
మమ్ముగూరిచి బహువిధహా - స్యమ్ము లీవు
పల్కి మాసోదరుల కంట - బడితివేని
వెనుక ముం దెట్టు లన్నయో - జనమె లేక
కట్టి పుచ్చక కొట్టరే - కమలనాభ 7

సకలచేతనాచేతన - సంతతులను
సృష్టి యొనరించి రక్షణ - చేయునట్టి
నిర్మలజ్ఞానగుణరూప ! - ధర్మ మగునె
స్త్రోవలో నడ్డగించెదు - తులిపితనము ;
నీమనోహారిణులు చూడ - నేమి యగునొ
యనుచు యోజింప వైతి వీ - వవని నిండ
నీకు నాకున్ను నపకీర్తి - నింపరాకొ 8

ఇసుకదిన్నెల మే మాడు - టీవు గాంచి
మేము నిను జూచునట్టు లా - మీద నీవు

మము గటాక్షించి సంతృప్త - మానసులుగ
జేయ సమకట్టి మాయాట - చెరుపుచుంటి;
విట్టినిర్దయ మంచిదా - యెవరికేని 9

శౌర్యకారుణ్యవాత్సల్య - సద్గుణముల
మమ్ములను మోసపుచ్చి నీ - సొమ్ము గాగ
జేసికొని దానిమీద వి - శ్లేషదుఃఖ
మనుభవింపగ జేసెదే - యంబుజాక్ష!
జగతి విశ్లేషబాధ క - ష్టంబు నీకు
దెలియ కుండుటచే మమ్ము - దెలియకుంటి 10

ఆశ్రితావనపరతంత్రు - డైనకృష్ణు
విషయమై శఠకోపుండు - విస్తరించు
దశక మియ్యది దీని శ్ర - ద్ధను బఠింప
వాని సకలకల్యాణగు - ణానుభవము
గాంచు చంద్రుడు నిరంతర - కాంతి దీర 11

షష్ఠశతకము

తృతీయదశకము

(తిరువిణ్ణగర్)

స్వర్గ మాదిగా గలసర్వ - సౌఖ్యములును
నరక మాదిగ నున్నయ - నర్థములును

సర్వమును విభూతిగ గల్గు - సరసిజాక్షు
గాంచినాడను దిరువిణ్ణ - గరమునందు
సకల వర్ణనాతీత మా - యనుభవంబు 1

సౌఖ్యములును దుఃఖములు ద - జ్జనితము లగు
నాగ్రహానుగ్రహము లాది - యైనయట్టి
ద్వంద్వములను విభూతిగా - దాల్చి నన్ను
గాచుటకు బుట్టె దిరువిణ్ణ - గరమునందు
నఖిలలోకేశ్వరుండు ని - యామకుండు 2

జ్ఞాన మజ్ఞానమును బ్రకా - శంబు మరియు
నప్రకాశంబు భూలోక - మాది గాగ
బొల్చులోకంబులెల్ల వి - భూతు లగుచు
జెలగు దిరువిణ్ణగరమునం - జేరియున్న
మాధవుగుణానుసంధాన - మార్గమునవె
ప్రాణికోటులు దరియింప - వలయు జగతి 3

పుణ్యపాపరూప - ము లగుసంశ్లేష వి
శ్లేషములను సకల - చేతనముల
మరి యచేతనముల - స్మరణవిస్మరణంబు
లను విభూతిగా గ - లాడతండు ;

* * *

దోషగంధరహిత - భూషణుండై విణ్ణ
గరమునందు వెలయు - కమలనేత్రు

కృపను జనుల కెల్ల - కృచ్ఛ్రంబులును వాయు
సందియంబు లేదు - శాస్త్ర మిదియ 4

వాఙ్మనశ్శరీరస్వభా - వంబు లగుచు
శ్రేష్ఠములు నికృష్టంబు లై - చెలగునెల్ల
వానిని విభూతిగా గల - వాని నేడు
గాంచవచ్చును దిరువిణ్ణ - గరమునందు
సృష్టినెల్ల లీలార్థము - చేసె నతడు 5

పరమ పదమును సృష్టి సం - పదను మరి య
నుగ్రహమును నిగ్రహమును - నుతశుభాంగ
యైన క్షీరాబ్ధికన్యక - యాది యగుచు
మూడు లోకముల్ దనకు వి - భూతి గాగ
నిత్యసూరిసంసేవ్యు డై - నిలిచి విణ్ణ
గరము పాలించు శ్రీపతి - స్థిరనివాసు
డగుచు నున్నాడు నాహృద - యంబునందు 6

అఖిలజీవంబులకు నంత - రాత్మ యగుచు
రాము డగుచు గృష్ణుం డౌచు - రక్షకత్వ
దీక్ష వహియించి భక్తుల - పక్ష మంది
పెఱకు దుర్లభుడై దిరు - విణ్ణగరము
నందు వెలసినవాని ప - దాబ్జములను
మించి గలదె యుపాయంబు - కొంచెమైన 7

భక్త జనులకు దనపాద - పద్మము లిడి
శత్రులకు నాశనంబును - సలిపి, నాకు
ప్రేమరూపు డై సులభు డై - విణ్ణగరము
నందు వెలసినశ్రీమనో - హరుని సర్వ
కాలములయందు దలతు ర - క్షకుని గాగ 8

అఖిలవిధబంధు వగుచు న - త్యంత భోగ్యు
డగుచు దిరువిణ్ణగరమునం - దలరు చుండు
శ్రీమనోహరు పదపద్మ - సేవ చేయు
కొరకు నను ప్రీతితో జేర్చు - కొనె నతండె 9

అణుబృహద్ధ్రిస్వదీర్ఘ చ్ఛా - యాతపములు
నల చరాచర సకలప - దార్థసమితి
దనవిభూతిగా గల్గి సం - తతమనోహ
రాంగు డై దిరువిణ్ణగ - రాధివాసు
డై ననాస్వామి రక్షగా - కన్కు డగునె 10

విణ్ణగరపురవాసు డై - వెలసి యున్న
మాధవునిగూర్చి యిటులు న - మ్మాళువారు
వ్రాయుదశకంబు పఠియించు - భక్తవరుల
నిత్యసూరులు పూజింత్రు - నిష్ఠతోడ 11

షష్ఠశతకము

చతుర్థదశకము

(భగవద్గుణానుభవము)

గోపికాసుందరాంగనా - కోటితోడ
గ్రీడ సల్పినచిన్ని శ్రీ - కృష్ణుకథలు,
పర్వతము నెత్తి యదుకుటుం - బముల రాళ్ల
వాననుండి రక్షించిన - వాని విధము,
విషజలంబుల గాళీయు - విరిచి త్రొక్కి
నమ్రతలు నేర్పినట్టి యా - నాటిచర్య,
యిట్టి యాశ్చర్యవిషయంబు - లెన్నియేని
పరమసంతోషమున బల్కి - పల్కి వాని
ఘనగుణానుభవమున బ - గల్లు రేలు
గడపు చుండెదునా కేమి - గలదు కొరత 1

అతిమనోహరవేణుగా - నామృతమున
గోవులనె గాక గోపికా - కోటిగూడ
నోడలు మరవంగ జేయున - చ్యుతు డతండు
నేత్రములు మీనముల బోల - గాత్రపరిమ
ళంబు పుష్పంబులను మించి - రాజిలంగ
సుదతి నప్పిన్న సంశ్లేష - సుఖము గాంచు
రసికవర్యుని యదుకుల - రాజతనయు

పుణ్యచరితము ల్ద్రేహా ము - ప్పొంగునట్లు
దలచి తలచి యానందింతు - దనివి దీర
సర్వకాలంబు ; నాతోడ - సములు గలరె 2

పొగరుబోతుల జాణూర - ముష్టికులను
మల్లయుద్ధంబునం బరి - మార్చుటయును
నాలమందలతో గూడ - నడవులందు
గొల్లబాలురతో జేయు - కొంటెతనము
గువలయాపీడమును బట్టి - గూల్చుటయును
నింక నిటువంటికార్యంబు - లెన్నియేని
చేసి విహరించునాటి యా - చిన్నికృష్ణు
నెల్లయప్పుడు దలతు నా - యుల్లమందు
నట్టియుత్తమభాగ్యంబు - ననుభవించు
నాకు జగతిలో జింత య - నంగ గలదె 3

పరుగు లిడి పట్టి మిగుల గో - పంబు గదుర
ద్రాటితో రోట గట్టిన - తల్లి జూచి
భయముపడినట్లు నటియించు - బాలకుండు
పూతనను జంపి శకటుని - బుడమి కిచ్చి
శత్రుసంహార మొనరించు - సారసాక్షు
డట్టి సుగుణాగ్రగణ్యున - త్యద్భుతముల
మనమునం దెల్లయప్పుడు - మనన మొందు
భాగ్య మున్ననా కిక వేరు - భాగ్య మేల 4

బ్రహ్మ మొదలగు సర్వదే - వతల ప్రార్థ
నముల నంగీకరించి జ - న్మంబు నెత్తి
కంసుభయమున దేవకీ - కాంత గోర
నందుగృహమున కేగి య్యా - నంద మచటి
గోపగోపికాకోటికి - గూర్చి పెరిగి
పిదప గంసుని వధియించు - ప్రేమరూపి
కృష్ణుచర్యల దలచి భో - గించుచున్న
నాకు దక్కువ గలదె య్యా - నందమందు 5

సప్తవృషభంబులం బట్టి - చంపి బకుని
జమునికడ కంపి కుందవ్యు - షంబు గూల్చి
యిట్టి యాశ్చర్యముల నెన్ని - యేని చేసి
చెలగు శ్రీకృష్ణచరితంబు - చెప్పుకొనుచు
బ్రదుకుచున్న దుఃఖము లెట్లు - పాయకుండు 6

ఇష్టజనదుఃఖముల సహి - యింప లేక
హేయమానుషయోనిలో - స్వేచ్ఛ బుట్టి
శత్రుసంహార మొనరింప - జాలినట్టి
కృష్ణచరితామృతము నార - గించువారి
నెవరు పోలంగ గలుగుదు - రీజగమున 7

అమరులకు మానుషాదుల - కద్భుతముగ
బాణుగర్వం బడగ వేయి - బాహువులను

గూల్చు శ్రీకృష్ణుచరితంబు - గ్రోలునాకు
నెప్పుడేనియు నజ్ఞాన - మెట్లు గలుగు 8

వైదికబ్రాహ్మణున కున్న - వాంఛ దీర్ప
రథముపై వానితోడ లీ - లావిభూతి
గడచి చని వానితనయుల - గాంచి తెచ్చు
శంఖచక్రాయుధుని దివ్య - చరితములను
దక్క వేరొండువిషయంబు - తలపు గనని
నాకు సము లెవ్వ రీజగ - న్నాటకమున 9

అసురీసంపద జనంబు - లవని నిండి
భార మెక్కుడు గాగ గ - న్పట్టినంత
స్వయముగా వచ్చి పుడమిలో - జన్మ మెత్తి
భారతరణంబు జరిపించి - భారమును న
శింపజేసి వైకుంఠంబు - చేరినట్టి
పరమపదనాథు శ్రీపాద - పద్మములనె
యాశ్రయించిననాకు ని - యామకుండు
వాడు దక్క మరొక్కండె - వండు గలడు 10

పరమభక్తుండు నమ్మాళ్వు - వారువానిని
చిన్ని శ్రీకృష్ణువిషయమై - చెప్పినట్టి
దశక మియ్యది, దీని శ్ర - ద్ధను బఠించు
వార లగుదురు శ్రీకృష్ణ - భక్తవరులు 11

షష్ఠశతకము

పంచమదశకము

(తులైవిల్లిమంగలమ్)

రత్నమయసౌధపంక్తులు - రాజిలంగ
వెలగు తిరుతులై విల్లిమం - గలమునందు
వాస మొనరించుపరమపా - వనునిగూర్చి
పాంచజన్య సుదర్శన - పద్మనేత్ర
ములను దిలకించి వానిపై - వలపు బూని
కలువనేత్రంబులఁ బాష్ప - జలము రాల
నెపుడు విలపించునిబ్బాల - నెట్లు మరల
త్రిప్పవచ్చునో చెలులార! - తెలియరమ్మ 1

అల తులై విల్లిమంగలం - బందు జరుగు
వేడుకలు చూడ మీర లీ - పిన్నదాని
వెంత బెట్టుక పోయి వ - చ్చినది మొదలు
నితరవిషయంబులను మాని - యిందువదన
నిశ్చలం బగుమనముతో - నీరజాక్షు
గుణగణంబుల వర్ణిం చు - కొనుచు నుండు;
వెలదిచక్కెరపలుకుల - వినుట కైన
బ్రాప్తి లే దాయె నయ్యాన - ర్థంబువలన 2

వనతటాకసమృద్ధశో - భలను గూర్చు
నల్ల తులవిల్లిమంగళం - బందు వేడ్క
జూడ బోతిరి మీర లీ - సుదతితోడ ;
నప్పు డచ్చటిశ్రీపతి - యందమెల్ల
గాంచి తద్గుణమగ్న యై - కాంత మీకు
మరల స్వాధీనపడ దాయె - మగువలార !
యీయనర్థంబు మీరచి - యించినదియ 3

నాడు తులవిల్లిమంగళ - నాథు గనిన
యది మొదలు మీరు వచియించు - నట్టిమాట
లాలకింపదు ; స్వాతంత్ర్య - మధివసించి
శ్రీధవునినామములె నోట - జెప్ప దొడగె ;
ననుభవింపంగ దొడగె నా - యబ్జనాభు
గుణపరంపర ; నతనిపై - గూర్మివలన
సిగ్గులేని వ్యాపారము - ల్సేయుచుండె 4

చపలురా లైనయీచిన్ని - చానతోడ
మీరు దులవిల్లిమంగళ - సారసాక్షు
కడ కరుగ వాని సౌందర్య - కాంతి గాంచి
భూషణంబుల గాంచి యీ - పుండరీక
నేత్రములసారు గాంచి ని - ర్నిద్ర యగుచు
గంట గడవెడునీరంబు - గార్చ దొడగె ;

వానినే స్వాంతమం దుంచి - వానిదిక్కు
కతివ చేమోడ్చి యంజలి - యాచరించె 5

చెరుకుదోటల జెలువారు - చేను లుండ
బలువితము లగుధాన్యము - ల్పండియుండ
దామరల్లతోడ గొలకులు - దనరు చుండ
దామ్రపర్ణి నదీతీర - ధామ మైన
యల్ల తులవిల్లిమంగళం - బందు దక్క
మరియు నెచ్చట నిలువ దీ - మగువమనము ;
అచటి శ్రీమనోహరుని నా - మావళి దక్క
మరియొకటి పల్క నేర దీ - మగువజిహ్వ. 6

అకట తులవిల్లిమంగళం - బనెడిమాట
దక్క మరియొండు వినదుగా - తరుణి యెపుడు ;
పూర్వజన్మంబునం జేయు - పుణ్యఫలమొ
మేఘకాంతుల విలసిల్లు - మేలివాని
మాయచేష్టితమో యుట్టి - మహిమ నెరుగ 7

నిగమనాదపూరిత మైన - నింగి గల్గి
యజ్ఞకుండము ల్నిండిన - యవని గల్గి
శ్రీమహాలక్ష్మి సర్వత్ర - చెలగు చున్న
తామ్రపర్ణీ నదీతోయ - దములసోకు
పడెడుతులవిల్లిమంగళ - పట్టణమున

వెలయు శ్రీనాథునామము - ల్పలికి పలికి
దుఃఖపడు చుండు నెప్పు డీ - తోయజాక్షి 8

కనుల బాష్పజలంబుల - గార్చుకొనుచు
వృక్షజాతులకును మనః - ప్రీతి గలుగ
"రత్నకాంతుల హాసియించు - ప్రభువరేణ్య"
యనుచు నెలు గెత్తి పిలుచుచు - నరుగు చుండు;
కేశిసంహారకుండు శ్రీ - కృష్ణమూర్తి
మోసకా డున్న తులవిల్లి - పురవరమును
పేర్కొనుచు సర్వదా విల - పించు బాల 9

పడతి భగవద్గుణానుభ - వంబు గనగ
శ్రీనిళాభూమిరమణుల - లోన నీమె
యొక్క యవతార మై యిట్టు - లుండ నోపు
ననుచు మనమునకుం దోచు - నక్కజముగ;
దిరుతుల్లై విల్లిమంగళ - దివ్యదేశ
నామమే యీమె కాహార - మనవరతము 10

శ్రీపతియె సర్వబంధు వ - న్చింతతోడ
మనమునను గాయమునను వా - క్కునను వాని
నాశ్రయించినమాని న - మ్మాళ్వారు
వ్రాయుదశకంబు ; దీనిని - భక్తి జదువు
వారు శ్రీవిష్ణుకైంకర్య - పరు లగుదురు 11

ష ష్ఠ శ త క ము

ష ష్ఠ ద శ క ము

(వి ర హ ము)

అవని గొల్చినప్రాయంపు - టందకాడు
నతిమనోహరలలితబిం - బాధరుండు
రమ్యతరపుండరీకనే - త్రములవాడు
నట్టి శ్రీపతి పై నాస - పట్టియున్న
చిన్ని బాలకు మేను గృ - శించిపోయి
హస్తకంకణములు జారె - నమ్మలార 1

శార్ఙ్గ కౌమోదకీ ప్రాంచ - జన్య చక్ర
నందకాయుధముల దర్శ - నం బొనర్చి
మధువు స్రవియించుతులసిదా - మంబునందు
మెరయుమణికిరీటంబు నే - మరక గాంచి
అధరమందును నేత్రంబు - లందు వెలగు
సౌకుమార్యము జూచి యీ - సరసిజాక్షి
యాశపడ మేను వెలవెల - నాయె నమ్మ 2

జగతినెల్లను సర్వభూ - షణ మొనర్చి
మట్టియూకుపై బవళించు - మహితచర్య
శ్యామసుందరు శ్రీమన - స్సారసాక్షు

దివ్యసంపద గోరి యీ - దీర్ఘకేశి
దనమదింపును బోగొట్టు - కొనియె నమ్మ 3

కమలభవుని సృష్టించిన - కమలభవుడు
మూడులోకంబులం గొల్చు - మోహనుండు
పంచపాండవదూత యా - ప్రభువరుండు
సుందరాంగుండు వాని నా - సుత వరించి
తనస్వభావంబు పోగొట్టు - కొనియె గాదె 4

సాగరంబున మున్గు భూ - చక్ర మెత్తు
ఘోణియవతార మెత్తిన - కూర్మి రేని
వేదముల నెత్తుకొని వచ్చి - వేధ కిడిన
మత్స్యరూపుని జగముల - మనుచువాని
జలముపై బవ్వళించిన - సరసిజాక్షు
శ్రీమనోహరు పదపద్మ - సేవ చేయ
నాశపడి యది తనకు ల - భ్యంబు గామి
యేమియుం దోప కిటు భ్రమి - యించిపోయె 5

పసిడికొండను బోలును - జ్వలకిరీట
రత్నరాసుల దివ్యద - ర్శనము గోరి,
తామరసపుష్పయుక్త హ - స్తముల గోరి,
కల్పవృక్షంబులం బోలు - ఘనభుజముల
గోరి, సేవింప నాశించి - కుంది కుంది
చిన్నిబంగారుబొమమేను - శిథిల మాయె 6

దివ్యభూషణాలంకృతుం - డవ్యయుండు
క్షీరసాగరశయనుండు - శేషశాయి
యతని దివ్యావయవముల - యందమెల్ల
స్మరణ మొనరించి యొనరించి - సన్నుతించి
సహజలావణ్యమును బాసె - సన్నుతాంగి 7

బండిగురివెందవృక్షముం - బడ నడంచి
పూతనను జంపి శకటుని - పొగరు మాన్పి
మరి యనేకుల నసురుల - మట్టుపెట్టు
కృష్ణకీర్తనమందలి - తృష్ణచేత
మేను కృశియించి యున్నయీ - మీననేత్రి
స్త్రీత్వసౌందర్యముల బాడు - చేసికొనియె 8

వామనబ్రహ్మచారిరూ - పము స్మరించి
రామచంద్రుని రూపశౌ - ర్యముల దలచి
వానిపై నాశపడినయీ - వనిత యిపుడు
రూపలావణ్యముల నెల్ల - మాపుకొనియె 9

మల్లులం బీచ మడచిన - మాధవుండు
తులసిమాలల ధరియించు - తోయజాక్షు
డఖిలభూతజాలంబుల - కంతరాత్మ
యనుచు నాతనియెడల మో - హంబువలన
మనుజమర్యాద లన్నింటి - మరచె సుదతి 10

వేంకటాచలు పాదార - విందభక్తి
నెరపు కురుకూరు శఠకోప - వరమునీంద్ర
రచిత మైనయీదశకంబు - శ్రద్ధ జదువు
వారి కందరకును నిత్య - సూరు లున్న
పరమపదవాససౌఖ్యాను - భవము గలుగు 11.

షష్ఠశతకము

సప్తమదశకము

(తిరుక్కోవలూర)

తినెడునన్నంబు దాహంబు - దీర్చు జలము
నమలుతాంబూలమును నన్ని - నళిననేత్రు
డైన శ్రీకృష్ణు డగుగాదె - యని వచించి
కనుల బాష్పజలంబులు - గారుచుండ
నతని కల్యాణగుణపవి - త్రతను గాంచు
దివ్యదేశంబు కేగ మ - దిం దలంచి
యతివ తిరుక్కోవళూరి కే - యరిగియుండు 1

లోకులెల్లను బరమపూ - రుషునినామ
జప మొనర్చెడురీతి బ్ర - చారపరచి
సిరుల భోగంబులను విల - సిల్లుచుండు

శ్రీతిరుక్కోవిలూరిలో - జేరుకొనిన
నాకొమార్తెను మరల గా - నంగ నగునె
చూచి వచియింపరే మీరు - శుకములార 2

శుకపికంబుల బుటికల - సకలవస్తు
సంపదల నామములను శ్రీ - సారసాక్షు
నామములు గాగ మార్చి గా - నం బొనర్చు
నాకుమారికె పుష్పవ - న ప్రవృద్ధ
మైన తిరుక్కోవిలూరికె - నరిగి యచట
గంట గడవెడునీరుగా - గాల మెట్లు
గడపుచున్నదో యెంతటి - కష్టమొక్కొ 3

సంపదల కాకరం బైన - సరసిజాక్షు
డున్న తిరుక్కోవిలూరికే - యువిద చనియె;
చుట్టుప్రక్కల యూరుల - సుదతు లిలను
వెలయు గయ్యాళిగంప లీ - శెలది జూచి
గుణవతి యటంద్రో - యటుగాక గుణవిహీన
యందురో నేను దెలియంగ - నైతిగాదె 4

శ్రీమహాలక్ష్మి బోలు నా - చిన్న పుత్రి
స్వామికల్యాణగుణముల - పట్ల మునిగి
శిథిలమానస యై నేని - చేష్టలెల్ల
మాని విహరింప దాయె యెం - దేని గాని

ఇపుడు శ్రీతిరుక్కోవిళూరి - కేగి యచటి
పుష్పవనతటాకంబుల - పొంత జేరి
స్వామిదేవాలయమువైభ - వంబు గాంచి
యెట్లు సంతోషపడుచున్న - దెరుగ నైతి 5

ఒంటరిగ నన్ను విడిపించి - యువిద వెళ్ళి
శ్రీతిరుక్కోవిళూరిలో - జేరి యచటి
తామరసనేత్రు సుందరా - ధరు విశాల
హృదయు దివ్యావయవముల - నెల్ల యపుడు
చూచి సంతోషవారిధి - జొక్కు చుండు 6

ఆశ్రితావనపరతంత్ర - యనుచు నెల్ల
యపుడు వచియించు నాబాల - యబ్జనాభు
కూర్మిశయనస్థలం బగు - కోవిళూరి
బాటలో మెల్లమెల్ల నే - పగిది జనెనొ 7

అల తిరుక్కోవిళూరీశ - యానమూర్తి
జేర నాబాల యతిసుకు - మారి యగుట
నడుముపై జేయి యిడుకొని - నడచి నడచి
యార్తచిత్తయై గన్నుల - నశ్రుజలము
కార నేరతి నంతటి - దూర మరిగె 8

చందనసుమాదిసద్వస్తు - జాల మెల్ల
స్వామి శ్రీకృష్ణునకు కా - వలయు ననుచు

సేకరించిన నాబాల - చిన్నిగోల
వస్తువులనెల్ల నింటనే - వదలిపెట్టి
చేరిపోయెను దిరుక్కోవి - భూరు నేడు
పాటిచేయుచు లోకాప - వాదములను
తల్లి నగుననన్ను మనమున - దలచునొక్కొ 9
సకలలోకనాథు - సరసిజాక్షుని గూడి
బాల యతులసుఖము - లేలు చుండె
దాని విడుటవలన - దహియించె నను దుఃఖ
మెట్లు దీని నే స - హింప నేర్తు 10
అలఘునిధివంటి ప్రేమర - త్నాకరునకు
సకలవిధభక్తి శఠకోప - సంయముండు
వ్రాయు వేయిపద్యముల నీ - పదిని శ్రద్ధ
బఠన మొనరించువారు ద - త్పరమపదము
జేరి నిరుపమానందంబు - జెందు చుంద్రు 11

ష ష్ఠ శ త క ము

అ ష్ట మ ద శ క ము

(దూతికా సందేశము)

ప్రాణమిత్రుల రై యున్న - పక్షులార!
చిన్నపని యొండు మిమ్ము యా - చించు చుంటి;

లోకములనెల్ల సృష్టించి - గోకులమున
బుట్టువుం దాల్చుశ్రీకృష్ణ - మూర్తికడకు
జని వచింపుడు నన్ను గ - ష్టములపాలు
చేయ దగ దని ; యీచిన్ని - చేత మీకు
లభ్య మైయున్న నేటి లీ - లా విభూతి
గాక నిత్యవిభూతియు - గలుగ జేయు 1

స్వామి బింబాధరుండును - జక్రధరుడు
వానికడ కేగి యతని నా - మేనితోడ
గౌగిలింపగ గోరు వా - క్యంబు నుడివి
మరలి నాహస్తముం జేర - బరుగు లిడుడు ;
శర్కరాక్షీరయుక్తప - సాదములను
బెట్టి మిమ్ముల బ్రీతితో - బెంచుకొందు 2

పార్థసారథి యై పంచ - పాండవులకు
గౌరవానీకసంహార - కార్యమందు
దురమునం దోడుపడినట్టి - తోయజాక్షు
తులసిమాలల మకరంద - ములను ద్రావి
వానిచెవి కెక్కునట్లు నా - వచనసరణి
చెప్పి రారమ్మ తుమ్మెద - చెలువలార !
నాశిరోభాగమున గల - నవ్యకుసుమ
మధురరసముల నే బహు - మాన మిత్తు 3

మీరు మధుపాన మొనరింప - వారిజాక్షు
తులసిమాలలపై వ్రాల - గలిగినపుడు,
నాకు సంశ్లేష మొక్కక్ష - ణం బొసంగి
పారిపోయినవిధము జ్ఞా - పకముచేసి
చిగురుబోడుల బాధించు - చెట్టగుణము
విడువు మని నిర్భయంబుగా - నుడువరమ్మ 4

చెప్పెదను రెండు పని యొండు - చిలుకలార!
గరుడవాహనుపై దివ్య - కాంతు లెగయ
గన్నుదమ్ములు పుండరీ - కముల బోల
నధరబింబంబు పగడంబు - నతిశయింప
నీలకాంతులు మేఘముం - గేలిచేయ
ఘనభుజుం డౌచు నాశ్రిత - కల్పవృక్ష
మనగ జనుదెంచి నను మోస - మున జయించి
పారిపోయిన శ్రీసతీ - పతిని జూచి
కపట మెరుగనికాంతల - గష్టపెట్టు
టగునె నీదయ యని మీర - లడుగరమ్మ 5

ఇంతకుం బూర్వ మతడె నా - కెంతయేని
సంతసం బగునట్లు ద - ర్శన మొసంగి
ప్రేమతో దనతులసిమా - లికలలోని
దళము లిడె గాదె దనప్రసా - దం బటంచు ;

అట్లు నాకోర్కె దీర్చిన - యబ్జనాభు
పజ్జకుం జని యిట్లు న - న్నాపి యరుగ
బాడి యగునొక్కొ యని మీరు - పలుకరమ్మ 6

శత్రుసంహారకుండు శ్రీ - సతిమగండు
నతులసుందరమూర్తి స - ర్వాంతరాత్మ
వానికడ కేగి నా కున్న - బాధ జెప్పి
నామనోవ్యథ నిపుడు మా - న్పంగ దగదె 7

బకమ! నే నెన్నినాళ్ళిట్లు - బాధపడుదు;
నీవు నాయందు గృప చేసి - నీరజాక్షు
కడ కరిగి వేరుచింతల - గానపట్టి
వనిత నీవిధంబున బాధ - పరుప దగునె
చెంతకుం జేర్చుకొని కటా - క్షింప వలదె
యని వచింపుము నీకు భా - గ్యంబు గల్గు 8

జలసమూహంబుమీద భ - క్ష్యముల వెదకు
బకసమూహంబులార! యీ - పాపి కిపుడు
మీరు గా కున్న రక్షకు - ల్వేరు లేరు;
జలదకాంతుల విలసిల్లు - సరసిజాక్షు
డాశ్రితావనపరతంత్రు - డమరసేవ్యు
డైన నాస్వామికడ కేగి - యతనివార్త
దెచ్చి నాచెవి బడవేసి - దేర్పరమ్మ 9

సతిపతుల్ మిత్త్రిపరివార - సంయుతముగ
వనవిహారేచ్ఛ జను హంస - పక్షులార!
శ్రీసతిని వక్షమందు ధ - రించునట్టి
నామనోనాథుకడ కేగి - నాయవస్థ
లెరుగ వచియించి నామీాద - గరుణ గలుగ
జేసి యతనియానతి దెచ్చి - చెప్పరమ్మ 10

శ్రీమనోహరుపదపద్మ - చింతనంబె
సర్వముగ నెంచు శఠకోప - సంయమీంద్రు
వ్రాయు తిరువాయి మొழி వేయి - పాశురముల
యందు జేరునీదశకంబు - నందు భక్తి
బూని పఠియింప శఠకోప - మానివలెనె
గరగి చుందురు భక్తిసా - గరమునందు 11

షష్ఠ శతకము

నవమ దశకము

(ఆర్త ధ్వని)

సకలకార్యకారణవస్తు - సత్స్వరూప!
నిన్ను సేవింపజాలమి - నేను బొందు
నార్తిచే గల్గుఘోషచే - నదర జొచ్చె

నిత్యలీలావిభూతులు - నిశలు బవలు ;
ఆయదరు మాన్పుదేని చ - క్రాదిదివ్య
సాధనములతో నాకు ద - ర్శనము నిమ్ము 1

సర్వజనులును సేవించి - సంతసంబు
బొందు సుందరరూపంబు - నంది, నాడు
వామనబ్రహ్మచారి వై - బలిని మోహ
కూపమున ద్రోసి త్రిజగము - ల్గాంటిగాదె ;
యెల్లరకు నాడు దర్శనం - బిచ్చినట్టు
లిపుడు నన్ను గటాక్షించి - యేలుమయ్య 2
శ్రీపతీ ! రామభూపతి - రూప యుండి
చిరము భూజనములమధ్య - జే వారిరి
బలువితంబుల రక్షించి - బాగుపరచి
నట్లు మాయమ్మతోడ నీ - యవని నేడు
దర్శనం బియ్యవేని దు - ర్దశల బొందు
నాకు మోక్షం బ దెట్లొకో - నళిననాభ 3

స్వామి ! శకటాసురుని నీవు - చంపునాడు
సురలు దివి గుంపులుగ జేరి - చూచునట్లు
దర్శనం బిచ్చితివి గాదె - తనివిదీర ;
ఆమహానుగ్రహంబు నా - యందు జూపి
నాకు దర్శన మీరాదె - నళినవాభ 4

పరమపదమున శ్రీశైల - పర్వతమున
బాలకదలిమధ్యమున భూ - వలయముననను
నండములలోన నాహృద - యంబునందు
సంచరించుచు నుండు శ్రీ - సార్వభౌమ
నాకు దొరకక దాగుకొ - నంగ గలవె 5

ఓ శ్రియఃపతి ! జగతిలో - నున్నయట్టి
యోగ్యజనులను మరియు న - యోగ్యజనుల
నందరను నీదుపదముల - నంటజేసి
కాచి రక్షించు చుండునీ - కరుణ దలచి
నిన్ను సేవింప నాశించి - నేను నిలుతు
బ్రతుకకయె చావకయె యిట్లు - బాధపడుచు 6

పాపపుణ్యంబులకునెల్ల - ప్రాణులకును
నీవె నిర్వాహకుండవై - నిలిచి యుండ
నిన్ను మించినసాధన - నియతిచేత
నిన్ను బొందంగ నే నెట్లు - నేర్తునయ్య 7

ఇంతకాలంబు న న్నిను - మంతయేని
దగ్గరకు జేర్ప వై తివి - దయ వహించి
ఏది యైన నుపాయంబు - నేద దలంచి
పాపసంసారకర్మకూ - పంబునందె
మరల ద్రోయంగ నెంచితో - పరమపురుష 8

ఎంతగొప్పజితేంద్రియు - నేని పట్టి
విషయలోలత్వమునఁ ద్రోసి - వెట్టి జేసి
క్షుద్రసుఖములలో ముంచి - స్రుక్క జేయు
పాపసంసారమున ద్రోసి - బాధ లిడితి ;
అంబుజోదర నీదుప - దాబ్జసన్ని
ధానమున కెప్పుడో నన్ను - దార్చుకొనుట 9

హ్రస్వదీర్ఘము ల్లేక ల - యంబు లేక
నాశమును లేక నిరుపమా - నంద మొసగు
నాత్మకైవల్యమును బొందు - టరుదు గాదె

* * *

అట్టి యానందమును నీప - దాబ్జసన్ని
ధానకైంకర్యమునకు స - మాన మగునె 10

శ్రవణ మననాదులకును న - శక్యు డైన
శ్రీపతిని సర్వదా గొల్చి - చింతచేయు
దాసదాసానుదాసుల - దాసు డైన
తిరునగరిమాని శఠకోప - వరుని గ్రంథ
మందు దశకం బొకం డిది - యతిప్రియమున
జదువు భక్తులకెల్ల శ్రీ - సారసాక్షు
సత్పదముల కవన్య శే - షత్వ మలరు 11

షష్ఠశతకము

దశమ దశకము

(తిరుమల వేంకటాచలపతి)

నిరవధికతేజముల బొల్చు - నిలయ మగుచు
సకలకల్యాణ గుణముల - సంద్ర మగుచు
భువనకోటుల రక్షించు - ప్రోడ యగుచు
బుడమికెల్ల నలంకార - భూత మైన
తిరుమలోపరిభాగంబు - దీప్త మెసగ
వెలసి యుండెడి నాస్వామి - వేంకటేశ!
త్వత్పదాంభోరుహద్వయ - ప్రాప్తి గూర్ప
గలయుపాయంబు దయచేసి - తెలుపవయ్య 1

అసురకోటుల క్షణములో - నంతరింప
జేయ గల్గినచక్రంబు - చేతదాల్చి
నిత్యసూరులు గేల్మోడ్చి - నిలిచి గొలువ
బంకపూరితజలముల - బరిమళంబు
లలరుపుండరీకంబుల - కవధి యైన
వేంకటాద్రిని వసియించు - వేంకటేశ!
అంతు లేనట్టివిరహాన - నవయునాకు
నిన్ను బొందెడుమార్గంబు - నేర్పుమయ్య 2

కాంతిపూరితనీలమే - ఘంబువంటి
మేను గలవాడ! నాస్వామి - మైనవాడ!
యమృత మై నాదుచిత్తంబు - నాక్రమించి
తేనె లూరంగ జేసెదు - దీటుకాడ!
నిత్యసూరిమనోనాథ! - నిఖిలరత్న
మణిమయం బగు శ్రీతిరు - మల వసించు
శ్రీనివాస! నీ శ్రీపాద - సేవ నభిల
షించు చున్నాడ సద్గతిం - జేర్పుమయ్య 3

అసురమూకలు భస్మమై - యంతరించు
పగిది నిప్పుల వెదజల్లు - బాణవర్ష
పాత మొనరించుకార్ముక - పాణి వగుచు
సిరులతల్లి వక్షంబునఁ - జేరియుండ
మౌనివరులును సురలు న - మస్కరింప
వేంకటాచలవాసి వై - వెలుగుదేవ!
పాపి నగునేను నీదివ్య - పాదపద్మ
సన్నిధిం జేరు మార్గంబు - సలుపుమయ్య 4

సప్తసాలవృక్షము లొక్క - సాయకమున
ద్రుంచి మద్దులజంటను - ద్రోసిపుచ్చి
మేఘవర్ణ పుగాంతుల - మేను చెలగ
వేంకటాచలపతి వైన - విశ్వరూప!

దాసుడను నన్ను నీసన్ని - ధానమునకు
జేర్చుకొను టెప్పుడో నాకు - జెప్పవయ్య 5

వామనుడ వౌచు బుడమి న - వక్రరీతి
గొలిచినట్టి నీపదపద్మ - ములకు సేవ
చేయ నాసించి నిత్యులు - చేరునట్లు
తిరుమలను గోపురం బున్న - దేవదేవ !
నీపదారవిందముల స - న్నిధిని నేను
నిలిచి సేవించు టెప్పుడో - దెలుపవయ్య 6

శత్రుసంహార ! నిత్యుల - సార్వభౌమ !
యాశ్రితుల పాపపుంజంబు - లంతరింప
జేయు శ్రీనాథ ! తిరుమల - జేరి పరమ
భోగ్యమూర్తి వై నను బ్రోచు - పురుషవర్య !
నిన్ను బొందెడు సద్విధు - ల్నేర్వ నైతి
గాన నీపదంబులప్రాప్తి - గాంచు టెట్లు ? 7

నీపదద్వయి సేవించు - నిత్యశుభము
గలుగ జేయుననుష్ఠాన - కలన లేదు ;
ఐన నిను వీడి యుండ నా - కలవి గాదు ;
నీలకంఠప్రధానుండు - నిశితబుద్ధి
రుద్రుడును జ్ఞాని యగుచతు - ర్ముఖుడు నింద్రు
డును సరస్వతి మొదలగు - వనజనేత్ర

లెల్లరును నాశ్రయింపగా - నింద్రనీల
వర్ణమయ మగు వేంకట - పర్వతమున
వాస మొనరించు శ్రీపతీ ! - వాసుదేవ !
జన్మమున వసుదేవాది - సజ్జనులకు
దర్శనం బిచ్చిన ట్లిమ్ము - దర్శనంబు 8

భక్తసులభుండ వగుచు న - భక్తదుర్ల
భుండ వౌనాల్గుభుజముల - భాగ్యరూప !
పగటికిం బోలె రాత్రికిం - బ్రభల గూర్చు
దివ్యమాణిక్యముల నొప్పు - తిరుమలాద్రి
వెలసి యుండెడు స్వామి ! నీ - విమలపాద
పద్మములు వీడి క్షణమైన - బ్రతుకజాల 9

నిన్ను విడిపించి క్షణ మైన - నిలువలేని
కలిమికన్నియ వికసిత - కమలనిలయ
వక్షమున జేరి శుభపరం - పరల గూర్ప,
గల్మషము లేనియశముల - కాపు వగుచు
భువనకోటులు ద్వత్ప్రేష్య - ములుగ జెలగ,
నిత్యసూరులు ఋషులును - నిలిచికొలువ,
నన్ను సర్వదా పరిపాల - నం బొనర్చు
తిరుమలాద్రినివాస ! నీ - దివ్యపాద
పద్మముల నాశ్రయించితి - బరమనిధగ 10

"భక్తజనులార! నాపాద - పద్మములను
బట్టికొని మీరు కడతేర - వలయు" ననిన
కరణి బాదంబులం జూపు - కలుషహరుని
వేంకటాద్రినివాసుని - వేడికొనుచు
బరమముని యైన నమ్మాళ్వు - వారు వ్రాయు
గ్రంథమందలి యీదశ - కంబు చదువు
వారు పరమపదంబును - బడయుగలరు 11.

శ్రీముఖసూక్తి

సప్తమశతకము

ప్రథమదశకము

(ఇంద్రియముల యాటంకము)

లెక్కఁ బెట్టఁగ రాని, ప - రిమితి లేని
యద్భుతం బగు ప్రకృతి నే - కైకసాధ
నంబుగా నుపయోగించు - నళిననాభ !
నిత్యసూరుల బాలించు - నీరజాక్ష !
మూఁడులోకంబు లేలెడు - బుధవరేణ్య !
భోగ్యభూతుడ వై నన్ను - మొదల మొదల
నిర్వహించితి విపు డహ - ర్నిశలు భ్రాంతి
యందు ద్రోసితి పంచేంద్రి - యముల నడుమ
శ్రీపదంబులసన్నిధి - జేర్చుకొనక 1

అమృతమునకంటె సర్వౌష - ధములకంటె
ఖండశర్కరకంటె షే - ఘములకంటె
రుచులు గొల్పెడు శ్రీవిశ్వ - రూపధారి !
జలధివలయిత సర్వభూ - చక్రమునకు
రక్షణకు సాధన మగు చ - క్రంబు దాల్చి

పాపి నగు నాకు దర్శన - భాగ్యమిడక
వివిధచర్యల రచియించు - వేద వేద్య !
యలవి గా కున్న పంచేంద్రి - యములయందు
న న్నిరుకబెట్టి నిన్ను నే - నెన్నటికిని
జేరుట యసాధ్య మగునట్లు - చేసితిగద 2

కర్త యగుచు జగంబుల - భర్త యగుచు
హర్తయును నౌచు మరియును - గర్తయగుచు
బాదముల గొల్చువామన - బ్రహ్మచారి !
చపలుడను నేను నాపాప - సంతతులను
మధువునుం జంపువిధమున - మాడ్చివైచు
పరమపూరుష ! యింద్రియ - పంచకంబు
వలన నను బడద్రోసి నీ - పాదపద్మ
సన్నిధికి దూర మగునట్లు - సలిపి తౌర
యి ట్లొనర్చుటచే లాభ - మేమి నీకు 3

సర్వచేతనాచేతన - జాతములను
నుదరమం దొక్కభాగమం - దుంచి మఱ్ఱి
పత్రమున బవ్వళించుచు, - బాపి నైన
నాసకలపాపములకు మం - దైతిగాదె ;
ఇడుమలకు బుట్టినిండ్లు పం - చేంద్రియములు
వానినడుమను నను జేర్చి - వలయుకార్య
భారమెల్లను మరపించు - భ్రమము గూర్చి

శ్రీపదంబులసన్నిధిం - జేర నీక
సిలుగులం బెట్టుచుంటివి - శ్రీసతీశ 4

అసురులను సమూలంబుగా - నడచివైచు
చక్రమును హ_స్తమున గల - సరసిజాక్ష!
పరమపదమును బాలించు - ప్రభువరేణ్య!
యప్రతిక్రియలుగ నున్న - వ్యాధు లనగ
గ్రాలు విషయవాంఛలకు మూ - లంబు లైన
యింద్రియంబుల నై దింటి - నెల్లయెడల
నాశరీరంబున న్నిల్పి - నా కసాధ్య
మగుతెరంగున బాధించు - నబ్జనాభ!
యిట్టివ్యాధుల కౌషధం - బెవరు నాకు 5

నిర్వికార మహా వై కుంఠ - నిలయమందు
గల గరుడు డాదిగ నగుని - త్యులకుగూడ
భ్రమ మొనర్చెడుపంచేంద్రి - యములశక్తి
యవని నల్పుండ నై ననా - యట్టివాని
నేమి చేయక యున్న నా - యీశరీర
మున బ్రవేశించి; నాదుఃఖ - ములను బాప
నీవు ద క్కొక్కరుడు లేడు - నీరజాక్ష!
కనుక నాయార్తి నీశ్రోత్ర - మున గ్రహించి
వచ్చి నా కుపాయము దెల్ప - వలయు నీవె 6

క్షీరవారిధి గవ్వ మై - చిలుకునట్టు
లవనిధర మెత్తి మోసి సు - రాసురులకు
సుధను బంచిపెట్టిన జగ - త్సూత్రధారి!
పరమపాపిష్ఠి నైన నా - ప్రాణమునకు
భోగ్యపానామృతంబ వౌ - పురుషవర్య
నీకటాక్షంబు నామీఁద - నిలుపవేని,
యేవిధంబున గెల్తు బం - చేంద్రియముల 7

తల్లివంటివాడ! - దల్లిని మించిన
భవ్య మైనవాడ! - పరమపదము
నందు నిత్యసూరు - లందరకును ప్రభూ!
నను గటాక్షవీక్ష - ణముల గనుము!
చూచినంత బరను - సుఖకరంబు లటంచు
విభ్రమింప జేయు - విషయసమితి
వలనిబాధ నేను - బడకుండ వానిని
మొదలితోడ ద్రుంచి - మోద మలర
నీపదముల నెపుడు - నెమ్మది ధ్యానించు
న ట్లనుగ్రహింపు - మబ్జనాభ 8

సకలజగముల సృష్టించు - సత్స్వరూప!
వంశనాశక రేంద్రియ - పంచకంబు
పాపసంసారదుఃఖకూ - పంబునందు

నన్ను బాధింప కుండ, వి - నాశనంబు
చెందునట్లు కటాక్షంబు - చేయుమయ్య 9
స్వామి! నాస్వరూపానురూ - పంబు గాగ
నీమహానామజపము నా - నెమ్మనమున
జేయుభాగ్యం బొసంగక - యీయగాధ
పాపకూపంబు లింద్రియ - పంచకములు
నన్ను సంసారమున ద్రోసి - నలుపునట్టు
లీ శరీరంబు నొకదాని - నిచ్చి భార
మెల్ల నను మోయజేయు ట - దెట్టినీతి 10

సత్త్వమును రజస్సును దామ - సంబు లనెడి
మూడుగుణములు గల్గు త్రి - మూర్తిరూప
మంది సృష్టియు స్థితియు ల - యం బొనర్చి
జగములకు గారణం బైన - సరసిజమును
నాభియం దుంచుకొని జలా - ర్ణవము శయ్య
యగునటులు పవ్వళించు నా - రాయణునకు
దాసు డై దాసదాసు డై - తప మొనర్చు
తిరునగరివాని పరమభ - క్తిని రచించు
పాశురము లీపదింటిని - భక్తి నెవడు
పఠనచేయు వా డింద్రియ - పంచకమును
గెలిచి యవ్వానిబాధల - దొలగద్రోయు 11

సప్తమశతకము

ద్వితీయదశకము

(శ్రీరంగనాథుడు)

రేయివగలు నేత్రముల ని - ద్రింప దాయె
హస్తముల జల్లుబాష్పంబు - లన్నియెడల ;
శంఖచక్రంబు లను ; నమ - స్కారము లను ;
పద్మనేత్రంబు లను ; దివ్య - పాదము లను ;
ఇంక నిను వీడి జీవించు - టెట్టు లనుచు
బృథివిపై హస్తముల నిడి - వెదకు చుండు ;
దివ్యనదిమధ్యమున నున్న - దీప మనగ
గ్రాలు శ్రీరంగమును నేలు - రంగనాథు
డేమి చేయంగ దలచెనో - యింతి నిపుడు 1

నన్ను వశ్యం బొనర్చిన - నళిననేత్ర !
యేమి యొనరించు చున్నాడ - విప్పు డనును ;
గనుల నిండుగ బాష్పము - గ్రమ్మియుండు ;
అలలు కొట్టెడు జలమధ్య - మందు జెలగు
స్వామి ! శ్రీరంగనాథ ! ని - న్నేమ నందు
ననుచు నిట్టూర్పు విడిపించు - నతివమిన్న ;
పూర్వజన్మపాపంబ ! నా - ముందు నిలువు

చూత మని పల్కు- చుండు నీ - సుందరాంగి ;
లోకములనెల్ల సృష్టించి - రూపు మాపు
మేఘనీలవర్ణంబుల - మేనివాడ !
యిందువదన పర్యవసాన - మెట్టు లగునో 2

పరమపదమును విడిచి వే - వత్తు ననుచు
రంగనాయక ! యింతి ని - ర్లజ్జ యగుచు
నింగివంక జూడ్కు-ల నిల్పి - నిలిచి యుండు ;
పద్మదళనేత్ర ! నీవు గ - న్పట్ట కుంట,
సాధనాంతరపరులు ద - ర్శన మొనర్ప
జాల కున్నను నీకటా - క్షంబు పొందు
ధన్యులకు రామకృష్ణావ - తారములను
జూపినట్లుగ నాకును - జూపరాదె ;
యని వచించు నీయంగన - యందు నీ వి
కేమి సంకల్ప మందితో - మెరుగనైతి 3

అయ్య ! శ్రీరంగనాథ ! యీా - యతివమిన్న
నిన్ను మోహించి స్మృతి లేని - నిద్రచెంది
కొంతకాలంబునకు లేచి - కూరుచుండి
యంజలి ఘటించి "నామనో - హరుడ వయ్య
గనికరింపని క్రూరుండ - వనుచు దెలిసె
ఆశ నీపై వహించుట - వ్యర్థ మాయె

దానివలననె యింత బా - ధయును గలిగె
కరమున సుదర్శనం బంది - కనులపండు
వగునటుల నొక్కమాటు నా - కగపడంగ
రాదె;" యని పల్కి మిగుల వి - భ్రాంతి జెలగు;
స్త్రీవధము నివ్విధంబున - జేయ నెంచు
టేమియోగ్యతయో దీని - నెరుగరాదు 4

రంగనాయక! యీచిన్ని - రామ నీదు
సౌకుమార్యసౌందర్యాతి - శయములందు
మనము పెనగొని మతివిభ్ర - మంబు చెందు;
అందరకు భ్రాంతి గల్గించు - నట్టు లీమె
మరలమరలను డెలివితో - తెరపి జెంది
నాల్క నీనామ ముచ్చార - ణం బొనర్చి
వినయ మంది నమస్కార - విధుల జలుపు;
స్వామి! నా కీడ వేల ద - ర్శన మటంచు
సర్వదా పల్కు నీచిన్ని - చాన నిట్లు
మోసగింతువె నీమోహ - ముననె ముంచి 5

పన్నగశయాన! శ్రీరంగ! - పద్మనాభ!
సౌకుమార్య సౌందర్యాతి - శయము చూపి
శంఖచక్రగదాదివ్య - సాధనముల
జూపి బింబాధరంబునుం - జూపి నన్ను

వశ్యగా నొసరెంచిన - వనజనేత్ర!
యద్భుతాశ్చర్యసుగుణగ - ణాదులందు
మమత గలిగించి నను గొన్న - విమల మూర్తి!
యని పలవరించి మోహించు - నతివయెడల
నీకటాక్షంబు గలుగక - నిలిచిపోమె!
దోష మెట్లగు నీది! మా - దోషమె యగు 6

స్వామి! శ్రీరంగనాయకా! - సత్స్వభావ!
శత్రుజాలంబునకు దుఃఖ - సమితి గూర్చి
భక్తకోటుల కెల్ల సం - పదల నిచ్చి
వేరుగతి లే దటంచు ని - జ్జేరువారి
జేరదీసి రక్షించి యా - శ్రితులకొరకు
పరమపదమును విడిచి తా - వచ్చి యవని
వ్యూహవిభవాదిరూపము - లొంది యవత
రించు శ్రీరంగనాథుని - ప్రేమ నోచ
నైతి నని పల్కి దుఃఖంబు - నందు మునిగ
నేత్రమున నిరంతరము గ - న్నీరు గార్చు 7

రంగనాథ! యీనాయక - రాత్రి పవలు
నారసింహ! గోవర్ధన - ధారి! యనుచు
శ్యామసుందర! శ్రీసార - సాక్ష! యనుచు
నులికిపడి పిల్చు వేడిని - ట్టూర్పు విడుచు;

ప్రణతు లొనరించు గన్నిటి - వరద గార్చు ;
స్వామి ! నిన్ను సేవింప ను - పాయ మొందు
గాన కంటి నటం చని - కలవరించు ;
నెట్టు లీనాతివిషయమై - యెద దలచితొ 8

నాపురుషకారభూత య - నంగ జెలగు
లక్ష్మి నురమున ధరియించు - రమణు డనును
ప్రాణభూతుండ వైన నా - స్వామి యనును
ధరణి బెకలించి తెచ్చిన - ధన్యు డనును
సప్తవృషభంబులం బట్టి - చంపి దెచ్చి
నట్టి నప్పిన్న సతిమనో - హరు డనును
స్వామి ! శ్రీరంగనాథ ! యీ - చానయెడల
నేమి సంకల్ప మందితో - యెరుగనైతి 9

సప్తలోకంబులకును ర - క్షకు డతండు
బ్రహ్మరుద్రాదులకు బరి - పాలకుండు
నిత్యసూరుల బాలించు - నేర్పుకాడు
నతడు భూలోకసంసారు - లం దనుగ్ర
హంబు వహియించి శ్రీరంగ - మందు వెలసె ;
వాని సేవింప కున్న నా - బాధ యెటులు
దీరునా యని సర్వదా - కోరు చుండు
నిందువదన నీపాదార - విందయుగము

పొందలేని యనపాయిక - పోలెనుండి
చేరగల్గె నీపదసర - సీరుహముల 10

అనఘు శ్రీరంగనాథు క - ల్యాణ సుగుణ
మహిమమునుగూర్చి శఠకోప - మౌని వ్రాయు
దశక మియ్యది దీని శ్ర - ద్ధను బఠించు
భక్తజనులెల్ల వైకుంఠ - పట్టణమున
గొరత లేని యానందముం - గ్రోలగలరు 11

సప్తమశతకము

తృతీయదశకము

(తిరుప్పేర్)

కరముల శ్శంఖచక్రము - ల్గ్రాలుచుండ
గరుడవాహనారూఢు డై - కరుణ బూని
నామనస్సున వసియించు - నళిననేత్రు
భోగ్యతారస మెరుగక - పోవుకతన
వానియొద్దకు జననీక - - బాధపెట్టు
జ్ఞానశూన్యుల కేసమా - ధాన మిడుదు ;
అది యెరింగినవా రెట్టు - లందురొక్కొ
యట్టి నిరతిశయానందు - డైనవాని

యుత్సవంబులు శ్రుతిఘోష - లున్న యెడకు
బోయితీరెద దిరుపేరు - పురవరమున 1

విమలపరిమళముల నలి - వేణులార!
యిరుగుపొరుగులయం దున్న - యింతులార!
ఎల్లపుడు నన్ను బ్రేమించు - తల్లులార!
నిరతిశయునందు దగులు నా - నెమ్మనంబు
ద్రిప్పివేయంగ నే బ్రయ - త్నింప జాల;
నాకు క్షుణ్ణ మైన నది యధీ - నంబు గాక
భృంగఝుంకారనాదసం - ప్రీత మగుచు
బుష్పసందోహములతోడ - బొలుపు మీరు
చుండు తిరుపేరుపురమునం - దున్న పరమ
పురుషు రత్నకాంతుల వెల్గు - పుండరీక
నేత్రు నధరబింబంబున - నిలిచిపోయె 2

ఉవిద! నామానసంబు ని - త్యోత్సవముగ
జెలగు తిరుపేరునందలి - శ్రీనివాసు
దివ్యరత్నాభరణముల - దివ్యశంఖ
చక్రతోమరాదులను ద - ర్శన మొనర్చి
యనుభవించుచు మగ్న మై - యతివ కుండ
వలయు లజ్జాదిగుణముల - వదలిపెట్టి
నింక మీయుపదేశంబు - లేమి చేయు 3

అమ్మలార ! సర్వేశ్వరుం - డపహరించి
కొనిననాదు సౌందర్యాది - గుణములెల్ల
మరల దెచ్చెద నంచు నా - మనము పోయి
తరలి రాకుండ స్వామినే - దగులుకొనియె ;
యింక నా కుపకారకు - లెవరు గలరు ;
గుంపులుగ గూడి వైష్ణవ - కోటి సామ
గాన మొనరించు తిరుపేరు - గ్రామమందు
జెలగు శ్రీచిత్తచోరుని - చెలువ మెల్ల
జూచి నే నందె మగ్న నై స్రుక్కియుంటి ;
నింక మీయాగ్రహంబుచే - నేమి ఫలము 4

తల్లులార ! నే నిపుడు పూ - తనకపిత్థ
శకటవత్సాసురులనెల్ల - జంపినట్టి
గోపికావల్లభుని పను - ల్గోరి చూచి
సిగ్గు విడిపించి వానినే - చేరియుంటి ;
ఇంక నన్ను గోపించిన - నేమి ఫలము
లేదు గావున దిరుపేరు - ఊనికడకు
బ్రీతితో దోడికొనిపోయి - విడువరమ్మ 5

నీలమేఘంపుగాంతుల - నేలుస్వామి
వచ్చి నాముందు నిల్చియు - బలుకడాయె ;
హస్తముల నెంత చాచిన - నంద డాయె ;

నుల్లమున వాని యాశ వ - ర్ధిల్లు చుండె ;
నన్ను వేగంబ గొనిపోయి - నళిననాభు
డున్న తిరుపేరు సేర్పుడీ - యువిదలార 6

సకియ నామనస్సెల్ల నా - సరసిజాక్షు
డున్న తిరుపేరినిం జేరి - యున్న దిపుడు ;
మగిడి యిట కది వచ్చునో - మరలి రాదో
వెదకినం గాని నాకు గ - న్పింప దాయె ;
నచటి కరుదెంచి యద్దాని - నరసి దెచ్చు
వార లొక రైన గన్పింప - రైరి నాకు ;
మనము లేకుండ నెవరేని - మనుట గలదె
కనుక నేగూడ నచటికే - చనగవలయు 7

ఇంతిరో ! యివ్విధమున స - ర్వేశ్వరునకు
నాకు గల్గినమోహంబు - లోకమునకు
జెప్పి యపవాద మొదవజే - సినది మొదలు
ఆశ నాలోన నంతంత - కధిక మగుచు
సప్తసాగరములు దాటి - సర్వలోక
సంచయము దాటి జగమెల్ల - ముంచివేసె ;
వాడు వసియించు తిరుపేరు - పట్టణమున
కేగి వా డున్నయెడ వసి - యించు చుండు 8

చెలువలార ! ధైర్యము నాకు - జెప్ప నేల
నాస్వభావంబు మీరు గా - నంగ లేక

పలుకుమాటల కే మైన - ఫలము గలదె;
మనము నాకట లేదు మీ - మాట లింక
నెవరు వినుటకై వచియింతు - రిపుడు మీరు;
సకలజగముల రక్షించు - సారసాక్షు
డైన సర్వేశ్వరుం డుండ - నఖిలసంప
దలకు నెలవైన తిరుపేరి - దరికి బోయి
చేరితీరుదు మీరెల్ల - బారిపొందు 9

రమ్యమయమైన పర్వత - రాజమువలె
నున్నతము లగుమేడల - నొప్పు చున్న
పురము తిరుపేరు తత్పురి - బరగు మకర
ములను బోలుచు నిడుదసొ - మ్ములను గలుగు
కర్ణములతోడ నాశ్చర్య - కరవిచేష్టి
తుడును గౌరవకులనాశ - కుడును మేఘ
కాంతులం దేలు శ్రీరమా - కాంతు డిపుడు
నామనస్సును గొనె వంచ - నం బొనర్చి;
వాని వెదకెద నే నెల్ల - పట్టణముల
గ్రామముల; నిట్టిపని కేల - లజ్జ నాకు 10

కల్పకల్పంబునందు ది - గ్భ్రమము గొల్పు
రూపనామభేదంబుల - రుచులు చూపి
జగములు భ్రమించునట్లు ర - క్షణ మొనర్చు

సుందరాంగుండు దేవకీ - నందనుండు ;
వానివిషయమై నమ్మాళ్వు - వారు మాని
వ్రాసి యుంచిన యీపది - పాశురముల
భక్తితో నెట్టిమనుజులు - పఠనచేయ
గలుగుదురో వారి కతనిక్తైం - కర్యలాభ
మొదవి భాగవతోత్తమ - పదవి గలుగు 11.

సప్తమశతకము

చతుర్థదశకము.

(ఆశ్చర్యము)

శంఖ చక్ర కౌమోదకీ - శార్ఙ్గ నన్ద
కములు తోడుతోడన వృద్ధి - గాంచు చుండ
నావరణజలంబులనెల్ల - నావరించి,
దిక్కులను బిక్కటిల్లెడు - దివ్యపాద
కమలములతోడ మూడులో - కముల గొల్చె
పరమపురుషుండు వామన - బ్రహ్మచారి
యింతకంటెను నద్భుతం - బేమి కలదు 1

క్షీరసాగరమథనంబు - చేయువేళ
నెదురలలు గొట్టి ప్రవహించు - నదుల జలము

పర్వతప్రాంతములపైకి - బరుగు లెత్త
సాగరధ్వనివోలె ఘో - షంబు గల్గె;
మందరమునకు గవ్వంపు - ద్రాకు గాగ
జుట్టబడినట్టి యాదిశే - షువును శిలల
నవమ నిటునటు లాగుసం - దడులు సాగ
రంపుశబ్దంబులను మించు - రవ మొనర్చె 2

నారసింహుండు గ్రోడావ - తార మెత్తి
కొమ్మునకు భూమి పెకలించి - కొనిననాడు
పర్వతద్వీపజలధిన - క్షత్రచయంబు
చలన మొకయింత గనక స్వ - స్థానముననె
నిలిచి యుండినయట్టులే - నిలిచియుండె
యెంత సులభంబుగా వాని - నెత్తుకొనెనొ 3

కాలచక్రవినాశంబు - గలుగునట్లు
మహికి జలములకును రూపు - మాయునట్లు
లాకసంబును సూర్యచం - ద్రాగ్నివాయు
వులును శూన్యత్వ మొకటిగా - బొందునట్లు
సర్వపర్వతములును న - క్షత్రములును
మూలములతోడ మాయ మై - పోవునట్లు
ప్రళయపురుషుడై చేయు నా - స్వాదనంబు
వలనినాదంబు సర్వత్ర - వ్యాప్త మాయె 4

ధరణిలోపల గృష్ణావ - తార మంది
కౌరవులతోడ జరుగు సం - గ్రామమందు
నిలిచి సేనల నేర్పాటు - సలుపునపుడు
పరమపురుషుండె వచ్చె ని - ప్పవరమున క
టంచు భీష్మాదులెల్ల భ - యంబు జెంద
మారుకొన బోయి చచ్చిరి - శూరులెల్ల
గగనమున నుండు దేవత - ల్గాంచుచుండ 5

పురుషసింహ మై యలనాడు - ప్రొద్దు గ్రుంకు
వేళ రక్తప్రవాహము - ల్వెడలి దిక్కు-
లపుడు నిండ హిరణ్యాక - శిపునివధను
సింహ మొక్కటె పర్వత - చ్ఛేదనంబు
చేయువిధమున నీవు చే - సితివి గాదె
యంతకంటెను నద్భుతం - బవని గలదె 6

రామచంద్రుడ వై నాడు - లంకయందు
రాక్షసులమీద బాణప - రంపరలను
బరపి చంపినరక్తప్ర - వాహవితతి
నిండె గాదె నదుల్జల - నిధులుగూడ 7

అబ్జనాభుండు నాడు బా - ణాసురునకు
ఘనభుజాచ్ఛేదన మొనర్చు - కాలమందు
వాని కనిలోన సాయ మై - వచ్చి ధ్వజము

నందు నిల్చిన షణ్ముఖుం - డణగిపోయె;
ప్రజ్వలించుచు నెదురైన - జ్వాలను తేజ
మాదియందె నశించి చ - ల్లారిపోయె;
మూడు నేత్రంబులం దాల్చి - ముందు నిల్చి
యున్న రుద్రుండు క్షణములో - వెన్ను చూపె 8

ప్రథమమందె పృథివ్యాది - పంచభూత
ములను భూధరంబులను దా - రలను సూర్య
చంద్రులను వర్షమును ప్రాణి - సంతతులను
సురమనుష్యాదిసర్వవ - స్తువులతోడ
సృష్టి చేసెను గాదె న - ర్వేశ్వరుండు 9

మోత మోయుచు నున్న గో - వ్రాతమెల్ల
గిర్యధోభాగమున సుర - క్షితము గాగ
నగముపై మృగంబులు దొర్లి - నడక మాన
జలధినీరంబు ఘోషించి - జారిపడగ
గుంపు లై యున్న గోవులు - గోకులమును
గొండ క్రిందనె సుఖముగా - గూరుచుండ
గేల గిరి నెత్తడే నాడు - కృష్ణమూర్తి 10

అట్టి శ్రీకృష్ణమూర్తిపా - దారవింద
భక్తి నొనరించు నమ్మాళ్ళు - వారుమాని
వ్రాసి యుంచిన యీపది - పాశురముల

జదువువారికి దుష్టసం - సారబాధ
దొలగి సంపూర్ణసౌఖ్యంబు - గలుగుచుండు 11

సప్తమశతకము

పంచమదశకము

(రామకృష్ణాదు లుండ దేవతాంతరము లేల)

దశరథాత్మజు దివ్యావ - తారదేశ
మగునయోధ్యయం దుద్భవం - బంది భువిని,
సకలచేతనాచేతన - జాలమునకు
బరమపద మిచ్చి ప్రోచున - ప్పరమపురుషు
విడిచి దేవతాంతరముల - వేడ నేల 1

జనుల బాధించుదుష్టరా - క్షసుల జంప
నపరమై యున్నపుడమియం - దవతరించి
సతిని విడనాడి వనముల - సంచరించి
వ్యసనముల ననేకంబుల - ననుభవించి
దుష్టరాక్షసమూకలం - ద్రుంచి యవని
జనుల దయజూచి ప్రోచి మో - క్షం బొసంగి
మరల వైకుంఠమున కేగు - పరమపురుషు
దశరథాత్మజు శ్రీరామ - ధరణివిభుని

పరమకారుణికస్వభా - వంబు వినియు
మరియొకరి నాశ్రయించెదు - మనుజు డున్నె 2

ఎంతద్వేషుల కైన స - హింపరాని
నీచవాక్యము ల్పల్కి నిం - దించినట్టి
చెనటి శిశుపాలునిం దన - శ్రీపదముల
సన్నిధిం జేర్చు శ్రీకృష్ణు - సత్కథామృ
తంబు పానం బొనర్చిన - ధన్యు లెట్లు
దేవతాంతరములకు భ - క్తిని ఘటింత్రు 3

తత్త్వ మెఱుగనివారు ప్ర - థమమునందు
బంచభూతంబులకు సృష్టి - బ్రహ్మసృష్టి
చేసినట్టినారాయణు - బాసి యితర
పురుషులను జగత్కారణం - బుగ దలంత్రు 4

ప్రళయమున మున్గి పోయి క - న్పడిన పుడమి
నెత్తి విడదీసి తా భరి - యించి ప్రోచు
నావరాహుని విడనాడి - యన్యు నెట్టు
లాత్మ కుజ్జీవనోపాయ - మనగవచ్చు 5

బలివలన బాధపడిన దే - వతలు వచ్చి
యాశ్రయింపగ శ్రీవామ - నావతార
మంది యాతనియౌదార్య - మద్భుతంబు
గాన, వానిని వధియింప - మాని వాని

ధరనుమాత్రము సురలకు - దాన మిచ్చి
వారిదుఃఖంబులను బాపు - పరమపురుషు
దివ్యచేష్టితములు మది - దెలియువార
లితరదేవతలను భజి - యింప గలరె 6

అల్లనాడు మార్కండేయు - డాడుకొనెడు
కాలమందున బల్కె నా - కాశవాణి
యల్పకాలంబె జీవింతు - వనుచు నతని ;
వాడు రుద్రునిగూర్చి త - పం బొనర్చి
తనకు దీర్ఘాయువును వేడు - కొనగ నతడు
మానిసత్తమ ! నా కట్టి - మహిమ కలదె
రమ్ము పోదము శ్రీరమా - రమణుకడకు
ననుచు దోడ్కొని పోవ న - య్యబ్జనాభు
డతని దేవతాంతరభక్తు - డని దలపక
యుంచుకొని చెంత వాని ర - క్షించెగాదె !
అట్టి శ్రీమనోహరు మహి - మాతిశయము
శ్రవణమననాదులను నమ - స్కారవిధుల
నెరిగి కొనియాడువారు వే - రెవరినేని
యాశ్రయింతురె యెద్దాని - కైన గాని 7

ప్రబలతప మొనరించి హి - రణ్యకశిపు
డంత మనునది దనకు లే - నట్లు గాగ

వరములను గోరి సురలను - బాధపెట్ట,
నెట్లు చావకుండునో యూత - మీాత డనుచు
నఖములం బట్టి చీల్చిన - నారసింహు
సకలకల్యాణసుగుణాది - సంపదలను
వీడి వే రెవ్వరిని గాని - యాడవచ్చు 8

తనకు భక్తు లౌ నప్పాండు - తనయులందు
గనికరం బూని సగము భా - గంబు నిడని
ధార్తరాష్ట్రులతోడ యు - ద్ధం బొనర్ప
నరుగు నరునకు సారథ్య - మాచరించు
నాశ్రితావనపరతంత్రు - నమరసేవ్యు
దివ్యచరితంబులను విను - భవ్యమతికి
బరుల నాశ్రయించెడు బుద్ధి - పట్టువడునె 9

జననమరణాదిసంసార - సకలదుఃఖ
ములను బోగొట్టి తనపాద - ములను జేర
దీసి రక్షించు శ్రీకృష్ణ - దివ్యవాక్య
మనగ దగుచరమశ్లోక - మర్థసహిత
ముగ నెరింగి గ్రహించెడు - బుద్ధియుతులు
వానిసేవనె యాసించు - వా రగుదురు 10

అత డుపాయం బుపేయం బ - టంచు నమ్మ
భక్తజనులకు సర్వదా - భద్ర మొసగు

శ్రీమనోహరు విషయంబు - చెప్పదలచి
పరమముని యైన నమ్మాళ్వు - వారు వ్రాయు
పాశురంబులలోన ని - ప్పదిని భక్తి
జదివి భజియించువారు సం - సారమందె
నిలిచి యుండియు దత్త్వంబు - నేర్వ గలరు 11

సప్తమశతకము

షష్ఠదశకము

(భగవత్ప్రార్థన)

జగములకు సృష్టికర్త వౌ - సత్స్వరూప!
మహిని గొల్చిన పాదప - ద్మములవాడ!
రమ్యపుండరీకముల నే - త్రములవాడ!
సరసిజములను బోలుహ - స్తములవాడ!
బద్ధముక్తులకును వేరు - పడిననన్ను
రేయివగలును గాచి పా - లించువాడ!
నిన్ను నే బొందగల్గుట - యెన్నడొక్కొ!
పంచభూతంబులకు నెల్ల - ప్రాణులకును
నంతరాత్మ వై చెలువొందు - నమరనాథ!
గోవులను గోపకులులను - గూడ రాళ్ల

వర్షముననుండి గావ గో - వర్ధనంబు
నెత్తి రక్షించు నామనం - బేలువాడ!
బ్రహ్మరుద్రులు గొలుచు నీ - పాదపద్మ
ములను బొందు ట దెప్పుడో - పురుషవర్య 2

రాళ్లవర్షంబునుండి సం - రక్షణంబు
చేయ గిరి నెత్తుదివ్యచే - ష్టితుడ వీవు
సుమములం గూడు తులసీద - ళములతోడ
నంచితకిరీటమును ధరి - యించువాడ!
జటలు ధరియించునమ్మహా - శంకరునకు
జ్ఞానపూర్తిని గలపద్మ - గర్భునకును
బరమనిర్వాహకుండ వై - పరగుదేవ!
నాకు బరిపూర్ణ మైన ప్రా - ణంబ వీవు
అమరులకునేని పొగడ శ - క్యంబు గాని
నిర్మలం బగుసత్కీర్తి - నెగడు చుంటి
ని న్నిచట నేను బొందంగ - నేర్తునొక్కొ 3

మధువులం గార్చుతులసితో - మణికిరీట
మొప్ప చుండు నత్యంతభ - వ్యుడవు నాకు;
బ్రహ్మరుద్రాదిసకలదే - వతలమహిమ
మునకు మూలకారణ మైన - పుండరీక
నేత్ర! నిను బొందుమార్గంబు - నేర్పుమయ్య 4

నావిధేయుండ ! గోపికా - నాథ ! దేవ !
నిర్మలం బగు నీలమా - ణిక్యకాంతి
యవ్యయంబుగ విలసిల్లు - దివ్యరూప !
నీసృజించుశబ్దాదుల - నాస జెంది
కుందు నాయాత్మ యెపుడు నై - కుంఠమందు
దేజములరాసి యైన నీ - దివ్యదర్శ
నం బొనర్పంగ గలదొ యా - నంద మొప్ప 5

దివ్యనీలంపుగాంతుల - దేజరిల్లు
నమలినం బగునైల్యమ - ధ్యంబునందు,
పట్టుబీతాంబరమును శ్రీ - పాదయుగము
గరయుగమును నాభియును వ - క్షస్థలమును
బవడముం బోలునధరబిం - బంబు రత్న
పంకజము లన నరుణప్ర - భలను గూర్చ,
వక్షమున శ్రీసతీమణి - వరలు చుండు
నిందిరాసుందరుని జేర - నెట్లు నేర్తు 6

సకలచేతనాచేతన - స్వామి యైన
శ్రీపతి ఫలం బొసంగగ - సిద్ధు డయ్యు
నేను సాధనాంతరముల - నెల్ల వదలి
వాని పరతంత్రతం బూని - పరగు చున్న
నిదివరకు నాకు ఫలితంబు - నిడక యుండె ;

నింకమీఁదట లభియించు - టెంతనిజమొ
యనుచు భయ మొందు చున్నాడ - ననవరతము 7

నాడు మాలి సుమాలి శ్రీ - నాథు జూచి
సింగముం గని నక్కలు - చెదరినట్లు
చెదరి పాతాళలోకంబు - జేరి డాగ
గరుడవాహన మెక్కి య - ద్దరికిఁ బోయి
వారి వధియించుపరమపా - వనుని నేను
నెపుడు గనులార గాంతునో - యెఱుగ నైతి 8

అతిబలిష్ఠుఁ డై దుష్టుఁ డై - యమరవైరి
యైన రావణునిం జంపి - యతనితమ్ము
డగు విభీషణు సామ్రాజ్య - మందఁజేసి
తల్లికిని సోదరులకు సం - తసము గూర్చ
బుడమి పాలించి వైకుంఠ - పురము చేరు
పరమపురుషుని దర్శన - భాగ్య మెపుడొ 9

పెండ్లి కనుచు మేనల్లుని - బిలుచుకంస
భూమిపతి జేరి చాణూర - ముష్టికులను
సంహరించియు గంసుఁ బీ - చం బడఁచియు
దుష్టులం జంపియును నాశ్రి - తు లగుపంచ
పాండవుల గాచు శ్రీకృష్ణ - పరమపావ
నుండు మానకు మోక్షం బిడ - కుండునొక్కొ 10

మనుజసింహు డై యలహిర - ణ్యుని వధించు
దేవదేవుని పదపద్మ - సేవ గోరి
యతులతప మాచరించు న - మ్మాళువారు
వ్రాయుదశకంబు నిద్దాని - భక్తి నెవరు
పఠన మొనరింత్రు వారికి - బరమపదము
నందు గలనిత్యభాగవ - తానురక్త
లైన యంగన లై కైంకర్య - మాచరింత్రు
చామరంబుల మంగళా - శాసనముల 11

సప్తమశతకము

సప్తమదశకము

(విశ్రాంతి)

బంధుజనులార ! వికసిత - పద్మము లన
దగినవస్తుద్వయంబు న - న్దగిలి సర్వ
దిక్కులను గానబడుచు బా - ధింప జొచ్చె ;
నాకు ప్రాణాపహరణం బొ - నర్ప వచ్చు
మృత్యుయుగ్మమొ లేక శ్రీ - కృష్ణుకనులొ
తెలిసికొనజాల కుంటిని - స్థిరము గాగ 1

చెలువలార! శ్రీకృష్ణునా - సికముసొబగు
మనమునం జేరి గల్పకం - బనగ లేత
చిగురుటాకనగా నగ్ని - శిఖల గొల్పి
నన్ను వేధించి దహియించు - చున్న దిపుడు;
వట్టిమాటల నిర్బంధ - పరుప నేల
పనికిమాలినమాటలు - ఫలము గలదె 2

మదర మాగిన ఫలమేమొ - మాత్రలార!
యట్లుగా కున్న బవడ మం - చనగ జెల్లు;
లేక శ్యామసుందరు డైన - శ్రీమనోహ
రాంగు సుందరబింబాధ - రంబొ యేమొ
యేది యై యుండునో యిది - యెరుగజాల;
గనుల సర్వత్ర నా కదే - గానిపించె
ప్రాణములు దీయుపనిమీద - వచ్చె ననగ 3

నాపయిం బడి యెదు రేగి, - నాతులార!
నన్ను జంపంగ వచ్చుబా - ణము లనంగ
దోచు శ్రీకృష్ణు కనుబొమల్; - దాపు జేరె
బాధపెట్టెడి వీని నె - ప్పగిది నోర్తు 4

అమ్మలార! శ్రీకృష్ణుబిం - బాధరంబు
చెంత బ్రసరించు తెల్లని - చిఱుతనగవు
మేఘముల బుట్టు తెల్లని - మెరుపువోలె

సురుచిరము లగు ముత్యంపు - సరులువోలె
నతిమనోహార మై ప్రాణ - మపహరించె;
దీని వదలునుపాయ మే - దేని గలదె 5

సుందరం బగు శ్రీపతి - శ్రోత్రయుగము
అబల లెచ్చట నున్నా ర - టంచు వెదకి
చిగురుటాకు లై నన్ను హిం - సింప బూనె;
సురవిరోధు లవ్వీనుల - సొబగు చూచి
మకరకుండలకాంతి సం - పదకు విరుగ,
నబల లాకుండలంబుల - యందమునకు
మోహవిభ్రాంతిలో బడి - మునుగుచుండ్రు 6

శుక్లపక్షాష్టమీచంద్రు - సోయగ మన
మోహపీడితులకు విష - మూలిక యన
నాచతుర్బాహు సర్వలో - కాధనాథు
నొసటిసొబగుల కే నెంత - నోచ నైతి 7

శుక్లపక్షాష్టమీచంద్రు - సోయగంబా
ప్రేమ పరవశత్వముచేత - బీడితు లగు
నంగనల కెల్ల విషమూలి - కౌషధంబా
యాచతుర్బాహు వదనది - వ్యాంబుజంబు
ప్రాణపీడన మొనరించి - బాధవెట్టె. 8

వానిసౌందర్యమునకు సం - పదల నిడెడి
కన్నుదమ్ములు నాసికా - కల్పలతయు
బవడమ్ముం బోలునధరబిం - బంబుకాంతి
మందహాస మై కనిపించు - మౌక్తికంబు
నిండుచంద్రుడో యన ముఖ - మండలంబు
నాభరణములై చక్కని - శోభ నింపె
నట్టితేజోమయంబు ము - ఖాబ్జ మయ్యొ
బాపి నగుటచే నన్నిట్లు - బాధపెట్టె 9

అందరకు నేను గనిపించు - నట్లు నిలిచి
యుండ నను మీరు భయపెట్టు - చుంటి రేల
పారిపోదు నటంచు గా - పాడ నేల
సర్వభువనంబులందు దే - జంబు నింపి
వ్యాప్తి చెందిన పరమపా - వనుకిరీట
మందు నామానసంబు ల - యంబు చెందె
అమ్మలార ! యింకేల నా - యూశ మీకు. 10

బ్రహ్మరుద్రాదులకు జూడ - వలనుపడని
పరమపురుషుని యవయవ - ప్రభల నిట్లు
వర్ణన మొనర్చి - నమ్మాళ్వు - వారు వ్రాయు
దశక మియ్యది యెవరు శ్ర - ద్ధను వహించి
పఠన మొనరింత్రు వారికి - బరమపదము
నందు గల నిత్యసూరుల - చంద మొప్పు. 11

స ప్త మ శ త క ము

అ ష్ట మ ద శ క ము

(ఆ శ్చ ర్య ము)

ఇల బరస్పరములును న - నేకములును
బలువిధంబులు నైన యీ - పాంచభౌతి
కములవలనను నిర్వాహ - కత్వ మూని
సర్వ ప్రాణికోటులకును - సకలవిధుల
జేరి యున్న నీయాశ్చర్య - చేష్టితముల
సందియము లేక తెలుపుమా - సారసాక్ష ! 1

చలువకాంతుల విలసిల్లు - చంద్రునకును
తీక్ష్ణకిరణము ల్బరపు నా - దిత్యునకును
మహిని సుఖదుఃఖముల గూర్చు - గ్రహములకును
గాఢ తేజంబునకు నంధ - కారమునకు
యశమునకు నపయశమున - కంతకునకు
ధర బరస్పర మౌవిరో - ధమున జెలగు
నఖిలవస్తువులకు నంత - రాత్మ వగుచు
నంచితవిధంబున న్నడ - పించు చున్న
స్వామి! నీచేష్టితంబు లా - శ్చర్యదములు 2

చిత్రగతుల సారథ్యంబు - చేసినావు
పరహరం బగు చక్రంబు - బట్టినావు

యుగయుగంబుల భువనంబు - లుద్ధరించి
యెన్నియో రీతులను నిర్వ - హించినావు
సర్వసమయంబులను విల - క్షణము లగుచు
వేరువే రగు సద్వస్తు - వితతికెల్ల
మానుషాదిస్వరూపసం - పదలకెల్ల
నాత్మవస్తువులకు నెల్ల - నంతరాత్మ
వగుచు ననుభవించుచు నోల - లాడినావు
ఇట్టియాశ్చర్యశక్తి నా - కెరుగ నగునె 3

నిత్యములు ననిత్యంబులై - నిలిచి యున్న
సకలచేతనాచేతన - జాలమునకు
నండ వగుచును నిర్వాహ - కుండ వగుచు,
క్షీరసాగరమున జేరి - శేషశయన
మందు శయనించి జగముల - యం దనుగ్ర
హంబు వహియించి తద్రక్ష - ణార్థ మైన
తలపుతో యోజన నొనర్చు - జలజనాభ!
ఏయుపాయంబులో యివి - యెరుగ నగునె 4

పారదోలి యవిద్యాది - బంధములను
నీ కధీనంబుగా నన్ను - స్వీకరించి
ప్రాణముగ జీవునకు శరీ - రంబునకును
నిలిచి ప్రళయకార్యంబును - నిర్వహించి

జగములకు సృష్టికర్త వై - జ్ఞానులైన
యనఘులంగూడ సంసార - మందు ద్రోసి
యద్భుతాశ్చర్యకార్యంబు - లాచరించు
తులసిమాలలస్వామి ! నీ - యలఘువిధుల
నెన్నటికి గాని నాబోంట్ల - కెరుగ వశమె 5

పుణ్యపాపంబులకు సుఖ - మునకు దుఃఖ
మునకు జయమున కపజయ - మునకు స్మరణ
మునకు విస్మరణమునకు - భువనమందు
గలుగు శీతోష్ణములకును - కర్త వగుచు
నిర్వహించెదు స్వామి! నీ - నేర్పెరుంగ
శక్యమే మమ్ముబోంట్లకు - సారసాక్ష! 6

ఓ శ్రియఃపతి! జనముల - కుర్వియందు
మది కహంకారము లొసంగి - మమత నొసగి
గర్వము నొసంగి తృష్ణల - గలుగజేసి
బాధవెట్టిన నీ కేమి - ఫలము గలుగు
నిదియు నొకరీతిలీల యం - చెద దలంతు 7

స్వామి యీసప్తభువనము - లంతరించి
సృష్టి యొనరించి ప్రళయంబు - చేసి మరల
వాని రక్షించు చుండు స్వ - భావ మిట్టి
దని వచింపగ నెవ్వని - కగును దేవ!
చెప్పుమీ నాకు నీయిట్టి - చిన్నెలెల్ల 8

అయ్యా! శ్రీకృష్ణ! కర్మేంద్రి - యములచేత
మరియు జ్ఞానేంద్రియములచే - నిరత మనుభ
వింప బడుచున్న శబ్దాది - విషయసమితి
కీవె నిర్వాహకుండవు - గావె దేవ!
సూక్ష్మమున నిన్ను మించువ - స్తువులు గలవె 9

తోయజంబుల గట్టిన - తులసిమాల
భూషణంబుగ ధరియించు - పుష్పగాత్ర!
స్థూలవస్తుజాతమునకు - సూక్ష్మవస్తు
జాతమున కంతరాత్మ వై - సర్వజగతి
ననుభవింతువు నీ కంత - రాత్మ లేక;
వేద మీరీతి నినుగూర్చి - విస్తరించె
నీమహత్త్వంబు సుంత వ - ర్ణింప నగును
గాని పూర్ణంబుగా జెప్ప - గల్గు టెట్లు 10

ఎంతయేని పరిచ్ఛిన్న - మెరుగనట్టి
పరమపురుషుని విషయమై - తిరుపురంబు
మాని శేఖరు డైన న - మ్మాళువారు
వ్రాసి యుంచిన యీపది - పాశురముల
భక్తి బఠియించుకొనుచుండు - భవ్యగుణుల
కోర్కులకు ఫలసిద్ధి చే - కూరగలదు 11

సప్తమశతకము

నవమదశకము

(గ్రంథరచనాభాగ్యదానమునకు కృతజ్ఞత)

ఎల్లయప్పుడు జ్ఞానంబు - నెడల బోక
యెప్పుడో యొకనాడు నీ - యుత్తమత్వ
మెరిగి కొనియాడు నావంటి - మొరకువాని
కుత్తమ జ్ఞానసంపద - లొందజేసి
నీయనుగ్రహ మిడె తిరు - వాయిమొళిని
వ్రాయజేసినయట్టి నీ - పరమదయకు
నాకృతజ్ఞత నెట్లు గా - నంగ జేతు 1

అంతరాత్మవై బ్రహ్మాదు - లందు నిలిచి
వా రొనర్చినట్లుగనె స - ర్వంబు సృష్టి
చేసి వారిపేరు ప్రసిద్ధి - చేసినట్లు,
నీకటాక్షంబు నాయందు - నిల్పి నిల్పి
తుదకు నాయాత్మ నొక్క-వ - స్తువుగ జేసి
మొదలనే నాకు తిరువాయి - మొళిని నేర్పి
నీవె దానిని రచియించి - నే నొనర్చి
నట్లు లోకప్రసిద్ధం బొ - నర్చి తౌర
ఇందు కేమిప్రత్యుపకార - మే దలంతు 2

నీవె నాజిహ్వాయం దహ - ర్నిశలు నిల్చి
భ క్తకోటులు నీకీ ర్తి - పాడునట్లు
పాడి యానందమున నోల - లాడునట్లు
పు స్తకంబుగ దిరువాయి - మొళ్లిని బల్కి
నిశ్చయపు గ్రంథక ర్తవు - నీవె యగుట
నే నెరుంగ గటాక్షించు - నీరజాక్ష!
యీామహోపకారంబు నే - నెట్లు మరతు 3

నన్ను నీచుం డనక సాధ - నముఁగ జేసి
లలితకవితాచమత్కృతి - రాణ దనర
ముద్దులం గుల్కు తిరువాయి - మొళ్లిని వ్రాయ
జేసి నాపాపములు నన్ను - బాసి పోవు
న ట్లొనర్చిన శ్రీమనో - హరుని కృపను
నెట్లు మరవంగ నేర్తు నే - నెన్నటికిని 4

సకలకల్యాణగుణముల - స్వామి వైన
నీచరిత్రంబు వర్ణింప - నేర్పు లేని
నన్ను దిరువాయిమొళ్లి వ్రాయు - న ట్లొనర్చి
ధరణి నయ్యది సుప్రసి - ద్ధంబు గాగ
నిల గటాక్షించినట్టి సు - హృత్స్వభావ
మెంతమహిమాన్వితంబొ నా - కెరుగ దరమె 5

మధురకవితాచమత్కృతి - మానసీయు
లైన వ్యాసవాల్మీకి మ - హర్షు లుండ

నిట్టిపని వారిచేత జే - యించు కొనక
పరమపదచక్రవర్తి నా - పైని ప్రేమ
బూని నాచేత దిరువాయి - మొళ్ళిని నేడు
గల్పిత మొనర్చె దనకటా - క్షంబు దెలియ 6

తనకు జెలగు సర్వైశ్వర్య - సంపదలును
నాసలుప గల్గు మంగళా - శాసనమున
సఫల మగు నంచు నాపాప - సంచయమును
బోవగా జేసి తిరువాయి - మొళ్ళికి నన్ను
గ్రంథకర్త నొనర్చిన - కమలనాభు
నళిననేత్రు శ్రీవైకుంఠ - నాథు విషయ
మెంతస్తోత్రం బొనర్చిన - నంతయేని
వానియుపకారఋణము తీ - ర్పంగ నగునె 7

నావలన దాను స్తోత్రగా - నంబు వడసి
పరమసౌశీల్యగుణమును - బడయఁకొఱకు
జ్ఞానహీనుడ నగునాకు - జ్ఞాన మిచ్చి
యిప్పుడు తిరువాయిమొళ్ళిని వ్రా - యించినట్టి
శ్రీమనోనాథునతులసౌ - శీల్యగుణము
సకల భాగవతులతోడ - సంప్రతించి
పొగడుకొనినను దృప్తి పెం - పొంద గలదె 8

జ్ఞానహీనుండ నగునన్ను - జ్ఞాని గాఁగ
జేసి తనవిషయంబును - శిష్టరీతి

బాశురముల సహస్రంబు - వ్రాయజేయు
కంజనేత్రున కొకయుప - కార మగునె
వాని కల్యాణసుగుణసం - పదల నెపుడు
మదిని స్మరియించుకొనిసంత - మాత్రముననె 9

వనజనేత్రుని యుపకార - మునకు దగిన
బదులుబహుమాన మొందు నె - మ్మదిని దలచి
సర్వలక్షణసంపన్న - స్వప్రకాశ
మైన నాయాత్మ కానుక-గా - నమరు ననిన;
నదియు నవ్వాని స్వత్వమే - యగుటవలన
నట్టికార్యంబు నిష్ఫలం - బగును గాదె ;
తగినవస్తువు వేరొండు - దగుల దాయె 10

ప్రాప్యమును బ్రాపకంబు శ్రీ - పతి యటంచు
నెల్లయప్పుడు మనమునం - దెంచుచుండు
పరమసన్మని సమ్మాళు - వారు వ్రాయు
పాశురంబులం దీపది - పఠన మెవరు
చేసినను వార లీభువి - శిష్టు లగుచు
నతులరీతి బ్రహ్మానంద - మనుభవింత్రు 11

స ప్త మ శ త క ము

ద శ మ ద శ క ము

(తి రు వా ర ణ్వి శై)

చక్కదనములచుక్క యా - సరసిజాక్షి
యైన శ్రీసతీమణితోడ - నతులసౌఖ్య
మనుభవించెడు సర్వలో - కాధినాథు
డిపుడు తిరువాయిమొళి విన - నిచ్చ జెంది
రమ్య మౌతిరువారన్వి - శై పురమున
వచ్చి వసియించు చున్నాడు; - వాని గాంచి
నానమస్కారనిధు లర్ప - ణం బొనర్ప
సమయ మెప్పుడు గల్గునో - సమ్మదముగ 1.

అఖిలలోకంబులకును రెం - డడుగు లిడుచు
గొల్చి నిల్చినవామన - కోవిదుండు
పుడమి కరుదెంచి ప్రాకార - పూర్ణమహిమ
రమ్య మౌ తిరువారన్వి - శై పురమున
వాస మొనరించు చున్నాడు; - వాని దివ్య
దర్శన మొనర్చి మంచిగం - ధంబుతోడ
దులసితోడ బువ్వులతోడ - జలముతోడ
నిర్మలం బగుమదితోడ - నే బ్రదక్షి

ణముగ జనుదెంచి దండప్ర - ణామ మాచ
రించు టెప్పుడో నెమ్మది - నించువేడ్క 2

గరుడవాహనారూఢు డౌ - పరమపురుషు
నకును వేదవేదాంగగా - నంబునకును
గాపురము దిరువారన్వి - శై పురంబు ;
అట్టి దివ్యదేశంబునం - దలరు చున్న
యబ్జనాభుని దివ్య - పాదారవింద
దర్శన మొనర్చు టెప్పుడో - తనివి దీర 3

చెరకుదోటలచేతను - జెట్లచేత
జలసమృద్ధ భూములచేత - నలరుచుండు
రమ్య మా తిరువారన్వి - శై పురమున
వెలయు త్రైలోక్యనాథుని - విషయచింత
నంబు నిచ్చటనుండి య - నారతంబు
చేయు చుందము మనముల - చేటు వోవ 4

సర్వదా వాని శ్రీపాద - సరసిజముల
మనమునందును స్థాపించి - మనెడువిధము
వైష్ణవోత్తము లందఱు - యొద్ద నాకు
గృప యొనర్చిన స్వామి శ్రీ - కృష్ణమూర్తి
కాపుర మొనర్చు వాళన్వి - శై పురమున

వాని కల్యాణగుణముల - వర్ణనంబు
చేయ సర్వదోషములు న - శించి చనును 5

భాగవతులార! దా స్వయం - వరమునందు
రుక్మి కవమాన మొనరించి - రుక్మిణిని వి
వాహ మొనరించు నాడుహ్వా - ద్వల్లభుండు
కాపురము చేయు వాళన్వి - లై పురంబు
నాశ్రయించిన-దో మన - కఖిలపాప
మోక్ష మగు; దదాశ్రయం - బును గనుండు 6

ప్రాప్య మా తిరువారన్వి - లై పురంబె
నాకు దోచు శ్రీవైకుంఠ - నగర మనుచు;
నందు గలవాడు నాస్వామి - యగుటగాక
నిత్యసూరులకుంగూడ - నేత యయ్యె;
బాణపుర మేగి యీశ్వరు - ప్రాపు బొంది
ఘోరయుద్ధం బొనర్చిన - క్రూరరాక్ష
సాధిపతి నోర్చి బాహుస - హస్రఖండ
నం బొనర్చిన శ్రీసతీ - నాథుకంటె
వేరుశరణంబునకు మీరు - వెదక నేల 7

పెనుమొసలిచేత బాధంబు - పీల్వబడిన
వేళ గరిరాజు దీను డై - వేడుకొనగ
జలచరమును జక్రంబుచే - సంహరించి

భక్తునకు మోక్షమును గూర్చు - పరమపురుషు
వాస మైన వారన్విళ్లై - పట్టణమున
కరిగి భక్తి ప్రదక్షిణం - బాచరింప
సర్వదుఃఖంబులకును నా - శంబు గల్గు 8

నిత్యసూరులు వాక్కుల - నెమ్మనముల
గానముల స్తోత్ర మొనరించు - కమలనేత్రు
కాపురం బైన వాళ్విన్వి - ళ్లై పురమును,
నఖిలపాపవినాశనం - బైనపిదప
నమర గల్గెడి పరమప - దమును, రెంటి
దలప, నామది పరమప - దమ్మును విడిచి
నడచు వ్వాళ్విన్విళ్లై పట్ట - ణంబు దెసకె 9

గుంపులుగ గూడి వైష్ణవ - కోటి గడగి
మనమునను వాక్కునను కాయ - మునను స్వామి
సేవ లొనరించు వాళ్విన్వి - ళ్లై వరపుర
మేగ గోరెదు నామన - స్సెల్ల యపుడు ;
వేరుదివ్యస్థలంబును - గోరదాయె ;
ఇట్టి నావిషయంబు ప - శ్వేశ్వరుండు
అంతయు నెరుంగు సర్వజ్ఞు - డగుటవలన 10

సర్వలోకాధినాథు డా - సరసిజాక్షు
డొక్కరుడు దక్క రక్షకుం - డొక్కరుండు

లే డటంచు బూర్ణముగ నె - రింగియున్న
పరమభక్తు డౌ నమ్మాళ్వు - వారు వ్రాయు
పాశురసహస్ర సంఖ్య నీ - పది యొవండు
భక్తి బఠియించు నట్టి సౌ - భాగ్యపరుని
నిత్యసూరులు స్తుతియింత్రు - నెమ్మనముల 11

శ్రీ ము ఖ సూ క్తి

అ ష్ట మ శ త క ము

ప్ర థ మ ద శ క ము

(ద ర్శ నా భి లా ష)

శ్రీనీళా భూసతులు నిన్ను - జేరి గొలువ
నిత్యసూరిబృందంబులు - నిలిచి యుండ
ముజ్జగంబుల బాలించు - మూర్తి నీవ

* * *

అబ్జనేత్రద్వయంబు బిం - బాధరంబు
నీలరత్నంపుగాంతుల - నేలుమేను
ప్రాణవల్లభ ! నాకు ల - భ్యములు గాక
బాధ గలిగించె నత్యంత - పాపి నగుట ;
కడలి చిలికినదేవ ! భో - గ్యస్వరూప !
తలపునకు వచ్చురూపము - ల్దాల్చుస్వామి !
పరమదయ నాకు దర్శన - భాగ్య మిమ్ము 1

ప్రాణనాయక ! నీపొందు - బడయ గోరి
బిగ్గరగ బేరుపేరిట - బిలిచి బిలిచి
కంటికన్నీరు ప్రవహించి - కాల్వలాయె ;

కాని నిను జూచుభాగ్యంబు - గాన నైతి
నామములమాత్రమే స్మర - ణం బొనర్చు
భాగ్య మిచ్చితి వింకాక - బరమపురుష !

* * *

రామభూపాల ! యదుకుల - రాజతనయ !
కంజదళనేత్ర ! యాశ్రిత - కల్పవృక్ష !
ఆశ్రితావన ! పరమభో - గ్యస్వరూప !
ఘోణి యై జగంబుల నెత్తి - కొనిన దేవ !
నన్ను బ్రోవుమీ నీదర్శ - నం బొసంగి. 2

నందునకును యశోద కా - నంద మొప్ప
జిహ్వాలాసము ల్రుచి చూపు - చిన్నిస్వామి !
ఎంతపాపిష్ఠినో నేను - సుంత యైన
దనివి దీరంగ నిన్ను బొం - దంగ నైతి ;
నీపదము లాశ్రయించిన - నిఖిలజనుల
శత్రు వైనహిరణ్యరా - క్షసుని గోళ్ల
జీల్చి వైచిన శ్రీనార - సింహా ! నన్ను
బ్రోచి దర్శనం బియ్యక - పోతివేని
మహిని నిను భక్తు లెట్లు న - మ్మంగ గలరు 3

భారతావని బాండవ - భారమును వ
హించి సేనలనెల్ల జం - పించుదేవ !

అమరకోటికి సంరక్ష - ణామృతంబ!
రాక్షసానీకమునకు హా - లాహలంబ!
పరమపాపిష్ఠి నైననా - ప్రాణనాథ!
కావుకావని యేడ్చున - న్గావ కుంట
నాశ్రితావనపరతంత్రు - డనుప్రసిద్ధి
సంశయాస్పద మాయె నీ - చర్య చూడ 4

ప్రాణనాథ! జగత్తును - బయలుపరచి
ప్రళయకాలాన దానికి - రక్ష నొసగి
బలిని బంధింప నద్దాని - గొలత వెట్టి
దేవతల నమృతంబునం - దృప్తి చేసి
సేతువుం గట్టి పోరాడి - సీత దెచ్చి
యఖిలభూతంబులకు నంత - రాత్మ వగుచు
సర్వజగముల బాలించు - స్వామి! యింక
నే నెచటి కేగి నిను బొంద - నేర్తునొక్కొ 5

నన్ను బాలించునామనో - నాథ! నీవు
సప్తలోకంబులకె గాక - సర్వదేవ
తలకు దత్త్వంబులకును జీ - వులకు బ్రభువ
వగుచు నిర్వహింతువు వాని - ననవరతము;
అట్టివానిని బొంద నా - కలవి యగునె
నీకటాక్షంబు లే కెట్లు - నేర్తునొక్కొ 6

పాలవంటివాడ ! - పాలలో దీసిన
ఘృతమువంటివాడ ! - ఘృతమునందు
గలుగురసమువోలె - గమనీయ మగువాడ !
యమృతసముడ ! మరియు - నమృతమయుడ !

* * *

అఖిలవస్తుశేషి - వని యెంచి తీన్నాళ్లు
నిట్లు నన్ను విడుచు - టెరుగ నైతి ;
నాకు రక్ష నీ వొ - నర్ప జాలమి నేడు
సర్వశేషి వనుట - సందియంబు 7

శత్రుసంహరణంబును - సాధురక్ష
ణం బొనర్పంగ బాలసం - ద్రంబునందు
శేషశయనం బొనర్చెదు - చిత్స్వరూప !

* * *

నేను నాశరీరంబు నా - మానసంబు
వాక్కుతోగూడ నీకు స్వ - త్వములు గాగ,
నకట నే నెట్టు లింక ని - న్నాశ్రయింప
నేర్తు స్వాతంత్ర్య మనునది - నిర్వహించి 8

పరమపద మైన మరియును - నరక మైన
రెండు నీకు విభూతు లై - యుండు గాన
నాకు రెండును సరిసమా - నంబులె యగు ;

నేను నీవాడ నౌట న - న్నియును నీవి
భూతులై యుంట నొండొండు - పోల కున్నె!

* * *

ఐన సంసారమం దున్న - యట్టినాకు
శేష శేషిపదజ్ఞాన - సిద్ధి గలుగు
టరుదు గావున బంధంబు - లవల ద్రోసి
పరమపదము గటాక్షింపు - ప్రాణనాథ 9

ఓ సహస్రశీర్ష ! - యో పురుషోత్తమా !
యో సహస్రనేత్ర ! - యో సహస్ర
పాణి ! యో సహస్ర - పాదపంకేరుహా !
యో సహస్రనామ ! - యో మహాత్మ !

* * *

నిన్ను జూడ గంటి ; - నీపదంబుల గొంటి ;
నఖిలసౌఖ్యపదవు - లంద గంటి ;
సత్యరూప ! నీకు - ప్రత్యుపకారార్థ
మిదె మదాత్మ ప్రీతి - నిచ్చుకొంటి 10

బ్రహ్మ మొదలు చీమ - పర్యంతముగ స్వామి
యైన పరమపురుషు - నందుభక్తి
సలిపి వ్రాయునట్టి - శతకోపు నీదశ
కము పఠించునరుడు - గాంచు ముక్తి 11

అష్టమశతకము

ద్వితీయదశకము

(తిరుకుడంందాపురశేషశాయి)

కంకణధ్వని విలసిల్లు - కాంతలార!
శత్రుబృంద మాతల్లుల - సరస నాయ
వస్థ వచియింప గడుసిగ్గు - పడుట వలన
నెట్లు వచియింతునా యని - యెద దలంతు
గాని దగువచనంబుల - గాన నైతి;

* * *

చురుకుచూపుల గరుడుని - యరద మెక్క
స్వామి శ్రీవేంకటాచల - పతిని గోరి
వెడలి సౌందర్యమును గొల్ల - పెట్టుకొంటి
కరములం జారిపోయెను - గంకణములు
ఘనకుచంబులు శుష్కించి - కరగిపోయె 1

వచ్చి వరమును యాచించి - పడయ దగిన
వారలగు సఖీమణులరు - మీర లయ్యె
నీయవస్థను మీకు నే - నె ల్లెఱుంగ
బల్క గలనొక్కొ నే నతి - పాపి నగుట;

* * *

గరవు దీరంగ గన్నుల - గాంచ దగిన
రమ్యకాంతుల బరపునే - త్రములవాడు
నాగుణంబుల దొంగిలి - దాగువాడు
దేవతలకెల్ల స్వామి నా - దివ్యమూర్తి
అట్టి సర్వేశ్వరుడు కంటి - కండెనేని
నాకరంబుల బట్టి నా - కంకణముల
నాగుణంబుల దెచ్చుకో - నంగ దలచి
యెంత జూచిన గనరాడు - సుంత యైన 2

మేఘనీలమణిం బోలు - మేనికాంతి
జెలగు శ్రీకృష్ణు డిటు వచ్చి - వలపు చూపి
నాకరంబుల గలకంక - ణములతోడ
జెలువమునుంగూడ నపహరిం - చినది మొదలు
వానివెనువెంట దిరుగంగ - వలపి వచ్చె
ధరణిలోన జనాపవా - దంబు గలుగ

* * *

సుందరాంగనలార ! యీ - మందభాగ్య
కేమిగతి యింక, సిగ్గుచే - నేమి గలుగు ;
కాల మున్నంతవరకు న - క్కమలధవుని
విడుతునో చూడుడీ మీరు - విస్మయముగ 3

ధ్వజములం బొల్చు సౌధాగ్ర - భాగములకు

సుందరవనాంతరంబుల - సొబగులకును
గాపురం బగు తిరుకుడం - దాపురంబు
నందు వెలసిన శ్రీసుంద - రాంగు జూచి
నవ్యకమనీయ మగువాని - నడక చూచి
యాత డెక్కెడుపక్షివా - హనము జూచి
శత్రుభీకర మగుసుద - ర్శనము చూచి
వెడలి తిరిగితి వానితో - వేడుకలకు ;

* * *

నాశరీరంబు నాకంక - ణంబు మాన
సంబు నాదిగా గలుగున - ర్వంబు నపహ
రించె నతడు నవ్వులపున - ముంచి నైచి

* * *

భూషణాలంకృతల రగు - పొలతులందు
మోడిచేతులతో నిట్టు - లుండ జేసె
జ్ఞానవతులందు మానస - హీన జేసె
ఇంక మీాదట నే నియ్య - నేమి గలదు 4

ఎంతజ్ఞానాధికుల కేని - యిట్టివా డ
టంచు ధ్యానించుటకుగూడ - నలవి గాదు
అట్టి యఖిలలోకై కన - ర్వాత్మకుండు
చక్రహస్తుండు సౌందర్య - సాగరుండు
దివ్యతేజోమయుండు వం - దితగుణుండు

వానిరాకలు మనచేతి - లోనివనుతె
తద్విమర్శన మొనరింప - దగదు తగదు 5
పుష్పయుక్తలతాకుంజ - పూరితంబు
సస్యగాంభీర్య శోభి వి - స్ఫారితంబు
ధాన్యపాత్రంబు తిరుకుడం - దాపురంబు
నందు నేత్రనిమీలితా - నందమూర్తి
యగుచు శయనం బొనర్చు స - ర్వాత్మకుండు
మాటలోపల నడగెడు - మహితగుణుడు
అమరకోటి కైనను సంశ - యాస్పదుండు
అట్టివా డయ్యొ నాచెల్వ - మపహరించి
లలిత సౌరభ తులసీద - ళంబు నైన
విసరివేయడు నే నెంత - వేడికొనిన ;
ఇం కెవరి జేరి నాదుఃఖ - మిట్టి దనుచు
బిగ్గరగ నార్చి నే మొర - పెట్టుకొందు. 6
ఆశ్రితావనపరతంత్రు - డతులపాప
హరుడు సుందరకేశపా - శాన్వితుండు
సర్వశేషి యాసౌలభ్య - సార్వభౌము
డబ్ధికన్యామనోహరుం - డనుచు నార్చు
నన్ను విడనాడి, తనదర్శ - నంబు నిడక
పాప మని యొక్క గురు తైన - జూప డాయె ;

* * *

ఏలకులువోలె బరిమళం - బెసగు చున్న
పుష్పముల నింపి తురుము కొ - ప్పూల జెలంగు
తల్లులార! నాప్రేమంపు - దన్వులార!
కార్య మెయ్యది నే నెంత - కాల మైన
నతని సేవింప కుండ వే - రడుగు వెట్ట;
మీకు సంబంధ మేల యీ - వ్యాకులమున
హాయిగా మీరు మీయింట్ల - కరుగరమ్మ 7

చేతు లారంగ బెంచిన - చిలుకలార!
నెమలులార! కోకిలలార! - నిలువు డింక
వదలి నాతోడి సర్వసం - బంధములను;
ఆజగన్మోహనుండు నా - యండ జేరి
యపహరించె నాసౌందర్య - మాది గాగ
గంకణములను మానస - పంకజమును

* * *

దగ్గరకు వచ్చె వైకుంఠ - దర్శనంబు
క్షీరవారధి మిక్కిలి - చేరు వాయె
శ్రీధవుని పర్వతము చెంత - జేరె; కాని

* * *

వాసనలతోడ సంసార - బంధములను
వదలినం గాని కలుగదు - స్వామిసేవ 8

బలిని బంధించి పుడమి దే - వతల కొసగ
బ్రాహ్మణబ్రహ్మచారి రూ - పంబు దాల్చి
పిదప బ్రహ్మాండముగ మేను - పెంచునాటి
మోహనాకార సౌందర్య - మున నిమగ్న
నగుట నాగుణంబులు పోయి - యగడుపడితి ;
ఇపుడు పోగొట్టుకొనుట కిం - కేమి గలదు 9

నన్ను విడనాడి పరుగె త్తి - నాసనంబు,
చంద్రసూర్యుల ధరియించు - సాంద్రనీల
భూధరాకార మన శంఖ - మును సుదర్శ
నంబు నిరుగెడలం దాల్చు - నంబుజాక్షు
పాదపద్మములను జేరి - పట్టుకొనియె

* * *

ఇంక మీ రెంత చెప్పిన - నేమి ఫలము 10

శ్రీపదంబులపై నాస - చిగురు లెత్త
బాపసంగంబులెల్ల స - వాసనలు గ
వదలి శ్రీకృష్ణపదపద్మ - భ క్తి బ్రాయు
దశక మియ్యది ; యెవరు శ్ర - ద్ధను వహించి
యభ్యసించెద రట్టి భ - క్తాగ్రగణ్యు
లందు నిందును బూర్ణ త్వ - మందు చుంద్రు 11

అష్టమశతకము

తృతీయదశకము

(సర్వేశ్వరుని కపాయభయము)

త్రిభువనంబులయం దున్న - దేవమర్త్య
రాక్షసాదులు చేయుప్రా - ర్థనల, నీదు
జ్ఞానబలశక్తి గుణముల - స్తవ మొనర్చి
నిన్ను దమరక్షకుని గాగ - నెన్నుకొనిరి ;
శ్రీనిళాభూసతులు నీదు - చెంత జేరి
పురుషకార మొనర్చెదు - పోలతు లనిరి ;
శంఖచక్రగదా దివ్య - సాధనములు
దండనార్హులకోర కాయు - ధంబు లనిరి

* * *

అకట యెంతటి దురదృష్టు - లట్టివారు
సహజ సౌందర్యలావణ్య - సౌకుమార్య
ములను హర్షించి కొనియాడ - గలుగరైరి 1.

నాల్గువేదము ల్ప్రతిపాద - నం బొనర్చు
క్షుద్రపురుషార్థములవంక - జూపు లిడక,
యరిభయంకర సంహార - సాధన మగు
చక్రమును ధరియించెడి - సరసిజాక్షు

దాస్యమున, జన్మమరణవా - ర్ధక్యదశల
వలన గలిగెడిబాధలు - దొలగె మనకు 2

అకట శ్రీపతి పుడమియం - దవతరించు
సమయమున నిత్యసూరు లా - శ్చర్య మంది
యభినుతించిరి సౌశీల్య - మతనిదె యని;
బద్ధజీవులు గర్మసం - బంధు లగుట
గార్యపరతంత్రు లైరి దుః - ఖముల మునిగి

* * *

కనుక కైంకర్యపరులు లే - కునికి దానె
శంఖచక్రాదిసాధన - సమితినెల్ల
మోసికొని వచ్చి పుడమిలో - బుట్టవలసె;
అట్టితరి నే నచట నుండ - నైతి గాదె
ఉన్నచో నాకు కైంకర్య - మొదవి యుండు 3

జగములను మ్రింగి వటపత్ర - శాయి వగుచు
క్షీరవారిధి శయనించు - శిశుస్వరూప
ధారి! నీసాహసము నేను - దలచినపుడు
భయముచే నామనంబు గం - పంబు నొంది
క్షణ మొకయుగంబుగా మది - గాంచు చుండు 4

దేవ! శ్రీతిరుక్కోళూరు - దివ్యపురము
నందు శ్రీతిరుప్పుళిగుడి - యందు శయన

మండుటకు గారణం బేమ - టందునయ్య ;
రావణుని సంహారించిన - శ్రమమొ లేక
గుజ్జుబాలుడవై భూమి - గొల్చు శ్రమమొ 5

నిత్యసూరుల నేలెడు - సత్యమూర్తి
శంఖచక్రగదాదివ్య - సాధనుండు
పరమపద మేలు శ్రీసతీ - ప్రభువరుండు
మానుషాజ్ఞానములనెల్ల - మాన్ప నెంచి
శత్రుభూయిష్ఠ మైనభూ - చక్రమందు
నవతరించుట దలప భ - యంబు గలిగె 6

తిరునగరియందు దిరుపరి - సరమునందు
స్వామిసేవకు జనుపుణ్య - జన్ములార !
లక్ష్మి నెప్పుడు వక్షస్థ - లమున దాల్చి
శంఖచక్రాదిసాధన - సంయుతు డగు
పరమపురుషునికడ కేగి - నిరతభక్తి
సకలవిధసేవలం జేయ - సంతసించు
దాసు డొకడు నీప్రక్క - సంతతనిమగ్ను
డగుచు సర్వదా నిలుచుండు - నని వచింప
కేల విడనాడితిరి నన్ను - నీవిధముగ 7

వామనుడ వౌచు భూమి న - వక్రరీతి
బాదములతోడ గొలిచిన - పరమపురుష !

రత్నభూషణమణిమయా - లంకృతముగ
వెలుగు నీదివ్యపాదార - విందయుగము
నందు కైంకర్య మొనరించు - నట్టిభాగ్య
మెప్పు డీపాపజన్మున - కిత్తువొక్కొ 8

బ్రహ్మరుద్రాదిసురుల కె - వ్వరికి గాని
నీమహిమ మెరుగ శక్యంబె - నీరజాక్ష!
నీగుణంబులలో జిక్కి - నేను గూడ
బ్రేమ నీనామముల నుచ్చ - రించుచుంటి;
అంతియే గాని నీస్వరూ - పాతిశయము
దగినరీతిని గొనియాడ - నగునె నాకు 9

నిత్యులును ముక్తులును సదా - నిన్ను జేరి
సనకు డాదిమహాప్రాజ్ఞ - సమితి గూడి
సలుపుదురు గాదె మంగళా - శాసనంబు,
లట్టు లుండగ నాబోటి - యనద చేయు
మంగళాశాసన మ దెంత - మాత్రమొక్కొ;
సర్వదృష్టిదోషంబు లా - సత్పురుషుల
మంగళాశాసనముచేత - మాయుగాదె 10

దృష్టిదోషంబు గల్గునో - దేవదేవు
సౌకుమార్యాది సద్గుణ - సంపదలకు
నని భయంపడి వగచున - మ్మాళువారి

పద్యములవేయిలోను నీ - పదిని భక్తి
బరన మొనరించి స్మరియించు - వారికెల్ల
జన్మబంధము ల్లేనిమో - క్షంబు గల్గు 11

అష్టమ శతకము

చతుర్థ దశకము

(తిరుచెరంగూరునం దవతరించిన మూర్తి)

మదజలంబులు ప్రవహించు - మత్తగజము
జంప మావటివానిపై - చం బడంచి
బలిమి జాణూరముష్టికా - దుల వధించి
తోడిరాజులు వెనుదీయ - మేడ నున్న
కంసు సంహార మొనరించి - కడగివచ్చి
తిరుచితా రనుపుణ్యన - దీసమీప
మందు దిరుచెరుంగూరు దే - వాలయమున
గ్రాలుశ్రీకృష్ణుడే మాకు - రక్షకుండు 1

ప్రాప్తజనులకు బ్రాప్యుండు - ప్రాపకుండు
నమరులెల్లరకును స్వామి - యమృతమయుడు,
త్రిజగముల గని రక్షించి - తినెడివాడు,
బ్రహ్మ విష్ణు రుద్ర స్వరూ - పములవాడు

అఖిలమున కంతరాత్మ మై - నట్టివాడు,
అతిమనోహరరామణీ - యకముతోడ
జెలగు తిరుచెరంగూరునం - జేరియున్న
తిరుచిత్తార్తీరమందలి - దివ్యమూర్తి,
సర్వకారణు డైననా - స్వామి గాక
మరియొకడు రక్ష యగునొకో - మనకు నెపుడు 2

భూమి గొల్చుత్రివిక్రమ - మూర్తి యతడు
దేవతలను రక్షించిన - దివ్యమూర్తి
క్రూరపాపంబులం బోవ - గొట్టి నన్ను
బాలనం బొనరించిన - ప్రభువరుండు
తిరుచెరంగూర్పురంబున - బరగుచున్న
తిరుచిత్తార్నది పశ్చిమ - తీరమందు
వెలసియుండెడి; యవ్వాని - విమలపాద
కమలములె నా కుపాయంబు - గా దలంతు 3

మూడులోకంబులును నిండి - పోవ బెరుగు
వామనబ్రహ్మచారి నా - స్వామి కాడె;
అలల ఘోషించుసాగరం - బందు మునిగి
కవ్వమై దాని జిలికిన - ఘనబలుండు
రత్నకాంతుల విలసిల్లు - రమ్యమూర్తి
సుందరము లగు ఫలవృక్ష - బృందములకు

కోటగా నున్న తిరుచెరం - గూరునందు
వెలసి యందలిజనులు సే - వించునట్టు
లవతరించిన స్వామి ప - దాబ్జములనె
నే నుపాయంబుగా నెంతు - నెమ్మనమున 4

ఇతర దేశంబులందు స - ర్వేశ్వరుండు
చేరియున్నను తిరుచెరం - గూరుమూర్తి
వదలి వేరొక్కయెడకు బో - వదు మనంబు ;
విష్ణుభక్తులు సర్వదా - వ్రేల్చుచుండు
యజ్ఞశాలల కాస్థాన - మై చెలంగు
తిరుచెరంగూరు ప్రాప్య మై - పరగునాకు 5

నిత్యసూరులకును నాథు - సత్య బంధు
వగుచు దనకును దనమహ - త్త్వం బెరుంగ
వలనుపడనిఘనుండు స - ర్వజ్ఞమూర్తి
క్షీరవారాబ్ధిశయనుండు - శేషశాయి

* * *

అట్టి పురుషోత్తముని హృద - యాంతరాళ
మందు నిడుకొని బ్రహ్మరు - ద్రాదులకును
దనకునుంగూడ సము లైన - వనజనాభ
భక్తులకు మూడువేల కా - వాస మైన
తిరుచితారున గాంచితి - దేవదేవు 6

తిరుచెరుంగూరునందలి - తిరుచితారు
నందు నాకు దర్శన మిచ్చి - నట్టిస్వామి
రత్నకాంతులబింబాధ - రంబుతోడ
కమలపత్రసమాననే - త్రములతోడ
అరుణకమలంపుహస్తద్వ - యంబుతోడ
తలిరులం బోలుపాదప - ద్మములతోడ
రక్తచందనవక్షస్థ - లంబుతోడ
రమ్యసుందరపీతాంబ - రంబుతోడ
డంబు మీరినమణికిరీ - టంబుతోడ
లలితసౌగంధపుష్పహా - రములతోడ
శంఖచక్రాదిసాధన - చయముతోడ
అలరుచున్నాడు నాహృద - యస్థలమున 7

నామనమున వసించునా - నందమయుని,
తిరుచితార్వైష్ణవులు నలు - దెసల జూచి
వేదగానం బొనర్చుచు - వెదకువాని,
దివ్యతేజంబులం బొల్చు - దేవతలకు
సర్వదా రక్షకుం డైన - సరసిజాక్షు,
దోర్బలంబున గర్వించు - దుష్టరాక్ష
సులకు మృత్యుస్వరూప మై - యలరువాని,
జగములను గని పోషించి - చంపువాని,
నెట్లు స్తుతియింపవలయునో - యెరుగ నైతి 8

సర్వశాస్త్రరహస్యార్థ - సంవిదులును
జ్ఞాననిష్ఠాప్రవర్తనా - సద్విదులును
భగవదారాధనాదిత - త్పరవరులును
సకలశుభలక్షణాన్విత - సాధువులును
నైన శ్రీవిష్ణుపాదభ - క్తాగ్రగణ్య
వాస మై యొప్పు తిరుచితా - ర్పట్టణమున
దివ్యతేజంబుతో నున్న - దేవదేవు
డాదినారాయణుడు జగ - దాంతరాత్మ
యఖిలనిర్మాత రక్షకుం - డంతకుండు
బ్రహ్మరుద్రాదులకును బ - రాత్పరుండు

* * *

తలపబోకుడు దీని స్తో - త్రం బటంచు
బ్రహ్మవేత్తల కీయథా - ర్థంబు దెలియు 9

దాతదరి జేరి యాచించి - ద్రవ్యలాభ
సిద్ధిగను యాచకుడు సంత - సించుపగిది,
వాడు గోరిన దిచ్చిన - వాడ నైతి
ననుచు నానందముం బొందు - నట్టిదాత ;
పరమనిష్ఠాగరిష్ఠు లై - పరగుచుండు
వైష్ణవులుమూడువేల కా - వాస మైన
తిరుచెరంగూరునం జేరి - నిరత మచటి

జనమనోరథ సంతృప్తి - సలుపు స్వామి ;
బ్రహ్మరుద్రాంతరాత్మ ; నా - ప్రాణవిభుడు
వాని నాహృదయంబున - భజన సేతు 10

శర్కరయుబోలె నిక్షుర - సంబువోలె
మధువువోలె క్షీరమువోలె - సుధయుబోలె
నిరతిశయభోగ్యుడైన శ్రీ - నీరజాక్షు
కూర్మిభక్తుండు శ్రీశఠ - కోపమౌని
వ్రాయు దివ్యగీతా సహ - స్రమున నొక్క
దశక మియ్యది ; దీని శ్ర - ద్ధను బఠించు
నరున కీపాపసంసార - నరకబాధ
తొలగి భగవత్కటాక్షంబు - గలిగి మోక్ష
సంపద ఘటిల్లు నుత్తమ - స్థానమందు 11

అష్టమ శతకము

పంచమ దశకము

(నాకోరు దివ్యదర్శనము)

అద్భుతాశ్చర్యకరమనో - హరము లైన
దివ్యచేష్టితములస్వామి ! - దేవదేవ !
పాపి నగునాకు నేత్రంబు - వంటివాడ !

* * *

నేత్రములు హస్తములు పాద - నీరజములు
దోషములు లేనిపుష్పసం - దోహము లన
మోవికెంపులు దామర - మొగ్గ లనగ
అతులనీలదేహపు కాంతు - లావు లనగ
అంబుజావృత మగుకటా - కంబువోలె
ఒక్కదిన మైన దర్శనం - బొసగరాదె 1

“శ్యామవర్ణము గల నీర - జాప్తు డుదయ
మగు ధరాధరముంబోలె - నలరుదివ్య
రత్న మనగ గిరీటంబు - రాజిలంగ,
మిసమిసలు గొల్పు నీలంపు - మేనుగల్గి
దర్శనము నా కొసంగు ము - దారచరిత”

* * *

అనుచు బలుమారు వచియించి - యరచి యరచి
కనుల నాలుగుప్రక్కల - గాంచికాంచి
నయనయుగ్మంబునను వద - నమున జెమ్మ
యారిపోయెను నిను గను - లార గాంచు
భాగ్య మేమాత్రమును గన - బడకపోయె;
ఎంతదౌర్భాగ్యమో యిది - యెరుగ నైతి 2

మణిమయకిరీటముల కాంతి - మండలములు
గాగ విలసిల్లు నుత్తమాం - గముల స్వామి!

తులసిమాలల ధరియించు - తోయజాక్షు!
యనుచు విలపించు చున్ననా - యందు గరుణ
గలిగి రాగదే మకరకుం - డలము లంది
పగడముం బోలునధరబిం - బంబు నంది
నాల్గుభుజముల నంది సొం - దర్య మొప్పు 3

క్షీరసాగరమున నడి - సీమయందు
రజతపర్వతముం బోలె - రంజిత మగు
శేషశయనంబునను నిద్ర - చేయుమేఘ
కాంతిమంతుండు సుందరా - కారు డతడు

* * *

పండువలె నున్నయధరబిం - బంబు, నీల
మణుల హసియించు దేహసం - పదయు, తేనె
లొలుకుపద్మములను మించు - కలికిరూపు
లనవరతమును జేరి నా - మనమునందు
బాధపెట్టెడురీతి జె - ప్పంగదరమె 4

జలధి వలయితధారుణీ - చక్ర మొక్క-
ముద్దగా మ్రింగగల్గిన - పురుషవర్య!
మేఘకాంతుల మెరయునె - మ్మేని స్వామి!
భాసురం బగునీపాద - పద్మయుగము
బాలసూర్యద్వయంబును - బోలె నామ

నంబునం జేరి వేచుచుం - దంబు నెట్లు
సేవకుండను నేను వ - చింప నేర్తు!
దర్శనము నా కొసంగుట - దలపవేని
చివర కజ్ఞాన మనియెడు - చీకటింట
నన్ను బడద్రోసి సర్వదా - నిన్ను మరచి
పోవు మార్గంబు సూపి న - న్బ్రోవవయ్య 5

పాపి నగునాకు నేత్రంబు - వంటి దేవ!
నన్ను రక్షింప లోకము - ల్గన్నస్వామి!
యనుచు విలపించు నాకుయ్యి - యాలకించి
పరమపదమున నైన భూ - పదవి నైన
నంబువుల నైన క్షీరాబ్ధి - యందు నైన
వేరెచట నైన నీసేవ - గోరునాకు
నొక్కమా రైన దర్శనం - బొపగుమయ్య 6

పుండరీకపుష్పంబుల - పోలిక లగు
అక్షిహస్తాబ్జపాదబిం - బాధరములు
జీవరత్నంబు లై ప్రకా - శించుచుండ
అవధి లేనిమయూఖంబు - లన్నియెడల
బర్వ నొకలీల సూర్యబిం - బంబుపగిది
భువనరంజన మొనరించు - మోహనాంగ!

* * *

సేవ నొసగు మటంచు యా - చించునాకు
దర్శనం బిచ్చుభాగ్యంబు - దలపవేని,
భూమి గొల్చిన శ్రీపాద - పుష్పసన్ని
ధానమున నన్ను నిల్పి త - ద్దాస్యమునకు
స్వీకరింపుము నిన్ను సే - వించునట్లు 7

గుంపులుగ నల్లమబ్బులు - గూడెనేని
నీశరీరంపుకాంతుల - నెమ్మనమున
జ్ఞప్తి బొందుచు గ్లేశంబు - గాంచుచుందు
బాండవులయందు గడుపక్ష - పాతి వగుచు
ధార్తరాష్ట్రశతంబును - ధరణి గూల్ప
నద్వితీయసారథ్యంబు - నాచరించు
నాశ్రితావనపరతంత్ర - యనద నైన
నాయెడ నొకింతదయ లేక - పోయెగాదె
ఇట్టిదేకద ! నీస్నేహ - మెన్నటికిని 8

అరిభయంకరశంఖచ - క్రాయుధాంక !
గరుడవాహనికేతనా ! - పరమపురుష !
ఎరుగనైతిని నీస్నేహ - మిట్టి దగుట ;
యనుచు బలుమారు లేడ్చు నా - యార్తి చూచి
మానవుం డౌచు నుత్తర - మధురయందు
భూమిభారంబు దగ్గింప - బుట్టియున్న

పరమపురుషుండవు శ్రీకృష్ణ - బాలకుండవు
ఏవిధంబున దనమది - నెంచెనోకో 9

అకట శ్రీరామకృష్ణ ది - వ్యావతార
జన్మముల నెత్తి సాధుర - క్షణ మొనర్చు
ప్రకటితాశ్చర్య సద్గుణ - ప్రభువ వీవు
అపుడు లేదాయె జూచు భా - గ్యంబు నాకు

* * *

పాలలో నెయ్యివలె నీప్ర - పంచమెల్ల
నణువణువునందు నీ వంత - రాత్మ వగుచు
నుంటివేగాని నిను గాంచ - కంటి నేను
ఇట్టి నిను గాంచగల్గు ట - దెట్టులోకో 10

భోగ్యతులదళాన్విత - పుష్పమాల
శోభితుం డగు శ్రీసతీ - సుందరాంగు
జూచుకోరిక సర్వదా - నోచుచుండు
పరమగుణు డైన శఠకోప - వరమునీంద్రు
గ్రంథమందలి యీదశ - కంబు నెవడు
శ్రద్ధ బఠియించు, నాత డీ - జన్మమందె
వాసిగుణముల ననుభవిం - పంగ గల్గి
యతులితానందసాగర - మందు దేలు 11

అష్టమశతకము

షష్ఠదశకము

(తిరుక్కడిత్తానము)

పగ లనక రాత్రి యనక త - త్పరమపురుషు
ధ్యాన మొనరించుసంపద - నమరజేసి
కృపల వెదజల్లి నను గటా - క్షించువాడు
సుమములం గూర్చి తులసీద - ళములతోడ
జెలగుమాల కిరీటమం - దలరువాడు
సకలభువనేశ్వరుడు నివా - సం బొనర్చు
పరమసద్వైష్ణవానీక - భాసురంబు
తిరుకడిత్తానమనుదివ్య - పురవరంబు 1.

రావణునితోడి ఘోరసం - గ్రామమందు
నసురసంతానముల భూమి - నడగ ద్రొక్కి-
నట్లు, నాపాపనిచయంబు - నడచివైచు
నేకవీరుండు సర్వలో - కేశ్వరుండు
తిరుకడిత్తానమున గొల్వు - తీరినట్లె
యమరియున్నాడు నాహృద - యమునగూడ 2

శత్రురాక్షససేనల - సంహరించు
కాలమున నొక్కరాముండు గా - దటంచు

మూర్తి లిద్ద రటంచును - మువ్వు రనుచు
దోచి యొకరును లే రంచు - దోపజేయు
సకలభువనై కవీరుండు - చక్రధరుడు
తిరుకడిత్తాన మనుదివ్య - పురమునందు
శ్రీసతీమణితో గూడ - జేరియుండి
నేను ధ్యానించినపు డెల్ల - నిరుపమాన
సుందరాకారు డై నన్ను - జొచ్చుచుండు
నతులితానందమున హృద - యంబు దేల 3

నిత్యులకును బ్రాప్యంబుగా - నిలిచియుండు
తిరుకడిత్తానపురమున - స్థిరనివాసు
డై న పిమ్మట నాహృద - యంబు జొచ్చి
యిచటనే చేరిపోయె స - ర్వేశ్వరుండు 4

నిత్యసూరుల కాశ్రయ - నిలయ మైన
పరమపదమందు నివసించు - పురుషవరుడు
నానిమి త్తమై తిరుకడి - త్తానమందు
వెలసి పిమ్మట నామనో - వీథియందె
చేరియున్నాడు నాకోర్కె - తీరునట్లు 5

వరమనోహరదివ్యసం - పదల స్వామి
పాపి నగునా విషాదంబు - బాపువాడు
మధువు జంపినశూరుండు - మాధవుండు

నిత్యవాసం బొనర్చు మం - దిరమటంచు
దిరుకడిత్తానపురమును - బరమభ క్తి
స్తోత్ర మొనరింప పాపము - ల్తొలగి చనును 6

భూమిలో నాకసమును సం - పూర్ణ విధిని
గొలతపెట్టినశ్రీపాద - ములఘునుండు,
పుడమిజనులెల్ల దనపాద - పూజ చేయ
నలవి యనునట్లు విచ్చేసి - యలరుచున్న
తిరుకడిత్తానమును నెమ్మ - దిని దలంచి
నంతమాత్రాన దోషంబు - లంతరించు 7

పరమపదమందు క్షీరసా - గరమునందు
నవనియందును శ్లాఘ్యంబు - లైన దివ్య
దేశములు పెక్కు లున్నను - దిరుకడిత్త
పురమునను నామనఃప్రేమ - పొందియుండు
దాయభాగంబునం దది - దక్కినట్లు 8

నిత్యసంబంధములు గాగ - నిలిచియున్న
శ్లాఘ్యములును ననాదు తా - స్థలములందు
ఎన్నియో దివ్యదేశంబు - లున్నగాని
నన్ను బొందుట కనుకూల - మన్నకార
ణమున నీకడిత్తానమం - దమరె నతడు 9

విష్ణుభక్తులతో నిండి - వేదఘోష
సలుపు సుందరకల్పవృ - క్షములసముద
యంబు దిరుకడిత్తానపు - రంబు నందు
వెలసి చెలువొందు శ్రీమహా - విష్ణుమూర్తి
యాశ్రితానిష్టఫలపరి - హారకుండు
వామనుడు గాగ బుట్టిన - వారిజాక్షు
డాదినారాయణుండు దా - నమరియుండె
నామనస్సున జేరి య - నారతంబు 10

పూజసముదయముల కెల్ల - బుట్టినిల్లు
తిరుకడిత్తాన మట్టి స - త్పురమునందు
వాసమొనరించునాశ్రిత - పారిజాతు
పరమభక్తుండు నమ్మాళు - వారు వ్రాయు
దశక మియ్యది యెవడు శ్ర - ద్ధగ బఠించు
వానికిం గల్గు వైకుంఠ - పరమపదము 11

అష్టమ శతకము

సప్తమ దశకము

(సర్వేశ్వర సంశ్లేషానందము)

తనపదద్వయి నన్నుంపు - మనుచు వేడ
తానె వరియించి చేరె నా - మానసమున

పరమపావను డైన శ్రీ - వామనుండు
ఇంతకంటెను సౌరభ - మెందు గలదు 1

ఎల్లయప్పుడు పాపభూ - యిష్ఠములుగ
నాడుచుండు నాపంచేంద్రి - యముల నణచి
యమరె నామానసమున రా - మానుజుండు
ఇంతకంటె ఘనంబె గ - జేంద్రుపట్ల
దాను జూపుకటాక్ష వి - ధాన మరయ 2

తనకు గల సర్వపూరుషా - ర్థములలోన
నుత్తమంబని తలచి న - న్నుద్ధరింప
శ్రీనివాసుండు నామదిం - జేరి నిలిచె
ఇంతకంటెను నా క్షేమ - హెచ్చు గలదు

* * *

ఇవ్విధంబున నను గ్రహి - యించు టతని
కగు నసంభావితం బది - యట్టు లగుట
నామతిభ్రమచే నిట్లు - నాకు దోచె 3

ఇది మతిభ్రమ గాదు నే - నెంచి చూడ
దివ్యమంగళ విగ్రహ - దీప్తి మెరయ
కారణములేకయే గటా - క్షము వహించి
సూరిసముదాయరాజకం - ఠీరవంబు
భువనరంజకమోహన - మూర్తి యగుచు
నామనంబున జేరె నా - నంద మొప్ప 4

అతనినిర్హేతుకకటాక్ష - మవని నిండి
దిక్సమూహంబునం జొచ్చి - తేజరిల్లు
నెంతయుపకారి యిత డంచు - నెల్లజనులు
ప్రస్తుతింప నాహృదయస్థ - లంబు జేరి
వాస మొనరించెగద శ్రీని - వాసు డిపుడు
ఇంతకంటె బ్రసిద్ధి త్రా - నెందు బొందు 5

నీలమాణిక్యపర్వత - నిలయమందు
మెరయుపంకజం బనగ శ్రీ - మించుబోడి
యురమునందు బ్రకాశించి - మెరయుచుండ
బుండరీకాక్షు డగుచు ను - త్ఫుల్లపద్మ
హస్త బింబాధరములతో - నలరువాడు,
ఇతరపురుషార్థ మొండు నా - కిచ్చునేని
తనను బురుషార్థముగ గొన - దగిన జీవు
డింకొకరు డుండ డని యెంచి - యిచ్చె నాకు
తనస్వరూపగుణాదు లా - దరముతోడ 6

మకరకుండలములతోడ - మందహాస
భాసితం బగునధరబిం - బంబుతోడ
ధవళకాంతుల వెదజల్లు - దంతపంక్తి
తోడ నాహృదయంబునం - దూన వసించు
విధమునే తప్ప వేరొండు - విధము దలప 7

ఏవిధంబైన యుపకార - మెన్న డేని
ప్రేమ మీరంగ నే నొన - రించి యెరుగ
అట్టిక్షుద్రుని నన్ను దా - స్యంబుకొరకు
ననుమతించిన స్వామి యె - వ్వనిని ననుమ
తించునో వానిపై ప్రేమ - నుంచుచుండు
కరుణ వహియించు నిర్హేతు - కంబు గాగ

*　　*　　*

ఈస్వభావంబువలన ని - ర్హేతుకముగ
నలరుచున్నాడు నాహృద - యంబునందు 8

క్షత్రియాదులతోగూడ - కమలభవుని
మూడులోకంబులను గర్భ - మున ధరించు
నచ్యుతుడు వచ్చి నాహృద - యంబునందు
వాస మొనరించు నెట్లన - వాడు వచ్చి
చేర హృదయం బొసంగి నే - మారకుంటి

*　　*　　*

వాడు తనవస్తువునుగూడ - వచ్చినపుడు
వల దనుచు బల్కగా నే నె - వండ నగుదు 9

క్షీరసాగరమున జేరె - శేషశయన
మందు నిద్రించుసర్వలో - కాధినాథు
నిప్పు డుంచుకొన్నాడ నా - హృదయమందు

ఇంక నెడబాపు లేదు నా - కెన్నటికిని
సర్వదుఃఖంబు లింతలో - సమసిపోయె 10

శ్రీపతిపదాబ్జచింతనా - మృతవిశేష
పాన మొనరించి నమ్మాళ్వు - వారు వ్రాయు
దశక మియ్యది పఠియించు - ధన్యచరితు
లందరకు విషసంసార - మంతరించు 11

అష్టమ శతకము

అష్టమ దశకము

(కైవల్యము)

రత్నకాంతుల వెల్గునే - త్రములు గల్గి
పండువలె నున్నయధరబిం - బంబు గల్గి
నవ్వువెన్నెల ల్గాయుద - న్తముల గల్గి
మకరకుండలకాంతులు - సకలదిక్కు-
లందు వ్యాపింప మణికిరీ - టాదిదివ్య
భూషణవిరాజమాను డం - బుదమువోలె
నీలమాణిక్యకాంతుల - నేలువాడు
అలసుదర్శన శంఖచ - క్రాది దివ్య
సాధనంబులతోఁగూడ - స్వామివచ్చి
నిలిచియున్నాడు నాహృ - న్నిలయమందు 1

అతడు బ్రహ్మాండజాలాంత - రాత్మ యయ్యు
నండముల బహిర్భూతాంత - రాత్మయైయు
నామహోరూప మసమాన - మైనదయ్యు
శ్లాఘ్యపరిమళమధురర - సంబు జల్లు
నవ్యనిర్దోషనిరుపమా - నందు డయ్యు
నాపరాత్పరు డిపుడౌ నా - యందు జేరి
నీచ మైయున్ననాదుహృ - న్నిలయమందు
వాస మొనరించు చున్నాడు - దోస మనక 2

నిత్యసూరుల కానంద - నిలయ మనెడు
సకలభువనైకపతి కటా - క్షంబుకలిమి
నిల్పితిని వాని నాజ్ఞాన - నిశ్చయమున;
వానినిర్హేతుకం బగు - పరమకృపయె
యట్లొనర్చెడుశక్తి నా - యందౌ గొలిపె

* * *

కర్మసంసారవిషయక - జ్ఞానమున శ
రీరమును బ్రాణమును విష - రీతము లగు
వస్తువులయందు బ్రేమంబు - వదలగొట్టి
రాజమార్గంబు బట్ట బ్రే - రణ మొనర్చి
కట్టకడదాక దోడుగా - గడపి తెచ్చి
యాత్మకును నంతరాత్మ దా - నగుట దెల్పె 3

చేతనములకు మరియు న - చేతనముల
కాత్మయై సర్వజగముల - కాదికర్త
యైనసర్వేశ్వరుండు, నా - కతడు శేషి
యనుచు దెల్పుటయేగాక, - యమృతతుల్య
మైన భోగ్యవస్తువుగ నా - యాత్మ దనకు
ప్రీతితో జేరెనని శేష - భూత మగుచు 4

నిశ్చయం బగుస్వాయాత్మ - నిర్ణయంబు
తద్విలక్షణరూపంబు - తదితరులకు
నాకు దక్కంగ దెలిసికొ - నంగరాదు ;
తెలిసినను గొంత యొకవేళ - తెలిసికొంద్రు
గాక, దాని సాక్షాత్కార - కరణి గనరు

* * *

అన్నమయమును బ్రాణమ - యమును దాటి
అలమనోమయమునుదాటి - యవల బ్రకృతి
బంధములు లేక జ్ఞానరూ - పమున నున్న
యాత్మరూపంబు గనబ్రాకృ - తావయవము
లకు నసాధ్యం బ దెట్టివా - రలకుగాని. 5

శబ్దరూపాది పంచవి - షయములెల్ల
వాసనలతోడ నొకటిగా - వదలిపెట్టి
ఇంద్రియములపోకడల జ - యించి త్రోసి

ఆత్మతో నుండి, విడిపింప - నలవిగాక
పెనగులాడుచు నంతంబు - గననిప్రకృతి
తత్త్వము నెరింగి, యద్దాని - దలపుగొనక
దేహమం దాశ మానిన - ధీరవరుడు
ఆత్మతత్త్వంబు గాంచు న - ర్హతను బొందు

* * *

అదియ కైవల్యమోక్షం బ - టంచు గొంద
రభిలషింతు రయ్యదె పురు - షార్థ మనుచు 6

వట్టియాత్మానుభవమె కై - వల్యము సుమి
యచట గల్గెడునానంద - మాత్మదె యగు

* * *

ఇంద్రియంబులవాసన - లెల్ల విడిచి
యాత్మదర్శనసంప్రాప్తి - నభిలషించి
యరుగ, గల్గునానంద మా - త్మానుభవము
అదియె గైవల్యమోక్షం బ - టంద్రు జనులు

* * *

ఈవిధంబున నరుడు జి - తేంద్రియుడుగ
మారి యింతటికష్టంపు - దారి బట్టి
తుదకు మోక్షం బనంగ నె - య్యది యటంచు
శంక నొందినయెడల సం - సారమె యగు 7

చచ్చె నీతఁడు చచ్చెను - జచ్చె ననుచు
కలుగుబంధువు ల్చుట్టుప్ర - క్కలను జేరి
పలవరింపంగ మనము న - వ్వలకు ద్రిప్పి
తనమనస్సున నున్నయా - త్మను దలంచి
శ్రీపతికి శేషమై యున్న - స్థితి నెఱింగి
వానిరూపంబున కిదిస - మాన మనుచు
గడకు స్మృతిచేసెనేని మో - క్షంబు గాంచు 8

అంతిమస్మృతి గల్గిన - యట్టిజనుల
కతులసత్ఫలసంసిద్ధి - యగు నిజముగ ;
ఆత్మవస్తువునే పర - మాత్మ యనుట
గగనకుసుమాదులను బొంద - గల్గినటుల ;
కనుక జీవుని పరమాత్మ - యనగరాదు ;
ఈత డీతండె యగు, నాత - డా తడె యగు

* * *

బుద్ధికిం దోఁచినట్టుల - మోక్ష మొందు
గలదనుచుబల్కి సంశయ - ముల సృజించి
తాము తడబడి యితరుల - దప్పుమార్గ
ముల బ్రవేశింపజేసెదు - బుద్ధియుతులు
దేశమున సర్వవేళల - దిరుగుచుంద్రు 9

ఆశ్రితులకెల్ల నున్నవా - డగుచు నుండు
నతఁ డభక్తులకెల్ల లే - నట్టివాడు ;

మనకు స్వామియైయున్న ర - మాధవుంపు
దనరుచుండె సౌహృదయపు - ద్మంబునందు

* * *

నాశరీరంబుచేత మ - నస్సుచేత
వచ్చు సకలదుఃఖంబులు - వదలగంటి 10

జ్ఞానమును దెచ్చి యజ్ఞాన - సంశయముల
బాపి యాశ్రితులను జేర్చి - పట్టుచుండు
నాపరాత్పరు దివ్యపా - దాబ్జభక్తి
నారితేటినమాని న - మ్మాళువారు
వ్రాసియుంచిన యీపది - పాశురముల
భక్తి బఠియించుజనము ల - ప్పరమపురుషు
పాదసన్నిధి వసియి త్రు - మోదమొంద 11

అ ష్ట మ శ త క ము

న వ మ ద శ క ము

(తి రు ప్పు లి య్యూ రు)

నీలమాణిక్యపర్వత - నిలయమందు
నెలకొను తటాకమందలి - నీరజంబు
కరణి జెలగువిశాలవ - క్షస్థలంబు

అధరబింబంబు నక్షువు - ల్హాస్తయుగము
పాదపద్మంబులును నాభి - పంకజంబు
గల్గి పీతాంబరము గట్టి - క్షమలన్నయను
డున్నవా డిడె! తిరుపులి - యూరియందు

* * *

భక్తజనసులభుండు న - భక్తదుర్ల
భుండు నాస్వామి; లోకేశ్వ - రుం డటంచు
వానినామంబు దక్కొండు - వల్క దతివ
ఎట్టు లీయిందువదనతో - నేగ నేర్తు 1

స్వర్ణ కాంతుల మేరుప - ర్వతముమీద
సంచరించుచు చండతే - జమున బొల్చు
సూర్యకిరణసమూహంబు - సొక్క ననగ,
జగతి సర్వతేజస్సులు - నగడు వడగ,
రత్నమయకిరీటమును హా - రమును దాల్చి
సర్వలోకేశ్వరుండు వా - సం బొనర్చు
శ్రీతిరుప్పులియూరు నే - చెలువ మొప్ప
స్తోత్ర మొనరించుచుండు నీ - సుందరాంగి

* * *

తల్లులార! యిందుల కేమి - దారి గలదు 2

అలలతో నిండి పొంగెడు - నబ్ధిజలము
లెల్ల నిప్పంటుకొని మంట - లెగసినట్లు

కాంతులం బ్రసరించు చ - క్రంబుతోడ
పాంచజన్యంబు వెదజల్లు - ప్రభలతోడ
నసురసంహార మొనరించి - యవని జేరి
రత్ననిర్మితసౌధాగ్ర - రాజి యైన
శ్రీతిరుప్పులియూరిలో - జెలగునిన్ను
కాంతలు నుతింత్రు సేయింబ - గళ్లు గాంచి 3

మూడులోకంబులను మ్రింగి - పుట్టజేసి
మరియు నవ్వాని రక్షించు - సరసిజాక్షు
డల తిరుప్పులియూరిలో - నలరుచుండు
మాటలేగాని వేరొండు - మాట లేదు;
భూషణాలంకృతాంగి కి - ప్పుడమియందు 4

నాతి ధరియించునాభర - ణములకాంతి
తనశరీరసౌందర్యముం - దలప దెపుడు;
అబ్జసౌరభభూయిష్ఠ - మగుచు వెలయు
నల తిరుప్పులియూరి దే - వాదిదేవు
నతులకల్యాణగుణ సమూ - హంబు నందె
మునిగి వానియనుగ్రహ - మునె వరించు 5

జలసమృద్ధకాసారము - ల్గలిగి మిగుల
పొడవుపెరిగిన యప్పురి - పోకచెట్ల
ఫలములం బోలునధరబిం - బంబు నతివ

గలిగియుండుటయే సాక్షి - కమలనేత్రు
హృదయమం దీసుదతి వసి - యించు ననగ 6

సుందరము లగు లతలచే - జుట్టబడిన
నారికేలాదికదళీవ - నముల గలిగి
పోకవృక్షము లొప్పెడవు లై - పొంగి పెరుగ
నచటి క్షితిజాతకుసుమగం - ధాన్వితమగు
మారుతము నిండు తిరుపులి - యూరియందు
వాస మొనరించు శ్రీపతి - పాదపద్మ
ములను బొందిన దీనవ - మోహనాంగి 7

స్వర్గలోకంబు కంట గ - న్పడని యట్లు
వేదవేదాంగవిదు లై న - విప్రవరులు
సర్వదా హోమధూమంబు - పర్వజేయ
దిరుపులిని శేషశయ్యపై - దీరియున్న
సర్వలోకేశ్వరుని నామ - జపము దప్ప
వేరువచనంబు పల్కదీ - విమలహృదయ 8

జలదకాంతుల విలసిల్లు - సారసాక్షు
సదనమై సాగరము వోలె - సామఘోష
నినద మెల్లదిక్కుల బ్రాకి - నిండియుండ
మకరములతోడ దెల్లదా - మరలతోడ
సుందరతటాక బృందంబు - సొంపు గూర్ప,

పొలములందు భూసారంబు - పొంగి పొరలు
నల తిరుప్పులియూరి కో - వెలను దప్ప
మరియొకండను స్మరింప దీ - మంగళాంగి 9

కనకమణిమయసౌధాగ్ర - కాంతు లీను
నుత్తమపురంబు తిరుపులి - యూరిలోని
యారమానాథుని యనుగ్ర - హంబు కలిమి
యున్న దీనాతి కట్లు గా - కుండెనేని
తులసివాసన లీమెలో - దోప నేల 10

భక్తకోటుల నాయక - వర్యుడైన
తిరునగరిమాని శఠకోప - వరుని దివ్య
రచనయందలి పదిపాశు - రముల భక్తి
బఠన మొనరించువార ల - ప్పరమపురుషు
సేవ లొనరించుభాగ్యంబు - చెందగలరు 11

అష్టమశతకము

దశమదశకము

(భాగవతశేషత్వము)

పరమపూరుషునెడల స - ద్భక్తి గల్గి
నట్లు నటియించినంత న - న్నఖిలదోష

చయము విడిపించి చనెగాన - సర్వలోక
రాజ్యభోగనియు నాసింప ; - బూజ్యులైన
భాగవతపాదపద్మసా - భాగ్య మున్న 1

అతివిశాలమగా లోకత్ర - యంబుకంటె
గర్మసంసారబంధము - ల్గడచిచనిన
యాత్మదర్శనలాభంబు - నందుకంటె
బరమపురుషుని శ్రీపాద - పద్మదివ్య
సన్నిధానంబునుం బొంది - సంతసించు
భాగవతసత్తముల పాద - పద్మయుగమె
యుత్తమాశ్రయ మని యెంచు - చుందు నేను 2

పరమపావను లగుభాగ - వతులయొక్క
సర్వదోషాపహారము లౌ - సత్పదముల
సేవ గల్గిన నాకు ద - త్సేవ వదలి,
యేకపాదంబునఁ భూమి - నెల్ల గొలుచు
నల్లవామను దివ్యపా - దాబ్జసార
భంబునకు నాసపడుట యె - బ్బంగి దగును
అఖిలదోషభూయిష్ఠుండ - నగుటజేసి 3

అఖిలభువనంబులకు గర్త - హర్త భర్త
యతిమనోహరు డగు ప్రవా - ళాధరుండు
పుండరీకాక్షు డట్టి నా - పుడమితేని

సద్గుణజపంబు నానోట - జరుగునేని
వానిమోహనాకారంబు - మానసమున
నిల్పు నానందమును బొంద - నేర్తునేని
వానిపూజార్హము లగు పు - ష్పముల నెపుడు
చేతబట్టెడుకార్యంబు - సేతునేని
యితరవిషయంబులం జరి - యింపనేని
భూనివాసంబె గాదె నా - మోక్షపదము 4

పరమపురుషు ననుగ్రహ - భాగ్యమహిమ
దత్పదాంబుజముల సన్ని - ధానమందు
వాస మొనరింపగలుగున - భ్భాగ్యమేని,
వాని కల్యాణగుణరూప - వర్ణనాది
శబ్దజాలప్రవాహము - ధాబ్ధిబోలు
సరసకవితామృతమునకు - సాటి యగునె 5

నిరుపమానతేజంబుగ - నిండి చక్ర
హస్తుడై యేన్గుపీచంబు - నడచుఘనుడు,
సాధుజనకంటకు లగు రా - క్షసుల జంపి
భువనముల రక్షకత్వంబు - బూనువాడు,
గరుడవాహనారూఢు డై - యరుగువాడు,

* * *

అట్టి శ్రీమనోహరుని క - ల్యాణగుణము
లతనిభక్తులతో జేరి - యనుభవించు
కంటె నెక్కుడే మూడులో - కముల పదవి 6

మూడులోకంబులకు సృష్టి - మొదలు పెట్టి
పాలన మొనర్చి మ్రింగెడు - ప్రభువరేణ్యు
పదసరోజంబులం జేరు - భాగ్య మేల ;
తత్పదాంభోరుహముల స - ద్భక్తి గొలుచు
శుద్ధపురుషుల సంశ్లేష - సుఖము గలుగ 7

ఆమహాజలసృష్టియం - దద్భుతావ
యవముల సహస్రములతోడ - నవతరించి
కల్పవృక్షశతంబులు - గల్గుచోట
శయన మందినశ్రీసతీ - సారసాక్షు
దాసజనులను జేరి త - ద్దాస్య మందె
జీవన మొనర్చునట్లు గాం - క్షించుచుందు 8

వైష్ణవవిరోధములనెల్ల - వరుస గొట్టి
శంఖచక్రగదాదివ్య - సాధనముల
గరములం బట్టి చెలువొందు - కమలనేత్రు
నిత్యయావను నిశ్చల - నిరతభక్తి
గూర్చు శ్రీవైష్ణవులపాద - కోటి గొల్చు
దాసదాసానుదాసప - దద్వయముల
జేరుభాగ్యంబు నాకు జే - కూరుగాక 9

శ్యామవిగ్రహు డై శంఖ - చక్రసహిత
సాయుధను లగునాల్గుభు - జములతోడ

కనుల గన్పట్టునారాయ - ణునిపదాబ్జ
దాసదాసానుదాసుల - దాసు డనగ
గాల మొకరీతి గడపిన - జాలు నాకు 10

పరమపురుషునివిషయ మై - నిరతభక్తి
నాచరించెడుబుధుడు న - మ్మాళ్వారు
అట్టిమహానీయుగ్రథంబు - నందు దశక
మొక్క డిది దీనిలో శ్రద్ధ - నుంచువారు
భాగవతశేషబుద్ధిని - బడయుచుంద్రు
సపరివారంబుగా సర్వ - సమయములను 11

శ్రీ ము ఖ సూ క్తి

న వ మ శ త క ము

ప్ర థ మ ద శ క ము

(ఏ కై క శ ర ణ్య త్వ ము)

ఆపదలు మీకు సంభవం - బాయెనేని
దారపుత్రాదు లెవ్వరు - దగినసాయ
మేమియును జేయజాలరు - స్వామి దప్ప
నాపదలయందు బాంధవుం - డతడొకండె ;
అందుచే మీరు వానినే - యాశ్రయించి
యాత్మ కుజ్జీవనంబు చే - యంగవలయు 1

బంధువులు మీకు సర్వసం - పదలు గల్గు
నాడు మిము జేరి యవి పోవు - నాడు మిమ్ము
వదలి పోదురు గావున - వారి నమ్మ
కొనక శ్రీరామునాశ్రయం - బును గొనుండు 2

బంధుజనములు దమకు లా - భంబు గలిగి
యున్ననాళులు మీయొద్ద - నుండి పిదప
నాపదలు మీకు సంభవం - బాయెనేని
కనికరింపరు మీయందు ; గనుక - వారి

విడిచి మీర లాపద్బాంధ - వుడగు కృష్ణు
నాశ్రయింపుడు గైకొను - డాత్మవృద్ధి 3

సమయమున కట్టివారు ర - క్షణ మొనర్తు
రని ధనం బిచ్చి యనుసరిం - చినను గాని
ధనము గ్రహియించుకొని యాప - దలు గలుంగు
నాడు గనులకు వారు గా - నంగబడరు ;
కనుక సర్వదా నిర్హేతు - కముగ భక్త
జనుల రక్షించు శ్రీకృష్ణు - శరణు గొనుడు 4

యౌవనము ధనసంపత్తు - లమరునాడు
గర్వమున గాంతలను గూడి - కనులు గాన
న ట్లనుభవింత్రు దుఃఖసౌ - ఖ్యంబులెల్ల ;
యౌవనాదులు గడచిన - యప్పు డట్టి
కాంతలే చేతు రిల దిర - స్కారములను ;
అందువలననె శ్రీకృష్ణు - నాశ్రయించి
యతని నిర్హేతుకకటాక్ష - మందరయ్య 5

నిరతిశయపురుషార్థంబు - నీరజాక్షు
ప్రేమ యను వాక్య మెందరో - విశ్వసింప
జాల కుండుట భువిని నా - శంబు గాంత్రు ;
మీరు దద్గతి జనక య - వ్వారిజాక్షు
రక్షకత్వంబు నతనిక - ల్యాణగుణము

లను స్మరించుచు వానిప్రే - మను గొనుండు;
అంతకంటెను వేరుపా - యంబు లేదు 6

స్మరణమాత్రంబుచేతనే - సర్వపూరు
షార్థముల నిచ్చు భక్తుల - కచ్యుతుండు;
శ్రమము లే దధికారని - యమము లేదు;
ఇట్టి సులభ మైనయుపాయ - మెచట గలుగు;
ఫలము తత్క్షణమే గన - బడనియెడల
వాని కది స్వరూపానురూ - పంబు గనుక
వదల కుండగ వానినే - మది దలంచి
పొందు ముజ్జీవనంబు ల - ప్పూరుషువలన 7

ఇతరవాంఛలు లేక స - ర్వేశ్వరునకు
భక్తి సలుపంగ గోరుసం - పన్నులందు
గరుణ వహించి వారిర - క్షణ మొనర్ప,
ప్రభవ మొందెను మధురాపు - రంబునందు
బాలగోపాలు డై జగ - త్పాలకుండు;
వాని కల్యాణసుగుణాను - భవముకంటె
గొప్పపురుషార్థ మేమి చే - కూర గలదు 8

అంతకంటెను మే లైన - దవని లే ద
టంచు వచియించి యితరదే - వార్తి బూని
పూజ లిడువారు దమ కున్న - పూర్వసుకృత

ములను గోల్పోవుటే గాని - ఫలము లేదు
గనుక మన కింక శ్రీకృష్ణు - కంటె వేరు
రక్షకుడు గల్గ డెట్టికా - లమున కేని 9

జగములెల్లను దానె ర - క్షణ మొనర్తు
నని వచించినవాక్యంబు - సార్థకం బ
నంగ మధురలో దానె జ - న్మంబు నెత్తి
భూమిభారంబు నశియించి - పోవజేసె;
మీ దని తలంచి మీరు భ్ర - మించు చుండు
ద్రవ్యములనెల్ల వానిపా - దముల నుంచి
వానిదే యని యెరుగుడీ - భక్తులార 10

శ్రీపతిని రక్షకుం డను - చింత బూని
పరమముని యైన నమ్మాళ్వు - వారు వ్రాయు
పాశురంబు లీ పది; వీని - భక్తితోడ
బలుకు చుండెడువారలే - ప్రాప్యులు సుమి 11

న వ మ శ త క ము

ద్వి తీ య ద శ క ము

(తి రు ప్పు ళ్ళిం గు డి)

నిర్మలము లగునలలచే - నిండి యున్న
తామ్రపర్ణినదీతీర - ధామ మనగ
తిరుపుళ్ళింగుడి యనుదివ్య - దేశమందు
శయన మందిన శ్రీసతీ - సార్వభౌమ !
చిరముగా నీకటాక్షంబు - జెంద గోరి
కమలవాసిని యైననీ - కాంతదయకు
బాత్రతను బొందుట కనేక - వర్షములుగ
దరతరంబులు నీదాస - దాసుల మగు
మమ్ము జూడుము నీవీక్ష - ణమ్ముతోడ ;
మాకు వినిపింపుమయ్యా నీ - మాట నొకటి 1

తిరుపుళ్ళింగుడి శయనించు - పరమపురుష !
యన్యచింతలు లేక నీ - యంఘ్రియుగము
నాశ్రయించెడు శేషభూ - తాత్మల మగు
దాసులము మేము మాయందు - దయ వహించి
శ్రీపదాబ్జయుగంబు మా - శిరములందు
నిలిపి మ న్నేలుకొనవయ్యా - నీరజాక్ష 2

తిరుపుళింగుడి శయనించు - తిరుమహేశ !
యెంతకాలంబు శయనింతు - వివిధమున
నొక్కరీతి నీయెడ - లొత్తుకొనదె ;
తరతరంబుగ సేవించు - దాసుల మగు
మాయెడ గటాక్షమూని మా - మాతతోడ
లేచి రావయ్య ! దర్శన - ప్రీతి సలుప 3

తిరుపుళింగుడి శయనించి - వరగుణంబు
లధివసించి శ్రీవైకుంఠ - మందు నిలిచి
అమలినం బగునాహృద - యంబు నేలి
నన్ను విడువక పాలించు - నళిననాభ !
నీమనోహరాకృతిని మా - నేత్రయుగము
లనుభవింపంగ జేయుమీ ! - యంబుజాక్ష 4

మున్ను నాగేంద్రు డాపత్స - ముద్రమందు
మునిగినప్పుడు నీవు ద - ర్శన మొసంగి
పక్షివాహన మెక్కి గ - స్పట్టలేదె ;
అట్టులే నేడు దివ్యావ - యవసమేత
మగు మనోహరరూపంబు - నంది నాకు
దర్శనం బిమ్ము నామీద - దయ దలంచి 5

శత్రుదహనాయుధము లగు - శంఖచక్ర
గదల ధరియించి శత్రురా - క్షసుల జంపి

మాలినిం గొట్టి పిదప సు - మాలి గూల్చు
కరణి నాలోని ప్రతిబంధ - కముల దొలగ
జేసి నీసేవ నను బొంద - జేయుమయ్య 6

నాకు గలుగుదుఃఖముల నీ - లోకమందె
నాశన మొనర్చి పాలించు - నళిననాభ !
దేవలోకంబునం దున్న - దేవతలను
బాలనం బొనరించెదు - పరమపురుష !
తిరుపుళ్ళింగుడి శయనించు - దివ్యమూర్తి !
యిచటి శ్రీవైష్ణవులు నిన్న - నేకవిధుల
గోరి భజియించి పాడెదు - కూటములకు
సంతసం బొప్పునట్లు ద - ర్శన మొసంగి
మమ్ము ధన్యుల జేయుమీ - మాన్యచరిత 7

చంద్రుసంచారమున కివి - చాలు ననగ
నున్నతము లగుమేడల - నెన్ను మిగులు
తిరుపుళ్ళింగుడియం దున్న - దివ్యగేహ
మందు బన్నగశాయి వౌ - యబ్జనాభ !
యైశ్వరం బగుయోగంబు - నవని మేము
గని కృతార్థత జెందెదు - కరణి నొక్క-
దినము ప్రత్యక్ష మగుమయ్య - దివ్యమూర్తి 8

శత్రుసంహార మొనరించు - సారసాక్ష !
తిరుపుళ్ళింగుడి వసియించు - దేవదేవ !

పామరజనంబు నీమహా - త్త్వంబు దెలియ
జాల కున్నను బోనిమ్ము - సతతభక్తి
నిన్ను గనఁగోరి గొల్చుమ - నీషుల మగు
మాకు దర్శనం బిమ్మయ్య - మాన్యచరిత 9

రమ్యగుణసాంద్ర సౌకుమా - ర్యంబునందు
నిరుపమాన మై చెలు వొందు - నీపదముల
సేవ చేయుటకై నన్ను - జేర్చుకొనుమ
యట్లు గాదంటివేని నీ - వచటినుండి
వచ్చి యిచటనే కైంకర్య - భాగ్య మిమ్ము 10

తిరునగరి నున్న శఠకోప - దివ్యమౌని
వ్రాసి యుంచినయాపది - పాశురముల
నంచితమనస్కు లై యభ్య - సించువార
లనుభవింతురు శ్రీనాధు - ననవరతము 11

నవమశతకము

తృతీయదశకము

(సౌలభ్యము)

ఒక్క టొక్కటె సర్వలో - కోద్ధరణము
చేయ జాలిననామము - ల్వేయి గల్గు

నద్వితీయు జ్ఞానాదినా - రాయణుండె
స్వామి యగు మనకెల్ల ; స్వ - త్వములు మనము 1

అతివిశాలంబు భూవల - యంబు దీని
సృష్టిచేసి పాలించి ర - క్షించువాడు
అల్ల నారాయణుడు దక్క - నన్యు డగునె ;
బ్రహ్మరుద్రేంద్రు డాదిదే - వతల కతడె
స్వామి, సర్వచేతనులకు - స్వామి యతడె 2

వేదములె దిక్కు సకలార్థ - విషయములకు
నట్టివేదము ల్వర్ణింప - నలవి కాని
యసమశక్తియుతుండు నా - రాయణుండు ;
పాపసంసారబంధంబు - బాపుకొరకు
నౌషధం బాతడే గాక - యన్య మగునె 3

“భోగరసమూర్తి నై సుఖం - బుల నొసంగు
నౌషధము వృద్ధి బొందించు - నమృతమయుడ !”
యనుచు నిత్యసూరులు సదా - యనుభవించు
శ్యామసుందరమూర్తి నా - స్వామి కృష్ణ
జన్మముం బొందె మనకు మో - క్షం బొసంగ
మానకుము వానిస్మరణంబు - మానసంబ 4

అతులతులసీదళాన్విత - మైనమాల
కంఠమున ధరియించెడు - కంజనేత్రు .

డసదృశుడు కోమలుండు నా - రాయణుండు
గలుగ మనమున వేరొక్క - తల ప దేల 5

ఆశ్రితులయభీష్టంబుల - నమరజేసి
తద్విరోధంబులెల్లను - దరుమగొట్టి
గమలవాసిని యగుతన - కాంత గూడి
పరమసంశ్లేషసౌఖ్యాను - భవమునందు
దేలునారాయణుని దివ్య - దేహమునకె
యాశ చెందెడి నామనం - బనవరతము 6

ఆహిరణ్యుని ద్రుంచి ప్ర - హ్లాదు బ్రోచి
నట్టి శ్రీనారసింహుని - కధినివాస
మైన నైకుంఠమును గాంచ - నాశ జెంది
యేమియును దోపకున్నది - నామనంబు 7

కర్మసంబంధములనెల్ల - గడచి పరమ
పదమునకు జని సేవింప - వలసినట్టి
యాదినారాయణుడు వేంక - టాద్రియందు
విడిసియున్నాడు ; కనుక న - య్యెడకు నరిగి
వాని గాంచెడివారు సౌ - భాగ్యపరులు 8

పుష్పధూపదీపములచే - బూజ చేయ
దలచినంతనె సంతృప్తి - గలుగువాడ
వెంతసౌలభ్యమో నీది - యెంచగలనె ;

అట్టి నీపాదకమలంబు - లాశ్రయించు
వెర వెఱుంగక యున్నాఁడ - విశ్వరూప ! 9

బ్రహ్మదేవుండు నీనాభి - పద్మమందు
జననముం బొంది యట నివా - సం బొనర్చు ;
మౌలికాంతుల వెల్గుత్రి - శూలధారి
యైనరుద్రుండు నీమేని - యందె నిలుచు ;
దేవతానీకమెల్ల నీ - దివ్యపాద
సేవచేసి మనోరథ - సిద్ధి గాంత్రు ;
దేవ ! ని న్నెట్లు నేను స్తు - తింప నేర్తు 10

శ్రీమనోహరు సౌశీల్య - చిద్విలాస
గుణము లీరీతిగా శఠ - కోపమౌని
వర్ణనం బొనర్చుసహస్ర - పాశురముల
బదియొకం డిది ; దీనిని - భక్తి బఠన
చేయుశ్రద్ధాపరులు మోక్ష - సిద్ధి గాంత్రు 11

నవమశతకము

చతుర్థదశకము

(దర్శనాభిలాష)

కంజదళనేత్ర ! వికసిత - కమలగర్భ !
శ్రీసతీమణి యురమునం - జేరియుండ

శంఖచక్రయుగంబు - హ స్తమున బట్టి
నామనోహరు డున్నచం - దంబు గాన
కూరకనె మనం బువ్విళు - లూరు చుండె 1

పాపి నగునాకు నేత్రంబు - వంటివాడ!
నిన్ను సేవింప నాశించి - నెమ్మనంబు
లెక్క లేనన్ని కోర్కుల - స్రుక్కుచుండె
బ్రహ్మకేనియు సనకాది - పరమఋషుల
కేని దర్శింప శక్యంబు - గాని నిన్ను
బొందెదను మనం బానంద - మందు మునుగ 2

తోక లేని శ్వానంబు సం - తోషభావ
మెట్లు గనిపింప జాలదో, - యట్లె నన్ను
బాధపరచుదుఃఖంబు గ - న్పరుపజాల;
అందువలననె నాయార్తి - నరయ లేక
నన్ను రక్షింప కేగెద వన్న - భయము 3

అల సురాసురులకు గాన - నలవి గాని
పురుషసింహమ! నాస్వామి! - పరమపురుష!
నేను దాసుండ నై నను - నిన్ను బొంద
నేర్తునో నేర్వనో యను - నార్తి గలిగె 4

నీవు సర్వేశ్వరుండవు - నిత్యసూరి
వర్గమునకు సేవ్యుడవు లో - పంబు లేని

సర్వమహిమలు చెలువారు - స్వామి వగుదు ;
సృష్టికర్తను గని నార - సింహుడ వయి
శేషశయనుండ వగుచు మా - సిరులతల్లి
తోడ సంశ్లేషముల దుల - దూగు చున్న
నీపదాబ్జంబు లంటక - నిల్వజాల
నాశ్రితులపట్ల సులభుండ - వగుటజేసి 5

నిత్యసూరుల కెల్లను - నేత వగుచు
బరమపదమందు వసియించు - పరమపురుష !
యెల్లయప్పుడు నిన్ను నా - హృదయసీమ
స్థిరముగా నిల్పుకొని యన - వరత మనుభ
వించుచుందు నానందంబు - పిక్కటిల్ల 6

ఆశ్రితావనపరతంత్ర ! - అమరనాథ !
నాహృదయసీమ జేరి యా - నంద మనుభ
వింపజేయుచు నున్నావు - విడువ నిన్ను ;
ఆహిరణ్యకశిపు హృద - యంబు రెండు
చీలికలు గాగ నఖముల - జీల్చినట్టి
నారసింహా ! శ్రీవైకుంఠ - నాథ ! దేవ ! 7

జైన బౌద్ధాదికము లైన - షణ్మతముల
కప్రకంప్యుడై సర్వ భూ - తాళియందు
నంతరాత్మగా నిల్చి బ్ర - హ్మాదులకును

మూలకారణు డైన శ్రీ - మోహనాంగు
దర్శనము చేయ గల్గితి - దనివి దీర 8
నయనయుగమున కద్భుతా - నంద మొప్ప
దర్శన మొనర్చి మిగుల సం - తసము చెంది
యాది లేనినాకర్మంబు - లంత మొంద
జేసికొని, నేడు వైష్ణవ - శ్రేష్ఠులెల్ల
రనుభవించి సంతోషించు - నట్లు గాగ
వ్రాయుచున్నాడ నీతిరు - వాయిమొళిని 9
ఇతడు దాసుం డటంచు నా - యెడ సమగ్ర
మగుననుగ్రహ ముంచుద - యామయుండు
సర్వదిక్కుల వెల్గు య - శస్సువాడు
అడుగుదమ్ముల లోకత్ర - యంబు గొలుచు
సరసిజాక్షుండు గరుడధ్వ - జంబువాడు
అట్టి శ్రీసతీపతి మనో - హరపదాబ్జ
చింతనంబుచే గాంచి తు - జ్జీవనంబు 10
కువలయాపీడ సంహార - కునిగురించి
సలిలపూరిత భూభాగ - సస్య మనగ
తిరునగరి నున్న శఠకోప - వరమునీంద్రు
రచిత మైన యీ దశకంబు - శ్రద్ధ బూని
చదువుచో నిత్యసూరుల - హృదయరంజ
కము నొనర్చినఫలితంబు - గనగ గలరు 11

నవమశతకము

పంచమదశకము

(అన్యాపదేశము)

ప్రాణనాథుల గూడి శ - బ్దం బొనర్చు
కోకిలములార! మీ రతి - కూజితములు
పలువితముల నా ప్రాణముల్ - బాధపెట్టె;
యుక్తమా నన్ను నా పురు - షోత్తమునకు
గూర్ప కీరీతి ప్రమందింప - గోరికొనుట 1

భర్తలం గూడిమను క్రౌంచ - పక్షులార!
యతులితానందసంశ్లేష - మందు మునిగి
మీయొనర్చు శబ్దంబులు - మిగుల నన్ను
ప్రాణహానికరం బగు - బాధపెట్టె;
అల్పమైన నాప్రాణంబు - నంతరింప
జేయ మీ రింతయత్నంబు - చేయవలెనె;
నన్ను శ్రీకృష్ణు డిటు వంచ - నం బొనర్చి
యపహరించెను నాప్రాణ - మతనిమీద
ప్రేమ ముంచంగ దగ దెవ్వ - రికిని గాని 2

క్రౌంచపక్షిసందోహమా! - కమలనాభు
నెడకు జనియెను నాప్రాణ - మిచట మీరు

సలుపు రతికూజితంబుల - వలన దాని
నెట్లు బాధింపగలుగుదు - రింకమీాద 3

నెమలిపుంజములార ! నా - నెమ్మనంబు
తోడ వాగింద్రియము చేరె - దోయజాక్షు
నింక ప్రాణశరీరంబు - లిచట నిలిచె ;
వాని నేల యీారీతిగా - బాధపెట్ట
గోరుచుంటిరి మీారతి - కూజితముల 4

శుకములార ! చక్కనిచిన్ని - పికములార !
యింద్రజాలంబులను రచి - యించి సప్త
లోకముల నేలునాజగ - ద్రూపధారి
నన్ను మఱియించుటకు ప్రయ - త్నం బొనర్చు
చుండె మీా రందుచే నింక - నూర కిట్లు
బాధపెట్టు ట దేలొకో - పనికిమాలి 5

కీరమా ! యాపదల కోది - గెద వటంచు
నిన్ను ప్రేమతో బెంచితి - నిన్నినాళ్లు ;
అట్లు గాకుండ నామనో - హరుని నామ
ములను బలుమారు వచియించి - దలపునందు
వానినే జ్ఞాపక మొనర్చి - బాధ గలుగ
జేయు చున్నావు నో రింక - మూాయుమమ్మ 6

జలదబృందమ! శ్రీకృష్ణు - స్పర్శసుఖము
బడయజాలక యీరీతి - బాధ చెందు
నా కతనినేనికాంతుల - జ్ఞాపకం బొ
నర్చి బాధింప నేలొకో - నాసమక్ష
మందు నిలువక చనుడు మీ - రెందుగాని 7

కోకిలములార! శ్రీకృష్ణు - కూర్మినామ
ములను వచియింప కెటకేని - పొందు మీరు,
ఎంత ప్రార్థించినను మీర - లియ్యకొనక
వానినామము ల్వల్కి న - న్బాధపెట్టి
చంప బూనుట యుక్తమే - చాలు చాలు
ప్రీతి మీరంగ మిమ్ము నే - బెంచినందు
కిట్టియపకార మొనరించు - టెట్లు దగును 8

అకట శ్రీకృష్ణు డిట్లు న - న్నగడుపరచి
ప్రాణమును గొని విడిపించి - పారిపోయె;
గనుక మీగాన మిపుడు నా - కాయమెల్ల
బొడుచు చున్నది; పాటల - పొంత జనక
పారిపోరమ్మ తుమ్మెద - లార! మీరు 9

ఆత్మ ముం దేగి స్వామిపా - దారవింద
ములకడ కరిగి వానిలో - గలసిపోయె;
ఆభరణమును బోలుకా - యంబుగూడ

నచటి కరిగి వసింప బ్ర - యాణ మాయె ;
ఈవిధంబున మీగుంపు - లెల్ల జేరి
యుంటచే గల్గు నేమి ప్ర - యోజనంబు ;
పాపి నగునన్ను బోలుచు - బాధపడక
దేశమెల్ల సుఖంబున - దేలుగాక 10

అంతట సమృద్ధ మైనసౌ - ఖ్యమున దేలి
పరమపురుషుని కల్యాణ - కరగుణముల
స్తోత్ర మొనరించి దద్రుచు - లూన్చినట్టి
వరమునీంద్రుండు నమ్మాళ్వు - వారు వ్రాయు
దశక మియ్యది యెవరు శ్ర - ద్ధను బఠింత్రు
వారు నారాయణప్రేమ - పూరితులుగ
మూడులోకంబులం దమ - కీడు లేక
యమలినం బగునానంద - మంద గలరు 11

న వ మ శ త క ము

ష ష్ఠ ద శ క ము

(తి రు క్కా ట్క రై)

నల్లగలువలు వీథులం - దెల్ల విరియు
పుష్పపురి తిరుకాట్కరై - పురమునందు
వెలయు శ్రీమనోహరు మది - దలచినంత

ఆత్మ సహియింప జాలని - యభినివేశ
మధిక మై చపలత్వంబు - నందు చుంటి ;
ఇట్టియాశ్చర్యమునకు నే - నేమి సేతు 1

జలసమృద్ధతటాకవి - స్ఫార మైన
తిరుకటక్కరిపురమున - దేజరిల్లు
నామనోహర ! శ్రీపతీ ! - నళిననాభ !
పాపహరణంబు లై నవీ - భవ్యగుణము
లను దగుల్కొని ప్రేమ నా - మనము కరగ
పరమపూరుష నాయాత్మ - పరితపించె
నీదుసౌశీల్యమును గాంచి - నిలువలేక 2

నామనస్సును గొని వంచ - నం బొనర్చి
పరమసౌశీల్యమున దాని - గరగజేసి
అంతరాత్మగా నిల్చుచు - ననుభవించె ;
దరులతాపుష్పగుచ్ఛక - దంబ మైన
కాట్కరై చేరి దర్శన - కాంక్ష దీర్చె ;
వానిమాయల నెరుగంగ - వశమె నాకు 3

అఖిలజగములకును స్వామి - యగుచు దనకు
శేషభూతంబు లై యవి - చెలగునట్లు
చేయుసర్వేశ్వరుండు నా - చిత్తమందు
హేయ మిది యనుభావం బొ - కింత లేక
గ్రాలు చున్నాడు ; తెలియదు - గారణంబు 4

పరమదయ దాల్చి వచ్చిన - వానిభంగి
నాహృదయమున జేరి నా - నావిధముల
నాత్మనే గాక కాయంబు - ననుభవించె ;
రమ్యపుర మైనతిరుకాట్క - రంబు నున్న
శ్యామవర్ణుండు శ్రీకృష్ణ - సారసాక్షు
డిట్లు వ్యామోహముం జూపు - టేమి మాయ 5

అపుడు శ్రీకృష్ణుమాయ య - థార్థ మనుచు
దలచి వాని నిషేధింప - గలుగ నైతి ;
వా డనుభవించుకతన న - పార మైన
యాత్మ నాయది వానికై - యార్తి జెంది
రేయిపగలును వాని గీ - ర్తించు చుండె 6

చేతు లారంగ నాచేయు - సేవలెల్ల
స్వీకరించెడుపగిది హృ - త్సీమ జేరి
యతులితం బగురీతి న - న్ననుభవించి
ఏమి యెరుగన ట్లున్నస - ర్వేశ్వరునకు
నలతిరుక్కాట్కరై నున్న - యఖిలలోక
పాలకున కెల్లయప్పుడు - ప్రణుతి సేతు 7

అనవరతమును నన్ను దా - ననుభవించి
తృప్తి చెందక పలుమారు - తిరిగి తిరిగి
మరలమరలను భోగించి - తిరుకటక్క

రైపురంబున వెలసిన - రమ్యమూర్తి
చూపుసౌశీల్యమును గాంచి - సొక్కుచుందు 8

పద్మనేత్రుండునుం జతు - ర్బాహుయుతుడు
నీలమేఘంపుగాంతుల - నేలువాడు
రక్తవర్ణంపుబింబాధ - రంబువాడు
తిరుకటక్కరై పురమున - దేజరిల్లు
వాడు సర్వేశ్వరుండు నా - స్వామిఁగూర్చి
నేను బడుబాధ యిం కెవ - డేని పడెనె 9

వాని గనినంత కైంకర్య - పరవశత్వ
మున బ్రయత్నించి నే జను - ముందె, యాత
డధికశీఘ్రంబు గాఁగ న - న్ననుభవింప
నెంచి నన్ను కైకొనుట కా - సించి వచ్చె 10

కంససంహారు శ్రీకృష్ణు - గమలనేత్రు
గూర్చి తిరుకూరు శఠకోప - కోవిదుండు
వ్రాసి యుంచినయీపది - పాశురముల
భక్తి నెవ్వడు శ్రద్ధతో - బఠనచేయు
నట్టివానికి సంసార - మంతరించు 11

స ప్త మ ద శ క ము

(తిరుమూళిక్కళము)

అబ్ధితీరవిహారమం - దమరు చుండు
నెరను సౌఖ్యంబుగా భుజి - యించి పెరుగు
సారసమ! తిరుమూళిక్క - ళూర వెలయు
తులసిమాలల ధరియించు - తోయజాక్షు
కడకు దూతవుగా జని - నుడువవమ్మ
తత్పదముల నాశిరమున - దాల్పు మనుచు 1.

గుంపులుగ గూడి చను నీరు - కోడులార!
పరమపురుషుండు నను వీడి - పారిపోయె
వాని వరియించుకతన నా - బంధుజనుల
నిందలకు బా లయితి నే - నందువలన
ఇచట నిల్వంగ జనదు ; నా - యిష్టబంధు
వైన సరసీరుహాక్షుని - యండ జేరి
యతనిగోష్ఠిని నే గూడి - యనుభవింప
యోగ్యతలు నా క దెట్లు లే - కుండె ననుచు
నడిగికొని వచ్చి విషయంబు - నుడువరమ్మ 2

బకవతంసములార! నా - ప్రాణవిభుడు
గ్రాలుచున్నాడు తిరుమూళి - కళమునందు ;

అతనియొద్దకేతెంచి మీ - రడుగరమ్మ
పద్మనేత్రంబులను జతు - ర్బాహువులను
బగడకాంతుల వెలయు శ్రీ - పాదములను
బండువలె నుండునధరబిం - బమును దివ్య
విగ్రహమును ధరించి న - వ్విశ్వమోహ
నుని గనుంగొన దగనొక్కొ - యనుచు మీరు 3

దివ్యవిగ్రహ మగునేని - దీప్తి జూపి
జగములను వశ్య మొనరించు - సరసిజాక్షు
డిపుడు తిరుమూళిక్కళమునం - దెసగుచుండె;
అతనికడకు నాదూత లై - యరిగి మీరు
వానిదివ్యదేహంబు నా - ళ్వార్ల కిమ్మ
టంచు బల్కిన మీకాంతి - నడగగొట్టి
యాకసమునుండి వెలి కేగ - నడచునొక్కొ
కడు భయంపడ నేల మే - ఘుంబులార 4

నిర్మలాకాశసంచార - నిపుణు లగుచు
మెరపుతీగలకాంతుల - దొరలునగ్ని
చక్రముల బోలుమేఘపుం - జంబులార!
అల్ల తిరుమూళిక్కళమునం - దధివసించి,
పరమపదమును బాలించి, - పాపి నైన
నాదు హృత్స్థలి దనకు స్థా - నం బొనర్చి,

తేనెలం గార్చుసుమముల - దీరియున్న
శిఖను ధరియించి, యుండగా - చిత్తచోరు
కడకు మీరేగి నాస్థితి - నుడువరమ్మ 5

పుష్పమకరందముల గార్చు - పుర మనంగ
జెలగుతిరుమూళికళమునం - జేరి యున్న
శ్రీమనోహరు జేరి కృ - శించు చుండ
నాకరంబుల గలకంక - ణములె గాక
వస్త్రములుగూడ జారుట - పలుకరమ్మ
కలికిమాటలతోడ భృం - గంబులార 6

నీరుకోడలార ! - నిర్ణిమిత్తముగ నా
చేతికంకణముల - జేలములను
నపహరించి పోయి - యలతిరుమూళిక
ళమున జేరుకొనిన - ప్రభుని జూచి
కపట మెరుగనట్టి - కాంతల నీరీతి
భంగపరచు టెట్టి - పని యనుండు 7

భృంగసంజాతమా ! మీరు - ప్రీతి నేగి
మూళికళమందు గలనీల - మణుల డాలు
నేలు నీరజాక్షుని జూచి - యేల యిట్టు
లగడుపరచెద వతివ నం - చడుగరమ్మ 8

నిర్మలజలంబులం దాడు - నీరుకోడి !
కమలనాభుండు తిరుమూళి - కళమునందు

జెలగు చున్నాడు, వానని - జేరి నాకు
నవయవములు వివర్ణంబు - లాయె దుఃఖ
పరవశత్వంబుచే నని - పలుకరమ్మ ;
ఇ ట్లొనర్చిన బుడమిలో - నెల్లజనులు
నెంతనిర్దయుం డిత డని - యెదరుగాదె 9

జలవిహారం బొనర్చు హం - సంబులార !
యీశరీరంబు గడు గృశి - యించిపోయె ;
స్వర్ణభూషణజాలంబు - జారజొచ్చె
ప్రాణ మొక్కటి గొంచెము - ప్రాకలాడు
చుండగనె మూళికళమునం - దుండు సుంద
రాంగు గని నన్ను బాధింప - రా దటంచు
దలపునకు వచ్చునట్లుగా - బలుకరమ్మ 10

చేరి తిరుమూళికళమునం - దిరియున్న
యాదిదేవునిగూర్చి న - మ్మాళువారు
వ్రాయుతిరువాయిమొళివేయి - పాశురముల
దశక మొక డిది ; దీని శ్ర - ద్ధను బఠించు
వారు శ్రీపతివిశ్లేష - బాధ గనరు 11

న వ మ శ త క ము

అ ష్ట మ ద శ క ము

(తి రు నా వా యి)

హృదయమున జేర్చినంతనే - యెల్లపాప
ములను హరియించి రక్షించు - పుండరీక
నేత్రు గలతిరునావాయి - నిర్మలప్ర
దేశమును గాంచు టెట్టులో - దెలియ నైతి 1

సిరులజవరాలితో భూమి - చెలువతోడ
మరి నిళాసతితోడ సా - మ్రాజ్యపదవి
నేలుకొనుతిరునావాయి - యిందిరాక్షు
బొందు టెప్పుడో డెంద మా - నంద మొంద 2

అన్యచింతలు లేక నా - యంబుజాక్షు
గాంచుకోరిక గన్నీరు - గాల్వగట్ట,
దుఃఖపడు చున్ననాకు సం - తోష మెట్లు
గలుగునో తిరునావాయి - గనిన దప్ప 3

సకలవిధసేవలం జేయ - సర్వసిద్ధు
డనగ నున్ననావంటి పా - పాత్ము కెపుడు
గల్గునో దిరునావాయి - కమలనేత్రు

వెలది నప్పిన్నతో గూడి - వెలయువాని
పాదసేవల నొనరించు - పరమపదము 4

కమలవాసిని యైన శ్రీ - కాంతతోడ
భూసతీమణితోడ ద్రి - భువనరాజ్య
మేలుపురుషోత్తముడు వసి - యించు చుండు
పట్టణము తిరునావాయి - నెట్టులేని
గన్నులారంగ గాంచు భా - గ్యంబు గలదె 5

పుష్పగుచ్ఛలతావృక్ష - పూరితముగ
జెలువు గను తిరునావాయి - చేరియున్న
యదుకులావతంసమ! నే న - నన్యచింత
నీకు దాస్యం బొనర్పగా - నిలిచియుంటి;
గన్నులారంగ నిను గాంచ - గల్గు టెపుడో 6

బలిని గర్వ మడంచిన - ప్రభువరేణ్య!
యసురసంహార మొనరించు - నమరనాథ!
విమలపురి తిరునావాయి - వెలయుదేవ!
సర్వమున కంతరాత్మ వౌ - స్వామివర్య!
శ్రుతులు సిద్ధాంతపరచు పూ - ర్ణుండ! నే న
నన్యగతికుండ నయ్య న - న్గావుమయ్య 7

నీవు కృపచేసి నీపాద - నీరజముల
జేర్చుకొనినను సరి లేక - చేర్చుకొనక

పోయినను సరి నిన్ను హృ - త్పుండరీక
మందు నెలకొల్పుకొనెదు భా - గ్యం బొసగుము 8

సురల కేనియు దాపస - వరుల కేని
దుర్లభుం డగు బ్రహ్మరు - ద్రులకు గూడ
గారణుం డద్వితీయులో - కత్రయంబు
నేలి రక్షించువాడు స - ర్వేశ్వరుండు
ఆసతో దిరునావాయి - వాసు డయ్యె
అప్పురంబును నే గాంచ - నైతి గాదె
కాంచి సేవింపగల్గుభా - గ్యం బెవరిదొ 9

పుష్పగుచ్ఛము లెన్నలగుతో - పులసమూహ
మనగ దగుతిరునావాయి - యందు జేరి
వాస మొనరించు శ్యామల - వర్ణదేహ!
నిన్ను బొందెదుదిన మహ - ర్ణిశము వేచి
వేచి నామనం బంతయు - వేసరిల్లె;
గనుక నూరక నానోటి - కరవు దీర
బేరులం బెట్టి పలుమారు - పిలువనిమ్ము 10

రత్నపురి దిరునావాయి - రమ్యమూర్తి
విషయములగూర్చి శఠకోప - విభుడు వ్రాయు
పాశురంబులదశకంబు - భక్తి నభ్య
సించువా రిహామం దన్య - చింతలేని

పరమభాగవతులుగ జీ - వన మొనర్చి
సర్వగంధు ననుగ్రహా - సరణి గాంత్రు 11

నవమశతకము

నవమదశకము

(గోపికావస్థ)

మల్లియలనుండి విసరెడు - మలయమారు
తంబు నాదేహమెల్ల బ్ర - ద్దలుగ జేసె
అంద మైనకురంజి న - న్నదరగొట్టె
క్రుంకుసూర్యుండు విభ్రాంతి - గూర్ప దొడగె
కంబుధరములు గాయంబు - క త్తిరించె
పద్మనేత్రుండు యాదవ - ప్రభువరుండు
నతులితాశ్చర్యగుణుడు స - ర్వాధికారి
యనుభవించి సంశ్లేషించి - యాసపెట్టి
చనిన యీబాహుయుగమును - స్తనయుగమును
నెచట దాపంగ నేర్తునో - యెరుగనైతి 1

సాయమూ లేదు ; రక్షక - స్థాన మెరుగ
గోడెలకు గట్టుగంటల - ఘోషములను
సందెచీకట్లు మురళియు - జందనంబు

మలయమారుతమును బంచ - మస్వరములు
మొల్ల లుత్తరవాతంబు - మొదలు గాఁగ
నన్నియును నన్ను బా ధించు - చున్న వకట !
జగములను సృష్టిచేసి ర - క్షణ మొనర్చి
మ్రింగి విం దారగించు శ్రీ - కృష్ణమూర్తి
యద్భుతాశ్చర్యసకల క - ల్యాణగుణుడు
కంససంహారకుడు జగ - త్కారణుండు
రాకపోయెను నా కింక - రక్ష యెవడు 2

సారసాక్షుండు నాతోడ - జనువుచేసి
ప్రేమసంశ్లేష మొనరించి - విడిచిపెట్టి
దిరిగియును రాక తనుదానె - మరుగుపడియె ;
చందనసుమాదులెల్ల గాం - చంగ లేక
యక్షులను మూయుచో వాని - యవయవములె
భాసమానంబు లై నన్ను - బాధపరచె ;
ఎట్లు జీవింపగలను నే - నింకమీఁద 3

పాపి పగునన్ను బువ్వుల - పాన్పుమీఁద
నుత్తరపుగాలి బాధించి - యుత్తరించె
జంద్రుచందమయూఖము - ల్చంపుక తినె ;
గరుడవాహను డనెడుభృం - గంబువలని
మర్ధనమున నా స్త్రీత్వసం - పద యనంగ

జెలగుపుష్ప మీరీతిగా - జేవచెడియె ;
ఇంద్రియములు వశ్యములు గా - విపుడు నాకు
మానసముగూడ సాయంబు - మానుకొనుట 4

నాకు దోడ్పడ దాయె మా - నసము నేడు ,
సాంధ్య రేఖలు పడమట - సంచరింప
గోపు లరిగెడు దమతమ - కుటజములకు ;
వేణునాదంబుచే నొడ - క్ర్వీలజేయు
స్వామి శ్రీకృష్ణమనము పా - షాణ మేమొ ;
సకియలెల్లరు స్వామితో - సఖ్యమునకు
స్వాంతమం దాశపడి నాస - పత్ను లైరి
వాసనిం బొందు టిక దుర్ల - భంబు గాన
ప్రాణరక్షణమున కుపా - యంబు లేదు 5

వానిదయ బొందు టికదుర్ల - భముగ దోచె
బందుగులవచనములు జీ - వన మొసంగ
హేతువులు గావు ; మనము ద - హించుచుండె
వానిదయ గల్గువరకు నా - ప్రాణ మెట్లు
నిలుపనేర్తును ; రుద్రుతో - నలువతోడ
శ్రీసతీమణితోడ సా - శీల్యవృద్ధి
జెలగు వానిరూపంబు స - స్జిల్పుచుండె
నింకమీదట రక్ష నా - కేమి గలదు
దారి యే మున్న దింక నా - తల్లులార 6

నీలమేఘుంబులం బోలు - నీరజాక్షు
డైన శ్రీకృష్ణు కపటచ - ర్యలను గాంచి
యపహరింపంగ బడిననా - స్వాంత మపుడె
పారిపోయి యవ్వానినే - చేరెకొనియె ;
పరిమళపుదేవదారుధూ - పంబుతోడ
రమ్య మైనవిపంచికా - రవముతోడ
చందనముతోడ బంచమ - స్వరముతోడ
జంపె నన్నుత్తరపువైపు - చల్లగాలి ;
మల్లెలం జొచ్చి దత్పరి - మళము దెచ్చి
విసరు చున్నది నామేను - వ్రీలునట్లు
లింతక్రూరాత్మకపువాయు - వెట్టు లడగు
దాని జూపింపుడీ నాకు - దల్లులార 7

కుసుమసౌగంధ్యములనెల్ల - గూర్చి దెచ్చి
సూడ్చు చున్నది యీమంద - మారుతంబు ;
క్రమ్ము చున్నవి సందెచీ - కటులు పెరిగి ;
మొదట సంశ్లేషసుఖమున - ముంచివైచి
పిదప విశ్లేషమున బాధ - పెట్టు టెట్టి
కార్యనీతియొ గృష్ణక్రౌ - ర్యంబు గాక ;
అందుమీదట నమృతమ - యంబు లైన
మల్లియలమాలలును బంచ - మస్వరంబు
జందనంబును గోపికా - బృందములును
దలపునకు వచ్చి నామన - స్తాప మడగె 8

వేణునాదం బొనర్చెడు - వేళలందు
నడుమనడుమ రసోక్తుల - నుడివి నుడివి
కంటిచూపులవలన గో - న్నింటి దెలిపి
వేణుగానంబుచే నలి - వేణు లెంత
దుఃఖపడుదురో యని మది - దోచనేని
యట్టిదుఃఖంబు దనముఖ - మందె చూపి
చేయుగానంబు వినగ నా - చేత గాదు
అతడు రా డాయె నాదిత్యు - డ స్తమించె 9

సందె గ్రుంకెను జీకటు - ల్చాల గ్రమ్మె
ఆలమందలు మెడగంట - లాడుచుండ
వచ్చుచున్నవి గృహముల - వైపు మరలి
గోవులం బిల్చుపిల్లన - గ్రోవిరవము
వినగ నాయెను వీనుల - విందు గాగ
దుమ్మెదలు పుష్పములమీద - దొరలి దొరలి
సలుపు చున్నవి ఝుంకార - శబ్దములను
జలధి ఘోషించు చున్నది - సాంద్రరీతి
వదలియుండగ నేర్తునే - స్వామి నిపుడు 10

కృష్ణవిశ్లేషమున గల్గు - తృష్ణ నిట్లు
గోపికలు పల్కువిధమున - గూర్చినట్టి
పరమముని యగునమ్మాళ్వు - వారు వ్రాయు

దశక మియ్యది దీని శ్ర - ద్ధను బఠించు
వారు సర్వేశ్వరుని సుల - భముగ గాంత్రు 11

నవమశతకము

దశమదశకము

(తిరుక్కణ్ణపురము)

అబ్ధిజలభంగనిశ్రేణు - లావహించు
కోటగోడలచే గట్టు - కొనగబడిన
పుణ్యదేశతిరుక్కణ్ణ - పురమునందు
మత్త్రియాకున శయనించు - మాధవునకు
భక్తిచేయుచు రేయింబ - వళ్లు మీర
లాశ్రయించి యుజ్జీవనం - బందికొనుడు 1

తేనెలం గార్చు పుష్పము - ల్దెచ్చియుంచి
జలసమృద్ధంబు లౌ పరి - ఖలకు మధ్య
వెండిగోడలకాంతితో - వెలుగు చుండు
తిరుకరుణ్ణపురంబునం దున్న - దివ్యమూర్తి
ననుదినంబును బూజించి - యాశ్రయించి
పొందు డుజ్జీవనము పుణ్య - పురుషులార 2

నిత్యసూరుల బాలించు - నిఖిలభువన
భర్త నిత్చొ దిరుక్కణ్ణ - పట్టణమున

వానికడ కేగి పూజించి - భక్తులార
పడయు డుజ్జీవనము జన్మ - పావనముగ 3

సిగ్గుచూపుల నప్పిన్న - చిన్నిదేవి
తోడ సంశ్లేష మంది సం - తోష మందు
పరమపురుషుండు తిరుకణ్ణ - పట్టణమున
వెలసె వానిశ్రీపాదార - విందములకు
మ్రొక్కు లిడి రక్షణంబును - బొందవలయు 4

అతనిపదములనే యుపా - యంబు గాగ
నాశ్రయించిన వారిదే - హాంతమందు
మోక్ష మొసగెడుతిరుకణ్ణ - పురవిభుండు
భక్తజనదుఃఖములనెల్ల - బాపి ప్రోచు 5

ఆశ్రితులయందు వ్యామోహ - మందువాడు
గావున హిరణ్యకశిపుని - జావ మోది
వెలసె దిరుకణ్ణపురమున - విశ్వమూర్తి
వానియందె యనన్య మా - భక్తి నిలిపి
యాశ్రయించిన రక్షించు - నతులగతిని 6

తిరుకణపురంబునందు దే - దీప్యమాన
మూర్తి ధరియించి వెలయు న - ప్పురుషవరుడు
ధనము లాసించువారికి - ధనము లొసగి

యన్యచింతలు గానని - యాశ్రితులకు
సులభుడై ప్రేమతో మోక్ష - సుఖము నొసగు 7

తిరుకణపురంబునం దున్న - దివ్యమూర్తి
నాశ్రయించిన నాతడే - యఖిలదుఃఖ
ములను బోగొట్టి సంసార - మును వదల్చి
వ్యాధులం బాపి సౌఖ్యసం - పదల గూర్చు 8

ఆశ్రయించినవారల - కఖిలపాప
నిచయమోక్షం బొసంగెడు - నీరజాక్షు
దిరుకణపురంబునందు భ - క్తిని వరించి
దుఃఖముల బాసి నే గృతా - ర్థుండ నైతి 9

కమలవాసిని యైనశ్రీ - కాంత నెపుడు
వక్షమున ధరియించెడు - వనజనేత్రు
పురవరం బగుతిరుకణ్ణ - పురము మదిని
సంస్మరించిన దుఃఖనా - శంబు గల్గు;
గనుక నా కింక దుఃఖము - ల్గలుగ గలవె 10

భక్తజనులార! మీసర్వ - పాపములను
మొదటితోగూడ బెకలింప - నెద దలంతు
రేని దిరుకణ్ణపురవాసు - డైన పరమ
పురుషునింగూర్చి శఠకోప - ముని రచించు
దశక మిద్దాని మిగుల శ్ర - ద్ధను బఠించి
యతనిపాదంబులం దాశ్ర - యంబు గనుడు 11

శ్రీముఖసూక్తి

దశమశతకము

ప్రథమదశకము

(తిరుమోకూరు శ్రియఃపతి)

కమలపత్రపూరిత తటా - కములవలన
జేల కతులసౌందర్యంబు - చెలగు చుండు
రమ్య మగు తిరుమోకూర్పు - రంబునందు
వెలసి యున్నట్టిస్వామి శ్రీ - విష్ణుమూర్తి
యసురసంహారకుండు బిం - బాధరుండు
మేఘకాంతుల విలసిల్లు - మేనివాడు
దప్ప వేరొం డుపాయంబు - దక్క కుంట
నరసి వానినే యెల్లప్డు - డాశ్రయింతు 1

నిరతిశయభోగ్యసౌందర్య - నిర్మితుండు
వేనవేలనామంబుల - వెలుగువాడు
నాల్గువేదంబు లధ్యయ - నం బొనర్చు
పండితాగ్రేసరు లగు శ్రీ - వైష్ణవులకు
వాస మగు తిరుమోకూరు - పట్టణమున
వాస మొనరించు శ్రీపతి - పాదపద్మ

సన్నిధానతటాకంబె - సత్పథంబు
గాని వేరొండుపాయంబు - గాంచ నగునె 2

అయ్య! నిను దప్ప వే రుపా - యంబు గాన
మనుచు బ్రహ్మరుద్రాదు ల - త్యంతదీను
లగుచు ని న్నాశ్రయింపగా - నసురనాశ
మాచరించుచు వారి సా - మ్రాజ్యములను
రక్షణము చేయునాదినా - రాయణుండు
చేరి యున్నా డిదె దిరు మో - కూరిలోన ;
నప్పురంబె మదాశ్రయం - బగును గాదె 3

దుఃఖజాలంబు లాపి సం - తుష్టి జెంద
జేయుమా యని ప్రార్థన - ల్సేసి చేసి
సురలు ఋషులును సర్వదా - స్తుతి యొనర్చు
పరమపురుషుండు మోకూరు - పురమునందు
వెలయు చున్నాడు దత్పాద - ములను జేరి
గష్టసంసారదుఃఖంబు - గడవ రండు 4

అఖిలజగముల కారణం - బైనవాడు
కూడి యున్నాడు నేడు మో - కూరిలోన ;
పన్నగశయాను డైనయ - ప్పద్మనాభు
మందిరము జేరి మోక్షసం - పదల బొంద
రండు వైష్ణవులార వే - రొండ దేల 5

కుంభనృత్యపరుండును - గోపకులుడు
నసురసంహారకుండు మ - హర్షులకును
నిత్యసూరిబృందమునకు - నిర్జరులకు
భోగ్యభూతుండు జలజనం - పూర్తి జెలగు
నిర్మలతటాకసౌంధర్య - నిలయ మైన
చారుసస్యాకర మగు మో - కూరిలోన
వాస మొనరించు శ్రీసతీ - వరుడు వాని
దివ్యపాదారవిందము - ల్దిక్కు నాకు 6

అద్వితీయం బనంతంబు - నైన ప్రకృతి
మొదలు బ్రహ్మాండకోటి సం - పూర్ణసృష్టి
కర్త యై రుద్రుతోగూడ - గంజభవుని
కన్న సర్వేశ్వరుండు దా - నున్నయట్టి
దివ్యనగరంబు మోకూరు - భవ్యపురము
చేరి చుట్టు ప్రదక్షిణ - సేవ చేయ
మనకు గల సర్వదుఃఖము - ల్మాయ మగును 7

భక్తజనులార! మోకూరు - పట్టణమున
జేరి యున్నాడు శత్రుసం - హారకుండు
దాశరథి వాని సేవింప - దక్షణంబె
పాపములు పోయి మోక్షసం - పదలు గలుగు 8

నిర్మలతటాకములు పాద - నీరజములు
అతుల మగు ప్రవాళంబు బిం - బాధరంబు

రమ్యపుండరీకములు నే - త్రములజంట
కడువిశాలప్రదేశము - ల్ఘనభుజములు
గలిగి దేవదేవుఁడు రా - క్షసకలాంత
కుండు వసియించుచున్న మో - కూరుపురము
పొందినారము రక్షక - భూమి గాఁగ 9

ఆశ్రితులకెల్ల రక్షకుం - డతడె యగుచు
అసురబాధల బడలేక - యమరులెల్ల
జేరి ప్రార్థింప మోహనా - కార మెత్తి
రాక్షసుల భ్రాంతిలో ముంచు - రమ్యమూర్తి
పరగు నీతిరుమోకూరు - పట్టణమును
బంధుజనులార ! మానస - పంకజమున
ధ్యాన మొనరింపుడీ ! వాని - దయ దలిర్ప 10

దివ్య మగుతిరుమోకూరు - దేశవిషయి
కముగ నమ్మాళ్వారు శ్రీ - కాంతుగూర్చి
వ్రాసి యుంచినయీపది - పాశురముల
భక్తి బలియింపగా బ్రతి - బంధకములు
వాసి యుత్తమమోక్షసం - పదలు గలుగు 11

దశమశతకము

ద్వితీయదశకము

(తిరువనంతపురానంతపద్మనాభుడు)

కేశవా యన దుఃఖము - ల్నాశ మగును
నిర్దయుం డగుయమునిసై - నికలుగూడ
సన్నిధికి రారు దన్నామ - జప మొనర్ప
అట్టిలక్ష్మీమనోనాథు - డవతరించు
తిరువనంతపురంబున - కరుగరయ్య 1

ఇప్పుడే మీర లచ్చోటి - కేగువెడల
సర్వదుఃఖంబులును మీకు - సమసిపోవు;
కొండలం బోలుగృహముల - కూట మగుచు
బండిగురివెందవృక్షసం - పదల వెలుగు
తిరువనంతపురంబున - దీరియున్న
పద్మనాభునినామజ - పం బొకండు
పరిపరివిధంబులం గాచు - భక్తజనుల;
ప్రాప్యమగు నట్టివారికి - బరమపదము 2

గరుడవాహనారూఢుండు - గరుడకేత
నుండు జగములప్రళయాంత - కుండు సృష్టి
కర్తయును వానికెల్ల ర - క్షకుడు నగుచు

దిరువనంతపురంబున - దేజరిల్లె,
అప్పురంబు ననన్యకా - ర్యార్థు లగుచు
జేర సర్వపాపములు న - శించి పోవు;
వానినామం బొకండు జి - హ్వాను వచింపు
డ ట్లొనర్చినవో జన్మ - సార్థకమగు 3

జలసమృద్ధంబు లైన స - స్యముల గల్గి
పుష్పవాసన ల్జల్లు తో - పులను గల్గి
యలరు తిరువనంతపురంబు - నందు నిత్య
వాస మొనరించు చుండు శ్రీ - పద్మనాభు
నన్యచింతలు లేక పు - ష్పార్చనాదు
లాచరించెడివారి భా - గ్యం బ దెట్టి
దగునొ వచియింప గలడె నా - యట్టివాడు 4

భక్తిరూపంబు గల భాగ్య - వశముచేత
మంచి తీర్థంబుతోడ సు - -మముల దెచ్చి
స్వామినామంబులను నోట - బల్కి-పల్కి-
ధ్యాన మొనరింప జన్మసా - ర్థకత గల్గు;
జన్మవిచ్ఛేదనముగూడ - సంభవించు;
దిరువనంతపురంబునం - దేజరిల్లు
స్వామి పద్మనాభునిపాద - సరసిజముల
గోరి యాశ్రయించిన నిత్య - సూరు లగుట
దెలిసి వచియించు చున్నాడ - దృఢము గాగ 5

అమరసేనాధిపతి తండ్రి - యైనరుద్రు
బ్రహ్మహత్యను వదలించి - రక్ష నొసగి
శతమఖాదుల సృష్టించు - సార్వభౌము
డమరె దిరువనంతపురంబు - నందు నేడు ;
అచటి కరిగి విష్వక్సేను - డాది నిత్య
సూరివర్గంబు సర్వదా - స్తుతి యొనర్చు ;
గనుక దిరువనంతపురంబు - కంటె మనకు
బరమ మగుప్రాప్యవస్తువు - దొరక గలదె 6

లోకములతోడ దేవతా - లోకములను
సంహరించిన భువనైక - చక్రవర్తి ;
జగములను సృష్టి యొనరించు - సర్వశేషి ;
శేషపాన్పున శయనించు - చిద్విలాసు
డట్టిసర్వేశ్వరుండు నే - డమరియుండె
దిరువనంతపురంబునం - బరమకరుణ

* * *

అందు గలమంగళప్రదే - శాంతరముల
జేరి సమ్మార్జనంబేని - చేయగలుగు
భాగ్యము లభించెనా సర్వ - పాపపుంజ
ములును మనలను విడిపించి - దొలగి చనును 7

మన్మథుని గన్నతండ్రి య - మ్మాధవుండు
చెలగు తిరువనంతపురాన - శేషశాయి

యగుచు, నాతనిదివ్యపా - దారవింద
దర్శన మొనర్ప నేగు డ - ద్దరికి మీరు
క్రూరపాపంబులెల్ల బో - గొట్టుకొనగ 8

బంధుజనులార వినుడు నా - పలుకులెల్ల
నాయనంతర మిట్టిజ్ఞా - నమును మీకు
బోధచేసెడువారలు - పుట్టు టెట్లో
గాన తిరువనంతపురంబు - లోని కరిగి
దోషములు లేనిపుష్పము - ల్దులసి జేర్చి
పద్మనాభుని శ్రీపాద - పద్మసన్ని
ధానమున నుంచి గడగుడు - ధ్యానమువకు 9

శ్రీపతీ యనినంతనే - చెడుగులెల్ల
దొలగిపోవును గాన ని - ర్దుష్టపుష్ప
వనపరంపరతోడ సు - వర్ణకలిత
సౌధకాంతుల దివి బ్రకా - శం బొనర్చు
తిరువనంతపురంబున - దేజరిల్లు
సారసాక్షుసమీపించి - చందనాది
దీపధూపపుష్పంబుల - దినదినంబు
దెచ్చి యర్పించి భక్తి స్తు - తింపరయ్య
అవధి లేని శేషిత్వంబు - నందగలరు 10

అవధి లేనట్టిసత్కీర్తి - యందు దేలి
దిరువనంతపురాన గా - పుర మొనర్చు

జగములకు గారణం బైన - సరసిజాక్షు
గూర్చి యివ్విధంబున శఠ - కోపమౌని
భక్తి రచియించినసహస్ర - పాశురముల
దశక మొం డిది ; దీని శ్ర - ద్ధను బఠించు
వారు వైకుంఠవాసుల - వలన మిగుల
గౌరవము లంది శ్రీకృష్ణలం - కారపుష్ప
మాలికలతోడ గాంత్రు స - న్మానములను 11

దశమశతకము

తృతీయ దశకము

(నాయకీ విరహావస్థ)

భుజము లివి మిక్కిలిగ వాడి - పోవుచుండె
నాకృశింపును గమనించు - నరులు లేరు
కోకిలములు సతీపతు - లూకాయ దోడగె
జంటలుగ గూడి నెమళు లొం - డొంటితోడ
సరస మాడుచు నృత్యము - ల్సల్పుచుండె
నాలమందలవెంట నీ - వడవి కేగ
నొక్కదిన ముండె నాకు వే - యుగము లగుచు
న్యాయమా నన్ను బాధింప - నళినినేత్ర !
నీకు దయ లేదు దయ లేదు - నీరజాక్ష 1

నిర్దయుండవు శ్రీకృష్ణ - నిర్దయుడవు
నాయురోజంబు లాలింగ - నం బొనర్చు
సమయమందు నానందాతి - శయమువలన
నోడ లెరుంగనిస్థితి గల్గి - యుందు గాదె ;
అట్టియానందమం దున్న - యపుడుగూడ
నల్ల విశ్లేషబాధ నా - యాత్మ దలప
నట్టిసుఖమెల్ల స్వప్నతు - ల్యముగ మారి
విరహము ప్రవేశ మై మది - వేప దొడగు ;
నింక నీ వాలవెనువెంట - నేగరాదు 2

ఆలమందలవెంట నీ - వరుగుదేని
నే గృశించెద నాయాత్మ - నిప్పుమీద
నున్నయట్టుల దగ్ధ మై - సున్న మగును ;
సాయ మొక్కరు లేరు ర - క్షణ మొనర్ప
నేను జీవించి యుండియే - నీలమేఘ
సుందరుడ వగునీలీల - జూడవలదె ;
నిన్ను గన కున్నదినముల - నెన్నజాల
యుగములుం బోలె నవి పెద్ద - వగుచు బెరుగు ;
ధార లై నీరు మీనసే - త్రముల గారు ;
గొల్లకులమున బుట్టిన - గోపికలకు
బట్టజేసితి విశ్లేష - బాధ లిట్లు
మరణమే శ్రేష్ఠ మీరీతి - మనుటకంటె 3

అయ్యా! దాసుల మగుచు నే - మనుభవించు
దీర్ఘవిశ్లేష బాధ మ - దిం దలపవు;
పశువులం దోలుకొని మమ్ము - బాడుచేసి
యడవిలో వాని నేపుట - కరుగుచుంటి

* * *

అమృతబిందువులం జల్లు - నధరబింబ
మందు వెలువడె నైచ్యోక్తు - లనగ గొన్ని
వాని దలచినయంతమా - త్రాన నాకు
ప్రాణమెల్లను మిక్కిలి - పరితపించె 4

పసుల వెనువెంట నరిగిన - ప్రాణనాథ!
నీనుడువుప్రేమవచనము - లే్న దలంప
ఈశరీరంబు వాడి ద - హించు చుండు;
మల్లియలవాసనల దూలు - చల్లగాలి
వీవ సూర్యాస్తమయ మది - వేగ వచ్చె

* * *

కౌస్తుభంబు శోభిల్లువ - క్షమున జెలగు
పుష్పదామంబు మా స్తన - ములను బరిమ
ళింప జేయుచు హ స్త మా - లింగనమున
దేల్ప వాక్సుధలఁ మమ్ము - దేల్పవలయు 5

వననిధియుబోలె గాంభీర్య - వంత మైన
చెలువ మొప్పెడుశ్రీకృష్ణ - చిద్విలాస!

సేవకత్వంబు బూనునా - శిరముమీద
హస్త ముంపుము; మార్గమ - ధ్యమున నీదు
పాదముల బట్టుకొన గోరె - ప్రాకులాడు
యౌవనస్త్రీ లనేకు ల - హర్నిశంబు
గాచి యుందురు; దక్కువ - గలదె నీకు;
ఈవిరహబాధ మేము స - హింప లేము
కన్నులం గారుబాష్పము - ల్గాల్వ లాయె
మనము లుయ్యాల లూగుట - మాన కుండె
గోవులం బట్టుకొని నీవు - పోవుచుంట
మాకు సహియింపరామి మా - మానసములు
నగ్గి చేరినమైనంబు - ననుకరించె 6

కంకణంబులు జారె మా - కరములందు
బాష్పజలములు జలజల - పార జొచ్చె
బిగువుగా నున్నమొలనూలు - వీడిపోయె
గబ్బిపాలిండ్లు వాడి త - బ్బిబ్బు లాయె

* * *

చిగురుటాకుల బోలు నీ - శ్రీపదములు
నడవి సంచార మొనరించి - యాల గాచు
సమయమున నిన్ను దుష్టరా - క్షసులు వచ్చి
యేమి యొనరింతురో యని - మామనములు
గరగె నగ్గిని మైనంబు - గరగునట్లు 7

అసురు లడ్డంబు వత్తురో - యని భయంబు
నందుచున్నాము పోకు నీ - వాలవెంట;
అచటిగోపికలం గూడి - యాడగోరు
దేని యాక్రీడ లిచటనే - దీర్చుకొనుము 8

మేము సుఖియించుకంటె మా - స్వామిసుఖమె
గొప్ప దగు నీకు గాన న - గ్గోపికలను
గూడి యిచటనె విహరించు - కొనుము నీవు;
సంతసించెదమయ్య రా - క్షసులు నీ క
పాయముం జేయ జాల రీ - పజ్జ జేరి
గోపికలతోడ నీ కున్న - కోర్కెలెల్ల
దీర్చుకొనవచ్చు మాసన్ని - ధినె చరించి 9

పగడకాంతుల యధరబిం - బంబువాడ!
కంసుదౌష్ట్యంబునకు భయో - త్క్రాంతు లైన
మౌను లెదిరి చేయ నేరక - దీను లైరి;
ఒంటరిగ గాన కీ వేగు - చుంటి వెపుడు;
రాము డైనను సీతోడ - రాకపోయె
గపటయుద్ధంబు లే వైన - గల్గు నేమొ
యని భయంపడ జొచ్చె నా - యాత్మ యిపుడు
పరమపదవాసమునకంటె - బశుసమూహ
రక్షణమె నీ కతిమనో - హరముగ దోచె 10

నావులను మేప బోవల - దని వచించు
గోపికలమాట చెవిలోన - నావ కుంట
గాంత యొక్కతె దాని నే - కాంతమందు
బల్కిన విధంబు నీపది - పాశురముల
వ్రాసినా డిట్లు నమ్మాళ్వు - వారు మాని;
దీని నెవడు పఠించు భ - క్తిని నతండు
పొందు బూర్తిగ దిరువాయి - మొళిఫలంబు 11

దశమశతకము

చతుర్థదశకము

(ప్రపత్తి)

మేఘకాంతుల విలసిల్లు - మేనివాడు
విమలధవళాంగపత్రనే - త్రములవాడు
పవనునకు నాకసమునకు - వాయువునకు
నగ్నికిని నంతరాత్మ యై - యలరువాడు
శంఖచక్రము ల్పట్టుహ - స్తములవాడు
పరమపదమును పాలించు - ప్రభువరుండు
నట్టిదామోదరాఖ్యు పా - దాబ్జయుగమె
భక్తిమార్గస్థులకును బ్రా - ప్యముగ నుండు 1

ఊర్ధ్వలోకంబునన్ దేవ - తోత్తములకు
ఘనుడు, హృదయంబునం దుంచు - కొనెడివారు
తెలిసికొన దుర్లభుండు, శ్రీ - దేవిమేని
నతులసంప్రీతి నివసించు - నట్టివాడు,
పుండరీకాక్షు డమరపూ - జ్యుం డతండు
పుణ్యపాపద్వయంబును - బోవగొట్టి
మించువేడుక నన్ను బా - లించు చుండె 2

చక్రధరు డైన సర్వర - క్షకుడు ప్రీతి
నన్ను సర్వదా పరిపాల - నం బొనర్చు
పాపసంసారదుఃఖంబు - పాసిపోయె
నెన్నటికి నది మరల నా - యెడకు రాదు
ఏకొరంతలు నా కింక - నెట్లు గలుగు
మత్స్యనేత్రి యా నప్పిన్న - మహిషివల్ల
భుండు సర్వేశ్వరుండు శ్రీ - పుండరీక
నేత్రు డాదయామయు పాద - నీరజముల
నాశిరంబున ధరియించి - నాడ నిపుడు 3

వాని శ్రీపాదముల శిరో - భాగమందు
నే ధరించుట నాకు బె - న్నిధియ గాదె ;
వటదళంబున నిద్రించు - వా డతండు
నిత్యసూరులు భృత్యులై - నిలిచియుండ

వేంకటాచలవాసి యై - వెలయువాడు
స్థిరముగా నాదుహృత్స్థలి - జేరియుంట
నే గృతార్థుండ ననగ సం - దియము గలదె 4

హస్తముల శంఖచక్రంబు - లలరువాడు
వంచకస్వభావుల కెల్ల - వంచకుండు
నాశ్రితులు గాని వారల - కలవి గాడు
వేయిశిరములపాన్పుపై - వెలయువాడు
భక్తులకు బారిజాతంబు - వంటివాడు
సర్వదా నామనోవీథి - సంచరించు 5

శేషశయ్యను శయనించు - చిద్విలాసు
డతులభక్తిని హృదయంబు - నందు జేర్చు
కొనెడివారికి బరిపాల - కుం డతండు ;
చంద్రమౌళిని సుదరపా - ర్శ్వముల నుంచు
కొనినసర్వేశ్వరుండు నా - కూర్మిఱేడు ;
అట్టి శ్రీహరిపాదంబు - లాశ్రయింతు 6

నీలరత్నంపుగాంతుల - నేలువాడు
మధువుపీచం బడంచిన - మాధవుండు
కాంచనమయంబు యుద్ధోన్ము - ఖంబు నైన
చక్రరాజంబు బట్టుహ - స్తంబువాడు
నాకు గలిగిన సంసార - నరకబాధ

నాశన మొనర్చి నను బాల - నం బొనర్చు ;
కలుగ దింక సంసారదుః - ఖంబు నాకు ;
అట్టి పురుషోత్తముని సదా - యాశ్రయించి
సత్పదము చెందుమా మాన - సంబ నీవు 7

అతులు లగు నిత్యసూరుల - కతిశయుండు
పటుతరసుదర్శనము చేత - బట్టువాడు
ప్రళయమం దేక మై నిల్వ - బడెడుమూర్తి
చేతనాచేతనములకు - సృష్టికర్త
యాలమందల మేపిన - యాదవుండు
ధైర్యధనుడు గోవర్ధనో - ద్ధారకుండు
వాని పాదంబులందె ని - త్యానుభవము
మరవక యొనర్పుమా నీవు - మానసంబ 8

తనవిషయ మైనభక్తినే - దలచి దలచి
తదనుగుణ మగు మార్గంబు - దప్ప కాచ
రించు తెరగున ముందె వ - చించెగాదె
సర్వధర్మంబులను మాని - శరణు గొనుట ;
అట్టిపరమపూరుషుని పా - దారవింద
దర్శనము గల్గె న న్నిఁక - దదితరంబు
లైన సుఖదుఃఖ జాలంబు - లంటగలవె 9

శాస్త్రరీతి మనస్సు న - చంచలముగ
వాని పాదపద్మంబుల - నైపు నిల్పి

ప్రతిదినంబు నవీనపు - ష్పములచేత
దీపమున ధూపమున మరి - తీర్థమునను
సర్వదిక్కుల దేవత - ల్సంస్తుతింప
వచ్చి యాశ్రయించెడు స్వభా - వంబువాడు
పద్మనాభుండు ; వాని శ్రీ - పాదయుగమె
భావన మొనర్తు నాకు ప్రా - ప్యంబు గాగ 10

ఆపరాత్పరుపాదంబు - లాశ్రయించి
మాననీయగుణుండు న - మ్మాళువారు
వ్రాసి యుంచిన పదిసూర్ల - పాశురముల
లోనిదశకంబు దీనిని - మానసమున
భక్తి బఱయించి యభ్యాస - పరచుకొనెడు
వారు గాంతురు బహుసుల - భంబు గాగ
ప్రాప్యముగ నున్న శ్రీకృష్ణు - పాదయుగము 11

దశమశతకము

పంచమదశకము

(శ్రీమన్నారాయణాశ్రయము)

ప్రాప్యములు గాగ శ్రీకృష్ణు - పాదయుగము
పడయునిచ్చును వహియించు - భక్తులార !
యామహాభాగ్యమున కుపా - యం బొకండె
మనకు నారాయణుని నామ - మంత్రజపము 1

స్వామి యగు నాకు భూసతీ - వల్లభుండు
కువలయాపీడసంహార - కుండు జగము
లెల్ల సృష్టించి రక్షించు - నీశ్వరుండు
నమరలోకసంస్తుతుడు నా - రాయణుండు 2

జగములను సృష్టిచేసి ర - క్షణ మొసంగి
మ్రింగి మరియును గ్రక్కి పా - లించువాడు
నఖిలజగతికి సర్వాంత - రాత్మ గాగ
నమరి భరియించువాడు నా - రాయణుండె 3

ప్రళయజలమున వేయిశి - రముల పాన్పు
నందు శయనించి నిద్రించి - యఖిలజగతి
బ్రోచు నారాయణుని పాద - ములకు బుష్ప
పూజన మొనర్చి యాశ్రయ - మును గొనుండు 4

ప్రతిదినంబును మంచిపు - ష్పముల దెచ్చి
భక్తి బూజింపు డవ్వాని - పాదములను
వానిశ్రీనామముల నోట - బల్కునెడల
బొందుదురు మీరు దప్పక - మోక్షపదము 5

రెల్లుపుష్పంపుగాంతి ధ - రించువాడు
పూతనా స్తన్యమును ద్రాగు - మోమువాడు
శ్రీసతీవల్లభుం డిదె - చేరియుండె
సులభు డై వచ్చి వేంకటా - చలమునందు 6

పరమపురుషుని శ్రీసతీ - ప్రాణవిభుని
సర్వదా మీరు స్మరియింప - శక్తులేని
పూర్వదోషము ల్దొలగి పో - వుటయె గాక
క్రొత్తదోషము ల్మిమ్మంటు - కొనవు పుడమి 7

మేఘనీలంపుగాంతుల - మేనివాని
సిరులజవరాలిపతిని మీ - చిత్తమందు
నామసంకీర్తనము నిర - న్తర మొనర్ప
నిత్యసూరులరై మీరు - నిలుచు చుందు
రెట్టిజన్మంబు నెత్తి మీ - రెట్టికృత్య
మాచరించిన మీకది - యడ్డుపడదు 8

బ్రహ్మ మొదలగు దేవతా - పతులకేని
పొంద శక్యంబు గాని య - ప్పురుషవరుడు
భక్తులకు బొంద సులభు డై - పరగుచుండు ;
నాపరాత్పరుగూర్చి య - నన్యచింత
ధ్యాన మొనరించువారి కి - ద్ధరణియందు
గలుగుప్రతిబంధకములెల్ల - దొలగి చనును 9

కమలనాభుని శ్రీపాద - కమలములకు
బ్రీతి బుష్పాదులను సమ - ర్పించి పూజ
నం బొనర్ప నజ్ఞానంబు - నాశ మగును
జనును గర్మబన్ధములు వా - సనలతోడ 10

పరమపురుషు ననుగ్రహ - పాత్రు డైన
భవ్యగుణు డగునమ్మాళు - వారు వ్రాయు
గ్రంథమండలి యీదశ - కంబు నెవరు
భక్తి బఠియింత్రు వార ల - ప్పరమమాని
వలెనె భగవత్కటాక్షంబు - పాలుగొంద్రు 11

ద శ మ శ త క ము

ష ష్ఠ ద శ క ము

(తి రు వా ట్టూ రు)

కమలనాభుకటాక్షభా - గ్యంబు ననుభ
వించువారికి సేవ గా - వించునాకు
దాసదాసున కాచక్ర - ధరు డనుగ్ర
హంబు చేకూర్చుటకు బ్రయ - త్నంబు చేసె;
అదియు జేకూరె నాకోరు - నట్లు గాగ ;
అరయ నజ్ఞానబంధురం - బైన యవని
జన్మ మెత్తుట కింక నే - సాహసింప ;
పట్టు విడువనిమానస - పంకజంబ !
పోగదే తిరువాట్టూరు - పురము చేరి
యచటి శ్రీపతిపాదంబు - లాశ్రయింప 1

అనుభవవిరోధి సంసార - మగుటవలన
దానితోగూడ బ్రాచీన - మైన పాప

పుంజమును బామరస్నేహ - మును దొలంగ
ద్రోసి తనదివ్యనామసం - స్తుతు లొసంగి,
మన కత డొసర్చునుపకార - మార్గమెల్ల
జక్కగా నెఱుఁగుము మాన - సంబ! నీవు 2

ఏదియో యొందుకార్యార్థ - మేఁగి యొకని
నాశ్రయించినఁదో నాత - డట్టికార్య
సిద్ధి చేకూర్చువర కట్లె - చేయవలయు;
అట్లుఁ గాకుండ నారాయ - ణాశ్రయం బొ
కప్పు డొనరింతుమేని య - య్యచ్యుతుండు
పరమపద మిడ సిద్ధుడై - ప్రాకులాడు 3

నాశ్రితావనపరతంత్రు డై - హిరణ్య
కశిపునిని సంహరించి సం - గ్రామమందు
ఆయుధము చేత బట్ట న - టంచు బల్కి
పార్థునిప్రతిజ్ఞ నిల్పంగ - స్వప్రతిజ్ఞ
భంగపడునట్లు చక్రంబు - పాణి దాల్చి,
హృదయమున జేరి నాచేత - నిట్టిగ్రంథ
రచన మొనరించుభక్తసం - రక్షకుండు
మనమనోరథముల దీర్చి - మనల బ్రోచు 4

అర్చిరాదుల సృష్టించి - యత్నులపరమ
పదమునకు జనుమార్గ మే - ర్పరచినాడు

సర్వధర్మంబులను మాని - శరణు తనకు
జేయు మని తిరువాట్టూరు - చేరినాడు ;
మానసము ! నీ వతడు పల్కు - మాట నడపి
నిఖిలనరకాళినెల్ల ద్ర - ణీకరింపు ;
అట్టి గరుడవాహనుని పా - దారవింద
యుగము నిపుడు నాశిరమునం - దుంచుకొంటి 5

వానిపాదము ల్నాశిరో - భాగమందె
నిలిచియున్నవి, యప్పద్మ - నేత్రు డెపుడు
చలన మందక నాదు హృ - త్సలిని జేరె ;
అవనిధరముల బోలుసా - ధాళి వెలుగు
పురవరము తిరువాట్టూరు - పుణ్యనగర
మందు శేషునిపాన్పుపై - నలరువాని
శ్రీపదంబులదరికి జే - రితిమి మనము 6

ఘల్లుఘు ల్లనుశ్రీపాద - కమలములను
జేరితిమి తిరువాట్టూరు - శ్రీపురమున
చిత్త మిద్దాని గృష్ణుండు - స్వీకరించె ;
తత్పదాంభోరు హంబుల - దగిలి యున్న
తులసిగంధంబుచే మేను - పులకరించె 7

పరిమళించెడు దివ్యరూ - పంబు గలిగి
మణికిరీటంబు దులసిచే - మరుగుపడగ

తలచినంతన వెళ్లి యు - ద్ధం బొనర్చి
వచ్చుచక్రంబు గరమునం - బట్టుకొనుచు
గాటుకలపర్వతము బోలు - కాంతితోడ
వచ్చి యీతిరువాట్టూరు - పట్టణమున
వెలయు నాస్వామి కేమి గా - వింప నేర్తు
నకట నాహృదయంబునం - దధివసించి
యుండె నాచేయునుపకార - మొండు గలదె 8

ప్రభల విలసిల్లువాట్టూరు - పట్టణమున
శ్రీసతీమణి వక్షముం - జేరి యుండ
వాస మొనరించునాశ్రిత - పారిజాతు
డెల్లపుడు నామనస్సునం - దిమిడి యుండె 9

"ఎడతెగక నీవు కైంకర్య - మే రచింపు"
మంచు నాకు జన్మంబు ఛే - దించి వైచె;
ఘనుల నాశ్రయించిన హీన - మనుజుకేని
యెంతపురుషార్థముల నైన - నిచ్చుచుండ్రు;
అర్థ మిడి దిరువాట్టూరి - యందు జెలగు
శేషశయనుం డిపుడు ప్రకా - శింపజేసె 10

పుణ్యనగరంబు వాట్టూరు - పురవరంబు
అచటి సర్వేశ్వరుని విష - యంబు గాగ

పరమముని శఠకోపుండు - వ్రాయునట్టి
పద్యములు పది వీనిని - పరమపదము
నందు గలనిత్యు లానంద - మంది విం్రదు. 11

దశమశతకము

సప్తమదశకము

(తిరుమాలిరుంజోలము - సర్వేశ్వరుని పారతంత్ర్యము)

ఓ కవీశ్వరులార ! లో - కో త్తరుండు
నేను దిరువాయిమొళి వ్రాయ - నిర్ణయించి
గపటి యై నామనంబు నా - క్రమణచేసి
ప్రక్క నున్న శ్రీసతి కైన - గాన బడక
యనుభవించుచు బరిపూర్ణు - డాయె నటనె ;
కనుక మీరు మీయాత్మర - క్షణ మొనర్చు
కొనుచు వ్రాయుడీ వాని వ - ర్ణనమునెల్ల 1

అతడు నాయాత్మ పూ ర్తిగా - ననుభవించి
ముఖ్యుడై పరిపూర్ణుడై - మూడులోక
ములను గలప్రాణులకు దానె - మూల మాయె ;
నానిరతిశయభోగ్యు డా - నళిననేత్రు
డిపుడు తిరుమాలిరుంజోళ - మేలుచుండె 2

ఆత్మ నాయది ప్రథమంబె - యనుభవించె
బిదప హేయశరీరంబు - నేలి నాస
మస్తవస్తువులకును స - మ్పదల గూర్చి
సర్వవిధముల నాపరి - చర్య వొంది
తృప్తి యెంతయు లేక స - ర్వేశ్వరుండు
అత్యుదారత బుడమియం - దవతరించి
నేడు దిరుమాలిరుంజోళ - నిలయమందు
వెలయుచున్నాడు నాపైని - ప్రేమవలన;
అట్టితిరుమాలిరుంజోళ - మందె నాకు
ప్రాప్యభావంబు సర్వదా - పరగు చుండు 3

సకలలోకాధినాథుడై - సర్వసుగుణ
పుంజముల కాకరుండైన - పుండరీక
వదను డిప్పుడు నామీద - బరమదయ వ
హించి నను బొందుటకు వచ్చి - యిచట వెలసె
నదిగొ దిరుమాలిరుంజోల - మనుపురమున
నాపయిం దనప్రేమ గాం - నంగ నాయె 4

దన కభక్తు లౌ రాక్షసా - ధములకెల్ల
నాశనము గూర్చ, భక్తు లా - నందసాగ
రంబున మునుంగ, ఋషులు గీ - ర్తింప, గాన
కళలతో నిండి యుత్కృష్ట - కవన మనగ

జెలగుతిరువాయిమొళి ద్రావి - జేసె దానె
దానివిషయంబు కర్త భ - ర్తయును నగుచు
గలముమాత్రము నే నైతి - గవి యతండె 5

బ్రహ్మరుద్రాదిసురులు స్తో - త్రం బొనర్ప
వారెముచ్చట ల్దీర్చి య - వారితముగ
బ్రళయకాలాన సర్వప్ర - పంచములను
గర్భమం దుంచుకొనుచు ర - క్షణ మొనర్చి
నేడు దిరుమాలిరుంజోళ - నిలయు డగుచు
నన్ను దయచూచు చున్నాడ - నంతశాయి 6

కంజభవుడు దేవేంద్రుండు - గంబుకంఠు
డాదిగా గలసర్వలో - కామరులకు
స్తోత్రపాత్రుండు మాతిరుం - జోళమందు
మనకు బ్రాప్తమె నేడు గ - న్పట్టు చుండె 7

అట్లు దిరుమాలిరుంజోళ - మం దొనర్చు
నభినివేశంబు నాదున - ర్ఖావయవము
లం దొనర్చుచు నొకక్షణ - మైన నన్ను
విడువ డిది యెంతయాశ్చర్య - విషయమొక్కొ 8

అఖిలసంపదలకు మూల - మైనవాడు
జగములను గని రక్షించి - సంహరించు
వాడు, శ్రీసతీపతి వాని - వాస మైన

యల్లతిరుమాలిరుంజోళ - మందు జేరి
సర్వదా నిల్వుమీ మాన - సంబ నీవు 9

భక్తుడను నన్ను రక్షింప - బరమదయను
వచ్చి దిరుమాలిరుంజోళ - పట్టణమున
వెలయు చుండెడునాస్వామి - విషయవాంఛ
లెల్ల నశియింపజేసి నా - యింద్రియముల
గట్టడి యొనర్చి నాకు ర - క్షణము నిడుము 10

ప్రకృతిబంధవినాశంబు - బడయ దలచి
భక్తి దిరుమాలిరుంజోళ - పంకజాక్షు
గూర్చి యీరీతి నా శఠ - కోపమౌని
వ్రాసె సంప్రీతి నీపది - పాశురముల 11

దశమశతకము

అష్టమదశకము

(తెన్ తిరుప్పేర్ - నిర్హేతుకకటాక్షము)

నేను దిరుమాలిరుంజోళ - నెమ్మనమున
బల్కినప్పుడె శ్రీపతి - వచ్చి నామ
నంబు నిండునట్లుగ బ్రవే - శం బొనర్చె;
స్వామి వసియించుటకు దగు - స్థలము రత్న

గర్భకావేరినదిక్రింది - గట్టునందు
తేఁతిరుప్పేర జెలు వొందు - దివ్యపురము 1

తేఁతిరుప్పేరియం దున్న - దేవదేవు
డిప్పుడే వచ్చి "నీస్థాన - మెన్నటికిని
వదల" నని చెప్పి చేరె నా - హృదయమందు ;
సప్తమేఘుంబులను సప్త - సాగరముల
సప్తశైలంబులను గల - సప్తలోక
ములను మ్రింగియు నాకలి - దొలగ నట్టి
నామనోహరు డిప్పుడు - నామనమున
జేరియుండగ ననుభవిం - చితిని నేను 2

కాంతులం జల్లుగోపురా - గ్రములచేత
విశ్వమోహన మగుతిరు - ప్పేరిలోన
వెలయు సర్వేశ్వరునిపాద - ములను మిగుల
సులభముగ గొంటి బొందితి - సుఖములెల్ల ;
గడిదిసంసారదుఃఖంబు - గదలిపోయె
వానియాశ్రయబలముచే - వ్యాధులును స
మూలముగ ద్రెంపబడె బంధ - ముక్తి గలుగ 3

ఇంతసులభంబుగా దీని - నెల్ల బొంద
జాలితి వటన్న గడుసంత - సంబువలన
మానసం బిప్పు డానంద - మగ్న మాయె ;

శుకపికాదుల సంచార - శోభిత మగు
తె_త్తిరుప్పేరిలోన దే - దీప్యమాను
డగుచు వెలసిన శ్రీమనో - హరుడు నాకు
ను_త్తమపదంబు చేకూర్ప - నుండె గాదె 4

మధుమయసుగంధవృక్షసం - పర్కము లగు
వనములం గల్గుతిరుపేరు - పట్టణమున
వెలసియున్ననాస్వామి శ్రీ - విష్ణుమూ_ర్తి
పరమపదమును నాకు గూ - ర్పంగ నెంచి
నాసమక్షంబునం బ్రతి - జ్ఞను వహించె
పాపపుంజంబు న న్నెడ - బాసి పోవ 5

అల్లతిరుమాలిరుంజోళ - మచట నుండ
తె_న్తిరుప్పేరు మనుదివ్య - దేశమందు
వానినెల్లను విడిపించి - వనజనాభు
డిపుడు నాహృదయము జేరె - నేమొ గాని
వాని సౌశీల్యభావంబు - బయలుపడగ 6

తె_న్తిరుప్పేరు దివ్యదే - దీప్యమాన
విగ్రహుం డెన్నటికి నన్ను - విడిచిపోవ
డింక నానేత్రములనుండి - యెటకు గాని;
అట్టియానందమును సదా - యనుభవించు
నాకు గలుగునె యేకొరం - తయునుగాని;
నే గృతార్థుండ నైతి వా - నిని గడించి 7

నేత్రములు వీడిపోవ డే - మాత్రమేని;
పరమపదము నా కొసగు స - ద్భావమందు
దృఢముగా బట్టుపట్టిన - ధీయుతుండు
స్వప్రయత్నంబునం జూడ - బడనివాడు
దానె సంకల్ప మొనరించు - నేని సప్త
మధువులను మించునానంద - మయు డతండు
మణిమయోన్నతసౌధసం - పదల నారె
త్తేరు తిరిపేరయందు జె - ల్వారువాడు
నాహృదయవాసి యగుచు గా - నంగబడియె 8

ఇంతకాలం బుపేక్షించు - టేల నన్ను
నిపుడు స్వీకరణం బిది - యేల యనుచు
దిత్తిరుప్పేర నున్ననా - దివ్యదేహు
నడిగి తెలియంగ సంకల్ప - మందియుంటి 9

నిన్ను జూడ గంటి - నీసేవలెల్ల గా
వించు భాగ్య మనుభ - వించు చుంటి;
స్థిరము గాగ నిట్టి - పరమసంపద నాకు
నిలుపుమయ్య నీవె - నీరజాక్ష 10

తెత్తిరుప్పేరిలోనున్న - దేవదేవు
నిషయమై శఠకోపుండు - విస్తరించి
వ్రాసి యుంచినయీపది - పాశురముల
భక్తి బఠియింప గడియింత్రట - బరమపదము 11

దశమశతకము

నవమదశకము

(అర్చిరాది)

సర్వవిధముల బంధువై - స్వామి యగుచు
నాకు బరమోపకారం బొ - నర్చినట్టి
యఖిలకల్యాణగుణసమూ - హాన్వితునకు
నాదినారాయణునకు శే - షాత్ము లైన
భక్తు లరుగంగ గని గౌర - వంబు చూప
గగనమార్గంబునందు మే - ఘములగుంపు
తూర్యఘోషం బొనర్చె సం - తోష మొప్ప
నబ్ధిజలము లగాధంబు - లయ్యు భంగ
కరములం జేసె నర్తన - కార్యసరణి 1

మోక్షమార్గంబు పట్టుము - ముక్షువులకు
స్వర్ణమయము లౌపూర్ణకుం - భములువోలె
మెరపుకాంతులతో నిల్చె - మేఘజలము ;
సాగరంబులు సాంద్రఘో - షం బొనర్చె ;
భూజనంబులు దోరణం - బుల ఘటించి
వారి సేవింప వచ్చిరి - పరుగు లెత్తి 2

భూమి గొల్చినవామన - భూమిసురుని
భక్తు లెదు రేగి ధూపదీ - పంబు లిడిరి

స్వర్గమం దుండి పుష్పవ - ర్షంబు గురియ ;
బరమపద మేగుత్రోవ గ - న్పట్టి జూపి
యిటుల దయచేయు డను చుండి - రెల్లమునులు 3

అట్లు పరమపదంబున - కరుగువారి
కచ్చటచ్చట మార్గమ - ధ్యమున సురులు
విశ్రమస్థానములను గ - ల్పించు చుంద్రు ;
హస్తములు మోడ్చి దారి యి - ట్లనిరి ప్రీతి;
శంఖభేరీనినాదంబు - సాగరంబు
నందు భంగనినాదంబు - ననుకరించె 4

అమరు లెదు రేగి తమయిండ్ల - కరుగ వేడి
వారిపరమకటాక్షంబు - గోరుకొనిరి ;
తమతమ పదంబులెల్లను - దాన మిడిరి
అందు గొందరు యజ్ఞయా - గాదిఫలము
లర్పణముచేసి వారిపా - దాబ్జములకు
వినయవినమితు లైరి స - ద్విధు లొనర్చి ;
కిన్నరులు చేసిరట గాన - కీర్తనములు 5

కర్మఫలముల నర్పించు - కాలమందు
పరిమళము జల్లుధూపదీ - పముల నొసగి
దక్షిణావర్తశంఖము - ల్ధ్వను లొనర్ప
జయజయధ్వను ల్జేసిరి - సమ్మదమున

దేవతాస్త్రీలు పరమభ - క్తిని వహించి
చక్రధరుభక్తు లగుటచే - స్వర్గరాజ్య
మేలు డనుచు నాశీర్వాద - మిచ్చి చనిరి 6

క్షీరవారిధి శయనించు - కేశవునకు
బరమభక్తులు వైకుంఠ - పదముదారి
నరుగునప్పుడు, వారి క - య్యమరసతులు
దీవెన లొనర్చి తో నరు - దెంచు చుండ
స్తోత్ర మొనరించుచును మరు - త్తులు వసువులు
వెంట నడచిరి వారల - వెనుక జేరి 7

వారు శ్రీకృష్ణపాదాబ్జ - భక్తు లనుచు
నిత్యసూరులు వారి స - న్నిధికి బోవ
నభిముఖంబుగ మున్ముందె - యరిగి విష్ణు
పురమునందలి స్వర్ణగో - పురములెల్ల
నిండుకొని చూచుచుండిరి - నిలిచి నిలిచి 8

దరికి బోవంగ నతిథిస - త్కారములను
బాదపూజనముల నిచ్చి - పరమభక్తి
బరమపదమున గోపుర - ద్వారమందు
గారవము చూపిరట నిత్య - సూరులెల్ల;
బుడమినుండి యీభక్తు లి - వ్వడమి జేర
నెంతభాగ్యం బొనర్చిరో - యేమొ యనుచు

నిత్యకైంకర్య మొనరించు - నిత్యసూరు
లెల్ల రాశ్చర్యపడు చుంట - యే మవందు 9

మనకు గలభాగ్యమహిమచే - మనపురంబు
జొచ్చి రివ్వార లని నిత్య - సూరులెల్ల
రతులితానంద మొప్ప సిం - హాసనమున
వారి నాసీనులను జేసి - పాదపంక
జముల కర్పించి రపుడు ప్ర - క్షాళనముల 10

పరమపద మగువైకుంఠ - పురమునందు
శ్రీమహామణిమండప - శ్రీలనడుమ
నిత్యసూరులతో జేరి - నిలిచియున్న
పరమభాగవతులముందు - స్వామి వచ్చి
దర్శనం బిచ్చు తెరగు వి - మర్శచేయ
మానికులశేఖరుండు న - మ్మాళ్వారు
వ్రాసి యుంచినయీపది - పాశురముల
జదువువారలు వైకుంఠ - సదన మేగి
యనుభవింతురు భగవ ద్గు - ణానుభవము 11

దశమశతకము

దశమదశకము

(నిరతిశయానందము)

అంబుజాసనరుద్రముల - కంతరాత్మ!
జగములను సృష్టి యొనరించు - స్వామి! దొండ
పండువలె నున్నయధరబిం - బంబువాడ!
అబ్జనేత్రంబు లలరారు - నమరనాథ!
నీలమేఘంపుగాంతుల - నేలుదేవ!
నన్ను వశ్యం బొనర్చిన - నళిననాభ!
దిక్కుమాలిన నన్గాచు - దేవరాజ!
వచ్చి సంపూర్ణముగ బరి - పరివితముల
మించ నాచేత ననుభవిం - పించుకొంటి
గాదె, ని న్నెట్టు లెడబాయ - గలను నేను ;
బాపసంసారమున నిల్వ - నోపనయ్య 1

నన్ను వంచన చేయకు - నళిననాభ!
వక్షమం దున్నక్షీరాబ్ధి - వనజనేత్రి
యాన ; వంచింతువేని నా - యమ్మయాన ;
ఆనబెట్టినచో నెట్టు - లరుగ గలవు ;
దయ వహించుచు బ్రాణభే - దంబు లేక

సంశయము లేక నను గొంటి ; - సరసిజాక్ష !
ఇంకనుంగూడ నట్టులే - యేలుకొనుము 2

భోగ్యభూతుడ వై నీల - ముల బెడంగు
లలరు నాస్వామి ! బ్రహ్మరు - ద్రాదిసురల
కాశ్రయస్థాన మగువాడ ! - యమరనాధ !
నీవుదక్క - న న్నెవ్వరు - బ్రోవ గలరు
ప్రీతితో నీవె యంగీక - రింపుమయ్య 3

చేతనాచేతనములను - సృష్టిచేసి
వాని నిర్వాహకుండ వై - పావకాది
పంచభూతంబులకుగూడ - బ్రాణ మైన
నీవు న న్నుపేక్షింప నే - నిలువగలనె
నాపనుల నెట్లు జరుపుకొ - నంగ నేర్తు 4

ప్రీతి నిండాక ననుభవిం - పించినావు
ఇపుడు సంసారమున ద్రోవ - నెంచినావు
నేను నాసర్వవస్తువు - లీ్నకు స్వీయ
ము లగు గావున నే నిత - రులసహాయ
మెట్లు గడియింతు బురుషార్థ - మెట్లు గాంతు 5

అధరము ప్రవాళ మబ్జంబు - లక్షియుగము
గాగ క్షీరవారాబ్ధిలో - గమలమందు
జనన మందినశ్రీసతి - చక్కదనము

చూచి మోహించి మనమును - జూరగొన్న
యట్లె నాశరీరమున నా - యాత్మయందు
నాదరము చూపినట్టిడ - వగుటజేసి
యిప్పుడనుగూడ న న్భరి - యింపవలయు 6

ఆదిఘోణిరూపంబున - నవని నసురు
బారి బడకుండ నెత్తుక - వచ్చి యామె
తోడ సంశ్లేష మొనరించు - జాడ దెలియ,
క్షీరసాగరమథనంబు - చేసి యబ్ధి
కన్యను వివాహ మాడిన - కరణి నన్ను
బాపసంసారసాగర - బాధనుండి
వెలికి దీసి సంశ్లేషించు - ప్రియుడ వగుట
నిన్ను విడిపించు టది యెట్లు - నేర్తు నేను 7

ఫలమునకు సాధనముకు స - ర్వంబునకును
నీవె నిర్వాహకుండ వై - నిలిచియుండి
యఖిలజగముల జేసి ద - దంతరాత్మ
వై యదృశ్యుండ వగుచు నా - కతులసుకృత
ఫలము గలిగించి నన్ను జే - పట్టుకొన్న
నిన్ను బొందక విడిపింప - నేర్తునొక్కొ 8

మూడులోకంబులకును సం - పూర్ణ మైన
త్రివిధ మగుకారణంబ వై - దృష్టిగోచ

రంబులకును నవ్వానికా - రణములకును
నంతరాత్మ వై, వ్యాపించి - యద్వితీయ
భోగమోక్షప్రదం బగు - మూలమునకు
బ్రకృతికంటె బ్రధాన మై - బ్రక్కలకును
బై కి గ్రిందికి సర్వత్ర - వ్యాప్తి జెంది,
అంతియేగాక జీవుల - కందఱకును
బాలకుండ వై చరియించు - ప్రభువరేణ్య!
నిన్ను బొందెడు భాగ్యం బ - దెన్నడొక్కొ 9

దశదిశల నన్నియెడలను - ద్రవ్యలోక
మంతటను వ్యాప్తి చెంది క్ష - యంబు లేక
కొలత పెట్టంగ రానంత - గొప్ప దైన
యాదిమూలప్రకృతి కంత - రాత్మ వగుచు
భోగసాధనమే గాక - మోక్షసాధ
నంబుగా నిల్చి పాలించు - నంబుజాక్ష!

* * *

జ్ఞానమున సర్వమును వ్యాప్తి - నూనజేసి
యాదిమూలప్రకృతికంటె - నధిక మైన
చేతనమునకు నాత్మవౌ - చిద్విలాస!
జ్ఞానమయ మైనచేతన - జాతికంటె
యతిశయుడ వీవు నీకంటె - నతిశయముగ
నున్ననాయాశ పరితృప్తి - నొందునట్లు
నాకు సంశ్లేషసుఖ మిచ్చి - నాడ వీవు 10

వివిధరీతుల శ్రీమహా - విష్ణుమూర్తి
ననుభవించుటయే గాక - యతని సన్ని
ధాన మై యున్న పరమప - దంబు బొంది
నట్టివరమునీంద్రుండు న - మ్మాళువారు
వ్రాసి యుంచినయీవేయి - పాశురముల
భక్తితోడను శ్రద్ధతో - బఠనసేయు
వార లీభువినే నిత్య - సూరులవలె
బరమపూజ్యులై సర్వదా - పరగు చుంద్రు 11

సమాప్తి

పరమపురుషుండె జిహ్వాగ్ర - భాగమందు
జేరి శ్రీముఖసూక్తి ర - చింపజేసె
హస్తమునఁ జేరి దానె వ్రా - యంగజేసె
హృదయముం జొచ్చి తనకె య - ర్పింపజేసె

సర్వదా నామనస్సు న - చంచలముగ
వానిపై నిల్పి నమ్మాళ్ళు - వారువోలె
వానిపాదాబ్జమకరంద - పాన మనుభ
వించునట్లు గటాక్షింప - వేడుకొందు

రావు సాహెబు బచ్చు పాపయ్య శ్రేష్ఠిచే

రచియింపబడిన గ్రంథములు

1.	శ్రీ భగవద్గీత : మూలముతోడ ఆంధ్ర పద్య రూపమగు ఆంధ్రీకరణము	2	0	0
2.	"దశోపనిషత్తులు, 1-వ భాగము": ఈశ కేన కఠ ప్రశ్న ముండ కోపనిషత్తులు ప్రతిపదార్థసహితమగు మూలమును ; ఆంధ్రపద్యానువాదమును	1	8	0
3.	"దశోపనిషత్తులు,2-వభాగము": మాండూక్య తైత్తిరీయ ఐతరేయోపనిషత్తులు ప్రతిపదార్థసహితమగు మూలమును, ఆంధ్రపద్యానువాదమును	1	8	0
4.	"దశోపనిషత్తులు, 3-వ భాగము": ఛాందోగ్యోపనిషత్తు ప్రతిపదార్థసహితమగు మూలమును ఆంధ్రపద్యానువాదమును.	2	8	0
5.	"సాయిలీల": శ్రీసాయినాథుని చరిత్రాంశములు	2	0	0
6.	శ్రీముఖసూక్తి: సుప్రసిద్ధభక్తి గ్రంథమగు తిరువాయ్‌మొళి అనువాదము, ద్వితీయ ముద్రణము పది శతకములు గల సంపూర్ణ గ్రంథము	3	12	0

రావు సాహెబు బచ్చు పాపయ్య శ్రేష్ఠి,
శ్రీ గార్డన్సు, 7, గోపాలకృష్ణ రోడ్డు,
త్యాగరాయనగర్, మద్రాసు - 17,

5292